# అంతర్గత అనుభవాలు

# INNER EXPERIENCES

గ్యాని భైలి
&
డాలి భైలి

# అంతర్గత అనుభవాలు

## INNER EXPERIENCES

BY

**GYANI BAILE (జ్ఞాని బేలె)**
&
**DOLLY BAILE (డాలి బేలె)**

అనువాదకులు

**అప్పం రఘువీర్**

**ఎస్. లక్ష్మీ నరసింహ రావు**

అచ్చంపేట, మహబూబ్ నగర్ (జిల్లా)
ఇప్పుడు నాగర్ కర్నూల్ (జిల్లా)

శ్రీ సత్యసాయి బుక్స్ అండ్ పబ్లికేషన్స్ ట్రస్ట్ వారి
అనుమతితో తెలుగు అనువాదం

# కృతజ్ఞతా సమర్పణ మరియు అంకితం

## (ACKNOWLEDGEMENTS AND DEDICATION)

"ఈ పుస్తకాన్ని నేను శ్రీ సత్యసాయిబాబాకు నా అంతర్గురువుగా, నాదేవునిగా ఆయనకే అంకితం ఇవ్వాలనుకుంటున్నాను" అని అనగా మా అమ్మాయి (14) "You can't Dedicate the book to the author, can you?" అన్నది. (పుస్తక 'సృష్టకర్త'కే నీవు పుస్తకాన్ని అంకితం చేయలేవు, చేయవచ్చునా?) ఈ కామెంట్ మా మనసుకు బలంగా తాకింది. అంతర్గత అనుభవాల ద్వారా మేము చాలా 'దివ్యసందేశాలు' విన్నాము, మరియు గ్రంథాలను చదివాము. అయితే, విషయ ఆకళింపు అంతర్గతం చేసుకోవడానికి సమయం పడుతుంది. మా అమ్మాయి ఎంత సరిగ్గా చెప్పింది! మేము ఈ పుస్తక 'సృష్టికర్త'ను మరిచేపోయాము.

దేవుని సాధనంగా మారి దేవుడి కే సేవ చేసే భాగ్యం కలిగినందుకు కృతజ్ఞతగా ఈ పుస్తకాన్ని సమర్పించుకుంటున్నాము.

జ్ఞాని బేలె మరియు
డాలి బేలె U.S.A.

# ముందుమాట

పాఠకులకు,

**అంతర్గత అనుభవాలు** (**INNER EXPERIENCES**) అనే ఈ పుస్తకంలో జనవరి, 1997 నుండి మార్చి 1998 వరకు నా భార్య డాలి (DOLLY)కి కలిగిన అంతర్గత అనుభవాల గురించి వివరించడం జరిగింది.

సంఘటనల పరంపర కొనసాగుతున్నప్పుడు ఆ సంఘటనలు ఎందుకు అలా జరుగుతున్నాయో, కారణం ఏమిటో ఇప్పటికీ మాకు అర్థం కావడం కష్టంగా ఉంది. వాస్తవాన్ని అపార్థం చేసుకోవడం కానీ, వేగవంతమైన నిర్ణయాలు తీసుకోకూడదని మేము నిర్ణయించుకున్నాము. జరిగిన సంఘటనలను మీరు చదివితే మేము అర్థం చేసుకున్న విషయాల రూపం మారిపోవచ్చు. కాని, జరిగిన వాస్తవ సంఘటనలైతే మారవు కదా! అలా మాకు కలిగిన అనుభవాలు కేవలం ఒక వ్యక్తి కుటుంబానికి, ఒక వర్గానికి, ఒక కులానికి మాత్రమే కాక సమస్త మానవాళికి మంచి జరగాలని కోరుకుంటున్నాము.

ఏమో! మీలో కూడా కొంతమందికి మాకు కలిగిన అనుభవాలే కలిగి ఉండవచ్చు. ఆ అనుభవాల పరంపరలో వారు ఒంటరివారు కాకూడదని, వారికి కలిగిన అనుభవ సారూప్యం మరొకరికి కూడా కలిగినదని భావిస్తే, ఇరువురి అనుభవాలు ఏకమై జతకలిస్తే చాలు. ఈ పుస్తకం వ్రాసిన తృప్తి మాకు లభించినట్లే. అయితే మా అనుభవాలు మీతో పంచుకోవడం, మా నిర్ణయాలను మీపై రుద్దడం మాత్రం కాదు. వ్యక్తిగత విశ్వాసాలు మీ నిర్ణయాలను వెలికి తీయడానికి తోడ్పడతాయి.

ప్రారంభంలో కొన్ని సంఘటనలు జరిగినప్పుడు మేము చాలా ఆశ్చర్య పోయి, ఆనందపడటం జరిగింది. ఆ సంఘటనలకు అర్థమేమిటో, అవి ఎటు నుండి ఉద్భవిస్తున్నాయో, మమ్మల్ని ఎటువైపుకు తీసుకెళ్తున్నాయో మాకు సరిగా అర్థమయ్యేది కాదు. మొదటిగా సంఘటనల ప్రభావం మా జీవితంపై ఎలా ఉందో మూల్యాంకనం చేశాము. జరుగుతున్న సంఘటనలన్నీ అద్భుతమైనవనీ, ఫలితాలు అనుకూలంగానే ఉన్నాయనే సత్యం ఆత్మపరిశీలనకు దోహదం చేసింది. ఈ సంఘటనల అనుభవాలతో మా జీవితంలో క్రొత్త ఆనందానుభూతులు, ప్రశాంతత, సంతోషం మునుపు ఎన్నడూ

లేని విధంగా కలుగ సాగాయి. అలా జరగడం అందరూ అనుకున్నట్లే “దేవుడిదయ" మరియు "ఆశీర్వాదం" అని మేము భావించాము. దేవుడు అలా మా పై కరుణ చూపినందుకు ఎంతో కృతజ్ఞులం. "మాకే ఎందుకిలా జరుగు తుంది?" "ఏం చేశామని మేము దీనికి అర్హులం?" అనే ప్రశ్నలు కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకోవడానికి తోడ్పడినవి. మా ప్రశ్నలకు సమాధానాలు లభించాక కూడా మరికొన్ని సంశయాలు మా మనసుల్లో కల్గేవి. "మాకు చెప్పబడింది నిజమని మేము ఎలా తెలుసుకోవాలి?" "సాక్ష్యం ఏమిటి?" లాంటి ప్రశ్నలను ఎంతో శోధిస్తే వీటికి సమాధానాలు మాకు లభించాయి. ఒక శాస్త్రీయ దృక్పథం కలిగినవారు కానీ, వృత్తిలో అభివృద్ధి దిశలో పయనించేవారు కానీ, జీవితంలో పూర్తిగా అదృష్టంపై ఆధారపడేవారు కానీ, సామాన్యులు కానీ ఇలా ఆధ్యాత్మికతా రంగంలో ఎదిగి, దేవుడు మనల్ని గమనిస్తున్నాడని ఏనాడు, ఎవరూ అనుకొని ఉండరు. పుస్తకంలో మేము నేర్చుకొన్న కొన్ని అనుభవాలను పొందుపరుస్తున్నాము.

డాలి యొక్క ఆధ్యాత్మిక అభివృద్ధి దిశలో మాచే సంగ్రహించబడిన అనుభవాలకు ఒక నిర్దిష్ట పథం, పద్ధతి ఇమిడి ఉన్నాయి. అంతేగాక పవిత్ర గ్రంథాలలో వివరించ బడిన చాలా దారులలో ఈమె ఆధ్యాత్మిక దిశ ఏ దిశతో సరిపోతుందో కూడ మేము ఖచ్చితంగా చెప్పలేము.

మా అనుభవాలను చూస్తే మాకేమనిపిస్తుందంటే, వ్యక్తుల యొక్క అంతరంగాలను, పరిస్థితులను, స్థాయిలను బట్టి దేవుడు వారి విషయాలలో కలుగ జేసుకుంటాడనిపిస్తుంది. మనందరిలో ప్రతిఒక్కరికి దైవత్వపు అనుభవాలు ఒకే రకంగా ఉండవచ్చు, ఉండకపోవచ్చు.

అయితే, ప్రతి ఒక్కరూ ఆ దివ్యత్వపు దిశలో ఒంటరిగా నడిచేవాళ్లే! భార్యకు జరిగిన అనుభవాలకు నేను సాక్షిని అయినప్పటికీ, సమయం ఆసన్నమైనప్పుడు నేనూ ఆ దారిలో నడవాల్సిందే. డాలికి కలుగుతున్న అనుభవాల పరంపర లెక్కకు మించి కలుగుతున్నప్పటికీ, జరిగిన అనుభవాల పరిమితిని ఈ పుస్తకంలో 1998 మార్చి వరకే చేశాము.

## “ఈ పుస్తకం ఎలా వెలుగులోకి వచ్చింది?" (డాలి పరిభాషలో)......

ఆధ్యాత్మిక చింతన నాకులేకున్నది. భక్తీ లేకుండెను. ఏ మత సంస్థతో

సంబంధం లేకుండెను. ఏ దేవున్నీ, దేవతనూ పూజించేదాన్ని కాదు. కనీసం భజనలలో కూడ పాల్గొనలేదు. ఎన్నడూ ధ్యానం చేయలేదు. హిందూమతం గురించిగానీ, మరే మతం గురించిన జ్ఞానం నాకు లేకున్నది. అంటే దీనర్థం, నేను నాస్తికురాలిని అని కాదు. నేను దేవున్ని నమ్మే ఉంటాను. ఎందుకంటే నేను ప్రతిరోజు బయటికి వెళ్లేటప్పుడు కొన్ని నిమిషాలపాటు మందిరంలో సాంప్రదాయంగా దేవుడి ముందు కూర్చునేదాన్ని. భారతదేశంలోని క్యాలెండర్లపై ఉన్న దేవతల బొమ్మలను కత్తిరించి, ఆ మందిరంలో ఉంచి, వాటిముందు అగరువత్తులు వెలిగించి యథాలాపంగా మ్రొక్కేదాన్ని. అవసరంలో దేవున్ని మ్రొక్కి, ప్రాపంచిక విషయాలకై, దేవుని దీవెనలకై, నాకు, నా కుటుంబానికి అదృష్టం కలగాలని కోరుకునే దాన్ని. నా మతపరమైన ఆచారం ఆ మేరకు ఉండేది.

నాలాంటి సాధారణ మనిషికి 'అంతర్గత అనుభవాలు' 'Inner Experiences' ద్వారా అంత అద్భుతమైన ఆధ్యాత్మిక జ్ఞానవిస్తరణ జరగడం ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ ఉంది. దేవుని యొక్క కృపాదీవెనలకు నేను పాత్రురాలిని కావడంతో నేను దేవునికెంతో ఋణపడి ఉన్నాను. 'అంతర్గత అనుభవాలు' 'Inner Experiences' అనుభవాలన్నియూ నేను నాకుటుంబ సభ్యులతో ముఖ్యంగా జ్ఞానితో పంచుకోవడం జరుగుతూ ఉన్నది. క్రమంగా జరుగుతున్న అసాధారణ అనుభవాలు కలుగుటవలన మా నమ్మకము, విశ్వాసము బలపడినవి. నా అనుభవాలమూలంగా నా కుటుంబానికి మంచి జరగడం ప్రారంభమైంది. నా అంతర్గత అనుభవాలు వెల్లడయ్యేకొద్దీ మా కుటుంబంలోని వారందరికి దేవునిపై విశ్వాసం క్రమంగా పెరిగింది. ఈ పుస్తకం వ్రాయడానికి వారి విశ్వాసమే ప్రధాన కారణము. ఒకరోజు ఒక దివ్య వాణి (divine voice) నాతో "ఈ అనుభవాల మూలకంగా నీవు సత్యం తెలుసుకోవాలి. జ్ఞాని వాటిని పుస్తకరూపంలో వెలుగులోకి తేవాలి." అని అన్నది. "These experiences are for you to realize and Gyani to summarize". నా అనుభవాలపై పూర్తి విశ్వాసం ఉంచి, నా భర్త జ్ఞాని ఈ పుస్తక రచనకు పూనుకున్నాడు. నా అనుభవాల తీవ్రత అధికం కావడం వలన వాటిని త్వరగా వ్రాయడం కష్టతరమైంది. ఒక్క సంఘటన కూడా తప్పిపోకుండా ఉండాలంటే, వాటిని రికార్డు చేయాలని జ్ఞాని సూచించాడు. సంఘటనలు అన్నీ వాటంతటవే జరగడం నాకు ఆనందం కలిగించింది. మాకు కలిగిన అనుభవాలను నమోదుచేసి ఉండకపోయినచో ఈపుస్తకం ఈనాడు వెలుగులోకి వచ్చి

ఉండేదికాదు. మేము పొందిన అనుభవాలను కొంత మందికి చెప్పడానికి వెనకంజవేశాము. కానీ దీన్ని వెల్లడిచేయడం దేవునిసేవగా భావించమని అశరీరవాణి చెప్పింది. మేము పొందిన అనుభవాలను వెల్లడిచేస్తే జనం పరిహసిస్తారని, విశ్లేసిస్తారని, విమర్శిస్తారని భయపడ్డాము. కానీ కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో నాభయం పోయింది.

దైవ సందేశం యొక్క అందాన్ని ఈ పుస్తకం ద్విగుణీకృతం చేస్తుంది. ఈ పుస్తకం వ్రాయాలనే ప్రేరణ, వ్రాసే ప్రకియ, ఈ పుస్తకం యొక్క అసలు సారాంశం దేవుని నుండి వచ్చినవే. ఈ దైవ సందేశ సంగ్రహానికి మేము సరియైన న్యాయం చేయలేక పోతున్నామేమో! మేము ఈ కార్యం చేయుటకు ఎన్నుకోబడిన సాధనలము మాత్రమే. ఈ పుస్తకం చదివే పాఠకులు వారి కుటుంబ సభ్యులతో సహా దేవునిపై భక్తి, విశ్వాసాలు కలిగి నీతివంతమైన జీవితం కలిగి, వేదాంత భోదనలను అనుసరించి మనుగడ కొనసాగించాలని ఆశిస్తున్నాము. అలా జరుగుతుంది కూడా.

దేవుని కృపాదీవెనలు సంపాదించడం అంత కష్టమైనది కాదేమో! దాని కోసం ప్రత్యేకంగా సన్యసించడమో, ఇప్పుడెందుకులే ముసలితనంలో ప్రయత్నం చేయ వచ్చులే అనుకోవడమో, అవసరము లేదు.

# అనువాదకుని మనసులో మాట

దేవుడున్నాడని మన పూర్వీకులు, పెద్దలు, సమాజం అంటుంటే విని "ఏమో ఉండొచ్చు లేకపోతే ఇంత పెద్ద విశ్వం ఎలా ఏర్పడింది? ....? ఇంత క్రమముగా ఎందుకు నడుస్తోంది....? మన శరీరం కూడా మనకు తెలియకుండా ఎందుకింత క్రమముగా పనిచేస్తోంది....? కాబట్టి జనన, మరణాలను తన వశంలో ఉంచుకొని ఈ ప్రకృతినీ, ప్రాణుల్ని నడిపిస్తున్న 'శక్తి' ఏదో ఉంది!" అని చాలాసార్లు నేను అనుకునేవాన్ని. కాని దేవుడుంటే ఏడీ? ఎక్కడ ఆయన ఉనికి? అసలున్నాడా? లేడా? మన పూర్వీకులు మనల్ని తప్పుదోవ పట్టించేంత తెలివిలేని వాళ్లు కాదు గదా! అని ఇలా అనేకమైన ఆలోచనలతో దేవున్ని గురించిన ఆలోచన, అనుమానాల మధ్యనే నాజీవితంలో అనూహ్యమైన, అనిర్వచనీయమైన, ఆశ్చర్యకరమైన సంఘటన జరిగింది. అదే ఈ "అంతర్గత అనుభవాలు" (inner experiences) అనే పుస్తకం తెలుగులోకి అనువదించే అవకాశం రావడము. అమెరికా నుండి అచ్చంపేట వరకు నాకు ఈ అవకాశం ఒక అపరిచిత వ్యక్తి* ద్వారా రావడంవల్ల నా నమ్మకం, విశ్వాసం బలపడినవి. ఎన్నో ప్రశ్నలకు సమాధానం దొరికింది. దేవుడు ప్రతి క్షణం మనందరినీ చాలా చాలా సూక్ష్మంగా పరిశీలిస్తుంటాడని అర్థమయింది.

నేను నమ్మిందీ, విశ్వసించిందీ, కొలిచిందీ శ్రీ గురు రాఘవేంద్ర స్వాముల వారిని; శ్రీకృష్ణ పరమాత్మను; మరియు పరమశివుణ్ణి. అయితే నేనెన్నడూ గత 17 సంవత్సరాలుగా శ్రీ సత్యసాయిబాబా గారిని అవతారమూర్తిగా, దేవుడిగా, ఆయన ఒక 'విశ్వచైతన్యశక్తి' గా నమ్మలేదు. ఎన్నడూ పూజించలేదు. కాని ఇన్నేండ్లుగా నేను కొలిచిందీ, పూజించిందీ ఆయననేనని, 'ఆత్మ ఉంది' అని 'దేవుడున్నాడు' అని మన ప్రతిచర్యకు అతను 'సాక్షి' అని 'అవతారం' గురించి అవతార లక్ష్యం గురించి అర్థం చేసుకోవడానికి ఈ పుస్తక అనువాదం కారణమైంది. ఈ పుస్తకము అత్యంత పవిత్రమైన భగవద్గీత. వెలకట్టలేనిది, పరమాత్ముని లీలలో భాగమిది. పరమాత్ముని 'ప్రేమ', 'దయ' అనెడి సాగరంలో నాకు ఒకింత చోటిచ్చినందుకు జన్మజన్మలకు ఆయన సేవకే అంకితం కావాలని కోరుకుంటున్నాను.

పుస్తక అనువాద అవకాశం కల్పించిన శ్రీమతి డాలి బేలె, శ్రీ జ్ఞాని బేలె గార్లకు కృతజ్ఞతా వందనాలు సమర్పిస్తూ, ప్రేమమూర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి పాదపద్మములకు ప్రణమిల్లుతూ..

**ఎ. రఘువీర్,**
అచ్చంపేట.

---

* జ్ఞాని బేలె

# అనువాదకుని మనసులో మాట

భగవత్ చేతనను అనుభవం పొందాలంటే మాటలు కాదు. మాటలు కాని ఆ అనుభవాన్ని ఈ కాలము నాటి ఉన్నతోన్నత మహానుభావుడు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి కృప చేత శ్రీమతి డాలి బేలె గారు పొందడము, వారి అనుభవాలను శ్రీ జ్ఞాని బేలె గారు గ్రంథస్థం చేయడం అన్నది ఒక విచిత్ర లీల.

సృష్టిలోని ప్రతి దానికి ఒక పరమార్థం ఉండే ఉంటుంది. అందులో అర్థం కాని తార్కిక సత్యం దాగి ఉంటుంది. భౌతికంగా చూస్తే అమెరికా, భారతదేశంలోని అచ్చంపేటకు చాలా దూరం. కాని దివ్య కృపకు పరిమితి లేదు. అందుకే ఆ జగన్నాటక సూత్రధారి సంకల్పం వల్ల ఆ దూరాలు దగ్గరై అనువాదం జరిగింది. ఈ “అంతర్గత అనుభవాలు” అనువాద కార్యక్రమములో మేము ఒక చిన్న పావులము మాత్రమే. చేసింది! చేయించింది! ఆడించింది! ఆ భగవానుడైన శ్రీ సత్యసాయీశుడే. వారికి శత సహస్ర వందనాలు సమర్పిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన శ్రీ జ్ఞాని బేలె, శ్రీమతి డాలి బేలె గార్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఎన్. లక్ష్మీ నర్సింహ్మారావు,
అచ్చంపేట.

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| | ముందుమాట | — | (i) - (iv) |
| 1. | నేపథ్యం (బ్యాక్ గ్రౌండ్) | — | 1 |
| 2. | మా జీవితంలో దైవత్వం ఎలా ప్రవేశించింది ! (అద్భుతాలు మరియు అనుభవాలు) | — | 3 |
| 3. | స్వప్నంలో మరియు దృశ్యాలలో (పెరిగిన దేవుని ఉనికి) | — | 18 |
| 4. | ప్రాథమిక ధ్యాన సందేశాలు (దేవునితో ఆలోచనా ధారల మార్పిడి) | — | 43 |
| 5. | మహా శివరాత్రి అనుభవాలు | — | 107 |
| 6. | మేము నేర్చుకొన్న విషయాలు | — | 113 |
| | దైవత్వంపై నమ్మకము<br>హృదయం, మనస్సు యొక్క పవిత్రత<br>విలువలు<br>తల్లిదండ్రులుగా మన బాధ్యత<br>ధ్యానం<br>సద్గురువు<br>ధర్మం<br>పుట్టుక, చావు, పునర్జన్మ<br>బ్రహ్మ మార్గాలు<br>- భక్తి యోగం<br>- జ్ఞానయోగం<br>- కర్మయోగం | | |
| 7. | ముగింపు | — | 151 |
| 8. | పదకోశం (Glossary) | — | 153 |

# 1. నేపథ్యం (బ్యాక్ గ్రౌండ్)

ఈ పుస్తకంలో పొందుపరిచిన అనుభవాలన్నీ నా భార్య డాలికి కలిగినవి. ఆమె భారతదేశంలో పెరిగి విద్యావంతురాలైంది. గత 24 సంవత్సరాలుగా మేము అమెరికాలో నివసిస్తున్నాము. ప్రస్తుతానికి మేమిద్దరం అమెరికాలో ఒక రసాయనిక పరిశ్రమలో కొనసాగుచున్నాము. మాకున్న ఇద్దరు పిల్లలు (రేషం 14, శోభన్ - 12 సంవత్సరాలు) స్కూలులో చదువుచున్నారు.

డాలి రసాయనిక శాస్త్రంలో పట్టా పొందింది. ఆమెకు రసాయనిక శాస్త్రంలో ఉన్న అనుభవంతో పరిశోధనా రంగంలో, ఉత్పాదక అభివృద్ధి రంగంలో, సాంకేతిక వినియోగ సేవారంగంలో, ఉత్పాదక మార్కెటింగ్ రంగంలో మరియు సమాచార యజమాన్య రంగంలో పనిచేయగల సమర్థత చేకూరింది. జ్ఞాని అనే నేను రసాయనిక ఇంజనీరు. డిజైన్ ఇంజనీరింగ్ లో, ప్రాసెస్ ఇంజనీరింగులో, ప్రొడక్షన్ యాజమాన్యంలో, ఎన్విరాన్ మెంటల్ (Environmental) యాజమాన్యంలో మరియు సిస్టమ్స్ ఇంప్లిమెంటేషన్ రంగాలలో పనిచేసిన అనుభవము కలిగియున్నాను.

డాలి ఉత్తర భారతదేశంలోని ఒక చిన్న హిందూ punjabi పంజాబీ కుటుంబములో పుట్టి, పెరిగింది. జ్ఞాని అనే నేను దక్షిణ భారతదేశంలోని ఓ పెద్ద తెలుగు సమిష్టి కుటుంబంలో జన్మించాను.

డాలి తన చిన్నతనంలో వాళ్ల అమ్మ ఆర్యసమాజ్ పద్ధతులను పాటించటం గమనించేది. తల్లి ప్రతి గురువారం బృహస్పతి మహారాజును పూజించేది. చిన్నతనంలో డాలి వాళ్ల అమ్మ నుండి నేర్చుకొన్నది కేవలం గాయత్రీ మంత్రం. మరియు భోజనానికి ముందుగా "ఓం నమో భగవతే వాసుదేవాయ" అనే మంత్రం చెప్పడం (ఇది డాలీ బెస్ట్ ఫ్రెండ్ ఇంట్లో నేర్చుకున్నది, స్నేహితురాలి తల్లి ఈ అభ్యాసాన్ని సూచించింది). ఇక మత విషయాల ప్రసక్తికి వస్తే ఆమె ఏరకమైన ఆచారాలు పాటించేది కాదు. ఏది ఏమైనప్పటికీ ఆమె అన్ని మతాలపట్ల ఉన్నతమైన భక్తి, గౌరవ మర్యాదలు చూపేది. ఒక మందిరానికి గాని, గురుద్వారానికి గాని, చర్చికి గాని స్నేహితుల తో వెళ్ళాల్సి వస్తే భక్తి పూర్వకంగా తలవంచి నమస్కరించేది.

1997 కంటే ముందు మాకు తెలిసిన మతాచారం ఒక్కటే, హిందూ దేవతల బొమ్మలకు మా ఇంట్లోని మందిరంలో ప్రణమిల్లి నమస్కరించడం.

ఎప్పుడైన తటస్థిస్తే మా ఇంటి నుండి 60 మైళ్ల దూరంలో ఉండే ఓ గుడికి వెళ్లి వస్తుండేవారము. అదీ అంత నియమంగా వెళ్లే వాళ్లం కాదు. మేము మా ఉద్యోగంలో బిజీగా ఉండటంవలన హిందూ పండుగలను కూడా సరిగా జరుపు కొనక పోయేవారము. మేము వాటిని కేవలం నామ మాత్రంగా గుర్తు చేసుకొనేవారము.

అయినప్పటికీ మేము ఎప్పుడైనా స్నేహితుల తో కలసి చిన్న చిన్న విందు భోజనాలలో పాల్గొనేవారము. చిన్న చిన్న కబుర్లతోనో, జోకులతోనో, డాన్సింగ్లోనో (dancing) పాల్గొనేవారము.

పై వివరణ అంతా మా గురించి, మా జీవిత సరళి గురించి, మా స్థాయి, స్థితిగతులు, విద్యావిషయకముగా, వృత్తిపరంగా, కుటుంబపరంగా, మతపరంగా మరియు సాంఘికముగా ఏమిటో మీకు తెలియాలని పంచుకుంటున్నాము.

భగవంతుని పట్ల మా మనస్సుల్లో ఏదో ఒక మారు మూలలో మాకున్న నామమాత్రపు విశ్వాసం మాత్రమే. మేము ఎప్పుడూ శాస్త్రీయంగా, వృత్తిపరంగా బిజీగా ఉండటంవల్ల దేవుని విషయాలపట్ల ఆలోచనా పరంపర మాకు అంతగా ఉండేది కాదు. "ఏది ఆది? ఏది అంతం? నిత్యకర్మలు ఏవిధంగా మనకు దైనందిన జీవితంలో ఉపకరిస్తాయి?" అనే ప్రశ్నలు ఉదయించేవి. ఈ రకమైన ఆలోచనలు ఏదో ఒక బాధ కలిగినప్పుడో, చెడు జరిగినప్పుడో లేక సాంఘిక ఆచారంగానో లేక చిన్నతనంలో ఆచరించిన ఆచార వ్యవహారాల వల్లనో కలిగేవి. ఎప్పుడో ఒకటి రెండు సార్లు ఓ స్వామీజీ మతోపన్యాసానికి హాజరుకావడం జరిగింది. కాని అదేదీ మా మనస్సుల్ని మలచలేకపోయింది. అలా ఏరకంగానూ మేము ఏ మతపరమైన సామూహిక సంఘ కార్య కలాపాలలో పాల్గొన లేకపోయేవారము.

అలా 1996 వరకు జీవితం ఎగుడు దిగుడులతో మామూలుగానే చెప్పుకో తగ్గ మార్పులు ఏవీ లేకుండా కొనసాగింది. అప్పుడప్పుడే మెల్లమెల్లగా ఓ పెనుమార్పు చోటుచేసుకుంటూ వచ్చింది. ఆ మార్పును గమనించే సరికి మాకు కొంత సమయం పట్టింది. మందిరానికిగాని, గురుద్వారానికిగాని, చర్చికిగాని స్నేహితుల తో వెళ్ళాల్సి వస్తే భక్తి పూర్వకంగా తలవంచి నమస్కరించేది.

🕉

# 2. మా జీవితంలో దైవత్వం ఎలా ప్రవేశించింది!

అదంతా ఓ స్నేహితురాలు (యం)తో ఫోను సంభాషణతో ప్రారంభమైంది. ఆమె, ఆమె కుటుంబంతో మా కుటుంబానికి మంచి పరిచయం ఉంది. మా కుటుంబానికి ఆమె కుటుంబానికి ఎన్నో విషయాలలో సామ్యం ఉంది. కాని ఒకే ఒక విషయంలో లేదు. ఆమెకు మతసంబంధిత కార్యకలాపాలలో ప్రవేశము ఉండేది. మాకులేదు. మేము చాలాసార్లు ఆమె ఇంటికి వెళ్లి వస్తుండేవారము. ఒకరోజు ఆమె ఇంట్లో శ్రీ సత్యసాయి బాబా పూజ నిర్వహించింది. ఆరోజు మేము వెళ్లడం తటస్థించింది. అంతవరకు శ్రీ సత్యసాయి బాబా అంటే ఎవ్వరో డాలి కి తెలియదు. ఆ పూజ తరువాత ఆమెకు తెలిసింది ఒక్కటే: "ఆ ఫోటోలోని వ్యక్తి శ్రీ సత్యసాయి బాబా” అని.

1996లో డాలి వాళ్ల అమ్మ అమెరికాకు వచ్చింది. తిరిగి ఇండియా వెళ్ళేటప్పుడు లగేజీ (luggage) స్థలాభారం వలన కొన్ని వస్తువులు మాదగ్గరే వదిలేసి వెళ్లవలసి వచ్చింది. ఆ వదిలేసిన వస్తువులలో “సాయి సత్చరిత" అనే పుస్తకం ఒకటి. దానిపై శిరిడీ సాయిబాబా బొమ్మ ఒకటి ఉంది. ఈ పుస్తకం పొందే ముందు డాలి శిరిడీ సాయిబాబా గురించి విన్నదికానీ, చూడలేదు. ఆమెకు ఏమీ తెలియదు. డాలికి పెద్దగా పుస్తకాలు చదివే అలవాటు లేదు. ఉద్యోగంకు సరిపోను జ్ఞానం, సంఘజీవనానికి సరిపోను సాధారణ జ్ఞానం (general knowledge) కోసం చదివేది. ఆమె పని వద్ద తనకు అవసరమైన పఠనాన్ని పూర్తి చేయడానికి తీవ్రంగా ప్రయత్నించేది. ఉద్యోగంచేసే స్త్రీగా, ఇద్దరు పిల్లలకు తల్లిగా, ఆమె ఇంట్లో కొద్దిపాటి తీరిక సమయంలో పుస్తకాలు చదివేది. ఒకరోజు ఉదయం వాళ్ల అమ్మ వదిలేసి వెళ్లిన 'సాయి సత్చరిత' 'Sai Satcharita' పుస్తకం చదవడం ప్రారంభించింది. ప్రారంభించడమే తరువాయి ఆపుస్తకం ఆమెను అనూహ్యముగా ఆకర్షించింది. ప్రతిరోజు ఉదయం కొన్ని పేజీలు చదవడం ప్రారంభించింది.

సరిగ్గా ఈ సమయంలోనే ఆమెకు కొన్ని 'వివరించలేని సంఘటనలు' జరగడం ప్రారంభమయినవి. ఓరోజు డాలి స్నేహితురాలు శ్రీమతి (ఎమ్) మామూలుగా డాలికి ఫోను చేసింది. ఫోన్ సంభాషణలో డాలి మాట్లాడుతూ, “నీవు సత్యసాయి బాబాను నమ్ముతావని నాకు తెలుసు, అయితే షిర్డీ సాయిబాబాను కూడా నమ్ముతావా?'' అని అన్నది. శ్రీమతి (ఎమ్)

మాట్లాడుతూ, "సత్యసాయి బాబా పూర్వ జన్మలో షిర్డీ సాయిబాబాయే! ఎందుకలా అడుగుతున్నావ్?" అని అన్నది. డాలి మాట్లాడుతూ, "ఈమధ్యనే నాకు చాలా ఆసక్తికరమైన అనుభవాలు జరగడం ప్రారంభ మయ్యాయి" అని అనగానే, "ఆగు! ఇప్పుడే చెప్పొద్దు, మొదలు నేను మావారికి ఫోనులో నా కొచ్చిన కల గురించి మాట్లాడించాక నీ అనుభవాలు చెప్పుదువు గానీ" అని అన్నది. అప్పుడే శ్రీమతి (ఎమ్) గారి భర్త ఫోన్ అందుకొని "ఈ మధ్యే (ఎమ్) కు ఒక కల వచ్చిందనీ, ఆ కలలో శ్రీ సత్యసాయి బాబా తాను డాలి వాళ్ల ఇంటికి వెళుతున్నానని చెప్పాడని'" వివరించాడు. (ఎమ్) కు వచ్చిన కలలో బాబాను చూడటం సాధారణమయిన విషయం కాదు. ఈ కల ఆమెకు అసాధారణమయింది. అందుకే ఆమె ఆ కల గురించి తన భర్తతో వివరంగా చెప్పింది.

డాలి ఈ ఆశ్చర్యకరమైన 'వివరించలేని సంఘటనలు' ఆమెతో పంచుకుంది. మేము ఆశ్చర్య పోయినంతగా వాళ్లు ఆశ్చర్య పోలేదు. ఎందుకంటే "శ్రీ సత్యసాయి బాబా గురించిన అద్భుతమైన అనుభవాలను శ్రీ సాయి భక్తులు వారి అనుభవాలను గురించి పుస్తకాలలో వివరించి ఉన్నారట. అలాంటి కొన్ని పుస్తకాలు, వీడియో టేప్లు వాళ్ల దగ్గరున్నాయట. వారు ప్రస్తావించిన వీడియో టేపులలో ఒకటి చికాగోలో ఇటీవల తిరోగమనంలో (retreat) పంచుకోబడ్డది, ఈ అమెరికన్ సహచరుడు (హార్డ్ రాక్ కేఫ్ చైన్ యజమాని owner of Hard Rock Cafe chain) బాబా గురించి తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఆ వీడియో టేపు వాళ్ల వద్దనున్నది. మాకుగనక ఆసక్తి ఉన్నట్లయితే ఆ వీడియోటేప్లు, పుస్తకాలు వారినుండి తీసుకోవచ్చునని చెప్పాడు. డాలి ఎంతో శ్రద్ధ వహించి, వాళ్ల ఫ్రెండ్ ఇంటికి వెళ్లి, ఓ నాలుగైదు పుస్తకాలు, రెండు వీడియో టేపులూ మరియు శ్రీ సత్యసాయి, మరియు శ్రీషిర్డీ సాయిబాబా గారి ఫోటోలను తెచ్చుకున్నది.

ఈ సమయములోనే, ఒకటి రెండు ఆశ్చర్యకర అనుభవాలు డాలికి కలిగినవి. ఇంతకూ ఈ ఇద్దరు బాబాలు ఎవ్వరని అన్వేషించడం ప్రారంభించింది. తన స్నేహితురాలి దగ్గర తెచ్చుకున్న వీడియో టేప్లు ఎంతో ఆసక్తికరంగా తోచినవి. కొంతమంది వాళ్లకు కలిగిన అనుభవాల గురించి వ్రాసిన పుస్తకాలను కూడా చదివింది. మొదట్లో అవి ఆసక్తిదాయకంగా ఉండేవి. క్రమక్రమంగా ఆ ఆసక్తి పోయింది. కొన్ని రోజల తరువాత డాలి స్నేహితురాలు

(ఎమ్) పుస్తకాలు, వీడియో టేప్లు ఎలా ఉన్నాయని అడిగితే, "వాళ్ల అద్భుతమైన అనుభవాల గురించి చదివినప్పుడు, విన్నప్పుడు అవి ఆశ్చర్యకరంగానూ మరియు దేవుడున్నాడని నిరూపించేటట్లుగా ఉన్నాయని" డాలి సమాధాన మిచ్చింది. అంతేకాక తాను దేవునిపై నమ్మకం కలిగి ఉన్నానని చెప్పింది. డాలి యొక్క శ్రద్ధ అంతా బాబా ఎలా, ఎందుకు అలా అద్భుతాలను చేస్తున్నాడన్నది తెలుసుకోవాలని ఉండెను.

డాలి వ్యాఖ్యల ఫలితంగా ఎం డాలికి "సత్యసాయి సంభాషణ Sathya Sai Speaks" అనే శీర్షికతో కొన్ని విభిన్న పుస్తకాలను డాలికి ఇచ్చింది. డాలి తన పైన పేర్కొన్న ప్రశ్నలకు కొన్ని శీఘ్ర సమాధానాలను కనుగొనాలనే ఉద్దేశ్యంతో ఈ పుస్తకాలను చదివింది. తనకు కావలసిన సమాధానాలు లభించేకంటే ముందుగా తనకు కొన్ని ఆసక్తికరమైన అనుభవాలు జరగడం ప్రారంభమయ్యాయి. అందులో ఆశ్చర్యకరమైందేమిటంటే తాను ఏదో ఒక పుస్తకం తీసి ఓపేజీ చదవబోతే, ఆపేజీ క్రితంరోజు జరిగిన, చర్చించిన విషయమునకు సమాధానంగా అయి ఉండటం. "ఏదో అనుకోకుండా జరిగిందని" కొట్టి పారేయలేకపోతున్నాము. ఎందుకంటే నేను చదవబోయే విషయం, క్రితం రోజ ఏమాత్రం మార్పులేకుండా, తన మనస్సులోనున్న విషయమో, లేక తన కుటుంబ సభ్యులతో చర్చించింది అయి ఉండటమో జరుగుతుంది. పుస్తకంలో వివరించబడిన కొన్ని విషయాలు వేర్వేరు సందర్భములలో చెప్పబడి ఉన్నప్పటికీ, ఆ పుస్తకం ఎవ్వరు చదివినా, ఆ సమయానికి తగ్గట్టుగా ఒకసందేశం ఇచ్చినట్టుగా ఉండటం, లేకపోతే ఆ పరిస్థితులకు సరిగ్గా అదిసరిపోవడం లేకపోతే ఆ విషయాలే సరిగ్గా డాలి మనసులో ఉండినవి కావడం, చాలా విచిత్రంగానూ, ఎంతో ఆసక్తికరంగానూ అనిపించేవి. డాలి అలా చాలాసార్లు "ఓహ్! ఎంత విచిత్రం!" అని ఆశ్చర్యపోయేది. అలా క్రమం తప్పకుండా జరుగుతూ ఉంటే పరిస్థితులను జాగ్రత్తగా గమనించడం ప్రారంభించింది. అయితే ఈ సంఘటనల సారూప్యం, కలయిక సరిగ్గా సరిపోవడం అనేది కేవలం బాబా పుస్తకాలు చదివేటప్పుడు మాత్రమే జరిగేది. మరే పుస్తకమో, న్యూస్పేపరో చదువుచున్నప్పుడు భావ సారూప్యం ఉండేది కాదు. అందుకని డాలికి పుస్తకాలను క్రమముతప్పకుండా చదవాలనే బలమైన కోరిక కలుగుతుండేది.

అదేసమయంలో జరిగిన ఎన్నో సంఘటనలను అనుభవాలుగా ఈ క్రింద వివరించబడినవి. ఇంతకు ముందే మీకు చెప్పినట్లుగా ఆ అనుభవాలకు సరియైన కారణం ఏమిటో, దాని పరమార్థం ఏమిటో సరిగ్గా తెలియరాలేదు.

అలా సంఘటనలు ఒకదాని తరువాత మరొకటి జరుగుతుంటే, అవి డాలిని ఆధ్యాత్మిక మార్గం వైపుకు దారితీస్తున్నాయేమో అని అనుకున్నాము. అద్భుత సంఘటనలు జరగడం తక్కువ అయ్యాక బహుశా దేవుడు సహేతుకమైన విశ్వాసం డాలిలో అభివృద్ధి చెందడాన్ని చూసిన కారణం కావచ్చు. ఎందుకంటే దేవుడు తన ఉనికిని చాటుకోవడానికి అద్భుతాలు చేయవలసిన అవసరంలేదు.

పుస్తకాలలో కొన్ని పేజీలలో మాకు కావలసిన ప్రశ్నలకు సమాధానాలు లభించడానికి గల కారణాలను కూడా అన్వేషించ సాగాము. అక్కడ మాకు చాలా కారణాలు కనిపించాయి. పవిత్ర గ్రంథాలను డాలి చదవాలనీ భగవంతుడు ఆశించి అలా ఆసక్తి కలిగించాడేమోనన్నది ఒక కారణం. ఆమె అంతరాత్మపై ఈ సంఘటనల ప్రభావం బహుశా ఆమె అంతర్గత శక్తులను సాన పట్టడానికి కావచ్చునని ఊహించాము. ఆ పుస్తకాలు చదువుతున్నప్పుడు ఆమెకు లభించిన సందేశం కాని, మార్గదర్శకం కానీ బహుశా దేవుడు మమ్మల్ని సరియైన దారిలో పెట్టడానికేనేమో!

పైన చెప్పబడినవన్నీ మా యొక్క ఊహాగానాలు మాత్రమే. ఒక పుస్తకం చదువుతుంటే మాకర్థమైంది ఏమిటంటే మాకు జరిగిన సంఘటనలను అద్భుతాలు అని కాని, వివరించలేని సంఘటనలు అని కాని పిలవడం తప్పు. ఆ పుస్తకంలో చెప్పబడింది ఏమిటంటే మనం దైనందిన జీవితంలో ఎన్నో అద్భుతాలు చూస్తూ ఉంటాము. కానీ వాస్తవానికి అవి అద్భుతాలని వాటిని మనము పరిగణించము. ఉదాహరణకు 'నీలిఆకాశం', 'తెల్లనిమేఘాలు', 'పచ్చఆకులు', 'మన రెండు కళ్ళు', 'మనశరీరం పనితీరు' ఇవన్నీ అద్భుతాలు కావా? అన్పించవా? మాకు జరిగిన అనుభవాలన్నింటిని మేము అద్భుతాలు అని పిలిచాము కాబట్టి, మాకు తెలిసింది ఏమిటంటే అద్భుతాలు అన్పించే ఆ చర్యలన్నీ దేవుడి లీలలు అని, అయితే ఆ చర్యలన్నియూ ఏదో ఒక కారణం, పరమార్థం లేకుండా మాత్రము ఉండవు.

'అతడి' యొక్క ప్రతి ఆట, మానవుని మనస్సుకు అర్థం కాకపోయినప్పటికీ దానికి ఏదో ఒక పరమార్థం ఉంటుంది. మేము నేర్చుకున్న అనేక అభ్యాసాలలోకి వెళ్ళకముందు కొన్ని నా ప్రారంభ ఆశ్చర్యకర అనుభవాల రుచిని మీకు అందించాలని ఈ క్రింది 'వివరించలేని సంఘటనలు' మీ ముందు ఉంచుతున్నాము.

## **ప్రారంభ అనుభవాలు** (జనవరి, 1997 నుండి డిసెంబర్, 1997)

మొదట్లో మాకు కలిగిన అనుభవాల ప్రాముఖ్యత తెలియక మేము వాటిని డాక్యుమెంట్ (document) చేయలేదు (వ్రాసి పెట్టలేదు). జరిగిన అనుభవాలను వ్రాయడంలో, రికార్డు చేయడములో తేది మరియు నెల కరెక్టుగా వ్రాయడం ఈ సంవత్సరపు చివరి నుండి ప్రారంభమైంది. అందుకే కొన్ని అనుభవాలను గుర్తుతెచ్చుకొని వ్రాసేటప్పుడు వాటి తేది, నెలలను సుమారుగా ఇచ్చాము.

## **అనుభవము 1**, (1997 జనవరి / ఫిబ్రవరి మధ్యకాలంలో)

చాల ఏండ్లుగా డాలి ఉద్యోగానికి వెళ్ళేముందు మా ఇంట్లో చిన్న పూజ మందిరంలో అగర్బత్తీలు వెలిగించడం అలవాటుగా ఉండేది. ఆరోజు అగరబత్తీలు వెలిగించేటప్పటికి అగ్గిపెట్టెలో పుల్లలన్నీ అయిపోయాయి. మరుసటి రోజు పూజ కోసం క్రింది హాల్లోకి పోయి సరిపోయినన్ని అగ్గిపెట్టెలు తీసుకొని, పూజా మందిరంలో పెట్టాలనుకుంది. ఆ తరువాత ఉద్యోగానికి వెళ్ళి ఆ విషయం మరచిపోయింది. మరుసటి రోజు యథాలాపంగా పూజ గదిలో అగ్గిపెట్టెలుండే డ్రాయర్ తెరచి చూస్తూ తాను అగ్గిపెట్టెలు తేవడం మర్చిపోయానని గుర్తుకు తెచ్చుకుంది. అయితే ఆమె ఆశ్చర్యానికి అక్కడ ఒక అగ్గిపుల్ల నాలుగు ఇంచ్ల పొడవుండి (దాదాపు మామూలు అగ్గిపుల్లకు రెండింతలుగా ఉంటుంది), దాని తల అసాధారణంగా 'వెండి టిప్' (silver tip) కలిగి ఉన్నది. అసలు ఆసైజ్ అగ్గిపుల్ల అసాధారణమైన సిల్వర్ టిప్ కలిగి మా పూజ గదిలోకి ఎలా వచ్చిందో మాకు తెలియదు. డాలి ఆ అగ్గిపుల్లను నాకు చూపించి, ఎక్కడినుండి వచ్చిందని అడిగింది. మేమంతా ఆశ్చర్యపోయాము. ఆ రోజుకు ఆ అగ్గిపుల్లతో పూజ పూర్తి చేసింది.

**అనుభవము–2** (1997 ఫిబ్రవరి, 21 తేదిలో కొంచెం మార్పు ఉండవచ్చు)

డాలి మాటల్లో..

నేనొక ముఖ్యమైన మీటింగ్ (meeting) కు హాజరు కావడానికి నా కంప్యూటర్పై Power Point Presentation తయారుచేస్తున్నాను. ఈ పవర్ పాయింట్ స్లైడ్స్ (slides) అన్నీ, కలర్లో చేయవలసినవి. వాటిని కంప్యూటర్ ప్రింటింగ్ కు ఇద్దామని రెడీ చేసిపెట్టి, ఒక్క నిమిషం లేడీస్ బాత్రూం కు వెళ్లాను. తిరిగి వచ్చి 'ప్రింట్' కమాండ్ ఇచ్చాను. వచ్చిన రంగులు నన్ను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. నేనిచ్చింది ఒక కలర్ స్కీం (color scheme), వచ్చిన ప్రింట్ మరొక కలర్ స్కీం లో ఉంది. అసలు అలాంటి కమాండ్ (command) కంప్యూటర్ కి నేనివ్వలేదు. వచ్చిన ప్రింట్ కూడ అద్భుతంగా, ఆకర్షణీయంగా నీలిరంగు, లేత అరుణకాంతి మరియు ఆకుపచ్చని రంగులో ఉంది. ప్రింట్లో ఉన్న కలర్ స్కీం, స్క్రీన్ పై ఉన్న కలర్ స్కీం లా లేదు. ఇది చాలా ఆశ్చర్యం కలిగించింది. కళ్లప్పగించి అలాగే స్క్రీన్ ను చూస్తున్నాను... స్క్రీన్ పైనున్న కలర్ స్కీం ఒరిజినల్ కలర్లోకి మారిపోయింది! ఇలా కావడంలో ఏమి అర్థంలేదనుకున్నాను. ఆ స్లైడ్స్ పై కేవలం రెండు కలర్ స్కీంస్ మాత్రమే సాధ్యం. మూడు కాదు. ఆశ్చర్యంతో అర్థం కాక మా స్టాఫ్ ఒక కంప్యూటర్ నిపుణుడి ని (expert) పిలిచి కలర్ స్క్రీన్ పై స్లైడ్ కు సంబంధించి ఏదైనా విషయంలో తనకుతానుగా కలర్ స్కీం మార్చుకునే అవకాశం ఉందా? అని అడిగాను. జరిగిన విషయం ఏమీ చెప్పకుండా తాను తన అడ్వాన్స్డ్ కంప్యూటర్పైగాని, నా కంప్యూటర్పైగాని గ్లోబు (Globe) పై మూడు రంగుల కలర్ స్కీంస్ సృష్టించగలదా? అని అడిగాను. అది నా కంప్యూటర్పై సాధ్యం కాదని చెప్పి తన అడ్వాన్స్డ్ కంప్యూటర్పై ఓ గంటసేపు ప్రయత్నించి, విఫలమై అలా సాధ్యంకాదని, దానికోసం మరో సాఫ్ట్వేర్ (software) కొంటేగాని అలా జరగదని చెప్పింది.

**అనుభవము 3** (1997 ప్రారంభంలో, సరియైన తేదీ జ్ఞాపకంలేదు)

డాలి మాటల్లో..

ఒక నెలలో దాదాపు వారం రోజులపైన సరిగ్గా అర్థరాత్రి దాటాక 2:23 గంటలకు మెలకువ వచ్చేది. అది ఎలాంటి మెలకువ అంటే నిద్ర మబ్బులేని, పూర్తిస్థాయి మెలకువ. ఏ చప్పుడు, ఏ అలారం సూచన లేకుండా సరిగ్గా

నిమిషం ఎక్కువ, నిమిషం తక్కువ కాకుండా అదే టైమ్ కు మెలుకువ రావడం ఆశ్చర్యం కలిగించింది. అలా కొన్ని నెలల్లో చాలా సార్లు జరిగింది.

**అనుభవము 4** (1997 మార్చ్ నెలల్లో కొన్ని సార్లు)

డాలి మిత్రురాలు (ఎమ్) సత్యసాయి బాబాపై వ్రాసిన కొన్ని పుస్తకాలను డాలికి ఇచ్చింది. మధ్యాహ్న భోజనంలో చదువుతాను అనుకుని, ఆ పుస్తకాల్లో ఒకదాన్ని ఉద్యోగానికి తీసుకువెళ్ళింది. ఆ రోజు సాయంత్రం ఇంటికి వెళ్తుతూ మార్గ మధ్యలో మా అమ్మాయి రేషంను టెన్నిస్ క్లాస్ ముగిసాక, తీసుకొని వద్దామనుకుంది. దాదాపు నాలుగు గంటలకు డాలికి కొంత తీరిక టైం దొరికింది. ఆ గంట సమయం కోసం ఏదో కొత్త పుస్తకం చదివే బదులు జాన్ హిస్లోప్ (John Hislop) రచించిన "నేను మరియు బాబా Me and my Baba" అనే పుస్తకం తీసి చదవడానికి ఉపక్రమించింది. కొంతసేపు చదివిన తరువాత టైమ్ చూస్తే కేవలం 4-20 మాత్రమే అవుతున్నది. తిరిగి చదవడం ప్రారంభించింది. కొద్ది క్షణాలు ఆగి మళ్ళీ గడియారం చూస్తే అప్పుడు సమయం 4-23 మాత్రమే చూపించింది. కేవలం 3 నిమిషాల వ్యవధి చాలాసేపు అయ్యిందనిపించింది. తిరిగి చదవడం ప్రారంభించింది. కొంతసేపు చదివాక సమయం 5-00 అయ్యి వుండవచ్చునని చూసింది. గడియారం ఇంకా 4- 23నే సూచించింది. బహుశా గడియారం ఆగి పోయిందేమో అనుకుందామె. కాని ఒక క్షణం నిర్ఘాంత పోయే విషయం జరిగింది. సెకండ్ల కాలం సూచించే ముల్లు వెనుకకు తిరగడం ప్రారంభించింది. గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయింది. ఓ పది సెకండ్లు వెనక్కి వెళ్ళి పదిసెకండ్లు ముందుకు తిరగడం ప్రారంభించింది. ఇలా కొన్ని సార్లు జరిగి ఆగిపోయింది. అది చూసి డాలి 'అసహజమైన విషయాలు కనిపిస్తున్నాయి' అని భయపడినది. అది అంత మంచి విషయం కాదనిపించింది. బ్రీఫ్ కేస్ (Brief case) తీసుకొని బయలుదేరింది. మరుసటి రోజు ఆఫీసుకు వెళ్ళి గడియారం చూస్తే తన రిస్టువాచ్లో (wrist watch) టైమ్ ఆ గోడగడియారంలో టైమ్ ఒకేలాగ ఉన్నది. ఆఫీసు పనివేళలు ముగిసాక జానిటర్ (janitor) తప్ప ఎవ్వరూ ఆఫీసుకు వెళ్లరు. జానిటర్ ఒకవేళ వెళ్లినా ఆ గడియారం సర్దుబాటు చేసే అవసరం అతనికి లేదు. దాదాపుగా ఒక సంవత్సరం అయ్యింది. ఇప్పటికీ అది సరిగ్గానే నడుస్తున్నది.

**అనుభవం 5** (1997 ఏప్రెల్ మొదటి వారం)

డాలి పరిభాషలో....

ఓరోజ ఉదయం ఆఫీసుకు బయలుదేరి కారు పార్కింగ్ (అది అంతా విశాలమైన స్థలం) చేసి, ఆఫీసు బిల్డింగ్ వైపుకు నడుస్తున్నాను. దాదాపు నా ముఖానికి చాలా దగ్గరగా దగ దగా మెరిసే ముత్యం ఆకారంలో సూక్షజీవులు (దోమల వలె ఉంటాయి కాని అవి చాలా అందంగా, ఆకర్షణీయంగా ఉంటాయి) ఒక గుత్తిలాగా ఏర్పడి కళ్ళ ముందు ఒక ఆనందకరమైన, ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగించాయి. అవి ఏమిటి, ఎక్కడ నుండి వచ్చాయని చూసేసరికి గాలిలో కలసి మాయమైపోయాయి.

**అనుభవము - 6** (1997 ఏప్రిల్ మధ్య కాలంలో)

డాలి మాటల్లో....

ఆరోజ ప్రాతఃకాలంలో పూజ గదిలోకి వెళ్ళుతూ నేను నా మనస్సులో ఇలా అనుకుంటున్నాను. "నేను ప్రతిరోజ ఒక అగర్ బత్తి వెలిగిస్తున్నాను. అది ఎవరికి సమర్పించినట్లు? నేను ఎవ్వరిని నమ్ముతాను? షిర్డీ బాబానా? సత్యసాయిబాబానా?" అలా మనస్సులో అనుకుంటూ పూజ మందిరంలోకి వెళ్లాను. క్రితం రోజ వెలిగించిన అగర్ బత్తి పూర్తిగా కాలిపోయిన తరువాత దాని అడుగు భాగం అగరబత్తీల స్టాండు పైభాగంలో నుండి స్పష్టంగా, చాలా నీటుగా రెండుగా విడిపోయి ఉంది. ఆశ్చర్యంగా నా మనస్సులో వచ్చిన ఆలోచనకు ఆ పోలిక సరిపోయింది. నా ఆలోచనకు సమాధానం లభించినట్లయింది.

**అనుభవము 7** (1997 ఏప్రిల్)

డాలి మాటల్లో......

ఓరోజ నేను ఉద్యోగానికి రెడీ అవుతూ ఇలా ఆలోచిస్తున్నాను. చాలా రకాల బంగారు నగలు ఉండి ఏమి లాభం నేను వాటిని ధరించనప్పుడు? బహుశా ఫలానా ఆభరణం ధరించినప్పుడు మంచో చెడో జరగడం వల్లనో, లేక అవి వేసుకొని ఉద్యోగానికి వెళ్లడం ఆడంబరంగా ఉంటుందని వేసుకోవడంలేదు. నామనస్సులో నేను ఇలా అనుకున్నాను. "ఏది నాకు అదృష్టకరమైనదో దానినే నేను ధరిస్తాను" అలా ఆలోచిస్తూ నేను కాటుక డబ్బా

ఉన్న స్టోరేజ్ కేసు (storage case) ను చేతిలోకి తీసుకొని కాటుక డబ్బా ను తీయడానికి స్టోరేజ్ కేసు ను విప్పుబోతుండగా ఒకలేత పింక్ ఆకారంలో ఉండే ప్లాస్టిక్ ముత్యం కాటుక డబ్బాతో పాటు క్రిందపడింది.

అది నిజమైన ముత్యం కాదు. నేను ఆశ్చర్యపోయాను. నా ఆశర్యం ఆ ముత్యం చూసికాదు. నామనస్సులో అనుకున్నదే తడువుగా ఆ ముత్యం వెంటనే కళ్ల ముందు అంత ఊహించని స్థలంనుండి పడిపోవడము. పిల్లలేమైనా ఆ ప్లాస్టిక్ ముత్యం కాటుక డబ్బాలో పెట్టారేమోనని అడిగాను. వాళ్లకు ఏమీ తెలియదని అన్నారు. ఇదంతా ప్రక్కనే పని చేసుకుంటున్న జ్ఞాని చూస్తూ ఉన్నాడు. నా మనస్సులో వచ్చిన ఆలోచనలను దాని వెంటనే ఇలా కాకతాళీయంగా ప్లాస్టిక్ ముత్యం పడిపోవడం రెండింటికి సంబంధం గురించి నేను జ్ఞానితో మాట్లాడాను. తరువాత ఆ ముత్యం పూజ మందిరంలో అలా లభించిన వస్తువుల వరుసలో ఉంచాను.

## **అనుభవము - 8** (1997 జూన్ 23)

మా ఇంట్లో ఒకే ఒక ఫోన్ కనెక్షన్ ఉంది. ఒకే ఫోన్ నెంబర్. కాని ఇంట్లో 5 ఫోన్లు ఉన్నాయి. 1997 ఎండాకాలంలో డాలి మేనకోడలు 'సోను' (Sonu) మా దగ్గరకు వచ్చింది. మా పిల్లలు రేషం మరియు శోభన్ల కు కూడా ఎండాకాలం సెలవులు. నేను మరియు డాలి ఉద్యోగానికి వెళ్లితే, వాళ్లు ఇంట్లో ఉండేవారు. రోజుకు రెండుసార్లు ఉదయం 10-00 గంటలకు మళ్లీ మధ్యాహ్నం 2-30 గంటలకు కేవలం మా బెడ్రూంలో (bedroom) ఫోన్ మాత్రం మ్రోగేదని, కాని మిగతా ఫోన్లు మ్రోగక పోవడం పిల్లలు గమనించారు. మేము మొదటగా అనుకున్నదేమిటంటే, మిగతా ఫోన్లలో ఏదో లోపం ఉందని, లేక వాటికి ఉండే అవుట్లెట్ కనెక్షన్లో (phone outlet connection) లోపం ఉండవచ్చునని. పిల్లలు మాకు చెప్పిందేమిటంటే 10-00 గంటలకు, 2-30 గంటలకు తప్ప మిగతా సమయంలో ఫోన్ కనుక వస్తే ఇంట్లో అన్ని ఫోన్లు మ్రోగేవని చెప్పారు. అందువల్ల బెడ్రూం ఫోనుతప్ప మిగతా ఫోన్లలో లోపం ఉందనే అనుమానం మాకు పోయింది. ఇదంతా మాకు ఏమీ అర్థం కాకపోవడంవలన మేము దానిని పట్టించుకోలేదు. ఒక సెలవు రోజ మేమందరం ఇంట్లోనే ఉన్నాము. బెడ్రూం ఫోనుమాత్రం రింగ్ అవుతూంది. నేను పై గదిలోకి పరిగెత్తాను. కాని మ్రోగడం ఆగిపోయింది. ఇలా రెండు, మూడుసార్లు జరిగింది. ఈ సమస్య ఏమిటో తెలుసుకోవడానికి మేము దగ్గర లో ఉండే ఓ మిత్రునికి, చాలా

దూరంలో ఉండే మరొక మిత్రునికి చెప్పి, ఫోను చేయమన్నాము. ఆ ఫోనుకాల్స్ ద్వారా ఆ సమస్య లోకల్ ఫోన్ వల్లనా? లేక నాన్-లోకల్ ఫోన్ వల్లనా? అని తెలుసుకునే అవకాశం ఉంది. సమస్య ఆ రెండింటి వల్ల కాదని తెలిసింది. ఫోనులో మాట్లాడుతుండగా పైగదిలో ఫోన్ మ్రోగింది. ఒకరోజు మా పిల్లవాడు ఇది ఎంత అర్థంలేని విషయమంటే మా ఇంటికున్నది ఒకే ఫోన్కనెక్షన్. ఒకే లైన్. ఫోన్ ఎంగేజ్లో ఉండగా మరొక్క కాల్ ఎలా వచ్చింది. ఫోన్ కంపెనీకి ఫోన్ చేసి, తెలుసుకుంటే వాళ్లు కూడా దానికి కారణాలు కనుక్కో లేక పోయారు.

మా బెడ్రూంలో ఓ కంప్యూటర్ ఉంది. మేము కంప్యూటర్పై వర్కు చేస్తున్నప్పుడు కంప్యూటర్ కు కనెక్ట్ చేసి ఫోన్ కనెక్షన్ ను తీసి వేస్తాము. ఒకసారి బెడ్రూంలో ఫోను మ్రోగితే మా అబ్బాయి ఫోన్కాల్ రిసీవ్ చేసుకోవడానికి వెళ్లాడు. ఆశ్చర్యం ఏమిటంటే ఫోన్ కనెక్షన్ కంప్యూటర్ కు ఉంది. ఫోన్ ప్లగ్కు ఉండే కనెక్షన్ లేక పోయినా ఫోన్ మ్రోగింది. ఫోన్ కనెక్షన్ లేకున్నా మ్రోగడం ఏమాత్రం అర్థంలేని విషయము. ఒకసారి ఫోన్కాల్ వెంటనే అందుకున్నాను. రిసీవర్ ఏత్తినప్పటికీ ఫోన్ మ్రోగుతూనే ఉంది. అవతల ఎవ్వరూలేరు.

చివరికి ఒక రోజు మా మేడలో ఫోన్ ప్లగ్ తీసి వేశాము. మామూలుగా వచ్చే ఫోన్ కాల్స్ ఆగిపోయాయి. కానీ 10-00 గంటలకు, 2-30 గంటలకు మ్రోగడం ఆగలేదు.

ఆగస్టు నెలలో ఒకరోజు ప్లగ్ తీసివేయడంతోపాటు, ఫోన్ బ్యాటరీ కూడా తీసివేసాము. ఇక ఆ రోజునుండి ఈ ఫోను తతంగం ఆగిపోయింది. అలా ఫోను భాగోతం ఎలా ఎందుకు జరిగిందనేది మాకింకా అర్థంకాని విషయమే.

## అద్భుతంగా తప్పిన కారు ప్రమాదం (1997 జూన్ మొదటి వారం)

ఒకరోజు నేను (జ్ఞాని) బిజినెస్ ట్రిప్ (trip) వలన ఇండియానా ప్రాంతం నుండి కారులో వస్తున్నాను. దాదాపుగా మా ఇంటికి 30 మైళ్ల దూరంలో ఉన్నాను. కారులో కూర్చొని డ్రైవ్ చేస్తూ సీట్ బెల్ట్ పెట్టుకోవడం మర్చిపోయాను. నేను ప్రయాణిస్తున్న ఆ రోడ్డు ఇరువైపులా లోతైన గుంతలు (వర్షపు నీరు ప్రవహించడానికి) ఉన్నాయి. ముందు మరొక్క కారు ప్రయాణం చేస్తున్నది. ఒక క్షణం రేడియో స్టేషన్ మార్చడానికి నేను నా దృష్టిని డ్రైవింగ్ నుండి కారు లోపలికి మరల్చాను. నేను తల ఎత్తి చూసేంత లోపు వంద గజాల దూరంలో ఓ కారు నేను ఉన్న లేన్లోనే నాకు ఎదురుగా వేగంగా దూసుకొస్తున్నది.

కనురెప్పపాటులో నేను నా కారును కుడివైపుకు స్టీరింగ్ త్రిప్పి, బ్రేక్ వేశాను. ఆ వేగానికి నా కారు గుండ్రగా బొంగరంలా తిరిగి కీచ్ మనే పెద్ద శబ్దంతో చివరకు రోడ్డు దాటి ఎడమవైపు పొలంలోకి వెళ్లి ఆగింది. 'అంతా అయిపోయింది' అని అనుకున్న నేను ఏ మాత్రం చిన్న గాయం లేకుండా కారుకు కూడా ఏలాంటి నష్టం లేకుండా క్షేమంగా ఉన్నాను. నా వెనకాలే వచ్చిన వ్యాన్ డ్రైవర్ ఈ సంఘటన చూసి, వ్యాన్ ఆపి అదొక అద్భుతమైన డ్రైవింగ్ అని, అలాంటి కారు ప్రమాదంనుండి రక్షింపబడటం అద్భుతం అని చెప్పింది. ఇంతటి షాకుకు గురిచేసిన ఎదురుగా కారును తప్పు లేన్‌లో డ్రైవ్ చేసిన స్త్రీ తిరిగి వచ్చి కారుఆపి తనను క్షమించమని, దీనికంతటికి కారణం తానేనని ఆ డ్రైవింగ్ సమయంలో తన కళ్లు మంటలు లేచాయని, తనకేమీ కన్పించలేదని తను ఎటు వెళ్తుందో తెలియకుండా వచ్చానని చెప్పింది. ఆశ్చర్యం ఏమిటంటే నా కారు రోడ్డు దిగిన స్థలం నుండి రోడ్డు ఇరువైపులా వర్షపు నీరు పోవడానికి ఉండే గుంతలు లేవు. రోడ్డు కిరువైపులా చదునుగా ఉంది.. షాకు నుండి తేరుకొని మెల్లగా ఇంటిదారి పట్టాను. జరిగిన సంఘటన గురించి ఇంట్లో అందరికీ చెప్పి దేవుడు నన్ను రక్షించినందుకు కృతజ్ఞతలు సమర్పించుకున్నాను.

## **అనుభవం 9** (ఆగస్టు 1997 )

డాలి ఆరోజు బిజినెస్ ట్రిప్ వలన వాషింగ్టన్ డి.సి.కి వెళ్లింది. మార్గమధ్యంలో చదవొచ్చునని కొన్ని పుస్తకాలు తీసుకెళ్లింది. హోటల్ రూంలో సత్యసాయి బాబా పుస్తకంలోని ఓ అధ్యాయం చదువుతోంది. అందులో బాబా పరమ శివుని విగ్రహ ప్రతిష్ఠ చేయడానికి ఓ ఆలయానికి విచ్చేశారు. అక్కడున్న ప్రేక్షకులతో బాబా అంటున్నారు. "ఈ విగ్రహం తయారు కావడానికి 18 ఏండ్లు పట్టింది. 18 అనే సంఖ్య శుభమైనది. అలా కావడానికి ఒక నిర్దిష్టమైన కారణం ఉంది." ఇలా చెప్తూ వెళ్తున్నారు. సరిగ్గా అదే సమయములో డాలికి ఒక స్వరం వినిపించింది. "నీ ఉంగరంలో ఉన్న వజ్రాలను లెక్కపెట్టు, ఆ ఉంగరం కూడా నీకు అదృష్టమైనదే, అందులో 18 వజ్రాలు ఉన్నాయి." డాలి చదవడం ఆపి తన ఉంగరంలో ఉన్న వజ్రాలను లెక్కపెట్టింది. సరిగ్గా అవి పద్దెనిమిదే ఉన్నాయి. మొట్టమొదటి సారిగా ఆమె గమనించింది ఏమిటంటే తన ఉంగరంలో ఉండాల్సిన 19 వజ్రాలలో ఒక వజ్రం ఎక్కడో పోయింది. ఆ తప్పిపోయిన వజ్రంను తిరిగి ఉంగరంలో పెట్టించాలనే ఆలోచన డాలికి ఇక కలుగలేదు.

తరువాత ఆమె తెలుసుకొన్నదేమంటే వేదగ్రంథాలలో తొమ్మిది మరియు తొమ్మిది గుణిజాలు (9, 18, 27, 36, 45) శుభమైనవనీ. ఈ అనుభవము తనకు తొమ్మిదో అనుభవం కావడం విచిత్రం.

## అనుభవం – 10 (సెప్టెంబర్, 1997)

ఆరోజు శనివారం మా పిల్లలు టెన్నిస్ క్లాస్కు 10-00 గంటలకు పోవాల్సి ఉంది. 10 నిమిషాలు తక్కువ 10-00 గంటలకు వెళ్ళవలసి ఉంది. వెళ్లి కారులో కూర్చొని కారులో ఉన్న డిజిటల్ వాచ్ చూస్తే సమయం 10-26 అవుతోంది. “ఇదేమిటి? ఈ డిజిటల్ వాచ్ (digital watch) ఇంత వేగంగా పోతోంది!" అని పిల్లలు అన్నారు. డాలి ఆశ్చర్యం వెలిబుచ్చింది. సాధారణంగా వాటిలో "సెల్" లేక బ్యాటరీ ఫవర్ వీక్ అయితే టైమ్ మెల్లగా చూపవచ్చు, గంటగంటకు టైమ్ ఇంకా మెల్లమెల్లగా తగ్గిపోతుంది. అయితే ఎన్నో దినాల తరువాత కూడా ఈ డిజిటల్ వాచ్ లో టైమ్ సరిగ్గా 36 నిమిషాల తేడాయే చూపుతోంది.

## అనుభవం – 11

ఆరోజు ఆదివారం ఉదయం డాలి 6-30కి నిద్రలేచి, స్నానాదుల తరువాత పూజ చేసింది. మామూలుగా పూజ తరువాత బాబా విభూతిని చేతి ఉంగరపు వేలితో అంటుకొని నొసటిపై పెట్టుకుంటుంది. ఆరోజు కూడా ఉంగరపు వేలితో విభూతి తీసుకొని పెట్టుకోబోగా మధ్య వేలికి గుండ్రంగా (ఫర్ఫెక్ట్ సర్కిల్) విభూతి అంటింది. ఆశ్చర్యంతో పరిగెత్తి వచ్చి నాకు చూపించింది. చాలా నీట్ గా గుండ్రంగా విభూతి దట్టంగా మధ్య వేలికి అంటి ఉంది. దేవుడు చూపించిన అద్భుతమైన ఘటనను కళ్లారా చూసాము.

## అనుభవము 12 (అక్టోబర్, 23 1997)

(చాలా విశిష్టమైన సార్థకత కలిగిన అనుభవం) డాలి పరిభాషలో....

అప్పుడు రాత్రి 9-09 నిమిషాలు. పిల్లలు టి.వి. చూస్తున్నారు. నేను హోవార్డ్ మర్ఫెట్ (Howard Murphet) రచించిన 'దారి ఎక్కడ అంతమవుతుంది Where the road ends' అనే పుస్తకం చదువు చున్నాను. ఆ పుస్తకం పై సత్యసాయి బాబా చిత్రపటం నిలబడిన ఫోజులో ఉంది. ఆ చిత్రపటంలో బాబాగారి పాదం బొటనవేలు ఒకటి వారు ధరించిన పొడవు

జబ్బా వస్త్రం బయటికి కనిపిస్తున్నది. ఆ సమయంలో నాకు బాబాపై చాలా భక్తిభావం పొంగి పాదంను స్పర్శించి మ్రొక్కాలనుకున్నాను. పాదంను స్పర్శించి భక్తితో కళ్లు మూసుకున్నాను. వెంటనే కళ్లముందు ఒక గుండ్రని నీలిరంగు చక్రం ఏర్పడింది. చక్రం మధ్యలో ఒక నక్షత్రం ధగధగ మెరిసిపోతున్న కాంతి కళ్లముందున్నట్లుగా అనిపించింది. ఈ కాంతి వలయం అలా సుదూరంగా వెళ్లి మరింత కాంతివంతంగా వెలిగింది. ఆ వెలిగిన కాంతివలయం ఎంత అద్భుతంగా వెలిగిందంటే నేను "Oh my God!, Oh my God!" అని మనస్సులో అనుకున్నాను. అది అమితానందమో, భయమో తెలియదు, కానీ వెంటనే కళ్లు తెరిచాను. ఈ అనుభవం నాకు చాలా శక్తివంతమైనది మరియు లోతైనది. ఎన్నో రకాల ఆలోచనలు, ప్రశ్నలు ఉదయించినవి. ప్రతిఒక్కరిలో దేవుడు అంతర్లీనమై ఉంటాడనిపించింది. ఈ అనుభవం తాలూకు గుర్తులు చాలా రోజుల వరకు ముద్ర చెరగలేదు. నాకు ఇంతకుముందు జరిగిన అనుభవాలు అన్నీకూడా దైవత్వంవల్ల కలిగినవే అని నిర్ధారించుకున్నాను. ఈ పుస్తకాల్లో వ్రాసినట్లుగా శ్రీ సత్యసాయి బాబా అవతార పురుషుడే అనిపిస్తుంది.

## **అనుభవము 13** (అక్టోబర్ 1997)

మా ఇంటి బేస్మెంట్ లో ఓ చిన్నరూమ్ లో కుట్టుమిషన్ ఉంది. అది మాకు అదనపు గది, అందులో ఒక అదనపు పరుపు కూడా ఉంది. ఓరోజు ఆ గదిలో డాలి ఏదో పనిచేస్తుండగా, ఓ అందమైన మెరిసే చెవికమ్మ కనిపించింది. ఆ కమ్మమధ్యలో ముత్యం ఉంది. చుట్టూ మెరిసే డైమండ్ లాంటి రాళ్లున్నాయి. దానికి చెవికమ్మకు ఉండే స్క్రూ పెట్టే ఉంది. అంటే అది జారిపడిపోయింది కాదన్నమాట. అయినా డాలి తనకు తెలిసిన వారందరినీ వారి కమ్మ ఒకవేళ పోయిందేమోనని అడిగింది. కానీ అది వాళ్లెవరిదీ కాదని తెలిసింది. దీని తరువాత నేను (జ్ఞాని) బిజినెస్ పనిపై వెళ్లాను. తదనంతరము డాలి కంపెనీ E-Mail ద్వారా నాకు క్రింది లెటర్ పంపింది.

వీరికి: Grbaile MIDVM 01

నుండి: Dmbaile MIDVM 01

తేదీ & సమయం: 1997-10-21, 08:55:17

జ్ఞానీ, నాకు ఆ రోజు రూమ్ లో దొరికిన ముత్యపు డైమెండ్ చెవి కమ్మను జె.సి. పెన్నీ జ్యువెలరీ (JCPenny jewelry) షాపుకు తీసుకెళ్లి అవి నిజమైన డైమెండా? లేక నకిలీవా? అని తెలుసుకుందామని వెళ్లాను. నేను అనవసరంగా షాపుకు వెళ్తున్నాననిపించింది. అది ఎవ్వరిదీ, ఎలావచ్చిందీ నాకు తెలియదు. అయినా ముందుకు సాగాను. ఏమైందో తెలుసా! ఒక రాయిని డైమెండా? కాదా? అని తెలుసుకోడానికి వాళ్లు ఒక ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఉపయోగిస్తారు. అందులోని ముల్లు ఎడమవైపు (పచ్చకలర్ వైపు) తిరిగితే అది డైమండ్ అనీ, కుడివైపు - (రెడ్ ఫీల్డ్ వైపు తిరిగితే) అది మామూలు రాయి అని నిర్ధారిస్తారు. ఈ ఎలక్ట్రానిక్ పరికరంతో ఆడైమెండ్ను ప్రెస్ చేస్తారు. దానితో ఆ పరికరంలో ముల్లు అది డైమండా? కాదా? అని చూపిస్తుంది.

ఆ షాపులోని స్త్రీ ఆ డైమెండ్పై ఎలక్ట్రానిక్ పరికరాన్ని తీసి స్టార్ట్ బటన్ వత్తి ఆన్ చేశారు. కాని ముల్లు ఎటూ తిరగక మధ్యలోనే ఆగిపోయింది. ఎలక్ట్రానిక్ పరికరం పనిచేయడం లేదా? అని అనుమానంవచ్చి, నా ఉంగరం తీసుకొని టెస్ట్ చేసింది. అది కరెక్టుగా డైమండ్ అనీ ముల్లు సూచించింది. అది మాత్రమే కాక నా వేలికి ఉన్న 'నీలి పుష్యరాగాన్ని' (బ్లూ టోఫజ్) గోమేధికాన్ని (జిర్కోసియమ్) కూడా పరిశీలించమని ఇచ్చాను. అవి సింథటిక్ పీస్ (నకిలీ) అని పరికరం సూచించింది. దీన్ని బట్టి ఆ పరికరం పని చేస్తోందని తెలిసింది. మళ్ళీ నాకు దొరికిన చెవి కమ్మపై మరొక సారి పరిశీలించి చూసింది. ముల్లు ఎక్కడా కదలలేదు. ఆమె మరియు నేను ఇద్దరమూ ఆశ్చర్యపోయాము. "ఇదేంటో నాకు అర్థం కావడం లేదు" అని అన్నది. ఇది నిజమైనదైనా, లేక మామూలుదైనా కావచ్చు. గతంలో జరిగిన సంఘటనల దృష్ట్యా నాకు ఈవిషయం అర్థమై పోయింది. ఓం సాయి గురవే నమః

ఏం జ్ఞాని, నీకేమి అనిపిస్తుంది?

ఇక్కడ అంతా క్షేమమే. నీ పని సక్రమముగానే జరుగుతుందని తలుస్తున్నాను. ఎప్పుడు తిరిగి వస్తున్నావు? నేను పిల్లలు నీకు దూరంగా ఉండటం ఇబ్బందిగా ఉంది. ప్రేమతో.... డాలి.

## **అనుభవం 14** (గురువారం నవంబర్ 20,1997)

డాలి మాటల్లో...

ఆరోజు సాయంత్రం 5-00 గంటలకు ఉద్యోగం నుండి నా టయోటా క్యాంరి (Toyota Camry) కారులో తిరిగి వస్తున్నాను. దాదాపు నేను మార్గమధ్యలో ఉన్నాను. కారు ముందరి అద్దంలో నుండి ఆకాశం కేసి చూసాను. ఆకాశంలో చంద్రుని సైజలో ఉండే గుండ్రని ఆకారం లేత ఆకుపచ్చ రంగులో అర్ధ పారదర్శకత్వంతో ఉంది. ఆ గుండ్రని ఆకారం చుట్టూ, కాషాయం ఎరుపు రంగు వలయం ఏర్పడి ఉంది. ఆ బింబం మెల్లమెల్లగా క్రిందికి దిగడం ప్రారంభించి, నా కారు అద్దం వైపు రావడం మొదలుపెట్టింది. అద్దం దగ్గరకు వచ్చేకొద్ది ఆ బింబం ఆకారం రానురాను క్రమంగా తగ్గుతూ చివరికి పెన్నీ (పైసా) సైజలో అద్దం వరకు వచ్చి బంతి తిరిగి పైకి ఎగిరినట్లుగా మళ్ళీ వచ్చినమార్గంలో పైకి ప్రయాణం చేసింది. ఇలా అదిపోయిన తరువాత ఒకసారి నేను రోడ్డు వైపుకు చూశాను. మళ్ళీ మరొక బింబం అదే సైజ ఆకారం మళ్ళీ క్రిందకు దిగడం ప్రారంభమైంది. ఇంతకుముందు బింబంలాగానే అది క్రిందికి దిగి అద్దమువరకు రావడం, మళ్ళీ కుడివైపుకు తిరిగి పైకి వెళ్ళిపోవడం జరిగింది. ఇలా 6 నుండి 7 సార్లు జరిగింది. దీని తరువాత ఈసారి నాలుగు బింబాలు కలసి దిగడం ప్రారంభమైంది. అందులో మూడు ఖచ్చితంగా గుండ్రంగా ఉన్నాయి. నాల్గవది 75 శాతం చంద్రునివలె ఉంది. దానిచుట్టూ అంత కాంతివలయం లేదు. దీని తరువాత 3 బింబాలు, ఆ తరువాత 2 బింబాలు, చివరగా ఒక బింబం వచ్చి దోబూచులాడాయి. ఈబింబాలు దర్శనమిచ్చేంత సేపు లో కారు మూడు మైళ్లు ప్రయాణం చేసింది. ఈ సంఘటనలకు అర్థం ఏమిటి?

## **అనుభవము - 15** (మే, 1997)

డాలి మాటల్లో....

ఒకరోజు ఉదయం నేను బెడ్రూం లో నుండి బయటకు వస్తూ హాల్ లో కుడివైపు వెళదామని రేయిలింగ్ (railing) వద్ద టర్నింగ్ తీసుకొని నడుస్తున్నాను. నా వెనకాలే ఎవరో వేగంగా నడచుకుంటూ నాకు ఎడమవైపుగా చాలా దగ్గరగా నడచుకుంటూ వెళ్లిన భావన... కాదు నిజంగానే ఎవరో వెళ్లారు. ఎడమ చేతికి వేడి తగిలింది. మంటకు దగ్గరగా వెళ్లుతుంటే అనిపించినంత వేడి. కానీ ఎవ్వరూ కన్పించలేదు, వెళ్లలేదు.

ॐ

# 3. స్వప్నంలో మరియు దృశ్యాలలో పెరిగిన దేవుని ఉనికి

## కలలు & దర్శనాలలో దేవుని ఉనికిని పెంచడం

మా జీవితంలో దేవుని యొక్క ఉనికి, కొన్ని జాగ్రత్ అవస్థలోని విచిత్రమైన అనుభవాలతోనే కాకుండా డాలికి పవిత్రమైన మరియు వేరే కలలో కూడా ప్రారంభమైంది. అవి ఈ ప్రపంచం వెలుపల ఉన్న ప్రదేశాల పరిసరాలు మరియు సెట్టింగ్‌లను కలిగి ఉండేవి. ఆ కలలో ఉండే పరిసరాలు ప్రదేశాలు ఈ ప్రపంచంలో ఎక్కడా కన్పించేవి కూడా కావు. ఆమెకు వచ్చిన కలలు కొన్ని గత జీవితాన్ని సూచిస్తే, మరికొన్ని భవిష్యత్ కాలాన్ని సూచించాయి. ధ్యానం చేస్తుండగా చాలా వరకు కలల అర్థం, పరమార్థం శ్రీ సత్యసాయి బాబా గారిచే వివరింపబడినవి. ('ధ్యానంలో వచ్చిన సందేశాలు' అనే విభాగం చదవండి). ఆ కలల అర్థం తెలుసుకోవడానికి ఆమెకు కొన్ని వేరే గ్రంథాలను చదవమని సందేశం వచ్చింది. కలల వల్ల తెలుప బడిన సందేశం కొంత వరకు తరచి చూస్తే వ్యక్తిగతమనిపించవచ్చు. కాని లోతుగా పరిశీలిస్తే ఆ కలలకు భావనలు, అర్థాలు ఇంతకు ముందే వేదాలలో, ఉపనిషత్తులలో చెప్పబడినవే. ఒకవేళ మేము ఆ గ్రంథాలను, అందులోని భావాలను నేరుగా చదివి ఉంటే మాకు అర్థం అయ్యి ఉండేది కాదు. కలలను ఒక ఉదాహరణగా తీసుకొని, ఆ గ్రంథాలలో వివరించబడిన సంక్లిష్ట భావాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోగలిగాము. చేతనావస్థ, స్వప్నావస్థ మరియు గాఢనిద్ర అనేవి మూడు దశలు. అందరికి సాధారణంగా ఉండే దశలు. కానీ ప్రతి దశలో గడిపే సమయం వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటుంది.

డాలి యొక్క సాధారణ నిద్రావస్థ చాలా గాఢ నిద్రావస్థ. కలలు తక్కువగా వచ్చేవి. ఈ వ్యక్తిగత అనుభవాల సందర్భాలలో మాత్రం కలలు కాస్త ఎక్కువగా వచ్చేవి. కొన్ని కలలు అస్పష్టంగా, అర్థంలేనివి అనిపించేవి. దురదృష్ట వశాత్తు వాటిని రికార్డు చేయలేదు. తరువాత కలల యొక్క అర్థం ధ్యానంలో వివరింపబడుచుండటం వల్ల, గతంలో వచ్చిన కలలనన్నింటిని కష్టపడి గుర్తుకు తెచ్చుకోవడం జరిగింది.

ధ్యానంలో ఉన్నప్పుడు డాలితో బాబా కలలో దృశ్యాలు ఏర్పడటానికి 'అధిచేతనావస్థ' (Supreme Consciousness) కారణమని చెప్పారు. సృష్టించే దేవత బ్రహ్మ; అనగా స్వప్నావస్థ అనేది చేతనావస్థ యొక్క బ్రహ్మావస్థ. గాఢనిద్రావస్థ శివునితో ముడిపడి ఉంది. చేతనావస్థ యొక్క శివావస్థ సృష్టిని చివరికి లయం చేసుకొనే గాఢనిద్రావస్థ. ఈ అవస్థలో మనిషి స్పృహలో ఉన్నప్పటికీ అనుభవాలు కానీ, కలలో వచ్చిన విషయాలు కాని స్ఫురణకురావు. వాటి ప్రభావం వ్యక్తిపై ఉండదు.

ఒకరోజు బాబా పుస్తకంలో (Satya Sai Speaks) సంపుటి 15 లోని పేజీ 18 మరియు 19 మరియు 'ఉపనిషత్వాహిని' లోని 26వ పేజీ చదివింది. అందులో స్వప్నాలు, గాఢ నిద్రావస్థల గురించి చెప్పబడి ఉన్నది. దానిలో ఇలా ఉంది: "యాజమాన్యం వహించి ప్రభావితం చేయువాడు అందరి పోషణా భారం వహించువాడు విష్ణువు, అంతే కాక అతడే లోకరక్షకుడు. గ్రంథాలు మానవునికి ఇలా తెలియజేస్తున్నాయి. మెలకువగా ఉండే సమయాన్ని పవిత్రంగా ఉంచుకో, అదే జాగరూకత అవస్థ, ఇది విష్ణువుకు సంబంధించినది, విష్ణు తత్వం కలిగి ఉంటుంది. ఈ సూత్రాలు మనిషికి విన్నవించేది ఏమిటంటే చెడు పనులు, చెడు ఆలోచనలు మరియు అన్నివిధములైన తప్పిదములు చేయకుండా ఉండమని. స్వప్నం వచ్చే సమయంలో మనము ఆనందాన్ని, పవిత్రతను పొందవచ్చు. ఇది ఎప్పుడు సాధ్యం? మనం నిస్వార్థంగా, జాగరూకులమై ఉన్నప్పుడే."

ఉపనిషత్ వాహిని లోని మాండూక్య ఉపనిషద్ లో ఇలా చెప్పబడి ఉంది. ఈ మూడుదశలే కాక వీటికి భిన్నంగా నాలుగోదశ ఒకటి ఉంది. దానినే 'తురియ' అంటాము. ఈ దశను మాటల్లో చెప్పలేము. అంతేకాక మనస్సుతో ఊహించేది కాదు. ఎందుకంటే అది మనస్సుకు, బుద్ధికి, ఊహకు అందనిది. దీన్నే శాంతం, శివం, అద్వైతం అన్నారు. అంతా అదే. అదే శాంతం, అదే కృప, అదే ఏకత్వం. మానసిక సంఘర్షణలు అన్నీ లుప్తమై అక్కడ ఒక మనస్సు అనేదే ఉండదు. (Its Negations, the A Manasika Stage) ఇది ఎంతటి విజయం! గాఢనిద్రావస్థలో మనస్సు అదృశ్య రూపంలో (Latent) ఉంటుంది. స్వప్న సమయంలో మనస్సు అవిశ్రాంతంగా సంఘర్షణ చెందుతూ ఉంటుంది. స్పృహావస్థలో (మెలకువలో) అది చురుకుగా ఉండి, ప్రేరేపిస్తుంది. ఈ మూడుదశలలో సత్యం (Truth) తెలియకుండా ఉండిపోతుంది. వాస్తవ

ప్రపంచం (The Objective World = ఉనికి కల్గిన ఆవల ప్రపంచం) అనేది కేవలం సంఘర్షణ చెందిన మనస్సుయొక్క భ్రాంతి. తాడునుచూసి లేని పామును ఊహించుకునే భ్రాంతి వంటిది. ఈ ప్రపంచానికి చావు పుట్టుకలు లేవు. నీవు అజ్ఞానివైనప్పుడు అది పుడుతుంది. నీవు జ్ఞానివైన మరుక్షణం అది మరణిస్తుంది."

## ఈ క్రింద ఇవ్వబడిన కలల వర్ణన

డాలిచే ఇవ్వబడింది, డాలి మాటల్లో....

## స్వప్నం 1 (జులై 1997)

స్వప్నంలో నేనొక ప్రదేశం చూస్తున్నాను. అక్కడ ఖాళీ కుర్చీలు నిండుగా ఉన్నాయి. చాలామంది నిల్చున్నారు. బహుశా బాబా వస్తున్నాడనుకుంటా. వాళ్లంతా ఎదురు చూస్తున్నారు. నేను కలలో చూస్తున్న బాబా గారు నాకు ఫోటోలలో పరిచయమైన బాబా కాదు. కానీ స్వప్నచేతనావస్థ అది సత్యసాయి బాబాయే అని చెప్పుచున్నది. చాలా మంది బాబాకు దగ్గరగా నిల్చుని ఉన్నారు. నేను మాత్రం దూరంగా నిలబడ్డాను. అప్పుడు బాబా నా దగ్గరకు వచ్చారు. నేను పాదాలకు నమస్కరించాను. తదుపరి బాబా వెళ్లి కుర్చీలో కూర్చున్నారు. బాబా నా దగ్గర నుండి శోభన్ ను తీసుకొని తన ఒడిలో కూర్చోబెట్టుకున్నారు. (కలలో శోభన్ కు కేవలం రెండు సంవత్సరాలు, కాని శోభన్ రెండు సంవత్సరాలప్పుడు ఎలా ఉండేవాడో అలా లేడు.) అప్పుడు బాబా నాతో ఇలా అన్నారు. "నీవు పూజను క్రమపద్ధతిలో చేయుట లేదు" అంతటితో కల చెదిరి పోయింది.

## స్వప్నం - 2 (ఆగష్టు 1997)

ఒక హాలులో నిండుగా చాలామంది నేలపై కూర్చొని ఉన్నారు. ఏదో ఫంక్షన్ జరుగుతున్నట్లుంది. మా నాన్న చెల్లెలి భర్త (ఇప్పుడాయన జీవించి లేరు) ప్రేక్షకులను ఉద్దేశించి శబ్ద ప్రసారిణి (microphone) లో మాట్లాడుచున్నారు. అకస్మాత్తుగా ఒక మొగవ్యక్తి గొంతులో ఒక ప్రకటన వచ్చింది... "మీరు వెంటనే ఈ స్థలం వదలి వెళ్లండి, మీ మీ వస్తువులు తీసుకొని పరుగెత్తండి. ఇప్పుడు 10-30కి ఓ తుఫాను రాబోతుంది. మీకోసం బయట బస్సులు మీ చోటికి తీసుకు వెళ్ళడానికి రెడీగా ఉన్నాయి". మా అమ్మ, మా కజిన్ శశి, నేను మా రూంకు

(room) వెళ్లాం. అక్కడ మా అమ్మమ్మ (ఆమె కూడా ఇప్పుడు లేరు) బెడ్ పై కూర్చొని ఉంది. నేను శశితో ఏ ఏ వస్తువులు తీసుకువెళ్లాలో, ఏవేవి వదిలేసి వెళ్లాలో రెడీ చేయమంటూ అన్నీ సర్దుతున్నాను. మేమంతా ఇలా బిజీగా ఉంటే మా అమ్మ ఓ నీలిరంగు చీరను కట్టుకొంటున్నది. అకస్మాత్తుగా గది వెలుపల కిటికీ నుండి నేను రోడ్డుపై ఫైటర్ ట్యాంకర్లను (యుద్ధాలలో ఉపయోగించే రకం) చూశాను మరియు అదే సమయంలో 'చుట్టూ ఎవరైనా ఉంటే, దయచేసి వెంటనే ఎక్కండి, చివరి బస్సు బయలుదేరుతుందని' ప్రకటన విన్నాను. మేము మాత్రం రెడీ కాలేదు. మా అమ్మమ్మ అనారోగ్యంతో మంచం మీది నుండి లేవలేక పోయింది. ఇంతటితో కల ముగిసింది.

వాస్తవానికి ఇప్పటికీ నేను ఆ కల గురించి ఆలోచిస్తుంటే అది సాధారణ మైన కల అని నాకు అనిపిస్తుంది. తుఫాన్ హెచ్చరిక మాత్రం ఆ సమయానికి నాకేమి అర్థం కాలేదు. కాని తరువాత ధ్యానంలో, ఆధ్యాత్మిక అనుభవాలలో నాలో చెలరేగిన భయానక ప్రతిచర్య అదేనని అర్థం చేసుకోగలిగాను.

## స్వప్నం – 3

ఒక రోజు రేషం, శోభన్ ను స్టేడియమ్ లో గేమ్ చూడటానికి తీసుకెళ్లాను. ప్రేక్షకులందరు వరుసల్లో కూర్చొన్నారు. కానీ స్టేడియం నిజానికి సముద్రతీరంలో ఎదురుగా సముద్రంతో ఉన్నది. రెండు జట్లు ఆడాలి; ఒక జట్టుకు సీటింగ్ స్టేడియం ప్రవేశ ద్వారం దగ్గర ఉంది, కానీ మరొక జట్టు ప్రవేశ ద్వారం నుండి చాలా దూరం వెళ్ళవలసి ఉంటుంది. పిల్లలు అటువైపు ఉన్న జట్టులో చేరాలనుకున్నారు. పిల్లలు, నేను స్టేడియం ద్వారం గుండా ప్రవేశించాము కాని అవతలి వైపుకు వెళ్ళడానికి నడక మార్గం ఏమీ లేదు మరియు స్థలం అంతా మేఘాలతో నిండి ఉంది. మేము ముగ్గురం మేఘాల లోకి అడుగుపెట్టాము మరియు చాలా వేగంగా మేఘాలలో తేలియాడుతూ అటు చివరకు చేరుకున్నాము. మేఘాల గుండా జారడం చాలా హాయిగా అనిపించింది. ఈ కల అర్థం నాకు తెలియదు. కాని, కలను ఎప్పుడు గుర్తుకు తెచ్చుకున్నా ఆనందంగానూ, ఆహ్లాదంగాను ఉంటుంది.

## స్వప్నం - 4

కలలో నేను, నా భారతీయ స్నేహితులు ఎస్.డి వై.డి.లు, ఒక అమెరికన్ దంపతులతో కలసి మమ్మల్ని సెలవుల్లో ఎక్కడికైనా వెకేషన్ (vacation) కు

వెళ్దాం అని అడిగారు. అమెరికా అమ్మాయి మా కూతురు రేషం లాగా కనిపించలేదు కానీ నా కలలో మాత్రం రేషం అనిపించింది. తర్వాత మేము మా వెకేషన్ స్థలంకు చేరుకోవడం చూశాను. ఆ ప్రదేశం ఆహ్లాదంగా ఉంది కాని ఈ భూగోళం కు సంబంధించినట్లు లేదు. ఆ ప్రదేశం అంతా జలమయమై ఉంది. జలములోనుండి చాల వృక్షాలు పైకి వచ్చి ఉన్నాయి. అక్కడక్కడ భూమి దీవులు కన్పిస్తున్నాయి. అక్కడ మేము మూడు జంటలు కాకుండా ఇంకా కొద్దిమంది మాత్రమే ఉన్నారు. వారంతా సూర్య కిరణాలూ ప్రసరిస్తున్న ఒక అనువైన స్థలం కోసం వెతుకుతున్నారు. కొద్ది క్షణాల్లో ఆ స్థలం చాలా మందితో నిండిపోయింది. ఆ అమెరికా దంపతులు (బహుశా రేషం మరియు రేషం భర్త), జ్ఞాని, నేను ఓ స్థలాన్ని గుర్తించాము. అదొక రాతి ప్రదేశం. అందరం కూర్చొని అక్కడ రోజులోని ఒకానొక సమయములో జరిగే వింత కోసం ఎదురు చూస్తున్నాము. వెంటనే జలాశయంలో ఏదో ప్రవాహం మేము కూర్చున్న ప్రదేశంగుండా బయలు దేరింది. అది మంచి అనుభూతినిచ్చింది. కాని అటూ, ఇటూ ఊపేసింది. ఆ ప్రాంతంలోని మనుష్యులు పొడవైన పెద్ద పెద్ద పర్వత శిఖరాలపై ప్రాకుతూ వెళ్లుతున్నారు. సాధారణంగా జ్ఞానికి ఇలాంటి సాహస చర్యలు ఇష్టము ఉండవు. కానీ ఈ కలలో అతను నాతో కలసి మిగతావాళ్లలాగ పెద్దరాయిని ప్రాకడం ప్రారంభించాడు. మీదికి చేరుకున్నాక పెద్దప్రవాహం బలంగా తాకింది. దాని తీవ్రతకు నేనూ, జ్ఞాని ఆ కొండ మీదినుండి కలిసి పడిపోయాము.

జ్ఞాని, నేను ఒక్కరి నొక్కరం పట్టుకొని నీటి ప్రవాహంలో దొర్లుతున్నాము. అక్కడ నా చిన్ననాటి మిత్రురాలు, ఆమె భర్త రమేశ్ కూడా మాకు కన్పించారు. వాళ్లే కాకుండా మరెన్నో క్రొత్త ముఖాలు కన్పించాయి. అక్కడ ఉన్న వాళ్లంతా చెల్లాచెదురయ్యారు. రమేశ్ జ్ఞానిని అతని ప్రక్కకు వచ్చి కూర్చోమని పిలుస్తున్నాడు. జ్ఞానిని పోవద్దని నేను వారించాను. ఇప్పటికే వై.డి.ని ఎస్.డి.ని పోగొట్టుకున్నాము. నీవు అక్కడికి వెళ్లితే తప్పిపోయే ప్రమాదం ఉంది అని అన్నాను. వినకుండా రమేశ్ దగ్గరకు జ్ఞాని వెళ్లాడు. అంతవరకూ మాతోపాటు లేకున్నా నా ప్రక్కనే మా అబ్బాయి శోభన్ కన్పించాడు. ఈ స్థలం నుండి కొంత దూరంలో 4, 5 పెద్ద పెద్ద కొండలు కన్పిస్తున్నాయి. అక్కడున్న వాళ్లంతా మళ్లీ ఏదో జరుగబోతుందని ఎదురుచూస్తున్నారు. శోభన్ అక్కడున్న వాళ్లతో ఇది సాధారణ ప్రవాహం కాదు, ఇదేదో జీవితానికి ప్రమాదమని హెచ్చరిస్తున్నాడు. ఆ ప్రక్కనే ఉన్న పర్వత శిఖారాలను చూడమని శోభన్ మాతో అంటున్నాడు. అంతలోనే ఆ పర్వత శిఖరాలు కూలిపోవడం ప్రారంభమైంది. పేకమేడల్లా పెద్ద పెద్ద రాళ్లు,

మట్టి పెళ్లలు తీవ్ర ప్రవాహంలో కొట్టుకుపోతున్న దృశ్యం. ఏదోలాగ ఈ భయానక దృశ్యం ఆగిపోయింది. అంతలోనే నిశ్శబ్దం...... ఏమీ జరుగలేదన్నట్టుగా..... అంతా సద్దుమణిగాక నాకు జ్ఞాని ఎక్కడా ఆ జనాలలో కనిపించలేదు.

ఈ కల యొక్క దృశ్యం నేను వ్రాసింది చదివాక ఇదొక సాధారణ స్వప్నమనిపించింది. కానీ ఆ స్వప్నంలోని దృశ్యాలు, శక్తివంతమైన ప్రవాహాలు, ఎవ్వరినీ గాయ పరచని పెద్ద పెద్ద మట్టిపెళ్లలు చివరిగా జ్ఞాని కన్పించకపోవడం అన్నీ కలసి కలను మర్చిపోకుండా చేశాయి.

కొన్ని రోజుల తరువాత పగటివేళ నేను ఆఫీసునుండి ఇంటికి తిరిగి వస్తుండగా ఆకాశం కేసి చూశాను. ఆకాశం అంతా అరుణ కాంతితో ఎర్రగా ఉంది. కొండ శిఖరాలను, పర్వత శ్రేణులను తలపించే మేఘాలు సూర్యకాంతిని ఆపి వేస్తూ కనిపించిన దృశ్యమే ఆరోజు కలలో కన్పించిన పర్వత శిఖరాలతో పోలి ఉంది. అచ్చు గుద్దినట్లుగా అలాంటి దృశ్యమే ఇక్కడ ఆకాశంలో కన్పించడం నేను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను.

కొన్ని నెలల తరువాత ఒకరోజు ధ్యాన సమయంలో పాక్షికంగా చెప్పబడింది ఏమిటంటే స్వప్నంలోని ఆ దృశ్యం స్వర్గంలోని బ్రహ్మ లోకంలో ఒక వాయువ్య (northwest) విభాగం అనీ. (స్వర్గం, బ్రహ్మలోకం అనే రెండు పదాలు ఒక్కటేనా? వేరువేరా? నాకు తెలియదు) దీని గురించిన వివరాలను 'ధ్యాన విభాగం' లో వివరించాము.

## **స్వప్నం 5** (సెప్టెంబర్ 1997)

మా ఇంటిలోని మందిరంలో జ్ఞాని పూజ చేస్తున్నాడు. ఆ మందిరం ప్రక్కనే గోడపై (వాస్తవానికి మందిరంలో ఆ గోడ లేదు) ఫోటోలో ఒక స్త్రీ ఆమె ప్రక్కనే ఒక చిన్న అమ్మాయి నిలబడి ఉంది. ఆ భారతీయ స్త్రీ తెల్లని జాకెట్టు, పచ్చని చీర కట్టుకొని ఉంది. తల వెంట్రుకలు మధ్యలో పాపట తీయబడి చక్కగా వెనుకకు కట్టబడి ఉన్నాయి. ఆ ప్రక్కనే నిలబడివున్న అమ్మాయి మోకాళ్ల వరకు పచ్చని గౌను ధరించి ఉంది. జ్ఞాని, ఆఫోటో ఎవ్వరిది అని, ఇంట్లోకి ఎలా వచ్చిందని అడుగుతున్నాడు. అలా అడుగుతున్నప్పుడు నేను ఆ ఫోటోలో ఉన్న స్త్రీ వైపుకు చూశాను. ఆ స్త్రీ యొక్క ముఖం మడతలు పడి, పురుషుని ఆకారానికి మారింది. మళ్లీ స్త్రీ ఆకారానికి మారింది. పురుష రూపంలోకి మారిన ముఖం పెద్ద ముక్కు ముఖంపై చిరుమందహాసం కలిగి ఉన్నాయి. కల

కొనసాగుతోంది... నేను షాపింగ్ కు వెళ్లవలసి ఉన్నది. ఆ షాప్ అక్కడ భూమిపై లేదు. మేఘాలపై ఉంది. నేను అక్కడికి చేరుకునే లోగా, నా అన్న అశోక్ అక్కడ కౌంటర్ వద్ద నిల్చొని "నేను ఎప్పుడు నీ గురించి జాగ్రత్త వహిస్తుంటాను" అని చెప్పాడు. ఇక ఈ కల మరొక స్థలంలోకి మారింది. అక్కడ క్రొత్తగా పరిచయమైన మిత్రురాలు ఆర్.జి. మరియు నేను తెల్లని పూలు కోస్తున్నాము. అప్పుడు నేను అక్కడ ఈ వృద్ధుడిని (వయస్సు అరవైలలో) చాలా సన్నగా, నెరిసిన జుట్టుతో, తెల్లటి భారతీయ శైలి కుర్తా పైజామా ధరించి, బూడిద వెంట్రుకలతో లోతుగా చిన్నగా అమర్చిన కళ్ళు చూశాను. (ఇతని వేషధారణ మహాత్మగాంధీలా కనిపించింది). ఆ వృద్ధుడు మా బ్రదర్ అశోక్ లాగా కాని, అశోక్ లాంటి సోదరుడు కాని కాదు. కానీ కలలో నేను అతన్ని అశోక్ అని అనుకుంటున్నాను.

తరువాత ధ్యానంలో ఆ ఫోటోలోని స్త్రీ ఒక గతజన్మలో నేనేనని తెలిసింది. స్త్రీ రూపం పురుష రూపంలోకి మారడం అనేది ఈ జన్మలో నేను నిర్వర్తించే రెండు బాధ్యతల్ని సూచించింది.

ఆర్.జి. అని చెప్పబడిన స్నేహితురాలు, నేనూ ఇద్దరం కలసి 3,4 జన్మల్లో మంచి బాంధవ్యంతో కలసే ఉన్నాము. స్వప్నంలోని వృద్ధుడు మా బ్రదర్ అశోక్ ఎన్నో జన్మల క్రితం, కానీ అప్పుడు ఆయన నా తండ్రి.

## **స్వప్నం - 6** (సెప్టెంబర్ చివర, అక్టోబర్ 1997 ప్రారంభంలో)

(**పరమ శివుని తాండవ నృత్యం**) ఇది చాలా విశిష్టమైన కల. అక్కడొక ఇల్లు. ఆ ఇంట్లో చిన్నచిన్న ఇరుకైన గదులు. ఇంటికున్న కిటికీలకు ఇనుప చువ్వలు, ఆకుపచ్చని వర్ణంలో ఉన్న చెక్క తలుపులున్నాయి. ఆ ఇంట్లో చాలామంది ఉన్నారు. ఓ చిన్న రూములో నుండి నాలుగైదు మెట్లు దిగి వస్తే అక్కడ విశాలమైన స్థలం. ఈ బహిరంగ స్థలం ముగింపులో, మెట్ల నుండి 15 అడుగుల తర్వాత, గులాబీ రంగులో ఉండే భారీ మట్టి గోడ (సుమారు 20 అడుగుల పొడవు 12 అడుగుల ఎత్తు) ఉన్నది. అక్కడే వరండాలో చాలామంది కూర్చొని ఉన్నారు. వరండాలో కూర్చొన్న వాళ్లలో నా స్నేహితురాలు కె.సి. ప్రక్కనే నేను కూర్చొన్నాను. నా ప్రక్కనే జ్ఞాని కూర్చున్నాడు. నేను కె.సి. ప్రక్కనే కూర్చొన్నప్పుడు నా పాకెట్లో నుండి డాలర్ బిల్ పడిపోయేలా ఉందని కె.సి చెప్పింది. పాకెట్ సరిచేసుకొని కూర్చొన్నాను. అకస్మాత్తుగా నేను ముందు మట్టి గోడపై దేవతలు మరియు దేవుళ్ళ కుడ్యచిత్రం అని గమనించాను. చిత్రీకరించిన

మొత్తం దేవుళ్ళ సంఖ్య 9 అని జ్ఞాని నాతో చెప్పాడు. అందులో ప్రధానమైన దేవుడు, పరమశివుడు. తరువాత ఆ చిత్రాలలో నుండి శివుడు బయటకు వచ్చి తాండవ నృత్యం చేయనారంభించాడు (లయకు ముందు కోపంతో పరమ శివుడు చేసే నృత్యం అని చెప్పబడుతుంది). నేను నా స్నేహితురాలిని, జ్ఞానిని ఆ నృత్యాన్ని చూస్తున్నారా? అని అడిగాను. వాళ్లు ఆ చిత్రాలను చూడ గలుగుతున్నారు కానీ నృత్యాన్ని చూడలేక పోతున్నారని చెప్పారు.

ఈ సమయంలో జ్ఞాని లేచి ఒక గదిలోకి వెళ్లి అవతలి ద్వారం నుండి ఇంటి బయటికి వెళ్లిపోతున్నాడు. ఆ ఇంటి చివర ఒక కారు పార్కు (park) చేసి ఉంది. అప్పుడే అక్కడికి ఒక మనిషి, ఒక శవాన్ని ఈడ్చుకొని వచ్చి కారుముందు పడవేశాడు. ఆ శవానికి ఆకుపచ్చ రంగులో దుస్తులున్నాయి. మోకాళ్ల వరకు కాళ్లు నరకబడి ఉన్నాయి. జ్ఞాని కారు ఎక్కి వెళ్లబోతున్నాడు. కారుక్రింద శవం పడివుందని, వెళ్లవద్దని జ్ఞానిని వారించబోదామని అనుకుంటే చాలా దూరంలో ఉన్నాడు. శవం క్రిందనే ఉందని తెలియకుండానే జ్ఞాని కారును స్టార్ట్ చేసి, ఆ శవానికి తగిలించకుండానే వెళ్లిపోయాడు.

వెంటనే దృశ్యం మారిపోయింది. ఇంకొక ఇంటి బయట మరో కారు పార్కు చేసి ఉంది. చుట్టూ 5 అడుగుల గోడ ఉంది. ప్రక్కనే ప్రధానద్వారం ఉంది. కారు వెనుక భాగంలో 5 నుండి 6 అడుగుల వెనుక ఇంకొక ప్రహరీ గోడ ఉంది. అక్కడ కారు క్రింద ఒక మనిషి ముఖం బంపర్ బయటకి పెట్టి బోర్లా పడుకొని ఉన్నాడు. పొడవైన గదవ; గదవకు పొడవైన గడ్డం ఉన్నాయి. అతడు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు. అతడు కారు వెనుక టైరు ముందు పడుకొని ఉన్నాడు. డ్రైవర్ కనుక వస్తే చూడకుండా కారు ఎక్కి స్టార్ట్ చేసి అతడి మీదుగా తీసుకొనిపోతే చనిపోవాలనే ప్రయత్నంతో పడుకున్నాడు. ఈసారి అక్కడ నాకు జ్ఞాని కన్పించలేదు. కాని ఇంటి నుండి బయటికి వచ్చి కారులోనికి ప్రవేశిస్తున్న వ్యక్తి జ్ఞానియే అని అనిపించింది. కారును బయటకి తీసుకెళ్లడానికి రివర్స్ తీసుకొని, ముందుకు తీసుక వెళ్లవలసి యున్నది. ఏ కారణం చేతనో జ్ఞాని కారును చాల మెల్లగా రివర్స్ చేయడం వల్ల కారు వెనుక పడుకున్న వ్యక్తిని వెనుక గోడ వైపు తోస్తూ కారు వెనకకు కదిలింది. కారు స్పీడ్ లేకపోవడం వల్ల ఆ వ్యక్తికి ప్రమాదం ఏమీ కలుగకుండా జ్ఞాని కారును ముందుకు తీసుకెళ్లాడు. అంతటితో ఆ కల ముగిసింది.

తరువాత కాంతితో కూడుకున్న దృశ్యాలు (ఆ దృశ్యాల వెనుక ఎప్పుడూ ఆకాశం ఉంటుంది) కనిపించడం ప్రారంభమైనప్పుడు మళ్ళీ మరొకసారి ఆరోజు కలలోని 9 దేవుళ్ళ చిత్రం, పరమశివుని తాండవ నృత్యం దర్శనమిచ్చాయి. స్వప్నంలోని దృశ్యాలే మరొకసారి కాంతిమయ దృశ్యాల్లో కనిపించడం చాలా విశిష్టమైనదిగా గాఢమైన ప్రభావం చూపే అనుభవంగా ఉండిపోయింది.

ఈమధ్యనే దాదాపు ఈ పుస్తకం రచించడం పూర్తవుతున్న సమయంలో నేను ఒక పుస్తకంలో పరమశివుని నృత్యానికి సార్థకత గురించి చదివాను. ఒక వివరణ పురాణాలలో నుండి చెప్పబడింది. మరొక వివరణ బాబాచే ఇవ్వబడింది.

తాండవ నృత్యం అనేది ఈ భౌతిక సృష్టిని ఆకర్షించటానికి చేసే దేవుని లీల. ఎందుకంటే దైవిక అద్భుతాలైన శ్రీరాముడు (ఆనందింప చేయువాడు, సంతోష పరుచు వాడు) మరియు శ్రీకృష్ణుడు (ఆకర్షించువాడు, మోహింప చేయువాడు) అనే అవతార రూపాలు మానవుల మనస్సులను ఆ దైవ సన్నిధికి మరల్చడానికి, వారిని పాపాల నుండి రక్షించడానికి, పవిత్రులను చేయడానికి లేక వారి యొక్క దైవిక విశ్వాసాన్ని సాధనవైపు మరల్చడానికి వారు ఆ ఉత్కృష్ట పరమానందలో మునిగి తేలునట్లుగా చేసి, అలా ఆనందంలో వారు పరోపకారాన్ని అలవర్చుకొని, చివరగా పరమాత్ముని సాక్షాత్కారాన్ని లభించేటట్లు చేయడమే ఈ అద్భుత అనుభవాల సార్థకత. జ్ఞాని, హత్యా పన్నాగము నుండి రెండుసార్లు తప్పించుకున్న సన్నివేశం గురించి బాబా నుండి ఏలాంటి వివరణ రాలేదు.

## **స్వప్నం 7** (నవంబర్ ప్రారంభంలో , 1997)

ఈ కల ఒక్కటే షిరిడీ సాయిబాబా మరియు శ్రీ సత్యసాయిబాబాలకు చెందినది. షిరిడి సాయిబాబా దృశ్యం పూర్తిగా కనిపిస్తోంది. శ్రీ సత్యసాయి బాబాగారి పాదాలు రోబ్ లో (robe) నుండి మాత్రం కనిపిస్తున్నాయి.

అదొక ఆడిటోరియంలా ఉంది. చాలా మందితో నిండి ఉంది. అందరూ బాబా దర్శనానికో ఏదో ఫంక్షన్ కోసమో ఎదురు చూస్తున్నారు. ఆడిటోరియంలో కుర్చీల వరుసల వెనుక రెండు పెద్ద ద్వారాలు నేల నుండి పై కప్పు వరకు ఉన్నాయి. ఆడిటోరియంలో కూర్చొన్న వాళ్లను ఆ పెద్ద ద్వారాల వెనుక ఏముందని అడిగాను. బాబా ఉండేది అక్కడే అని వారు సమాధానమిచ్చారు.

అయితే ఆ గదులన్నీ (ఆర్ జి మా ఫ్రెండ్ చే) రిజర్వు చేయబడుట వలన నన్ను అక్కడికి వెళ్లవద్దని చెప్పారు. సరేనని ఆడిటోరియంలోని ఓ ప్రక్కనున్న కుర్చీలో కూర్చొని ఓ చిన్న పిల్లవాడితో ఆడుకుంటున్నాను. వెంటనే వెనుక ఉన్న పెద్ద ద్వారాలు తెరుచుకున్నాయి. ఆ ద్వారాల వెనుక విశాలమైన స్థలం వైపుకు తిరిగి చూశాను. కానీ ఏమీ జరుగలేదు. మళ్లీ పిల్లవాడితో ఆడుకుంటున్నాను. నేనలా పిల్లవాడితో ఆడుకుంటూ ఉండగానే బాబా ఆ ద్వారం నుండి నడుచుకుంటూ వచ్చేశారు. బాబా వస్తున్నారని నేను చూసేలోగా నన్ను దాటి ముందుకు వెళ్లారు. కేవలం నేను రోబ్ లో (robe) నుండి బాబా పాదాలను వెనుక నుండి చూశాను. బాబాను చూడక పోవడం బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చుకున్నందుకు చాలా బాధపడ్డాను. కానీ వెంటనే నా ముందరే షిరిడీ సాయిబాబాను చూశాను. కాని అందరూ బాబాను చుట్టిముట్టినారు. బాబా నన్ను చూడాలని అన్నారు. ఆ విషయం వినగానే ఆర్.జి. మిగతా వాళ్లతో బాబాను డాలి దగ్గరకు వెళ్లనీయండి అన్నారు. షిరిడీసాయి తెల్లని రోబ్ లో (robe) కుడిచేతిలో ఒక పాత్రతో నావైపుకు నడుచుకుంటూ వచ్చారు. నేను పాదాలకు నమస్కరించాను. బాబా నన్ను దీవించి, తనకు నేను పదిహేడు డాలర్లు అప్పు ఉన్నానని చెప్పారు. నేను వెంటనే పర్సు తీసి పది, ఐదు మరియు రెండు ఒక డాలర్ బిల్స్ నల్లని పాత్రలో ఉంచాను. ఆ నల్లని పాత్రలో అడుగున నూనె ఉంది. అంతటితో కల ముగిసింది. ఆ సమయంలో ఆ కల యొక్క అర్థం తెలియలేదు. తరువాత ధ్యానంలో 17 డాలర్లు అనగా 17 విలువలు (values) (నీతి సూత్రాలు) అని, నేను వాటిని మహాశివరాత్రి లోగా అలవర్చుకోవాలని చెప్పబడింది. (వివరాలు ధ్యాన్య విభాగంలో కలవు).

## స్వప్నం 8

స్వప్నంలో దీర్ఘ చతురస్రాకారంలో ఉండే ఒక అంతస్థు పెద్ద ఇల్లు (ranch style) ఉంది. ప్రవేశ ద్వారం నల్లని మెటాలిక్ వర్ణంలో ఉన్నది. ఆ ద్వారానికి ఎదురుగా ఇటుకలతో ఏర్పరచిన మార్గం ఇంటి ముఖ ద్వారము వరకుఉంది. ఇంటికి ఒక ప్రక్కన ఇటుకలతో నిర్మించిన గోడ సగంలో ఆగిపోయింది. ముందర ఖాళీ స్థలంలో పసుపు పచ్చని పుష్పాలు విరబూసి ఉన్నాయి. ఇంటి ముందు చాలామంది గుమి కూడి ఉన్నారు. కొందరు వస్తూ, పోతూ ఉన్నారు. అక్కడే ఆతిథ్యం ఇచ్చే వ్యక్తి అతిథులతో హాయిగా నవ్వుతూ, మాట్లాడుతూ, ఆనంద వదనారవిందంతో ప్రకాశిస్తున్నాడు. ఆ ఇల్లు పరిసర ప్రాంతం చాలా

ప్రాచీనకాలం నాటిదిలా భ్రాంతి కొల్పినా హాయిని గొలిపేదిగా, ఆహ్లాద వాతావరణంలో కనిపించింది. ఇంతలోనే కలలోని దృశ్యం మారిపోయి మరో దృశ్యం కళ్ల ముందు నిలచింది. ఆ దృశ్యంలో అక్కడ నాలుగు వరుసల్లో 4,5గురు నిలబడి, అందరూ ఒకే దిక్కు చేతులు జోడించి, కళ్లు మూసుకొని బూడిద ఎరుపు వర్ణంలో ఉండే దుస్తులు ధరించి, బౌద్ధ సన్యాసుల్లా కనిపిస్తున్నారు. వీరికెదురుగా ఇద్దరు అదే స్థితిలో నిలబడి ఉన్నారు. వీళ్ళందరూ ప్రార్థిస్తున్నారు. నా కలలో ఆ ఎదురు నిలచిన ఇద్దరిలో ఒకరు నేను అని అర్థమైంది.

తరువాత ధ్యానంలో ఎదురుగా నిల్చున్న ఇద్దరూ గత జన్మలో వేరువేరు లోకాలలో నా రూపాలేనని బాబా చెప్పారు.

## స్వప్నం 9 (ఆదివారం జనవరి 25, 1998)

ఈ కలలో జ్ఞాని ఒక పసుపురంగులో ఉన్న విద్యుత్ పరికరంతో పనిచేస్తూ ఆ పరికరపు వైరును ప్లగ్లో (plug) పెట్టమని నాకు చెప్పుతున్నాడు. వైర్ ప్లగ్లో . పెట్టబోతుండగా జ్ఞాని వైరును లాగడం ప్రారంభించాడు. నేను పెద్దగా అరుస్తూ పడిపోతున్నానని చెప్పాను. నేను పరిహాసమాడుతున్నానని, చెప్పేది నమ్మకుండా నవ్వుతూ, వైర్ను లాగడం ప్రారంభించాడు. నేను మేఘాల మీది నుండి లోతైన లోయలో పడిపోతున్నాను. నేను భూమిని తాకగానే భూమి నన్ను మేఘాలపైకి తీసుకెళ్లింది. నేను నిలబడే ఉన్నాను. దాని తరువాత నేను పచ్చిక బయళ్ల మీదుగా గాలిలో తేలియాడుతున్నాను.

నేను పదిహేను రోజుల క్రింద చూసిన స్థలం ఈ కలలో కనిపించడం ఎంతో ముగ్ధ మనోహరంగా తోచింది. నేను ఆ కలలో తేలియాడుతూ క్రిందికి చూస్తున్నాను. పచ్చని పరిసరాలతో ధరణి చాలా అందంగా అసాధారణ వృక్షాలతో నిండి ఉంది. పచ్చని భూమితో పోలిస్తే పై నుండి చెట్లు ముదురు మచ్చలుగా కనిపించాయి. నేటి కలలో భూమికి దగ్గరగా మేఘాలలో తేలియాడుతూ పచ్చిక బయళ్ల మీదగా ప్రయాణం కొనసాగుతోంది.

## స్వప్నం 10 (ఆదివారం, ఫిబ్రవరి 1, 1998)

ఆరోజు కలలో నేనూ మా అమ్మ ఓ పెద్ద స్నానాల గదిలో ఏకధాటిగా వస్తున్న నీటి ప్రవాహాన్ని ఆపడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాము, ఎంత ఆపినా ప్రవాహం ఆగడం లేదు. గదిలో నీళ్లు మాకు సగం వరకూ వచ్చాయి. ఆ

సమయంలో నేను లైటు వేయడానికి ప్రయత్నం చేశాను. కొద్దిసేపట్లో తప్పించుకోక పోతే మేము విద్యుత్ ఘాతంకు గురవుతామని అర్థమయింది.

మరుసటి రోజు ఉదయమే నేను ధ్యానంలో కూర్చున్నప్పుడు ఆ కల జీవితంలో వచ్చే కష్టాలను సూచిస్తున్నాయని తెలియ వచ్చింది. "ఈ భౌతిక ప్రపంచంలో నీవు కష్టాలను ధైర్యంగా, విచక్షణా జ్ఞానంతో మరియు ఆత్మ స్థైర్యంతో ఎదుర్కోవాలి" అని బాబా ధ్యానంలో సందేశమిచ్చారు.

**స్వప్నం 11** (ఆదివారం, ఫిబ్రవరి 1 1998)

ఆదివారం, ఫిబ్రవరి 1, 1998 రోజు వచ్చిన రెండో స్వప్నంలో నేనూ, మరో వ్యక్తి కలసి ఇంటి వెనుక ద్వారం నుండి బయటకు బయలుదేరుతున్నాం. నాలుగైదు మెట్ల క్రింద ఓ మూలలో ఒక సుందరమైన గోతి ఉంది. దానిపై ఒక కిటికి. ఆ కిటికీ క్రింద సతత హరిత (Ivy plant) అనే తీగ అందమైన పత్రాలతో వ్రేలాడుతుంది. మెట్ల దిగువన అందమైన ఊదా పూలు చూడముచ్చటగా ఉన్నాయి.

నా వెంట వస్తున్న వ్యక్తి ఆ గోతిలో పాములుంటాయని, కాబట్టి దానిపై కాలు పెట్టవద్దని చెప్పింది. అంతలోనే ఒక నల్లని సర్పం తలపై పసుపు పచ్చని మచ్చతో మెల్లగా ప్రాకుకుంటూ మేము నిలబడిన దగ్గరకు వచ్చింది. ఆ పాము ఎలా వచ్చిందో, నా ఎడమ చేతిపై పడి ఉంది. దాని తల నా చేతి వేళ్లకు దూరంగా ఉంది, నాలుకను బయటికి లోపలికి ఆడిస్తూ ఉంది. నా చేతిని మెల్లగా చాచి క్రిందికి వంగి చేతిని భూమిపై ఉంచాను. పాము మెల్లగా చేతి నుండి ఏ హాని చేయకుండా జారిపోయింది.

సాధారణంగా నా జీవితంలో నేనెప్పుడైనా పాములను సినిమాలోనో, టీవిలోనో చూసినప్పుడు భయంతో కళ్లు మూసుకునేదాన్ని. కానీ ఈ కలలో అలాంటి భయం ప్రదర్శించలేదు. ఈ కల గురించి బాబా నాతో ఇలా అన్నారు. "పరమశివుని అనుగ్రహం, దయ నీకు లభించాయని తెలియ చేయటానికే నీకు ఆ స్వప్నం వచ్చింది. అందుకే ఆ సర్పం నీకు హాని చేయలేదు. పైగా అతడు నీ స్పర్శను ఆనందించాడు.”

**స్వప్నం - 12** (ఫిబ్రవరి, 1998)

ఈ కలలో నివాసం లేని ఓ విశాల స్థలం రహదారులతో, రాళ్లతో, నీటి సెలయేళ్లతో కనిపిస్తుంది. నేను ఇంతకు ముందు పై నుండి (ఏరియల్ వ్యూ)

చూసిన దృశ్యంలోని పర్వతాలు, లోయలు, పచ్చని పచ్చిక బయళ్లు లాంటి దృశ్యం యొక్క విస్తరణయే ఈ స్వప్నంలోని దృశ్యం. నాతో పాటు ఓ వ్యక్తి, ఒక పిల్లవాడు ఉన్నారు. ఆ వ్యక్తి మా అమ్మగా, ఆ పిల్లవాడు నా సోదరుడు అశోక్ అని అనిపించింది. మేము ముగ్గురం పై నుండి పక్షుల్లా విహరిస్తూ, కొన్నిసార్లు క్రిందికి వస్తూ ఎగురుతూ, దృశ్యాలను చూస్తూ ప్రయాణిస్తున్నాము.

కలలో కనిపించిన ఆ ఇద్దరు వ్యక్తులు మా అమ్మ, సోదరుడు కాదని వారిరువురూ పురుషులేనని, రాబోయే కాలంలో నాయొక్క రూపాలని, ధ్యానంలో చెప్పబడింది. సరిగా ఇదే సమయంలో బాబానుండి ఈ సమాచారం వచ్చింది. “మానసిక స్థాయిలో సూక్ష్మ తలాన్ని (subtle plane) ఛేదించుకుంటూ నీవు దూసుకుపోతున్నావు, ఎన్నో కలలకు అదియే కారణం. క్రమంగా ఇది ‘అధిచేతనావస్థ' (సూపర్ కాన్సియస్) కు దారితీస్తుంది.”

## **స్వప్నం - 13** (మంగళవారం ఫిబ్రవరి 10, 1998)

ఈ కలలో మా అమ్మ (మమ్మీ) మమ్మల్ని చూడటానికి వచ్చింది. జ్ఞాని వాళ్ల అమ్మ నాన్న మాతోపాటు ఉన్నారు. అదొక ఇల్లు. అది ప్రస్తుతం మేము ఉంటున్న ఇల్లులా కానీ, ఇంతకు ముందు ఉన్న ఇల్లులా లేదు. మమ్మీ మేడమీద కు వెళ్లాలనుకున్నది. జ్ఞాని వాళ్ల అమ్మ నాన్న ఉన్న రూముకు వెళ్లాలనుకున్నది. అక్కడ ఒక కిటికీ ఉంది. దానిగుండా మమ్మీకి బయటికి చూస్తూ కూర్చోవాలని ఉన్నది.

నాకు తెలుసు జ్ఞాని వాళ్ల తండ్రి ఏమీ అనుకోడు అని అందుకే వెల్లుమన్నాను. నాయన (జ్ఞాని తండ్రి) ఉండే రూము కొంత ప్రత్యేకంగా ఉంది. అది సాధారణ బెడ్రూంలా కాకుండా చాలా పొడవుగా ఉంది. అక్కడ ఒక Narrow Bed ఉంది. ఆ రూము రజాయిలతో, జపమాలలతో నిండి ఉంది. గోడచుట్టూ కుర్చీలు వేయబడి ఉన్నాయి. మమ్మీ అక్కడికి వెళ్లేసరికి నాయన లేచి, అలా ఒక దగ్గర గోడకు ఆనుకుని కూర్చున్నాడు. ఆసమయంలో అమ్మ (జ్ఞాని తల్లి) షవర్లో (shower) ఉంది. ఆమె షవర్ నుండి రాగానే మమ్మీ కూడా కాళ్లు కడుక్కుంటానని అన్నది. 'అమ్మ" మమ్మీని బాత్రూంకు తీసుకెళ్లింది. ఆ షవర్ ఫారిన్ స్టైయిల్లో లేదు. మమ్మీ కాళ్లుకడుక్కొని వచ్చింది. నాయన ఒకవేళ రెస్టు తీసుకోవాలంటే మమ్మీని క్రిందికి వెళ్లమని చెప్పాను. "పర్వాలేదు ఉండనీ' అని నాయన అన్నాడు. మమ్మీ కిటికీలో నుండి బయటకు చూస్తోంది. అక్కడొక

వీధి ఉంది. అక్కడ రెండు వైపులా చెట్లు ఉన్నాయి. మమ్మీకి అలా చూడటం చాలా సంతోషంగా అనిపించింది.

## స్వప్నం 14

నాకు వచ్చిన చాలా కలల్లో కొన్ని కలలకు దివ్యత్వం ఉంది. కాని కొన్ని కలలలో ఏ దైవత్వం లేదనిపించింది. ఈ క్రింది తెలిపిన కల అలాంటిదే.

జ్ఞాని, నేను ఇద్దరము ఇంటి బైట నిలబడి ఉన్నాము. మా వాహనాలు పార్కు చేయబడి ఉన్నాయి. మా ఇంటి ముందు ఏదో నిర్మాణం జరుగుతోంది. ఓ వ్యక్తి (డి.జె.సి ఒకప్పుడు మా ఆఫీసు హెడ్డు) వచ్చాడు అక్కడికి. మేము లోపలికి రమ్మన్నాము. వచ్చాడు. కాసేపు మాట్లాడాము, అతనికి అతిధి సేవలను అందించాము.

## స్వప్నం 15

మా ఇంటికి చాలామంది వస్తున్నట్లున్నారు. ఇండియాలో జరిగే పెళ్లి ఫంక్షన్ లాగా ఉంది. మా కజిన్ శశి, వాళ్ల అమ్మ సరళ చిన్నమ్మ (మాసీజి) వచ్చారు. అందరూ వాళ్ల వాళ్ల వెంట స్లీపింగ్ బాగ్స్ (sleeping bags) తెచ్చుకున్నారు. బాగ్స్ పరుచుకొని పడుకోవడానికి రెడీ అవుతున్నారు. ఇల్లంతా నిండిపోయింది, గజిబిజిగా ఉంది. వాళ్లందరూ వారివారికి ఏమికావాలో డిమాండ్ చేసి అడుగుచున్నారు. నేనేమో పనితో సతమతమవుతున్నాను. కలలో రాజల్ (మా ఫ్రెండ్ కూతురు) తనకు కావలసిన డ్రింక్ (Root Beer Float with Irish Cream) కావాలని అడుగుతోంది. సందీప్ (నా అల్లుడు) త్వరత్వరగా తనకు మరో రకమైన డ్రింక్ తయారు చేయమని అడుగుతున్నాడు.

ఈ కల మరియు 14వ కల అంతర్గతమైన భయాలను వ్యక్తీకరిస్తుంది. నిజ జీవితంలో ఎదురయ్యే కొన్ని పరిస్థితులను తట్టుకోడానికి శక్తిలేక భయము, నిస్సహాయతను తెలియచేస్తుందని ధ్యానంలో వివరించ బడింది.

## స్వప్నం - 16

ఈ కలలో నేనొక అపరిచిత స్థలంలో ఉన్నాను. అక్కడ ఇద్దరు వ్యక్తులు: ఒకతను జ్ఞాని స్నేహితుడు (ఎస్.డి.), మరొకతను ఎవ్వరో తెలియదు. ఆ ఇంట్లో సంగీతం లీలగా వినిపిస్తోంది. ఆ అపరిచిత వ్యక్తి నా దగ్గరకు వచ్చి

మాటామాటా కలిపి, నన్ను అభినందిస్తూ పొగుడుతున్నాడు. వెంటనే కలలో స్థలం మారింది. ఒక రైల్లో ప్రయాణిస్తున్నాము. ఆ అపరిచిత వ్యక్తి తన సంభాషణలతో విసిగిస్తూ, బాధిస్తున్నాడు (టీజింగ్). ఇది చూసి జ్ఞాని స్నేహితుడు ఎస్.డి. అతన్ని వారించి, 18 ఏళ్లేనా లేని ఆ చిన్నమ్మాయిని విసిగించవద్దని అడ్డు చెప్పడంతో ఆ వ్యక్తి నిరాశకు గురయ్యాడు. అంతటితో కల ముగిసింది. తరువాత ధ్యానంలో బాబా "ఈ కల వెనుక అంతరార్థం చాల లోతైనది" అని అన్నారు కానీ అది ఏమిటో వివరించలేదు.

ఈ కల వచ్చిన రెండు, మూడు నెలలకు నేనొక వ్యక్తిని చూడటం జరిగింది. ఆ వ్యక్తి కలలో కన్పించిన వ్యక్తిలా లేడు. కాని నా మనస్సు "ఈ వ్యక్తియే నీకు కలలో వచ్చిన వ్యక్తి", నిన్ను టీజ్ చేసింది అతనే అని నా మనస్సుకు ఆజ్ఞలు అందుతున్నాయి. ఈ విషయం గురించి ధ్యానంలో బాబా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

## స్వప్నం - 17

నేనొక అధునాతన కారును (Ultra High Tech Sports Car) ఒకచోట పార్కు చేసి ఉంచాను. కారు తలుపులు తెరచి ఉన్నాయి. అప్పుడే ఒక అపరిచిత వ్యక్తి అక్కడికి వచ్చి కారు అమ్మకానికుందనుకున్నాడేమో, కారుపై ఉన్న బటన్స్ను నొక్కడం ప్రారంభించాడు. నేను ఒకింత బెదిరిపోయి, శోభన్, రేషమ్ (నాకుమారుడు, కూతురు) లను కారులో త్వరగా ఎక్కించుకొని అక్కడి నుండి వేగంగా వెళ్లిపోయాము.

తరువాత దృశ్యం అదొక కొండ ప్రాంతం, అక్కడొక ఇల్లు, తెల్లరాతితో నిర్మింపబడి ఉంది. దాని తలుపులు, కిటికీలు కూడా రాతితో నిర్మింపబడి, వాటి గుండా బయటకు చూడడానికి పెద్ద పెద్ద రంధ్రాలున్నాయి. కారు ఓ ప్రక్కన పార్కు చేసాను. ఆ ఇంటి లోపలికి వెళ్ళాము, అక్కడి నుండి రోడ్డు, కార్ కనిపిస్తున్నాయి. క్రొద్ది సమయం తరువాత మేమంతా ఇంటి ఆవలికి వచ్చి రోడ్ పై నడుస్తున్నాము. హఠాత్తుగా మళ్ళీ ఆ అపరిచిత వ్యక్తి ప్రత్యక్షమయ్యాడు. కారును నడిపించాలిని నా చేతిలో నున్న కారు తాళం చెవులు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నాడు (ఆ తాళం చెవులపై ఏదో వ్రాసి ఉంది). కారు అమ్మకానికి లేదని చెబుతున్నా అతడు తాళంచెవి అడుగుతూనే ఉన్నాడు అంతలోనే ఒక బస్సు వేగంగా మేము నిలబడిన రోడ్డుపై వస్తోంది. ఆ వ్యక్తి. నేను ప్రక్కకు దూకి

తప్పించుకున్నాము. తరువాత దృశ్యం మారింది. అక్కడ నా ఆఫీసులో ఇద్దరు లాయర్లు మాట్లాడుకుంటున్నారు. కలలో నేను ఆ చర్చ నిన్ననే విన్నాను అని అనుకుంటున్నాను. ఒక లాయరు నా వైపు చూసి వింతగా నవ్వుతూ, మళ్లీ నిన్న జరిగిన విషయమే అక్కడ మళ్లీ జరుగుచున్నట్లుగా చూశాను. అక్కడి నుండి నేను ఆఫీసులో మరో గదిలో ప్రవేశించాను. అక్కడికవ్యక్తి ముఖం మాస్క్ (mask) కప్పుకొని ఆఫీస్ లో ఏదో వెతుకుతున్నాడు. నన్ను చూసి ఆ వ్యక్తి ఆ మాస్క్ తీసివేసి పరుగు తీశాడు.

మరుసటి రోజు ధ్యానంలో బాబా దీని అర్థం వివరించారు. (ధ్యానం విభాగంలో వ్రాయబడింది.)

## **స్వప్నం - 18** (ఫిబ్రవరి 17, 1998)

ఆరోజు కలలో నేను, జ్ఞాని, మా చిన్ననాటి మిత్రులు చాలామంది కలిశాము. అందరంకలసి మాట్లాడుకుంటూ, సంతోషంగా నవ్వుతున్నాము. అందరం కలసి ఎక్కడికో వెళ్లాలనుకున్నాము. ఒక పెద్ద బిల్డింగ్ ఉంది. అక్కడ కొన్ని మెట్లు ఎక్కి వెళ్లాల్సి ఉంది. నేనూ, ఒక అమ్మాయి ఇద్దరం కలసి మెట్లు ఎక్కడం ప్రారంభించాము. అయితే నేను మెట్లమీద కాళ్లు పెట్టకుండానే గాలిలో ఎగురుతున్నట్లుగా మెట్లు ఎక్కడం ప్రారంభించాను. ఆ అమ్మాయి ఆశ్చర్య పోయి మళ్ళీ అలానే నడవమని చెప్పింది. మళ్లీ గాలిలో ఎగురుతూ కాళ్లు ఆన్చకుండానే మెట్లు ఎక్కి చూపించాను. ఇద్దరం కలసి ఎయిర్పోర్టుకు (airport) వెళ్లాము. అక్కడ విమానం అగివుంది. అందులో మా స్నేహితులు, బంధువులు, అందురూ కూర్చొని ఉన్నారు. జ్ఞాని కూడా కూర్చొని ఉన్నాడు. నేనూ నా స్నేహితురాలు విమానం ఎక్కుదామని వెళ్ల బోతే ఎయిర్ లైన్ సిబ్బంది మమ్మల్ని ఆపి, "అది మీరు వెల్లాల్సింది కాదు, అది వేరే గమ్యం వైపుకు వెళ్లుచున్న" దని చెప్పి, అక్కడే ఓ కుర్చీలో కూర్చోమన్నారు. నేను ఆశ్చర్యపోయి, బాధపడుతున్నాను. జ్ఞాని, బంధువులు, స్నేహితులు, అందరూ వెళ్తుంటే నన్ను మాత్రం ఎక్కనీయకపోవడం చాలా బాధ కలిగించింది. జ్ఞాని నిశ్చింతగా కూర్చున్నాడు. ఏ ఫీలింగ్ ఉన్నట్లుగా కన్పించలేదు. కనీసం నావైపు చూడటం లేదు. ఇది మరింత బాధించింది. గుండెలో గ్రుచ్చినట్లుగా గుర్తైపోయి నిద్రపట్టలేదు. చాలారోజుల వరకు ఈ కల యొక్క ప్రభావంలోనే ఉండి, విచారంగా కనిపిస్తే జ్ఞాని అది కల మాత్రమేనని, నన్ను బాధపడవద్దని ఓదార్చాడు.

ఓరోజు ధ్యానంలో నేను బాబాను ఈ కల యొక్క అర్థం ఏమిటని అడిగాను. "ఈ కల నీ భవిష్యత్తుకు సంబంధించింది. మరియు నీవు వైరాగ్యాన్ని అలవర్చుకోవలసిన అవసరం ఉంది. వర్ధమానం, భవిష్యత్తులోకి అభివృద్ధి చెందడం ఇలానే" అని చెప్పారు.

# నీలి ఆకాశంలో కాంతి మయ దృశ్యాలు

కలలు మాత్రమే గాక, ఆమె ఒక ప్రత్యేకతను కూడా అనుభవించింది, 15-20 రోజుల వ్యవధిలో ఒక ప్రత్యేక దృగ్విషయం (phenomenon). ఈ అనుభవాలు మరియు దృగ్విషయాన్ని 'నేపథ్యంలో ఆకాశంతో ప్రకాశవంతమైన చిత్రాల విజన్‌లుగా' వర్ణించవచ్చు.

కాంతిమయ దృశ్యాలు వాటిననుసరించి వెనుక ఎప్పుడూ నీలాకాశం దర్శనమివ్వడం జరిగింది. ఈ కాంతి మయ దృశ్యాలు ప్రాతః కాలంలో కనిపిస్తుండేవి, అలారం వలన నిద్రలేచి ఇంకా బెడ్ లోనే కళ్ళు మూసుకొని ఉన్న సమయంలో, కొన్ని సెలవుల్లో ధ్యానం చేసి మళ్ళీ బెడ్ లో పడుకొని మిగతా కుటుంబ సభ్యులు లేచే వరకు వేచి ఉన్న సమయంలో కనిపించేవి. ఈ దృగ్విషయాలు కొన్ని మెరిసే గీతలతో మొదలై పెరిగి చిత్రములుగా మారేవి.

## దృశ్యం - 1

ధ్యానానంతరం నేను నిద్రకు ఉపక్రమించేందుకై కళ్లు మూసుకున్నాను. కాని స్పృహలోనే ఉన్నాను. సన్నని కాంతి కిరణాలు మెల్లమెల్లగా పెద్ద పెద్ద కాంతి కిరణాలుగా మారుతూ చివరకు ఆ కాంతి పుంజాలన్నీ కలసి కమలం ఏర్పడింది. కమలంలో బుద్ధుని రూపం స్పష్టంగా కన్పించింది.

## దృశ్యం - 2

ఒకసారి నాకు స్వప్నం (స్వప్నం 6) లో శివుడు తాండవనృత్యం, అందులో శివుడు, పార్వతీ మాతతో కలసి 9 దేవతలు మట్టి గోడపై కుడ్యచిత్రంగా కనిపించారు. ఈ దృశ్యం మళ్ళీ విజన్ లో కనిపించింది కానీ కుడ్యచిత్రంగా కాదు. ఈ దృశ్యంలో మొదట సన్నని కాంతి పుంజాలు గోచరమై రాను రాను అవి దేవతల రూపంలోకి మారిపోవడం ప్రారంభమై వెనుక నీలిరంగు ఆకాశం

కనిపించింది. మరియు ఆ చిత్రం నుండి శివుడు బయటకు రావడాన్ని కూడా చూశాను, మరియు ఒక క్లుప్త క్షణానికి నా మునుపటి కలలో వలె తాండవ నృత్యం చేసారు.

## దృశ్యం - 3

ఈ దృశ్యంలో ఒక తలపండిన వృద్ధుడు, తెల్లని నల్లని తల వెంట్రుకలతో, పొడవాటి గడ్డంతో ముడుతలు పడిన ముఖంతో, మందమైన గుండ్రటి కళ్ల అద్దాలతో ఉన్నాడు. అతనెవరో నేను గుర్తించలేదు. కొన్ని నెలల తరువాత నేనో పనిమీద తిరిగి వస్తుండగా, ఆ దృశ్యంలో కనిపించిన వ్యక్తి మహాభారతాన్ని రచించిన "“వేదవ్యాసుడు” అని సందేశం అందింది. ఆలోచిస్తే వేదవ్యాసుని రూపం నేను చూడలేదు. పైగా కళ్లజోడు ధరించి ఉండటం, 5000 సంవత్సరాల క్రింద కళ్లద్దాలు ఎక్కడ ఉండేవి? అంతటి టెక్నాలజీ అప్పుడుండేదా? అనే విషయంపై మేము దృష్టి సారించి, సాహిత్యాన్వేషణ చేయలేదు.

## దృశ్యం - 4

ఈ దృశ్యం మిగతా దృశ్యాల కంటే కొంచెం ఎక్కువ కాలం గోచరమైనది. ఆ దృశ్యంలో శునకాలు (కుక్కలు), తోడేళ్లు, ఎలుగుబంట్లు మరియు కొన్ని వింత జంతువులున్న ప్రదేశం గుండా నేనొక వింత వాహనములో ప్రయాణిస్తున్నాను. ఒక ఎలుగుబంటి నా వెంటపడటం ప్రారంభించింది. (ఆ ఎలుగు బంటి పదేళ్ల క్రితం చనిపోయిన తన పెద్దమ్మ కూతురు ఆప్తమిత్రురాలు) కానీ నేను వేగంగా ప్రయాణించడము తో అది నన్ను చేరుకో లేక పోయింది.

(సోమవారం 17, 1997) ఆరోజు ఏదో జరిగింది. కానీ గుర్తుకు రావడం లేదు.

# ధ్యానంలో అందిన సందేశాలు

డాలి మాటల్లో....

“నాకు సరిగా జ్ఞాపకం లేదు, బహుశా 8 - 9 సంవత్సరాలు అయి ఉండవచ్చు, ప్రతిసారి కళ్ళు మూసుకున్నప్పుడు ఒక రింగు కనిపెంచేది, మధ్యలో ఆకుపచ్చ నీలిరంగు దాని చుట్టూ డైమండ్ లాటి తెలుపు చుక్కలు ఉండేవి. అది మా అత్తగారి వైపునుండి కానుకగా ఇచ్చిన ఉంగరం మాదిరిగా ఉండేది. ఆ ఉంగరం గురించి చెప్పదగిన ఒక విశేషం. ఎప్పుప్పుడెప్పుడు ఆ ఉంగరం ధరించానో ఎదో ఒక విశేషం జరిగేది, చాలామటుకు ప్రతికూలంగా ఉండేది. అందువలన ఆ ఉంగరం తొడిగేదానిని కాదు. కానీ ప్రతిసారి నేను కళ్ళు మూసుకున్నపుడు, పూజ సమయంలోనో నిద్రబోయే సమయంలోనో, ఆ ఉంగరమే కనిపిస్తుందేమో అని అనుకునేదానిని.

ప్రారంభంలో నాకు ధ్యానం అంటే ఏమిటో తెలియదు. ఎలా చేయాలో తెలిసేది కాదు. కేవలం 5 నిమిషాలు పూజలో మాత్రం కళ్ళు మూసుకొని దేవునికి మ్రొక్కేదాన్ని. ఒకరోజ సెప్టెంబర్, 1997 లో యథాలాపంగా, ప్రశాంతంగా కూర్చొని కళ్లు మూసుకున్నప్పుడు నేను నీలం రంగు కాంతిని గమనించాను, అది మామూలుగా కనిపించే రింగ్ కన్నా చాలా భిన్నంగా ఉంది. రూమ్‌లోని వెలుతురు లేదా లైట్ వెలుతురు వల్ల కావచ్చు అనుకున్నాను, మరియు ముందుకు సాగాను. తర్వాత నేను టీ వీ చూస్తూ, ఇంతకు ముందు చూసిన కాంతి పై నా ఉత్సుకతను తీర్చుకోవడానికి, నేను మళ్లీ కళ్ళు మూసుకున్నాను, వేరే గది వేరే సమయం అయినప్పటికీ, మళ్లీ కనిపించింది అదే నీలిరంగు కాంతిని కలిగి ఉండటంతో ఆశ్చర్యపోయాను. కొన్నిక్షణాలు ఆగి మళ్లీ కళ్లు మూసుకొని ఎక్కువ సమయం చూస్తే మళ్లీ అదే ఆకారంలో నీలంరంగు రింగు ఏర్పడి, కొన్ని క్షణాల తరువాత మాయమైంది. మాయమైన తరువాత మరొక రింగు ఏర్పడటం అదీ అలాగే శూన్యంలో కలసిపోవడం జరిగింది. ఉత్సాహం కొద్దీ పిల్లలతో, జ్ఞానితో జరిగింది చెప్పాను. పిల్లలు, జ్ఞాని కళ్లు మూసుకొని చూస్తే వారి కేదీ కన్పించేది కాదు.

ఒకరోజ ఉదయం బాబా పటాల ముందు అగరబత్తీలు వెలిగించి, ఒక 5 నిమిషాలు కూర్చొని మ్రొక్కి లేచి వస్తుండగా ఒక స్వరం (శబ్దం లేదు: చెవులకు

వినిపించింది కాదు) "కూర్చొని ధ్యానం చెయ్యి" అని మనస్సుకు చెప్పింది. అలా అని నేను ఆలోచించానేమోనని అనుకున్నాను. కానీ, ఆ సమయం వరకు నాకు ధ్యానం చేయడం తెలియదు. బహుశా ఆ నీలిరంగు వలయం మళ్లీ కన్పిస్తుందేమోనన్న ఉత్సాహంతో కూర్చొని కళ్లు మూసుకున్నాను. అదే నీలిరంగు వలయం మిరుమిట్లు కొలిపే కాంతితో కన్పించింది.

ఇక ఆ రోజు నుండి, నా ఉదయం 5 నిమిషాల పూజ తరువాత, నేను ధ్యానం చేయడం ప్రారంభించాను. నా శరీరంలోని ప్రతి భాగం ద్వారా ఈ నీలి కాంతిని తరలించడానికి నేను తెలియకుండానే ప్రయత్నించసాగాను. ఇది ఎప్పుడు జరగడం ప్రారంభించిందో మరియు శరీరంలో ఈ కాంతిని తిప్పడానికి నేను ఎలా మార్గాన్ని కనుగొన్నానో నాకు ఖచ్చితంగా తెలియదు. బహుశా నేను చిన్నపిల్లగా ఈ క్రొత్తదాన్ని ప్రయత్నించాలానే  ఉత్సాహంతో, ఆసక్తిగా ఈ క్రియ చేయడం మొదలుపెట్టానెమో. కేవలం కొన్ని రోజుల తర్వాత నేను అంతర్గతంగా నిర్దిష్ట పద్ధతిలో కొన్ని పనులను చేయమని (prompt) ‘ప్రాంప్ట్' చేయబడ్డానని గ్రహించాను. ఆ అవగాహన ధ్యానం పట్ల మోహాన్ని మరియు ఆసక్తిని మరింతగా పెంచింది, ప్రారంభంలో ధ్యానాలు 20 నిమిషాల నుండి అరగంట వరకు కొనసాగాయి మరియు నా వంతుగా ఎటువంటి చేతన ప్రయత్నం లేకుండానే ధ్యానం యొక్క వ్యవధి సమయానుగుణంగా ఒక గంటకు పెరిగింది. నా ధ్యానం యొక్క పొడవు కాంతి ముగింపు మరియు అంతర్గత సంభాషణల పై ఆధారపడేది.

ధ్యానంలో చాలా స్పష్టమైన సందేశాలు రావడం ప్రారంభమయ్యాయి (ఆలోచనల మాదిరిగా ఉండేవి). ఈ సందేశాలు ఎక్కడినుండి వస్తున్నాయి? ఎలా వస్తున్నాయి, అర్థమయ్యేది కాదు. నేనే అలా ఆలోచిస్తూన్నానేమోనని అనుకున్నాను. కానీ కొన్ని మనస్సులో స్ఫురణకు వచ్చిన విషయాలు, సందేశాలు నాకు ఇంతకు మందు తెలిసినవి కావు. వాటి గురించి నేను ఎన్నడూ ఆలోచించలేదు. ప్రారంభంలో వాటి గురించి వివరించాలంటే చాల ఇబ్బంది ఎదురయ్యేది. అర్థమయ్యేది కాదు. శబ్దోచ్ఛారణతో కూడిన స్వరం కాకపోయినా “అది స్వరమే” అన్పించే భావన కలిగేది. రాను రాను ఆ స్వరం స్త్రీ స్వరమా? పురుష స్వరమా? కూడా తెలిసింది. స్వరం యొక్క స్థాయి తీవ్రతను బట్టి అది సంతోషంగా వినిపిస్తోందా కోపంగా వినిపిస్తోందా, హాస్యంగా అనిపిస్తోందా అనేది మనస్సుకు అర్థం కావడం ప్రారంభమైంది.

ధ్యానంలో అందిన సందేశాలకు, నా ఆలోచనలకు, వాద ప్రతివాదనలు మనసులో చెలరేగేవి. వచ్చే సందేశాలకు జవాబుగా నేను స్పందించేదాన్ని, పరస్పర ఆలోచనల మార్పిడి జరిగేవి".

జ్ఞాని మాటల్లో....

ధ్యానంలో ఆమెకు ఆసక్తికర సంఘటనలు జరిగేవి. ఆమెకు వచ్చిన ప్రశ్నలకు సమాధానం లభించేది. ధ్యానంలో పరస్పర ఆలోచనల మార్పిడిలో కొన్ని ప్రశ్నలకు సమాధానాలు, కొన్ని పుస్తకాలలో లభిస్తాయని సమాధానము వచ్చేది. అలా ఆయా పుస్తకాలు తిరగేస్తే వాటికి సమాధానము లభించేది. అలా ధ్యానం చేస్తుండగా ఆమె ప్రశ్నలకు సమాధానాలుగా ఎన్నో పుస్తకాలు ప్రవాహంలా రావడం ప్రారంభించాయి. అమెరికాలో గత పదేళ్ళుగా ఉన్న ఇండియన్ మిత్రురాలు డాలికి ఎన్నో పుస్తకాలను ఇచ్చింది. అవన్నీ చదువుతుంటే ఆమెకు ధ్యానం ఇంత లోతైన విషయమా అని అన్పించింది. నవంబర్, 1997 లో నేను ఇండియా నుండి కొన్ని పుస్తకాలు (సత్యసాయి స్పీక్స్ 14వ, 15వ సంచికలు) తెచ్చి ఇచ్చాను. ధ్యానంలో అందిన సందేశాల మేరకు ఆమె కొన్ని పుస్తకాలు సిటీ పబ్లిక్ లైబ్రరీలో తెచ్చుకొని చదివింది.

ఒక రోజ (సుమారుగా అక్టోబర్, 97 మధ్యలో) ఆమె ధ్యానంలో ఆమె చాలా స్పష్టమైన ఆలోచన / సందేశం / అశరీర వాణి (మీకు ఇష్టమైన పదాన్ని వాడవచ్చు), ఇలా అన్నది "అనేక మంది ఆత్మల శాంతి మరియు విముక్తికి నీవు సాధనం అవుతావు. మీ భవిశ్యత్తుకు జాగురూకులై సజీవంగా ఉండండి. నీకు యోగా మరియు మతం యొక్క నియమాలకు కట్టుబడి ఉండటం ముఖ్యం. లేదా నీకు నా ఆలోచనలను మరియు చైతన్య ప్రవాహాన్ని స్వీకరించడానికి, నియమించిన సమయంలో ధ్యానం చాలా ముఖ్యం."

ఇక ఎన్నో సంఘటనలు జరగడం ప్రారంభమయ్యాయి.

పైన ఇచ్చిన సందేశం దినం సాయంత్రం, ఆమె సత్యసాయి స్పీక్స్- 15 లో ఈ విషయం చదివింది. "శివరాత్రికి 14 రోజుల ముందు నుండి శివరాత్రి వరకు పరమశివునికి సమయాన్ని కేటాయించు, నీవు బహూకరింపబడతావు" ఆ విషయం పుస్తకంలో చాలా సాధారణంగా వ్రాసి ఉంది. ఆ విషయం తనకోసమే అన్న భావం ఆమెకు కలిగింది. మరో పుస్తకంలో "రోజుకు నాలుగు సార్లు ధ్యానం

చెయ్యి" అన్న విషయం చదివింది. ఇక ఆరోజు నుండి రోజు 4 సార్లు ధ్యానం చేయడం ప్రారంభించింది.

మొక్కవోని అకుంఠిత దీక్షతో ఇంటి బాధ్యతల మధ్య ఆఫీసు బాధ్యతల మధ్య నాలుగుసార్లు ఏమాత్రం అలుపన్నది ఎరుగక తనకు దైవం ఇచ్చిన సందేశమన్నట్లుగా దైవమే తోడన్నట్లుగా, తన ధ్యానాన్ని డిశంబర్ మొదలుకొని, 4 సార్లు చేయడం ప్రారంభించింది. గమ్యం, లక్ష్యం ఏమిటో, ఎందుకో అలా తన రోజువారి కార్యక్రమాన్ని నిర్దేశించుకొని ముందుకు పోసాగింది.

అలా ఆ క్రమములో ఆమెకు ఆధ్యాత్మిక విస్తరణ పెరిగింది. ధ్యానంలో ఆమెకు వచ్చిన సందేశాలు నమ్మశక్యం కానివిగా, మనస్సును కట్టి పడేసేవిగా మరియు భోదనాత్మకంగా ఉండేవి. ప్రతిధ్యానంలో ఆమెకు అశరీర దివ్యవాణి (డివైన్ వాయిస్) తో సంభాషణ జరిగేది. ఆ డివైన్ వాయిస్ ను ఆమె ఒక ఆలోచనగా, బలంగా, ప్రేరణగా భావించేది. (దాన్ని మీరేమైనా అనుకోండి). ఆ ప్రేరణే ఆమె బాబాగా భావించింది. ఎందుకంటే ఒకరోజు డాలి మిత్రురాలు (ఎమ్)కు కలలో బాబా కన్పించి "నేను డాలి ఇంటికి వెళ్తున్నాను" అని చెప్పడం, ఆవిషయం వాళ్లు మాకు ఫోనులో చెప్పడం మీకు తెలిసిందే ఆ అశరీరవాణి 'బాబా'యే అనుకోవడానికి చాలా నిదర్శనాలున్నాయి.

ఒకరోజు బాబా పాదాలను డాలి స్పృశించగానే ఒక నక్షత్రం పెద్దగా వెలగడం, ధ్యానంలో వచ్చిన సందేశాలు, వాటి సమాధానాలు, ఖచ్చితంగా బాబా పుస్తకాల్లో లభించడం, సందేశాల్లోని భాష ఖచ్చితంగా బాబా పుస్తకాల్లోని భాషకు సరిపోవడం, కలలో బాబాయే కన్పించడం. ఇలా ఎన్నో, ఇంకెన్నో నిదర్శనాలు.

ధ్యానంలో బాబా ఆమెను 'డాలి' అనీ ఎప్పుడూ పిలవలేదు. ఆమెను ఒకరోజు "శివాంగినీ" అని పిలిచాడు. 'శివాంగినీ' అనగా పరమశివుని త్రిశూలం అనీ, ఆమె తన ఆధ్యాత్మిక విస్తరణతో భూత, భవిష్యత్, వర్థమాన కాలాల గుండా ఛేదించుకొని పోవాలని బాబా ఆమెతో చెప్పారు. అందుకే ఆమెకు త్రిశూలం ఇవ్వబడింది అన్నారు. శివాంగిని అనే పేరుకు గతంలో చాలా సంబంధం, ఒక అర్థం ఉంది.

పేరును మార్చడానికి అసలు కారణం ఇదని బాబా చెప్పారు. ఒకసారి మార్గరెట్ నోబుల్ (Margaret Noble a.k.a. Sister Nivedita) స్వామి

వివేకానందుల వారితో “స్వామీ, ధ్యానంలో ఏకాగ్రత రావడంలేదు. ఎందుకు?" అన్నారు. దానికి స్వామి సమాధానమిస్తూ “నీకు, దేవునికి మధ్య మార్గరేట్ నోబెల్ ను రానీయకు. అంతే” అన్నారు. బాబా చెప్పారు "మీ అహం ధ్యానం సమయంలో కూడా మిమ్మల్ని అడ్డుకుంటుంది."

డాలి ఎడమ తొడపై మోకాలికి దగ్గరగా త్రిశూలం కన్పించింది. ఈ త్రిశూలం ఎప్పుడు ఏర్పడిందో మాకు ఖచ్చితంగా తెలియదు. వాస్తవంగా అది ‘వెరికోస్ వెయిన్’ (varicose vein) మాదిరిగా ఉంది. అయితే ఆకారం సరిగ్గా శివుని త్రిశూలం (త్రిశూలం) వలె ఉంటుంది. శివాంగిని పేరు మొదట్లో డాలికి ఇబ్బందిగా ఉండేది. ఈ వివరణ తెలిసిన తరువాత ఆ పేరు కుదిరిపోయింది. దేవుడు తల్చుకుంటే ఎన్ని అద్భుతాలు చేస్తాడో!

అలా ఎన్నో, అనుభవాలు, కలలు, దృశ్యాలు, ధ్యానసందేశాల వల్ల దేవుడు 'సర్వాంతర్యామి' అని, సర్వశక్తి సంపన్నుడనీ, సర్వవ్యాప్తమైన వాడని ఆమెకు నమ్మకం కుదిరింది. కానీ, చాలాసార్లు తను ఈ విషయాల గురించి ఊహించిందా? లేదా? అనే సందేహం ఆమెకు కలుగుతుండేది. ఒకరోజు ధ్యానంలో, తనకు జరుగుతున్న అనుభవాల గురించి అందరికీ వివరించాలని, తను దేవుని సాధనంగా ఉంటూ, చాల మందికి సత్ప్రవర్తన, శాంతి, సౌఖ్యం, విముక్తి కలగడానికి తోడ్పడాలి అని, బాబా నుండి సందేశమందింది. ఆమె తన సందేహాలు మరియు భయాలను వ్యక్తం చేసింది . ఆమె సమాధానంగా తాను ఆవిధంగా ప్రస్తుత సమాజంలో చేస్తే తనకు పిచ్చి పట్టిందని, అదొక మానసిక బలహీనత అనీ, అందరూ తలొక రకంగా అనుకుంటారనీ చెప్పింది. మానవ మనస్తత్వ శాస్త్రం యొక్క మానసిక విశ్లేషకులు మరియు మతం యొక్క విమర్శకులు, అటువంటి అనుభవాలపై ఎలాంటి అభిప్రాయాలను కలిగి ఉంటారో తెలుసు. వారి అభిప్రాయాలు మతపరమైన మార్మికవాదం నుండి మానసిక రుగ్మత వరకు ఎక్కడైనా విస్తరించి ఉంటాయి (religious mysticism to psycho pathological derangement).

బహుశా ఆమె మనస్సులో నెలకొన్న సంశయానికే అన్నట్లు “వేద విజ్ఞానం” (Wisdom of Vedas) అనే పుస్తకాన్ని చదువమని బాబానుంచి సందేశం వచ్చింది. ఆ పుస్తకం కోసం అన్వేషణ సాగించి చివరికి రెండువారాల అనంతరం చికాగోలోని పబ్లిక్ లైబ్రరీ నుండి తెప్పించుకోవడం జరిగింది. 75 - 76వ పేజీలలో ఆ పుస్తకంలోని ఒక చిన్న విషయం ఈక్రింద పొందుపరుస్తున్నాము.

వేదాలు ప్రాచీన కాలంనాటి ఋషులు, తపోసంపన్నులు మరియు ఆధ్యాత్మిక పురుషులచే రచింపబడిన సమస్త సృష్టి, విశ్వ విజ్ఞానశాస్త్రం. వేదాలు గురు పరంపర చే, ఆచార్యత్వం చే రాబోవు తరాలకు ప్రసాదించబడిన అమృత భాండాగారాలు.

విశ్వంయొక్క మరియు వ్యక్తుల క్రమాభివృద్ధి దశలో తరువాతి తరాలకు సహాయకారిగా మార్గదర్శకత్వం వహించి, వారి అభివృద్ధి పెరుగుదలకు దోహదపడే అవకాశం లేని సమయం లేదు. అలా అనీ తరువాతి తరాల వారికి మార్గదర్శకత్వం వహించడానికి ఆ మహానుభావులు ఈ భౌతికప్రపంచంలో ఎల్లప్పుడూ జీవించి ఉండాల్సిన అవసరంలేదు. వాస్తవంగా ముందుతరాల ఉపాధ్యాయులు, మార్గదర్శకులు, నాగరికతా వ్యవస్థాపకులూ, అయిన ఆ ఆధిభౌతిక ఉనికి కలిగిన (Super Physical Entities) ఆధ్యాత్మిక తపోసంపన్నులు మహాఋషులే వేద విజ్ఞానాన్ని ముందు తరాల వారికి అందించారు. మరియు అ ఆధిభౌతిక ఉనికి కలిగి ఉన్నప్పటికీ, వారు ఏ మూలాల నుండి వచ్చారో తెలియకుండా వారి ఆలోచనలను తరచుగా ప్రేరణ యొక్క మెరుపులుగా పట్టుకున్న మానవులను ప్రేరేపించారని నమ్ముతారు. ఇది బుద్ధుని రోజవారీ అభ్యాసం, మనకు పాళీ పుస్తకాలలో చెప్పబడింది, బ్రహ్మ ముహూర్తం అని ((తెల్లవారుఝామున 3 నుండి 5 గంటల వరకు) నిద్రనుండి మేల్కొనాలని, అప్పుడు కనిపించని ప్రపంచానికి, కనిపించే ప్రపంచానికి మధ్యన ముసుగు తెర చాలా పలుచనగా ఉంటుందని వివరించబడింది. జె ఎస్. హోయ్ లాండ్ (Hoyland) పరిభాషలో... ప్రొఫెసర్ హెడ్డింగ్టన్ చే చెప్పబడిన (Science and the unseen world, pp. 44-55) ఆ సమయంలో ఆ దివ్యపురుషుడు తన మనోనేత్రంతో (Buddha Eye) ఈ ప్రపంచాన్ని పరికించి ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణకై సముపార్జనకై ఎదురుచూస్తున్న వారికి తన ఆలోచనలను వారికి పంపి వారిలో నిద్రాణమైయున్న ప్రేరణను వెలికి తీస్తాడు. ఈవిధంగా వేదాలను అనుసరించువారు "ఏదో కన్పించని ఆధ్యాత్మిక, ఆధిభౌతిక శక్తులచే ప్రేరేపింపబడ్డాము" అని అంటారు. ఆ ఆధ్యాత్మిక రూపాలు ఎక్కడో సుదూరాన తమ ఉనికిని చాటుకుంటూ ఉండవచ్చు. కొన్ని రూపాలు ఈ ప్రపంచంలో లేకయే తమ ఆధిభౌతికత్వాన్ని నిరూపించుకుంటాయి."

"వేదవిజ్ఞానం" (Wisdom of Vedas) అనే పుస్తకంలోని పై అంశం చదివాక డాలి మనస్సులో భయాలు, అనుమానాలు తొలగిపోయి, తన

అనుభవాలను పంచుకోవడానికి సన్నద్ధం అయింది. దేవుడిచ్చే మనోబలంతో, ధైర్యంతో అనుభవాలను పంచుకొని, విమర్శకులను, వ్యతిరేకులను తట్టుకోగలనని ఈ పుస్తకాన్ని ప్రచురించడానికి అంగీకరించింది.

ధ్యానసమయంలో ఓరోజు బాబా ఇలా అన్నారు: "It is for you to utilize and for Gyani to summarize". " అందుకే (జ్ఞాని) రచయితను అయ్యాను. (Not the Author*)

జనవరి 1, 1998 నుండి మాకు కలిగిన అనుభవాలను రికార్డు చేసిన వాటిని అనువాదం చేసి పుస్తకం వ్రాయడం ప్రారంభించాము. ధ్యానంలోని అంశాలు పైకి చాలా సరళంగా అన్పించవచ్చు. కానీ లోతుగా పరిశీలిస్తే అందులోని మాటలలో ఎన్నో ఆధ్యాత్మిక విస్తరణలు ఇమిడి ఉన్నాయి. వేదాలలో, ఉపనిషత్తులలో నిక్షిప్తమైన విషయాలు వివరణలతో, చాలా సరళంగా, మార్గములో తప్పు ఒప్పులు చేయునవి, కూడనివి ధ్యానంలోని అంశాలలో మీరు గమనిస్తే అర్ధమౌతాయి.

ఫిబ్రవరి 5 నుండి 25 వరకు (మహాశివరాత్రి వరకు) ఆమెకు జరిగిన అనుభవాలను పరిశీలిస్తే, ఆధ్యాత్మిక ఆసక్తి కలవారు ఎలా కొన్ని నీతి సూత్రాలు (Values, Virtues) అలవర్చుకోవాలో కూడా అర్థమౌతుంది.

ఈ క్రింద పేర్కొన్న అంశాలలో ఆమెకు, దేవునికి మధ్య జరిగిన సంభాషణలను నేరుగా ఇస్తున్నాము. సందేశాలు సంక్షిప్తంగా ఉన్నప్పుడు ఆ సందేశ పదాలను సులువుగా వ్రాసేది. సందేశ పరిమాణం పెరిగినప్పుడు జ్ఞప్తికి తెచ్చుకొని, ఖచ్చితంగా అలాగే వ్రాయడానికి కాస్త శ్రమ పడాల్సి వచ్చేది.

ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం మీరు గమనించాలి. ధ్యాన సందేశాలను వ్రాసేటప్పుడు తను ఏదైనా పదాన్ని పొరపాటుగా వేరే వ్రాయబోతే డివైన్ వాయిస్ (అశరీర వాణి) వెంటనే ఆ పదాన్ని సరి చేసేది. ఆ డివైన్ వాయిస్ ఒకసారి "నీవు పరిపూర్ణంగా నా పై భారం వేసే వైఖరిని కలిగి ఉన్నావు. నీ కర్మల భారాన్ని నేను వహిస్తాను. నీ ఆలోచనలు, మాటలు, చేతలు అన్నీ నావే" అని ప్రభోదించడం జరిగింది.

🕉

# 4. ప్రాథమిక ధ్యాన సందేశాలు

**అక్టోబర్ 29, 1997**

“రేపు దీపావళి, నీకు నచ్చిన పుష్పాలు, స్వీట్స్ నాకు తీసుకుని రా”

**అక్టోబర్ 30, 1997**

“శివాంగినీ, నీ యొక్క లక్షణాలు సమతౌల్యంగా ఉన్నప్పటికీ, నీ ప్రవర్తనలో సమతా స్థితిలేదు”

**నవంబర్ 11, 1997 (మధ్యాహ్నం 3-30 గంటలు)**

"మనిషి దేవుడు పదార్థ పరంగా ఒకటే. వాళ్లిద్దరూ విభేదించేది రెండే రెండు విషయాలలో. అవి "పరిమితి మరియు వేర్పాటు తత్త్వము" (Limitation and Separateness)

ఆమె మునుపటి ఆదేశం ప్రకారం, జనవరిలో, ఆమె రోజుకు మూడు నాలుగు సార్లు ధ్యానం చేయడం ప్రారంభించింది. ఫలితంగా ప్రతిరోజూ పెద్ద మొత్తంలో సందేశాలు స్వీకరించబడ్డాయి మరియు సంకలనం చేయబడ్డాయి. జనవరి నుండి ప్రారంభమైన ధ్యాన విషయాలు దిగువన సంగ్రహించబడింది

**గురువారం, జనవరి 1, 1998**

ఆరోజు పూజానంతరం ధ్యానానికిముందు కావలసినవి, చెప్పవలసినవి అన్నీ దేవుడే చేస్తున్నాడు. అలాంటప్పుడు ఇక దేవున్ని ప్రత్యేకంగా అడిగేది ఏమీ లేదన్న వైఖరితో ఉండినది. ధ్యానసందేశానికై కూర్చున్నది. ఆమెవైఖరి బాబాకు నచ్చింది. దీన్నే బాబా "Attitude of Surrender" అన్నారు. “ధ్యానంలో క్రమశిక్షణ పాటించు', ‘త్రాటక' లో సమయాన్ని వృథాచేయకు. ‘త్రాటక' అంటే అర్థం ఏమిటో ఇంకా మేము దానికై ఎదురు చూస్తున్నాము. అనంతరం బాబా ఇలా అన్నారు : "నిద్రకు ఉపక్రమించే ముందు నీ ఆలోచనలన్నింటిని సేకరించు. మరియు ధ్యాన సందేశాలపై మనస్సును లఘ్నంచెయ్యి. జ్ఞానిని ఒంటరిగా ఒదలివేయి, కాని పిల్లలను నా కొరకు రోజ 5 నిమిషాలు కేటాయించమని చెప్పు".

బాబా ఇంకా చెప్పుచూనే ఉన్నారు. 'గతంలో నిన్ను కష్టపెట్టిన వారే, ఇప్పుడు నిన్ను అందలం ఎక్కిస్తారు. అది అంతా మంచికే. కాని పొంగిపోవద్దు. ప్రశాంత వైఖరితో దాన్ని స్వీకరించు."

“ఎవ్వరితోనూ తీర్థయాత్రలకు వెళ్లవలసిన అవసరం లేదు. దాని గురించి ఆలోచించవలసిన అవసరంకూడా లేదు. నీకు ఇతర ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉంది”. (నిన్ననే మా మిత్రులు కొందరు భారతదేశంలోని హిమాలయాల తీర్థయాత్రల నుండి తిరిగివచ్చి, అలాంటిదే మరొక ప్రోగ్రామ్ మాతో కలసి వెళ్లాలన్న ప్రతిపాదనను చేశారు)

తరువాత, "X, Y. Z. అనగా మాకు సన్నిహితులయిన వారిలో ఒకరి నుండి దూరంగా ఉండ” మని చెప్పారు. (నిన్న జరిగిన పార్టీలో ఆ X, Y. Z ఉండెను). 'XYZ' అనేది రెండు వేర్వేరు జంటల చివరి పేరు. మాకు ఒక జంటతో సన్నిహిత స్నేహం ఉంది, మరియు ఆ జంట నిన్న జరిగిన పార్టీలో కూడా లేరు కాబట్టి బాబా నిన్న పార్టీలో ఉన్న జంటను సూచిస్తున్నారని మేము భావించాము. బాబా ఆదేశం ఇద్దరికీ వర్తిస్తుందని, ప్రధానంగా మాకు దగ్గరగా ఉన్న జంటకి అని మేము తరువాత తెలుసుకున్నాము.

## శుక్రవారం జనవరి, 1998

ధ్యానం మధ్యలో డాలి కదిలిక లేని పూర్తి శ్వేతవర్ణం (తెల్లనికాంతి) తో నిండిన ప్రదేశంలో ఉన్న భావన కలిగింది. బాబా అప్పుడు ఇలా అన్నారు "నీవు వాయు లోకంలో ఉన్నావు, తరువాతది అగ్ని లోకము, నీవు అగ్ని లోకానికి సిద్ధంగా లేవు ".

ఈ ధ్యానానికి ముందు నవంబర్ నెలలో ఒకరోజ ధ్యానములో ఆమె ఒక ఎర్రని కాంతిమయ ప్రదేశాన్ని చూసి భయపడింది. అగ్ని లోకం గురించి మాట్లాడుచూ బాబా ఆమెను అగ్ని లోకానికి తీసుకెళ్లేటప్పుడు ఎలా భయపడిందో గుర్తు చేశారు. అందుకే “నీవు అగ్ని లోకానికి సిద్ధంగా లేవు” అన్నారు.

“నీవు సిద్ధంగా లేనప్పుడు ప్రయాణాన్ని పూర్తిగా ఆనందించ లేవు" (గతంలో మా పాప రేషంకు 2 సంవత్సరాలు ఉన్నప్పుడు గుర్రపు స్వారీపై

వెళ్లుతుంటే భయపడి పెద్దగా ఏడ్చింది. గుర్రపు వేగాన్ని నియంత్రించలేక ఇబ్బంది పడింది. ఆ విషయం మధ్యలో స్ఫురణకు వచ్చింది.) అప్పుడు డాలి ఇలా అన్నది. "బాబా, నేనిప్పుడు సిద్ధంగా ఉన్నాను. దానిగుండా నేను వెళ్తాను" అని చెప్పింది. "ఈ ప్రయాణంలో నీకు దేవతలు ప్రత్యక్షమవుతారు. ఇక ఇప్పుడు, నీలిరంగు కాంతి నీ సంకల్పానుసారం దృశ్యం లేదా అదృశ్యం చేయవచ్చు".

## శనివారం, జనవరి 3, 1998

"ఒక ప్రముఖ పాత్ర వహించాలన్న కోరిక నీకు ఉంది. కానీ ఈ భౌతిక ప్రపంచంలో అది తీరదు. అయితే ఆ కోరిక తీరవలసిన ఆవశ్యకత కలదు. నీవొక ప్రముఖమైన ఆధ్యాత్మిక పాత్రను పోషిస్తావు. 1998 మహాశివరాత్రిలో మరో మూడు గ్రంథిలు (చక్రాలలో నాట్లు) తెరవబడతాయి. ఇది నీకు ముఖ్యమైన పాత్ర పోషించడంలో సహాయపడుతుంది". ఆ సమయంలో ఇంట్లో ఏదో శబ్దం వినిపించింది. సంభాషణ ఆగిపోయింది.

తర్వాత ఆ రోజు "శివాంగిని, నేను నీకు పార్ట్ టైం సహవాసిని కాదు. నేను నీ యందు ఎప్పుడూ, అన్ని సమయములందు స్థిరనివాసినని గుర్తుంచుకో ". "Shivangini, I am not a part time companion, consider me one who is with you all the time, a constant companion".

"శరీరం మరియు మనస్సు అనేవి ఆత్మ యొక్క సాధనాలు, సత్యాన్ని తెలుసుకోవడానికి వాటిని వినియోగించు".

## ఆదివారం, జనవరి 4, 1998

ఆ రోజు డాలి, బాబా యొక్క రూపం అందరి భక్తులకు కనిపించిన విధంగా కనిపించడంలేదని బాధపడింది. బాబాను అడిగింది. బాబా ఇలా అన్నారు. "నీవు నన్ను చూడాలన్నది ముఖ్యము కాదు". అప్పుడే ధగధగ మెరిసే తెల్లని, నీలంరంగు కాంతులు బయలుదేరినవి. ఒక్క నీలంరంగుకాంతి మాత్రం దేదీప్య మానంగా నిలిచిపోయింది. "ఇదే నీవు ఆలోచిస్తున్న నా రూపం".

నిశ్శబ్ద వాతావరణంలో ధ్యానం కొనసాగుతుంది. బాబా అన్నారు. "పామ్.జె. (Pam J.) తో మాట్లాడు". నాలుగు నెలల క్రితం డాలి బాబా పాదాలను స్పృశించినప్పుడు ఆమె మనస్సులో ఒక పెద్దకాంతి విస్ఫోటనం

జరిగిందని, తన మిత్రురాలు (ఎమ్) కు చెప్పినప్పుడు, (ఎమ్) తిరిగి ఫోనులో బదులిస్తూ పామ్.జె. గారికి కూడా ఇలాంటి అనుభవమే జరిగిందని డాలికి చెప్పింది. డాలి నంబర్ తీసుకున్నది , కానీ ఆమె తనకు తెలియదని ఆమెకు ఫోన్ చేయడం లేదని చెప్పింది. మరియు డాలి ఆమెకు ఎప్పుడూ కాల్ చేయలేదు, ఒక నోట్‌బుక్ వెనుక భాగంలో తీసుకున్న ఆమె ఫోన్ నంబర్ ఇతర కాగితాలతో కలిసిపోయింది. ఆ తర్వాత దాదాపు 3-4 నెలల తర్వాత ధ్యానంలో ఆ పేరు వినడం వింతగా అనిపించింది. ధ్యానం తరువాత ఈ విషయమే డాలి నాతో (జ్ఞాని) చర్చించింది.

తరువాత ధ్యానంలో, బాబా ఆమెకు ఒక రకమైన ధ్యాన పద్ధతిని వివరించారు. మరియు పద్ధతి ఏమిటంటే దృష్టి అంతరిక్షంలో కేంద్రీకరించడం మరియు మానసికంగా ఎక్కువ దూరం వెళ్ళడానికి ప్రయత్నించడం. తర్వాత మెల్లగా అదే దారిలో వెనక్కి లాగండి అభ్యాసం చేయమన్నారు. బాబా ఆమెకు భిన్నంగా సలహా ఇచ్చేవరకు ఈ పద్ధతిని ఆచరించమని చెప్పారు.

డాలి తన మనస్సులో అనుకుంటున్నది, "నాకు మునుపటివలె దివ్య దృశ్యాలు, కాంతిమయ, ఆకాశ ప్రదేశాలు, బుద్ధుని ఆకారం, శివుని తాండవ నృత్యం, తలపండిన వృద్ధుడులాంటి దృశ్యాలు రావడం లేదు." 'ఎందుకు?' అని అనుకుంటుండగా, బాబా ఇలా అన్నారు. "చింతించకు, అంతా సరిగానే ఉంది. ఇలాగే కొనసాగించు, అన్నీ కలసి వస్తాయి. నీ భవిష్యత్ పాత్రను అనుసరించి నీకు అన్ని రకాల అనుభవాలను కలిగిస్తున్నాను."

## సోమవారం, జనవరి 5, 1998

"శివాంగినీ, నీ ఆలోచనలు, అనుభవాలు ఇతరులకు విభిన్నం అని తలంచకు. కొందరి పై సానుభూతి, ప్రేమ చూపించాలన్న తలంపును నిరోధించే తలపులు ఆపి, నీ సానుభూతి అనెడి చక్రాన్ని విస్తృతపరుచు, సమస్త ప్రాణులను ప్రేమించు, నిన్ను నీవు భాగంతో (పార్ట్) విడిగా గుర్తించకు. మొత్తంగా చూడు. అన్ని విభేదాలను, అడ్డంకులను తొలగించు" (నిన్ను నీవు ప్రత్యేకం అనుకోకు. ఇలాంటి భావాలను తొలగించుకో).

## మంగళవారం, జనవరి 6, 1998

(ఇక్కడ చెప్పే విషయం గత సంవత్సరం అక్టోబర్లో జరిగింది. ప్రతిరోజ నిత్య పూజలో డాలి ఫోటోలలోని దేవతల కాళ్లను చేతులతో తాకి, అవే చేతులను

భక్తితో ఆమె నుదురుపై ఉంచుకొని కళ్లు మూసుకొనేది. అలా కళ్లు మూసుకున్న వెంటనే, కళ్ల ముందు కొన్నాళ్ల పాటు ఆయాదేతల రూపం కాంతమయంగా కన్పించేది. రానురాను ఆ దేవతల రూపాలు మరింత కాంతివంతంగా, స్పష్టంగా కనిపించడం ప్రారంభమైంది. ఒకవేళ పూజలో శ్వాస గాఢంగా తీసుకున్నప్పుడు దేవతల రూపం చాలా సమయం కళ్ల ముందు దేదీప్యమానంగా నిలిచిపోయేది.)

ఈరోజ పూజలో ఆమె షిరిడి సాయిబాబా పాదాలను చేతులతో తాకి, గాఢంగా శ్వాసతీసుకొన్నది. సాయి రూపం కళ్ల ముందు చాలసేపు నిలిచియున్నది. ఆ సమయంలో ఆమె ఛాతీలో స్వల్పబాధ బయలుదేరింది. అయినా పట్టించుకోలేదు. పూజ తరువాత ధ్యానం ఆరంభించింది. బాబా నిన్న చెప్పిన పద్ధతిని ధ్యానంలో అభ్యాసం చేసింది. (ఆకాశాన్ని ఊహించుకొని, కాంతిని కేంద్రీకరించి శూన్యం గుండా పైకి ప్రయాణించడం, మళ్ళీ క్రిందికి రావడం).

మొదట ఈ ప్రక్రియ ఆమెకు కష్టమనిపించింది. అయినా చేస్తూ పోగా, సముద్రం దాని వెనకాలే ఆకాశం కనిపిస్తున్నది. అలా చాలాదూరం వెళ్లింది. అక్కడొక మెరుపు లాంటి కాంతి ఆకాశాన్నంతా చుట్టుతోంది. ఈ సమయంలో ఆమె ఛాతీలో విపరీతమైన నొప్పి బయలుదేరింది. వెంటనే బాబా, ఆమెను క్రిందికి దిగివచ్చి 'నొప్పి ఉన్నచోట కేంద్రీకరించి, వృత్తాకారంగా కాంతిని ప్రసరింపజేయ' మన్నారు. బాబా సందేశాన్ని అనుసరించి అలాగే చేసింది. నొప్పి తగ్గిపోయింది. అప్పుడు బాబా ఇలా అన్నారు "ఈనొప్పి నీవు ధ్యానంలో చేసిన, చూసిన దానివల్ల కాదు. పూజలో నీవు శ్వాసను నిలిపి నందువల్ల వచ్చింది. ఇంకెప్పుడూ అలా చేయకు".

**బుధవారం, జనవరి 7, 1998**

ఈరోజ ఆమె బాగా అలసిపోయి నందువల్ల, శరీరంలో శక్తిలేనందు వల్ల ప్రాతఃకాలంలో మేల్కొనలేదు. నేనూ, పిల్లలు వెళ్ళిన తరువాత హనుమాన్ చాలీసా క్యాసెట్ వింటూ టీ తీసుకుంటోంది. దేవుని గురించి ఆలోచిస్తూ, హృదయములో దేవునిపై ప్రేమ పొంగి, కళ్లు మూసుకొని, "బాబా అందరికీ నీ రూప దృశ్య సాక్షాత్కారాన్ని ఇచ్చినట్లుగా, నాకు ఎందుకు ఇవ్వడం లేదు. నేను నిన్ను చూడలేనా?" అని దీనంగా అడిగింది.

"నన్ను నీవు వివిధ దేవతల రూపాలలో చూస్తావు. ఇప్పటికే నన్ను కాంతి రూపంలో చూశావు" అని బాబా అనగానే, ఆమెకు కళ్లనుండి నీరు బొటబొటా రాలింది. ఏడుస్తూ "ఐ లవ్ యూ, బాబా" అని చెప్పింది. బాబా ఇలా అన్నారు "ఐ లవ్ యూ, టూ"'. ఈ సమయంలో ఆమెకు ఛాతిలో నొప్పికలిగింది. బాబా అప్పుడు ఇలా అన్నారు. నిన్నటి నుండి నీవు శక్తిని కోల్పోయి ఉన్నావు. నీవు తిరిగి శక్తిని పొందాలి. వెళ్లి ఆమెట్లు ఎక్కి, దిగిరా. దానివల్ల నీకు కొంతశక్తి సమకూరుతుంది." ఆమె 'సరే' నన్నది. కాని అక్కడి నుండి కదలలేదు. దానికి బాబా ఇలా అన్నారు. "ఇప్పుడే" అన్నారు. ఆమె 'ఇప్పుడేనా? (Now..?) అని అన్నది. "ఔను, ఇప్పుడే" అని అన్నారు. అప్పుడు సమయం 7-39 ఉదయం. మెట్లు ఎక్కి, దిగడం ప్రారంభించింది.

మొట్ట మొదటి సారిగా బాబా డాలి తో ధ్యానంలో లేని సమయంలో మాట్లాడారు. డాలి మెట్లు ఎక్కి దిగుతుండగా, బాబా ఇలా అన్నారు "ప్రజలు నీ ఐశ్వర్యాన్ని, శక్తి సామర్థ్యాలను చూసి అసూయ చెందుతున్నారు. అయినా శక్తి సామార్థ్యాలను పొందడానికి నీవు చాలాకష్టపడి పనిచేయాల్సి ఉంది. శరీరం గురించి మంచి జాగ్రత్తలు తీసుకో"

డాలి అడిగింది, "నన్నే ఎందుకు ఎంపిక చేసుకున్నారు, బాబా?" అప్పుడు బాబా ఇలా అన్నారు "ఎందుకంటే, నీవు పవిత్రత అంత పవిత్రంగా ఉంటావు, అధికారాన్ని శక్తుల్ని దుర్వినియోగం చేయవు, ఈ శక్తి సామార్థ్యాలే నాకు సనాతన ధర్మాన్ని స్థాపించడానికి ఉపకరిస్తాయి." అప్పుడు డాలి ఇలా అన్నది. "నేనంతటి దాన్ని కాదు, నేను కేవలం నా విధిని నిర్వహించగల్గు తున్నాను. ఇప్పటివరకు నేను ఎక్కడా పెద్దగా సాధించలేదు. ఇక్కడ కూడా నాకు అలాగే జరుగుతుందా?" (చాలా సాధారణ విషయాలు మాట్లాడుతున్నది). బాబా అన్నారు "లేదు, నీవొక దగ్గర సాధించావు. ఇక్కడ కూడా సాధిస్తావు. నీకు రహస్యాల రహస్యం గురించి తెలుస్తుంది..." (మిగతా విషయాలు ఇక్కడ ఇవ్వడంలేదు).

ఆమె బాబాను ఇలా అడిగింది, "నేనెప్పుడు అక్కడికి చేరుకొంటాను? అది ఈ జన్మలోనేనా?" "My Child, నీవు ఎప్పుడూ జన్మించలేదు, ఎప్పుడూ మరణించలేదు, ప్రకృతే సంచరిస్తూ ఆత్మపై ముద్రలు వేస్తోంది, ఆత్మకు కాల వ్యవధిలేదు. ఆవిధంగా ఆలోచించడం నేర్చుకోవాల్సిన అవసరం ఉంది" అని బాబా అన్నారు. "ఈ జన్మలో అది జరుగకపోతే, మరుజన్మలో నాకది జ్ఞప్తికి

లేనప్పుడు జరిగే మంచి ఏమిటి? గతజన్మ నాకు గుర్తుంటుందా?" అని డాలి ప్రశ్నించింది. దానికి, 'ఆత్మ జ్ఞాపకాలను మోసుకెల్తుంది. నీ జీవితంలో నీవెన్ని రకాల అనుభవాలను పొందావో ఆలోచించు - పరిశోధన -మార్కెటింగ్ - సాంకేతిక సహకారము విషయాల గురించి నీకేమి తెలుసు? అయినా నీ విధి నీవు నిర్వర్తించావు" అని బాబా అన్నారు. ఈ సంభాషణ అంతా 7-8 నిమిషాలు కొనసాగింది. ఆఫీసుకు వెళ్లడాని కని రెడీ కావడానికి మేడ మీదికి వెళ్లింది. తరువాత కూడా సంభాషణ కొనసాగింది.

డాలి ఇలా అన్నది, "బాబా, ప్రతిరోజ ధ్యాన విషయాలను, సందేశాలను వ్రాయటానికి నాకు కొంచెం అసౌకర్యంగా ఉంది. నా మనస్సుకు సంబంధించి అది ఆకస్మికంగా సహజంగా జరిగేది. ఇప్పుడు దాని చుట్టూ మేము ఒక నిర్మాణాన్ని చేస్తున్నాము."

బాబా ఇలా అన్నారు "అది సరే, అలాగే చేయడం కొనసాగించు, జ్ఞాని దానిని వ్యాసంగా వ్రాస్తాడు. మరియు నీవు దానిని ఉపయోగించు కోవాలి. జ్ఞాని దీన్ని అందచేస్తాడు".

డాలి కృతజ్ఞతలతో, తన హృదయం నిండా బాబాపై ప్రేమను నింపుకొన్నది. "బాబా, నీవెంత దయార్ద్ర హృదయునివి! నా స్నేహితురాలు (పి.వి) గురించి, (ఎమ్) గురించి శ్రమ తీసుకొని వాళ్ల కష్టాలను, బాధలను తొలగించవా?" అని అడిగింది. "మా అమ్మ కూడా చాలా బాధల్లో ఉంది. వాళ్ల ఇబ్బందుల్ని తొలగించు బాబా" అని ప్రార్థించింది. అది విని బాబా ఇలా అన్నారు, "దేవుడు ప్రతి మనిషిలో ఉన్నాడు. దేవుడెప్పుడూ బాధపడడు. ఆత్మ బాధపడటం అంటూ జరుగదు. అదుపు తప్పినప్పుడు శరీరం, మనస్సు బాధకు లోనవుతాయి. వారి బాధలకు ప్రారబ్ద కర్మ కూడా ఒక కారణం".

ఆమె ఆఫీసుకు వెళ్ల బోతుండగా పూజా మందిరం ముందు నిలబడి నమస్కరించింది. అప్పుడు బాబా "ఫామ్.జె కు నీవు ఇవ్వగలిగే, ఆమె పొందగలిగే అర్హత ఉన్నంత సంతోషాన్ని ఆమె హృదయంలో నింపు" అని అన్నారు.

**శుక్రవారం, జనవరి 9, 1998**

మొన్న బుధవారం నాడు కలలో ఆమెకు కుడి కన్నులో నుండి ఒక పాల ధార వెలుపలికి వచ్చినట్లు కల వచ్చింది. అది అసాధారణ మనిపించింది.

చిన్నప్పుడు ఎవరో చెప్పగా విని, ప్రొద్దున్నే పూజలో విఘ్నేశ్వరునికి పాలు సమర్పించింది. స్వల్ప పూజానంతరము ధ్యానం ప్రారంభించింది. ధ్యానం చివర్లో బాబా ఇలా అన్నారు. “వెళ్లి, ధ్యాన అనుభవాలను జ్ఞానితో చెప్పు. తరువాత నీవు తిరిగి అనుభవాలను పంచుకో లేవు" ఈ విషయమే ఆమె నాకు చెప్పింది. ఇద్దరం దీర్ఘ ఆలోచనలో పడిపోయాము. తిరిగి రాలేక పోవడం ఏమిటి? పంచుకోకపోవడం ఏమిటి? బహుశా శివరాత్రి సమయానికి ఆమె మరణించ బోతుందా? ఆమె కిచ్చిన ఒక సందేశంలో మహా శివరాత్రిని బాబా నిర్దేశించి ఉన్నారు. కానీ దేవుడు కాలాతీతుడు మరియు స్థలాతీతుడు.

బాబా 'తరువాత' అనే పదం ఉపయోగించడాన్ని ఆమెకు తెలిసినంత వరకు 'కాలవ్యవధి' యొక్క అర్థం. మధించడం (తెలుసుకోవడం) ప్రారంభించింది. బాబా ఇలా అన్నారు. "ఇది మనస్సు యొక్క పరిమితత్త్వం వల్ల ప్రతిబింబించే సాధారణ పొరపాటు. మానవులు తమ మనస్సుల్లోనుండి దేవున్ని చూడాలని ప్రయత్నించి అలాంటి పొరపాటే చేస్తారు. దేవుడు 'అనంతుడు' (Infinite) మనస్సుకు 'పరిమితి' ఉంది. అలాంటప్పుడు పరిమితి (Finite) అనంతాన్ని ఎలా అర్థం చేసుకుంటుంది? నీవు దేవుడున్నాడని భావించవచ్చు. కానీ నీ మనస్సుతో దేవున్ని నిరూపించలేవు, లేడని చెప్పనూ లేవు”.

ఈ రోజు ఆమె ఆఫీసు నుండి తిరిగి వస్తుండగా, కారు పార్కింగ్ (parking) స్థలంలో చిన్న ప్రమాదం జరిగింది. ఒకామె కారును వేగముగా వెనక్కి (రివర్స్) తీసుకోబోయి డాలి కారును ఢీకొట్టింది. ఆవ్యక్తి కారు బంపర్ విరిగిపోయింది. చాలా నష్టం కూడా జరిగింది. డాలి కారుకు కూడా నష్టం జరిగింది. ఇరువురు కారు దిగి, జరిగిన నష్టాన్ని చూసుకున్నారు. ఎలా జరిగిందో మాట్లాడుకున్నారు. అప్పుడే ఆమె సహోద్యోగి (కొలీగ్) ఒకామె వచ్చి, ఏమైనా సహాయం, లిఫ్ట్ (lift) కావాలా? అని అడిగింది. డాలి వెంటనే “నాకెందుకు ఆమెకు సహకరించాలన్న ఆలోచన రాలేదు?, కేవలం అవతల వ్యక్తికి ఇన్స్యూరెన్స్ (insurance) ఉందా? లేదా? అనే ఆలోచిస్తున్నాను." అని అనుకున్నది. ఇలాంటి చిన్న విషయాల గురించి బాబానుండి ఎలాంటి సమాచారం రాలేదు. డాలికి ఇదొక పాఠం (లెసన్) లా అనిపించింది. తను ఇంకా ప్రాపంచిక భౌతిక పరంగా ఉండకూడదని, సానుభూతిని అలవర్చుకోవాలని నిర్ణయించుకున్నది.

**శనివారం, జనవరి 10, 1998**

ధ్యానం చేయడానికి ప్రాతఃకాలంలో నిదురలేవలేదు. పూజ మాత్రం చేసింది. ఆరోజు నేను మెక్సికో (Mexico) వెళ్లాల్సి ఉంది. పూజచేస్తుండగా, బాబా మాట్లాడడం ప్రారంభించారు, "నీవు నేడు భగవంతుడిని ఒకటిగా చూడగలవు" అని అన్నారు. రోజూ చేసినట్లుగా ఆమె దేవతల పాదాలనుతాకి, నమస్కరించింది. ఏ దేవుణ్ణి నమస్కరించినా, ఆ దేవుని చిత్రం బాబా చిత్రం అంత సైజులో కనిపించసాగాయి. అన్నీ నీలంరంగుతో నిండిఉన్నాయి.

"ఈరోజు నీవు ధ్యానం చేయలేదు. సరే నీ అనుభవాల గురించి వ్రాయాల్సి ఉంది. జ్ఞాని సహకరించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈరోజు వేరే ఎన్ని పనులు ఉన్నా, అనుభవాలన్నింటిని సమీకరించు. కాని, రేపటి నుండి రోజుకు 4 సార్లు ధ్యానం చేయాలి. ఇక నీవు సమయాన్ని వృథా చేయవద్దు" అని బాబా అన్నారు.

అప్పుడు డాలి బాబాతో, తన బాధను చెప్పుకుంది. "నా మనస్సు నాతో ఆటలాడుకోవటం లేదని, మాయ ప్రభావంలో లేనని ఆశిస్తున్నాను. మనమధ్య సంభాషణలు వాస్తవంగా జరుగుచున్నవేనని తలచుచున్నాను. ఎందుకంటే, నా అనుభవాలు వాస్తవాలే కాకపోతే నేను ప్రజల్నీ దేవుడి గురించి తప్పు దోవ పట్టించాలని లేదు." అందుకు బాబా ఇలా అన్నారు, "నీ కర్మల భారాన్ని నాకు వదలిపెట్టు, సరియైనది అయినా కాకున్నా, నీ నోటినుండి వెలువడే ప్రతిపదం నా సంకల్పం మరియు కోరిక, ఫామ్.జె (Pam J.) తో మాట్లాడటం మర్చిపోవద్దు" అన్నారు.

తదుపరి బాబాతో ఆమెకు జరిగిన అనుభవాలను నాకు వివరిస్తూ ఫామ్. జెను పిలిచి, మాట్లాడమని బాబా చెప్పినట్లు నాతో చెప్పింది. అయినా ఫామ్.జెకు డాలి ఇంతవరకు ఫోన్ చేయలేదు. "బాబా నిజంగా నీతో ఫామ్.జె (Pam J) ను పిలువమని చెప్పాడా? మరి నీవెందుకు నిర్లక్ష్యం వహిస్తున్నావు" అని నేను డాలితో అన్నాను. డాలి సరేనని వెళ్లి ఫామ్.జె.కు ఫోన్ చేసింది. ఫోన్ చేసి వచ్చి జరిగిన సంభాషణలను నాతో ఇలా చెప్పింది. (చెప్పే సమయంలో ఆమెలో ఏ భావన కన్పించలేదు).

"ధ్యానంలో బాబా నీకు ఫోన్ చేసి, మాట్లాడమని చెప్పారు" అని అన్నాను. ఆమె అత్యుత్సాహంగా నా మాటలను స్వీకరించింది. "బాబా ఏమైనా

సందేశం ఇచ్చారా?" అని అడిగింది. "ఏమీలేదు" అని చెప్పాను. "బాబా చెప్పింది ఒక్కటే. నిన్ను పిలిచి నీకివ్వగలిగే సంతోషాన్ని నీకు ఇవ్వమని చెప్పారు." “సంతోషం అనే పదం సందేశంలో వచ్చిందా?” అని అడిగింది. "అవును" అని ధృవీకరించాను. దానికి ఆమె తన ప్రార్ధనలు ఫలించాయని, చాలా సంతోషాన్ని వ్యక్త పరిచింది. ఫోను చేసినందుకు చాలా కృతజ్ఞురాలిని అని అన్నది. "నా ప్రార్ధనలలో నేను బాబాతో ఎంతో దీనంగా కలలో కన్పించమని, లేదా ఏ రూపంలోనైనా నాకు సహకరించమని, నా కష్టాల్లో నన్ను ఆదుకొమ్మని అడిగాను. నా విన్నపాన్ని దేవుడు ఆలకించాడు. ఒక అపరిచిత వ్యక్తిద్వారా నా ప్రార్థనలకు స్పందన లభించింది." అని ఫామ్.జె. చెప్పినట్లు డాలి నాతో చెప్పింది.

సాగినా(Saginaw)లోని ఓలివ్ గార్డెన్(Olive Garden)లో మా కుటుంబమంతా విందుకు వెళ్లాము. సాయంత్రం 7-00 గంటలకు వాల్డోరోడ్ ఎంట్రెన్స్ (Waldo road entrance) ప్రాంతంలో కారు ఆపి, బాబా కోసం ఐదు నిమిషాలు కేటాయించాలని డాలి చెప్పగా, బాబా భజన ప్రారంభించాము. అప్పుడు డాలి ఆకాశంలో చంద్రునికేసి చూసింది. అలా చూస్తున్నప్పుడు డాలికి బాబా చెప్పిన ధ్యాన పద్ధతిని అనుసరించి, అలా శూన్యంలోకి వెళ్లిపోతున్నట్లు చేస్తున్నానని నాతోచెప్పింది. ఆమె అలాఅనగానే 'డివైన్ వాయిస్' అశరీర వాణి డాలితో "శివాంగినీ, అది ప్రకృతి. అది... ప్రకృతి” అన్నది. ఆ విషయం నుండి డాలి ధ్యానంలో బ్రహ్మాన్ (Brahman) పై దృష్టి కేంద్రీకరించాలనీ, ప్రకృతిపై కాదని తెలుసుకున్నది.

**ఆదివారం, జనవరి 11, 1998**

ఈరోజు పూజలో దేవతా మూర్తుల చిత్రాలకు నమస్కరించి, కళ్లు మూసుకున్నది. కానీ, వెలుగుతో కూడిన దేవతా మూర్తుల చిత్రాలు కన్పించలేదు. కనీసం నీలిరంగు కాంతి కూడా కన్పించలేదు.

ఇప్పటి వరకు తనకు జరిగిన అంతర్గత అనుభవాల గురించి ఇద్దరు స్నేహితులకు 1,2 విషయాలు మాత్రమే చెప్పి ఉన్నది. ఆ ఇద్దరు స్నేహితురాళ్ళు ఆధ్యాత్మిక చింతన కలిగినవారు. ఆ ఇద్దరిలో ఒక ఫ్రెండ్ ఫోన్ చేసింది. వాళ్ల ఇంటిలో మత సంబంధమైన ప్రక్రియ ఏదో చేయాలనుకుంటున్నారట. కానీ, ఉద్యోగంలో పని వత్తిడి వల్ల ఆ ప్రక్రియను వాయిదా వేసుకున్నారని, ఉద్యోగం పై

మనస్సును కేంద్రీకరించాలనుకున్నానని ఆ ఫ్రెండ్ చెప్పింది. ఈరోజ బాబా నుండి ఎలాంటి డైలాగ్ లేదు. కనీసం నీలిరంగు కాంతి కూడా కన్పించలేదు. బాబా ఎందుకు మాట్లాడలేదు? నాకు ఏ సందేశం కూడా ఇవ్వలేదు. నా ఫ్రెండ్ ఫోన్లో చెప్పినట్లు ధ్యానాన్ని విడిచి, ఉద్యోగం సరిగా నిర్వర్తించాలని బాబా ఉద్దేశ్యమా? ఎందుకంటే బాబా తన పుస్తకాలలో కర్తవ్యం గురించి వివరిస్తూ, అవి సక్రమంగా నిర్వర్తించాలని, దాన్ని వారి ధర్మంగా భావించాలని చెప్పి ఉన్నారు. లేక బాబా నన్ను పరీక్షిస్తున్నారా? బాబా నుండి ఈరోజ ఏమీ లేకపోవచ్చు అనుకున్నది. బహుశా అదేనేమో సందేశం అని కొంచెంసేపు చర్చించిన తరువాత తనకు జరిగిన అనుభవాలపై విశ్వాసం ఉంచి, రోజుకు నాలుగు సార్లు క్రమం తప్పక ధ్యానం చేయాలని నిర్ణయించుకున్నది. నాలుగు సార్లు ధ్యానం చెయ్యి అన్న సందేశం నుండి "విరమించుకో" అన్న సందేశం ఎలా వస్తుంది? ఇలా తన మనస్సు గజిబిజి కావడంతో బాబాను ప్రార్థించింది. తాను బాబాయొక్క సందేశాలను ఎప్పుడు, ఎలా, ఏ రకంగా, సమయానుకూలంగా అర్థం చేసుకోవాలో, వాటికి సంబంధించిన జ్ఞానాన్ని ఇవ్వమని ప్రార్థించింది.

## మంగళవారం, జనవరి 13, 1998

ధ్యానంలో బాబా మాట్లాడారు "విరమించుకోమని చెప్పింది ఆమెకు, నీకుకాదు. నీవు సమయాన్ని వృథా చేయలేవు. ధ్యానాన్ని కొనసాగించు. పుస్తకాలను చదవడం ఆపు, ఈ స్థాయిలో అవి కేవలం నిన్ను Confuse తికమక చేస్తాయి. మహా శివరాత్రి తరువాత చదవడానికి నీకు సమయం ఉంటుంది." ఇదే ఈరోజ సందేశం.

## బుధవారం, జనవరి 14, 1998

ఈరోజ ధ్యానంలో, ఓ స్థాయిలో బాబా డాలితో, “క్రిందికి చూడు” అన్నారు. "నీవేం చూస్తున్నావు?” అన్నారు. ఆమెకు ఏమీ కన్పించలేదు. కాబట్టి ఏమీ కన్పించలేదని చెప్పింది. అయితే శూన్యంలో చాలాదూరం ప్రయాణిస్తున్నట్లుగా తన మనస్సుకు తోచింది. వాస్తవంగా అక్కడ ఏ వస్తువులు కన్పించలేదు. చాలాదూరం నుండి ప్రయాణించి వస్తున్న భావం కలిగింది. అప్పుడు బాబా ఇలా అన్నారు. "నీకు చూడలేనని భయం. నీకింకా పూర్తి విశ్వాసం, దేవునిపై భారం వేయడం కలుగలేదు. నేను నిన్ను అనుసరించే ఉన్నాను. అయినా నీవు చూడలేక పోయావు”.

## గురువారం, జనవరి 15, 1998

గతరాత్రి ఆమెకు ఒక కల వచ్చింది. (స్వప్న విభాగంలో ఆ కలను చేర్చలేదు). కొన్నేళ్ల క్రితమే చనిపోయిన ఆమె కజిన్ కలలో కన్పించింది. ఈ విషయాన్నే ఈరోజ ధ్యానంలో బాబాని శ్రీమతి (ఎమ్) ఇచ్చిన పుస్తకాల్లో చనిపోయిన పూర్వీకులను కలలో దర్శించడంవలన ఒకరిస్థితి, స్థాయి, అంతస్థులకు హెచ్చరిక అని చెప్పబడి ఉందని, ఆ కల వల్ల ఏదైనా చెడు జరుగుతుందా? అని అడిగింది. (ఎందుకంటే అదేరోజు ఆఫీసులో ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రదర్శించేది ఉంది). ఆ విషయానికి బాబా నవ్వి, "లేదు, బాధపడొద్దు. నీవు ప్రకాశిస్తావు" అన్నారు.

## శుక్రవారం, జనవరి 16, 1998

మధ్యాహ్నం ఆఫీసులో ఉద్యోగానికి సంబంధించిన ఒక ప్రూఫ్ రీడింగ్ డాక్యుమెంట్ పనిలో ఉన్నప్పుడు తన చెవికమ్మ ఆ డాక్యుమెంట్ పై పడింది. అలా కమ్మ ఊడిపోయి పడిపోవడంలో పెద్ద విశేషమేమీ లేదు. తిరిగి చెవికి అమర్చుకున్నది. ఇంటికి చేరుకున్నాక అద్దంలో చూసుకుంటే, ఆ కమ్మ చెవికిలేదు. ఈ సంఘటన నుండి మేము తెలుసుకున్నది ఏమిటంటే, "ఈ భౌతిక ప్రపంచంలో కొన్ని వస్తువులతో మనకు బంధం ఎల్లకాలం ఉండదని"

## శనివారం జనవరి 17, 1998

ఉదయం 4-30 కి ధ్యానానికి కూర్చుంది. ధ్యానంలో సందేశం రాలేదు. పూజ ముగించుకుని వెళ్లి బెడ్ పై కళ్లుమూసుకొని పడుకుంది మరియు నేపథ్యంలో ఆకాశంతో సంబంధం లేని పూర్తిగా భిన్నమైన మూడు ప్రకాశవంతమైన దృశ్యాలను చూసింది. మొదటిది, వెనుక నీలిరంగు ఆకాశంతో కాంతితో నిండి, నీలిరంగులో ఉన్న నక్షత్రాలు కనిపిస్తున్నాయి. దాని తరువాత ఒక కొండ ప్రాంతం. దాన్ని ఆమె భారతదేశంలోని తిరువనమలై లోని అరుణాచలం కొండగా గుర్తించింది. (పుస్తకాల్లో దాని ప్రస్తావన చదివింది. కాని ఎప్పుడూ దర్శించలేదు). తరువాత ప్రదేశం మారింది. అదొక ఎత్తైన కొండ ప్రదేశం (ప్రాంతం). పచ్చని పరిసరాలు, లోయలూ ఉన్నాయి. వెళ్లుచున్నట్లుగా భావించింది. ఆ ప్రాంతం గుండా ఆమె తరువాత ధ్యానంలో ఆమెకు తన చిన్ననాటి స్నేహితురాలు (ఎ.ఎమ్) కష్టాల్లో ఉందని, ఆమెకు డాలి సహాయం

చేయాలి అని సందేశం వచ్చింది. డాలి వెంటనే ఫోన్ చేసింది. కాని అవతల నుండి ఎవ్వరూ మాట్లాడలేదు.

**ఆదివారం, జనవరి 18, 1998**

ఉదయం 5-00 గంటలకు నిద్రలేచి ధ్యానం, పూజ నిర్వహించింది. ఏమీ జరుగలేదు. బెడ్ పై కళ్లు మూసుకొని కూర్చుంది. ఒక దృశ్యం కళ్ల ముందు కనిపిస్తుంది. అక్కడొక గది, గోడలు పసుపు రంగులో, మాసినట్లుగా కనిపిస్తున్నాయి. గోడలపై కొన్ని చిత్రాలున్నాయి. ఆమె నిశితంగా చూసినప్పుడు, గోడలపై కొంతమంది ముఖాలు గీసి ఉన్నాయి మరియు ఆమె తదేకంగా చూస్తున్న స్థానంలో అందమైన, సజీవమైన, 10-12 అంగుళాల ఎత్తు కృష్ణ భగవానుడు తన ప్రసిద్ధ వేణువు వాయిస్తున్న భంగిమలో కనిపించాడు. కృష్ణ భగవానుడి వెనుక ప్రకాశవంతమైన పగటి కాంతి ఉంది మరియు నేపథ్యంలో దృశ్యం ప్రారంభమైన ఆ గోడ లేదు, బదులుగా చివరిలో ఒక చిన్న గెజిబో శైలి (gazebo style) గుడిసె ఉంది. ఆమె ఇంకా శ్రీ కృష్ణుడిని చూస్తూ ఉండగానే, మొత్తం దృశ్యం (లార్డ్ కృష్ణ మరియు నేపథ్యం) ఒక విధానంగా కదలడం ప్రారంభించింది, ఆ కదలికలో కొంత సమయం ఆమె అదే భంగిమ యొక్క గుణిజాలను మరియు మొత్తం దృశ్యాన్ని ఆ గోడపై చూసింది. వర్ణించడం కష్టం కానీ అది చాలా స్పష్టమైన దృశ్యం మరియు ఆమెకు థ్రిల్లింగ్ అనుభూతిని మిగిల్చింది.

మధ్యాహ్నం ధ్యానంలో డాలి బాబాను అడిగింది, "మీరెందుకు నాతో మాట్లాడడం లేదు, నేనంటే మీకు ఇష్టం లేదా?" దీనికి ఏ స్పందనా రాలేదు. ఆమె మళ్లీ అడుగుతూ, "పిల్లలు పార్టీలో (party) ఏం చేస్తున్నారో, చూసే శక్తిని నాకు ప్రసాదిస్తే, ఏది మంచో, ఏది చెడో, ఏది చేయకూడదో, నేను వారికి బోధించగలను" అన్నది. దీనికి బాబా స్పందిస్తూ, "అది కాని మరేది కాని నీవు అడగకూడదు. ఏది మంచో దేవుడికి తెలుసు. మీ అర్హతలు పండినప్పుడు మీరు అడుగకుండానే ఇస్తాడు."

ఒక పుస్తకంలోని "లేత మొలకలు (Tender Saplings)" అనే అధ్యాయాన్ని చదవ మని బాబా చెప్పారు. ఆ అధ్యాయంలో ఇలా చెప్పబడి ఉంది. "చిన్నారులను మంచి దారిలో పెట్టడానికి, చెడు నుండి దూరంగా ఉంచడానికి వారిపట్ల సానుకూలతతో వ్యవహరించండి. కాని వారిలోనూ

దివ్యత్వం నిండి ఉందన్న నమ్మకం కలిగివుండాలి. భగవంతుని దారి, మంచిదారి వారికి చూపించండి. ప్రేమతో వారికి డ్యూటీ గురించి క్రమశిక్షణ గురించి బోధించండి. మంచి చెడుల విచక్షణలను వారికి బోధించండి. మంచి సహవాసాన్ని గూర్చి వారికి చెప్పండి. మీరు చెప్పే విషయాలను వాళ్లు గ్రహిస్తారని నమ్మండి."

పై ప్రబోధనలు మమ్మల్ని ఆత్మ పరిశీలనకు గురి చేశాయి. తల్లిదండ్రులుగా మా బాధ్యతల్ని సరిగా నిర్వరిస్తున్నామా అని ప్రశ్నించుకున్నాము. దానర్థం పిల్లల్ని మేము పట్టించు కోవడం లేదని కాదు. కొన్ని విషయాల్లో ఇంకా శ్రద్ధ తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డాం.

## సోమవారం, జనవరి, 19, 1998

ప్రతి రోజ భిన్నంగా ఉంటుంది, ఆమె ధ్యానంలో నీలి కాంతిని చూడని రోజలు లేదా ఆమె దివ్య వాణి వినకపోతే లేదా పూజ సమయంలో దేవతల చిత్రం యొక్క ప్రకాశవంతమైన మరియు స్పష్టమైన ప్రకాశాన్ని చూడనప్పుడు, ఆమెకు మొత్తం విషయం పై ఆందోళన భావన కలిగేది . ఆ రోజల్లో ఈ రోజ ఒకటి. యధాలాపంగా పూజలో కూర్చుంది. కళ్లు మూసుకుంటే దేవతా మూర్తులు కనిపించలేదు. నీలి కాంతీ కనిపించలేదు. ఆందోళన బయలుదేరినది. ఏదైనా లోపం జరుగుతుందా? అనుకుంది. పూజా మందిరం ముందు కూర్చొని, "ప్రారంభమయిన చోటే అంతం అయింది" అని మనస్సులో అనుకున్నది.

తరువాత ధ్యానానికి కూర్చుంది. ధ్యానారంభంలో "శివాంగినీ, ఎలా జరుగుతుంది?" అని బాబా అన్నారు. ఆమెకు మనస్సులో సంతోషం ఏర్పడింది. "మీ దీవెనలతో బాగానే జరుగుతుంది" అని డాలి అన్నది. "ఇప్పుడు నీవు సిద్ధంగా ఉన్నావు" అని బాబా అన్నారు. తాను పూజలో అనుకొన్న ఒక వాక్యం గురించి బాబా ఇలా అన్నారు. "అది అంతం అని ఎవరన్నారు? అది ఆరంభం. అది ఇప్పుడు ప్రారంభమౌతుంది. అంతా గతించినది, నీకు మంచి భవిష్యత్తు (bright future) ఉంది." "నాకు ప్రమోషన్ రాబోతుందా?" అని బాబాను అడిగింది. అప్పుడు బాబా, "ప్రమోషన్లనూ, ప్రాపంచిక విషయాలను నేనెప్పుడూ మంచి (bright) అనను" అని బాబా చాలా స్పష్టంగా నొక్కి చెప్పారట. ఇది ఆమె నాకు ఏ స్వరంలో వివరించిందో, అది మాటల్లో చెప్పడం

కష్టం. "ఆ మంచి ఏమిటో నీవు నేర్చుకొంటావు" (You will learn what that 'bright' is) "వెళ్లు, నా పరికరంగామారు. ఇప్పట్నుంచి నీకేది అవసరమని పించినా నన్ను పిలువు" "నేను ఏదీ అడుగవద్దని ఒకసారి మీరు నాతో అన్నారు'" అని బాబాతో అన్నది. "అడుగకుండానే మీరు అన్నీ ఇస్తున్నారు. కాబట్టి నేను బహుశా అడుగకూడదేమో!"

నిన్న డాలి, ఇంట్లో జరిగిన ఒక విషయం గుర్తుకు చేస్తూ, మా అమ్మాయి రేషమ్ స్వయంగా టిఫిన్ తయారు చేసి, తీసుకువచ్చినప్పుడు తానెలా ఫీల్ అయ్యిందో బాబా గుర్తుకు చేశారు. "అమ్మా, టిఫిన్ చెయ్యి" అంటే చేసేదే, కానీ అడుగ కుండానే అమ్మాయే టిఫిన్ చేసుకుంది. అప్పుడు బాబా అన్నారు, "నా భక్తులకు నేను అలాగే చేయడం నాకు సంతోషాన్నిస్తుంది. సమీప భవిష్యత్తులో ఏది అడగాలో నీకర్థమవుతుంది."

ఆలోచనల ప్రవాహాన్ని డాలి వరుసగా చెప్పలేకపోయింది. "నీకేమైనా కావాలా?" అని బాబా అడిగారు. ఒక్క క్షణంపాటు ఆమె పోగొట్టుకున్న చెవికమ్మ గురించి అడుగుదామనుకొని, అలా అడగడం బాగుండదని ఏదైనా ప్రపంచానికి మేలు జరిగే విషయం అడుగుదామని నిర్ధారించుకొని, "బాబా ఈ ప్రపంచంలో ఏ పిల్లవాడూ నిందింపబడకూడదు. ఏ స్త్రీ రేప్ (rape) చేయబడకూడదు. ఎవరూ ఎవ్వరినీ బాధించకూడదు. అందరి హృదయాలు ప్రేమతో ఇతరులపట్ల సానుభూతితో నిండాలి!" అని డాలి అడుగగా, "అవన్నీ నేనూ కోరుకునేవే. కానీ నీకేం కావాలి?" ఇప్పటివరకు డాలికి మోక్షం, నిర్వాణ, విముక్తి అనే భావనలు తెలియవు.

ఆమె ప్రమేయం లేకుండానే "నాకు మోక్షం కావాలి" అని అడిగింది. నాకు సద్బుద్ధి, డబ్బు, సంతోషం, శాంతి, జ్ఞానికి, రేషమ్, శోభన్లకూ, జ్ఞాని తల్లికి, మా అమ్మకూ, మా అన్నయ్యకు, అతని కుటుంబానికి ఆయుర్ ఆరారోగ్యాలు కావాలి" అని అడిగింది. బాబా పై కోరికలన్నీ అనుగ్రహించినట్లు నాతో చెప్పలేదు. కాని సాధనను కొనసాగించమన్నట్లు చెప్పారని చెప్పింది.

ఈ ధ్యానానంతరం ఆమె బాబాకు ఇచ్చిన పొడవైన లిస్టును చెప్పుకొని, అందరం డాలిని స్వల్పంగా ఎగతాళి చేశాము. తానొక్కదానికే మోక్షం అడిగిన దానికి కూడా ఎగతాళి చేశాము, అందరం చాలాసేపు నవ్వుల్లో మునిగి పోయాము.

**బుధవారం, జనవరి 21, 1998**

ఈరోజు ధ్యానంలో జరిగింది చెప్పాలంటే అధిక కళావిహీనమైన తెర, దానిపై పాము పొలుసులలా ఉండే మచ్చలు (స్పెక్స్) కనిపిస్తున్నాయి. దానిని ఆమె మనస్సు 'కుండలినీ' శక్తిగా అనుకుంది. ఆమె అంతరంగం హృదయ చక్రానికి (అనాహతము) వెళ్లి, అక్కడ పరమశివుడు కూర్చొని ధ్యానం చేస్తున్నట్లుగా ఊహించమని ఆదేశించింది. లోపలికి పదునైన దళాలు (Sharp Blades) కలిగిన ఒక చక్రాన్ని, అతి జాగ్రత్తగా, ఏకాగ్రతతో అది శివుని చుట్టూ తిరుగుతున్నట్లుగా, ఏమాత్రం ఆ చక్రం శరీరానికి తగలకుండా ఉండేటట్లు ఆ చక్రాన్ని భ్రమణం చేయిస్తూ వెళ్లమని అంతరంగం చెప్పింది. ఆమె ఆ పద్ధతిని మూడు, నాలుగుసార్లు చేసి అలసిపోయింది. బాబా ఆమెను ఆ పద్ధతిని కంఠచక్రంపై (Throat Chakra) రిపీట్ చేయమన్నారు. కొన్నిసార్లు చేసి, ఆ ప్రక్రియను ఆపివేసింది. అలా చేయడం చాలా కష్టంగా భావించింది. ఆ పద్ధతివల్ల ఏకాగ్రత, ఓపిక, ఖచ్చితత్వం అలవడతాయని బాబా చెప్పారు. కంఠచక్రంపై కొన్నిసార్లు ధ్యానాన్ని చేసిన తరువాత బాబాతో, “నాకు ఓపిక గాని, ఏకాగ్రత గాని, ఖచ్చితత్వం (accuracy) గాని పూర్తిగా అలవడడం లేదు. అందుకే నెను గోల్ఫ్ (Golf) ఆడలేకపోతున్నాను. అలాంటి వాటికోసమేనా? మీరు నాకీ పద్ధతిని నేర్పిస్తున్నారు?” అని అన్నది. ఆ విషయానికి బాబా నవ్వారు. ఆమె తలను స్పృశించి, దీవించారు. అప్పుడిలా అన్నారు. "మార్చుకో... శివంగినీ... నీ గురించి తక్కువగా ఆలోచించకు. నీవు అక్కడికి వెళ్లాల్సి ఉంది. నా ఆశీర్వాదాలు నీకుంటాయి”.

**గురువారం, జనవరి 22, 1998**

ఈనాటి ధ్యానం నా బంధువు (కజిన్)ను చూడటానికి డెట్రాయిట్కు (Detroit) కారులో పోతుంటే జరిగింది. అప్పుడు బాబాని అడిగింది. “ఇలాంటి వాటికి నన్నే ఎందుకు ఎన్నుకున్నారు? నాపై దయ చూపిస్తున్నారా?” అని అడిగింది. అప్పుడు బాబా అన్నారు. “నీవు ఇప్పుడు ఏమి ఎదుర్కొంతున్నావో నాకు 500 సంవత్సరాల క్రితం తెలుసు. నీ జీవితంలో ఒక కఠినమైన పరిస్థితి ద్వారా ప్రయాణిస్తున్నవు, నీ ఈ పాత్రను పోషించడానికి, సిద్ధంగా మరియు ఇష్టపడేలా చేయడానికి, దేవుడు దానిని సృష్టించినాడు ”. తనను ఈ పాత్రను

పోషించడం కొరకు సిద్ధం చేయాలన్నది దేవుని సంకల్పమని చెప్పింది. జరుగుతున్న మంచి, చెడులు అన్నీ మనసు హృదయ పవిత్రత ఫలితాలు మరియు కర్మ ఫలితాలు అని, సందేశం వచ్చింది. తరువాత “జరుగుతున్న సంఘటనలన్నీ, తనకు ఒక్కదానికే కాదని, పిల్లలకు కూడా కొన్ని జరగాల్సి ఉన్నాయని” సందేశం అందింది. “రాబోవు స్వర్ణయుగానికి సరిపోయేటట్లుగా పిల్లల్లోకూడా ఆధ్యాత్మిక బీజాలు నాటవలసి ఉంది. చెడు రాలి పోతుంది. మంచి నిలుస్తుంది” అని బాబా అన్నారు.

ఆత్మ చావులేనిదైనప్పుడు చెడురాలిపోవడం అంటే అర్థం ఏమిటని బాబాను డాలి ప్రశ్నించింది. "అది కారణ శరీరం (Casual Plane) కు సంబంధించింది. ఆ తలానికి మంచి మరియు చెడు ఉంటుంది. ఈ శివరాత్రి దాటాకా Casual Plane మరియు Time and Space అన్న భావాలు నీకు బాగా అర్థమవుతాయి”. రోజుకు నాలుగుసార్లు ధ్యానం చేయాలన్న విషయాన్ని బాబా మళ్లీ గుర్తుకు చేశారు. అది చాలా అవసరమని చెప్పారు. ఇంత తక్కువ సమయంలో గ్రంథాలను అర్థం చేసుకోవడంలో ఆమె చేసిన ప్రయత్నం పై బాబా సానుకూలంగా వ్యాఖ్యానించారు. బాబా ఇలా అన్నారు. “ఈ శివరాత్రి కల్లా నీ సంసిద్ధతనుబట్టి మిగతా విషయాలు ఆధారపడి ఉంటాయి. శివరాత్రి రోజు నీ చక్రాల ముడులు సడలి, నీలో అనిర్వచనీయమైన జ్ఞానము బయలు దేరుతుంది. నీలోని భావవ్యక్తీకరణను తగ్గిస్తుంది.” "ఈ విషయం జ్ఞానికి చెప్పాలా?” అని అడిగింది. అప్పుడు బాబా ఒక విధమైన (చెప్పడానికి రావడం లేదు) స్వరంలో “చెప్పడానికి ఏముంది” అన్నారు.

## శుక్రవారం, జనవరి 23, 1998

ఈ దినం మేము వాళ్ల బంధువు (కజిన్) ఇంట్లో ఉన్నాము. రాత్రి పొద్దుపోయే వరకు అందరం మాట్లాడుకుంటూ కూర్చున్నాము. తెల్లవారు ఝామునే లేచి ధ్యానానికి కూర్చుంది. బాబా నుండి ఏమీ వినిపించలేదు. కాని ఒక అతి వికారమైన దృశ్యం కళ్లముందు కనిపించడంతో, ధ్యానం భగ్నమైంది. వాళ్ల ఇంటినుండి తిరిగి జీప్ (Jeep) లో వస్తుంటే ధ్యానం చేయడానికి ప్రయత్నించింది. కానీ, ఏకాగ్రత చూపలేకపోయింది. రాత్రి మాట్లాడిన విషయాలు.., అవీ, ఇవీ గుర్తుకు రావడంతో ధ్యానం కుదరలేదు.

**శనివారం 24, 1998**

ఈరోజు మేము స్నేహితుల తో కలసి స్కీ రిసార్టు (Ski resort) కు వెళ్లాము. పిల్లలు Skiing ప్రాక్టీస్ చేస్తున్నారు. కారులో రెండుసార్లు, హోటల్ రూమ్ లో ఒకసారి ధ్యానం చేసింది. తిరిగి ఇంటికి వచ్చేసరికి రాత్రి 11-30 అయింది. అప్పుడే డాలి ఫ్రెండ్ (ఎమ్) నుండి ఫోన్ వచ్చింది. దాదాపుగా వాళ్లు గంటసేపు మాట్లాడుకున్నారు.

**ఆదివారం, జనవరి 25, 1998**

ధ్యానంలో జరిగిన విషయాల గురించి చాల స్వల్పంగా చర్చించింది. కాని రాత్రి ఫోన్ సంభాషణలో (ఎమ్. తో) జరిగిన విషయాల గురించి మాట్లాడింది. బాబా నుండి సందేశాలేమైనా వచ్చాయా? అని ఎమ్, భర్త అడిగారు. రోజుకు నాలుగుసార్లు ధ్యానం చేయమన్నారని డాలి చెప్పింది. మాట్లాడుతూ, ఇదివిని అవతల నుండి (ఎమ్) భర్త "నేనొక పుస్తకం చదివాను. ఆ పుస్తకంలో ఒకాయన మితిమీరిన ధ్యానం చేయడం వలన కుండలినీ జాగృతమై, తీవ్ర ఇబ్బందులకు లోనయ్యాడని చెప్పి, గురువు లేకుండా అలాంటి సాధన చేయకూడదని" అన్నాడు. అప్పుడు డాలి మాట్లాడుతూ, "నాకు అంతర్గురువు ఉన్నాడు. ఆయనే నన్ను నడిపిస్తున్నాడని" చెప్పింది. తరువాత వాళ్ల టాపిక్ దేవతల (Demigods) పైన, ఈ శరీరాన్ని వదిలేసిన తర్వాత ఆత్మలేమవుతాయన్న విషయం మీదికి మళ్లాయి.

ఒక శ్రేయోభిలాషిగా, ఆయన (ఎమ్ భర్త) డాలికి సలహా ఇచ్చినందుకు తను కృతజ్ఞలు చెప్పింది. బాగా చర్చించిన తరువాత మేము కుండలినీ సాధనలో భయపడాల్సిన పనిలేదని, బాహ్యగురువు లేకపోతేనేమి, అంతర్గురువున్నాడు కదా అని, అంతర్గురువుపై విశ్వాసం ఉంచాలనీ, ఒకవేళ అప్పటికీ సాధనలో ఏమైనా ఇబ్బందులేర్పడితే అది మా భవిష్యత్తును దేవుడు అలాగే నిర్ణయించాడేమోనని, అది మా విధి అని, కాబట్టి ధ్యానం నాలుగుసార్లు చేయడం మానుకోకూడదని ధీర్ఘంగా చర్చించుకున్నాము.

**సోమవారం, జనవరి 26, 1998**

ధ్యానం చాలా సంక్షిప్తంగా జరిగింది. రెండు ముఖ్యమైన విషయాలు బాబా తెలియ చేశారు. సాధనలో ఆమె నీలిరంగు దృశ్యం సవ్యదిశలో (clock

wise) తిరగడం చూసింది. తరువాత మరో నీలిరంగుకాంతి అలాగే తిరిగింది. పద్ధతి మాత్రం వేరేగా ఉంది. బాబా ఇలా అన్నారు. "శక్తిని ఉత్పత్తి చేసి ఆ కాంతి తిరగటం ఆపు". నీలిరంగు కాంతిని ఆపడానికి ప్రయత్నించింది. ప్రయత్నించగానే నీలిరంగు వలయం ఆగిపోయి తెల్లటి కాంతితో ఒక ఆకారం ఏర్పడటం మొదలైంది.

నాతో (జ్ఞాని) కలసి డాలిని ఈ క్రింది విషయాలపై దృష్టి సారించి ధ్యానం చేయమన్నారు. "దేవుని రూపాన్ని చూడాలని ఎందుకు కోరుకొంటుంది?"

1. అభివృద్ధికి కొలమానం కోసమా?

2. అది ఆమెకు సంతోషాన్నిస్తుందా?

3. దేవుడున్నాడన్న ఉనికి కొరకా?

**బుధవారం, జనవరి 28, 1998**

ఈరోజ నాలుగు సార్లు ధ్యానం చేసిన తరువాత సాయిబాబా 'గీత' లోని కొన్ని అధ్యాయాలను చదివింది.

ఉదయం 5-00 గంటల ధ్యానము : ధ్యానంలో చాలా ప్రశాంతత చేకూరింది. ఒకేఒక విషయం బాబా నుండి వచ్చింది. "సమదృష్టిని అలవర్చుకో (Develop Equal Mindedness) మంచీ, చెడు తనకు తన కుటుంబానికీ, ఇంటికీ, డబ్బుకు ఇలా ఎన్నో విషయాలలో మంచీ, చెడూ జరుగవచ్చు. కావున తను అన్నింటినీ సమదృష్టితో చూడాలన్న ఆలోచన బాబా వల్ల కలిగిందని చెప్పింది.

మధ్యాహ్నం 4-00 గంటలకు ధ్యానము : "దేవుడూ, నీవు వేరుకాదు, నీవూ దేవుడూ ఒక్కరే"

రాత్రి 8-00 గంటల ధ్యానము : (డాలి మాటలో) షిర్డీ సాయిబాబా చిత్రాన్ని చూసి, ఓంకారాన్ని 21 సార్లుచేసి కళ్లుమూసుకొని, ధ్యానం చేశాను. పూజామందిరం లోని ప్రతి చిత్రం మరియు చుట్టుపక్కల ఏర్పాటు నేనింతకు ముందెప్పుడూ చూడనంత ప్రకాశవంతమైన ప్రకాశంతో నిండిఉంది. అప్పుడు

బాబా ఇలా అన్నారు "శివాంగినీ, ఇది నీ ఆత్మ యొక్క దివ్యకాంతి. ఆ కాంతిలోనే నీవు చూస్తున్న వస్తువులు ప్రకాశవంతంగా వెలిగిపోతున్నాయి."

**గురువారం, జనవరి 29, 1998**

రాత్రి రెండు మూడు సార్లు నిద్రాభంగం కావడంవల్ల రెండు, మూడు సార్లు మేలుకొంది. తరువాత బాగా నిద్రపోయి, ఉదయం 6-25కు నిద్ర లేచింది. మధ్యాహ్నం భోజనం కు ఇంటికి వచ్చి ధ్యానం చేసింది. ధ్యానంలో బాబా చెప్పుచున్నారు, "ఉదయం ధ్యానం చేయలేదని చింతించకు. నీవు బాగా అలసి పోయావు. శివ రాత్రికి నీవు దేవుడికి అర్పించే తాజా పుష్పంలా ఉండాలి. అంతకు లోపే నీవు అలసి పోకూడదు. ఈ తక్కువ సమయంలో నీకు గ్రంథాల నుండి చాలా జ్ఞానం పొందేదున్నది. అందుకే గత రెండు రోజులుగా నా ఆలోచనలు నీకు అందలేదు. శివాంగినీ, లే!. నీవు గమ్యం చేరుకునే వరకు ఆగకు. నేను చెప్పేది కేవలం నీ కొరకు కాదు. అది అందరికీ మార్గదర్శకం కావాలి. మరియు నీవు ప్రతి పదం అందులో వ్రాయాలి." అప్పుడు డాలి అడిగింది, "మీరు అనేది ఏమిటి? నేను పుస్తకం రాయాలా?" బాబా అన్నారు. "అవును. ఈ పుస్తకం ఎవ్వరైతే బ్రహ్మజ్ఞానం గురించి తెలుసుకోవాలనుకుంటున్నారో వారి పరిమిత మనస్సులతో తెలుసుకోవడం కోసం". డాలి అన్నది, "ఒక సాధారణ లేఖ రాయడానికి నాకు చాలా సమయం పడుతుంది, మరి ఇంత ముఖ్యమైన పుస్తకాన్ని నేను ఎలా కూర్చ (compose) గలను?" బాబా అన్నారు, "అది వ్రాయబడుతుంది. నీవు దాని రచయిత కాకపోవచ్చు . ఆ పుస్తకానికొక మంచి శీర్షిక (Title) ఆలోచించు. కానీ ఒక విషయం, మరిచిపోవద్దు. నీవు సాయిబాబా యొక్క శివాంగినీవని".

మహా శివరాత్రి తరువాత తను, తన కుటుంబసభ్యులతో ఎలా మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో సూచనలిచ్చారు. సమదృష్టి (Equal Mindedness) మరియు మాట్లాడే టప్పుడు జాగ్రత్త గురించి మరీ నొక్కి చెప్పారు. (కొన్ని మిగతా విషయాలు పంచుకోలేము).

దీని తరువాత మధ్యాహ్నం 3-30 గంటలకు ధ్యానం చేయమన్నారు. మధ్యాహ్నం 3-30 గంటలకు ధ్యానం ఎలా సాధ్యమవుతుందని అడిగింది. బాబా మళ్లీ టైమ్ పునరావృతం చేస్తూ, "అన్నీ నాకు వదిలెయ్" అన్నారు. మధ్యాహ్నం 1-00 గంటకు ఉద్యోగంలో వివిధ పనుల్లో మునిగిపోయింది. 3-25

గంటలకు ఎలా సాధ్యమైందో, ఆఫీసులో ఒక అర్ధగంట ధ్యానం చేసుకో గలిగింది. బాబా ఈ క్రింది విషయాలను తెలియజేసారు, “నీకు గతరాత్రి వచ్చిన కలలో నీ స్నేహితురాలితో నీ అనుబంధాన్ని చివరిసారిగా తెంచుకోవడాన్ని సూచిస్తుంది. మీ ఇద్దరికీ ఒకరిపై ఒకరికి ప్రేమ, కాని ఎడబాటు కావల్సిందే. మిగతా ఇద్దరితో కలలో నీకు అనుబంధం లేదు, కాని వారిద్దరికీ నీ వంటే ప్రేమ”. డాలి ఇలా అన్నది. "వారిద్దరే కాక నాతో ఇంకా కొంతమందితో అనుబంధం ఉంది.” బాబా ఇలా అన్నారు “ఇతర అనుబంధాలు పరిష్కరించబడ్డాయి మరియు రద్దు చేయబడ్డాయి. నీవు నీ సోదరుడు మరియు తల్లితో అనుబంధంగా ఉన్నారని నీవు అనుకుంటావు, కానీ గడచిన సంవత్సరాలలో అది నిర్లిప్త ప్రేమగా మారింది. నీవు జ్ఞానితో కూడా నిర్లిప్తతను పెంచుకున్నావు, అతను నీ నుండి విడిపోయిన నీ కలలో దాని చివరి జాడ నీకు చూప బడింది. అంతేకాక, నీవు అనుబంధం పెంచుకోవాల్సింది అతనితో (జ్ఞాని) కాదు. నీవు అతనిపై అనుబంధం పెంచుకున్నావు. కాని అతడు నీపై పెంచుకోలేదు. ఇక పెంచుకోడు”.

డాలి అడిగింది, “ఎందుకలా బాబా. నన్నెందుకు అతడు ప్రేమించడు? నాకు దొరకనంత మంచివాడా? లేక మరేదైనా కారణమా?". అప్పుడు బాబా నవ్వుతూ, ఇలా అన్నారు "నిజం తెలిసినప్పుడు నీకే అర్థమవుతుంది. అతను ఉన్నత తలం (Higher Plane) నుండి వచ్చాడు”. అప్పుడు డాలి అడిగింది, “మరి ఎందుకు జ్ఞాని అప్పుడప్పుడు తాను అంతమంచివాడు కాదని అంటాడు?”. బాబా అన్నారు, "అతడు భిన్న ప్రమాణాలు అనుసరిస్తున్నాడు. (He is applying different standards)” బాబా చెప్పుతూనే ఉన్నారు. “శోభన్ తో నీ బంధం విడిపోవడం ఏమీలేదు. అతడు నీ ఆత్మకు ప్రతిరూపం. నీ ఆత్మయొక్క విస్తరణ (extension of your soul). రేషమ్ తో నీ బంధం పెరుగుతోంది. కాని దాన్ని నీవు పెంచుకోవాల్సిన అవసరం లేదు. ఏ మాత్రం అహం (Ego) కన్పించినా అది నీవు గమ్యం చేరడానికి అంతరాయం కల్గిస్తుంది. నీవు అతి చిన్న అనుబంధం కూడా తీసివేయాలి.”

డాలి అన్నది, "బాబా, నేను వీళ్లతో మాత్రమే బంధం పెంచుకున్నానా?” అప్పుడు బాబా ఇలా అన్నారు, "ఇష్టాన్నీ, ప్రేమను బంధంతో కలిపి, కలవరం చెందకు. బంధం (Attachment) వ్యక్తులకు, బంధుత్వాలకు పరిమితం కాదు.

అయితే, నీ విషయంలో, కొంతమంది వ్యక్తులతో మాత్రమే నీ అనుబంధం గురించి ఆందోళనగా ఉన్నది."

బాబా అన్నారు, "నీవు ఈరోజు నుండి అన్నీ వదిలేసి, నీ ప్రతి అనుభవాన్ని వ్రాయడం ప్రారంభించు. ఈరోజ సందేశంతో ప్రారంభం చేయి."

**శుక్రవారం, జనవరి 30, 1998**

ధ్యానంలో వచ్చే సందేశాలు, మాటలు (డయలాగ్స్) ఎక్కువ కావడంతో వాటిని గుర్తుంచుకొని, వ్రాయటానికి చాలా శ్రమతో కూడుకున్నది. కాబట్టి, ధ్యానంలో ఇవ్వబడే సందేశాన్ని ఒకరోజు అప్పటికప్పుడు సంక్షిప్తము చేయ ప్రయత్నించింది. అప్పుడు బాబా "సంక్షిప్తము ఆపు, జాగ్రత్తగా విను, రోజూ జరిగేది వినోదం కాదు. ఏది అవసరమో అది గుర్తుంచుకుంటావు. నీవు గుర్తుకు తెచ్చుకోలేనిది కూడా నా ఇష్టం మేరకే. కాబట్టి ఏమి చెప్పారో గుర్తుకు తెచ్చుకుందామన్న ప్రయత్నం ధ్యానంలో చేయకు."

ధ్యానం మధ్యలో ఆమె ఓ విషయం జ్ఞప్తికి తెచ్చుకుంది. (రేషమ్ ఒకసారి ఏదో చిన్న తప్పుచేస్తే బాగా కొట్టింది. ఆ విషయం గుర్తుకు వచ్చి కళ్లనీళ్లు పెట్టుకుంది.) అప్పుడు బాబా మాట్లాడుతూ, "ఇలాంటి సంఘటనలను సంస్కారాలుగా కానిచ్చి మనస్సులో ముద్రలు వేయనీయకూడదు. నీవు నీ ధర్మాన్ని నిర్వర్తించాలి. నిర్వర్తించాక దాన్ని గురించి మరచిపో. ప్రేమతో, ఆప్యాయతతో ఆపని చెయ్యాలి. శివాంగినీ, విను. నీలోని చిన్న చిన్న లోపాలు (lower Tendencies) పరమశివుని దయవల్ల సమసిపోతున్నాయి. శివరాత్రి రోజ జరగబోయేది అత్యంత ముఖ్యమైనది. కాబట్టి నీవు దానికి సిద్ధంగా ఉండు." డాలి అప్పుడు నీలికాంతి పెద్దగా మెరవగా చూసింది. "ఈరోజ చాలా ప్రత్యేకమైనది. చాలా విషయాలు జరగబోతున్నాయి."

ఆరోజ ఆమె అగరువత్తులు వెలిగించబోగా, అప్పుడు వెలిగిన కాంతి చాలా అసాధారణంగా ఉండింది. మందిరం ముందు కూర్చొని చూస్తే శివుని చిత్రం ముందుకూ, వెనకకూ కదులుతోంది.

ధ్యానంలో బాబా అడిగారు, "నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?" డాలి సమాధానం ఇచ్చింది, "నేను ప్రేమిస్తున్నాననే అనుకుంటున్నాను. కాని అంతకంటే ఎక్కువగా మీరు మా కిచ్చిన దానికి కృతజ్ఞతగా ఉన్నాను." "నీవు

శోభన్ ను ప్రేమించినంతగా నన్ను ప్రేమిస్తున్నావా?" బాబా మళ్లీ అడిగారు. డాలి చెప్పింది, "శోభన్ నన్ను ప్రేమతో పిలుస్తాడు. ఎన్నో రకాలుగా నా పై ప్రేమను చూపిస్తాడు. నేను అతనికి అవసరం అన్నట్లుగా ప్రవర్తిస్తాడు. కాబట్టి నేను అతని గురించి ఒక విధంగా ఫీల్ అవుతాను."

బాబా ఇలా అడిగారు, "నేను కూడా నిన్ను ప్రేమగా పిలుస్తాను. వచ్చి ప్రక్కన కూర్చోమంటాను. జ్ఞానిని, రేషమ్ ను, మమ్మీని, స్నేహితుల ను ప్రేమించినంతగా ప్రేమిస్తావా? వీళ్లంతా ఎవ్వరో ఆలోచించు. వాళ్ల అంతరంగంలో దేవుడున్నాడు. నీవు వాళ్ళను ప్రేమించినప్పుడు, నీవు నన్నూ ప్రేమిస్తున్నావు."

తనకు చాలామంది భక్తులున్నారు. కాబట్టి ఎవ్వరినైనా బాబా మిగతా వాళ్లకంటే ఎక్కువగా ప్రేమిస్తారా అని అడిగింది. బాబా సమాధానమిచ్చారు. "తప్పకుండా, అది నీ ప్రేమ మరియు భక్తి పై ఆధారపడి ఉంటుంది. శివాంగినీ, నీవు చేయాల్సిందల్లా ఈ క్రమశిక్షణను కొనసాగించడమే (All you need to do is keep this discipline)." మధ్యాహ్నం 4-00 గంటలకు ధ్యానంలో మాట్లాడుమన్నారు. ధ్యానం అంతటితో ఆగిపోయింది.

## మధ్యాహ్నం 4-00 గంటల ధ్యానం

దిన సమయంలో ఆమె తన మిత్రురాలు పి.వి. తో సంభాషించడం జరిగింది. ఆమె తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఇలా అన్నది, "బాబా భారతదేశంలో బాగా పరిణితి చెందిన ఆత్మ, కాని శ్రీ రామకృష్ణ పరమహంస దేవుని పునర్జన్మ".

ధ్యానంలో బాబాను డాలి అడిగింది. "మీ గురించి, దేవున్ని గురించి ఎందుకు చాలా రకాల అభిప్రాయాలు కలిగియున్నారు. నీవు ఒకే ఒక దేవునివి ఎందుకు కాకూడదు. మేమంతా ఒకే సత్యాన్ని మీలో ఎందుకు చూడకూడదు?" బాబా అన్నారు. "నీవు నా పరికరానివి. అలాగే ఆమె కూడా (పి.వి). మీ ఇద్దరు చెప్పినదాంట్లో ఒక పరమార్థం ఉంది" "Elevate yourself to higher attributes" (నీలో ఉన్నత లక్షణాలను అలవర్చుకో)

**శనివారం, జనవరి 31, 1998**

ఈరోజు ఉదయం 4-37 నిమిషాలకే నిద్రనుండి ఏ మాత్రం నిద్రమబ్బు లేకుండా తాజాగా నిద్ర నుండి మేల్కొంది. నిన్న రాత్రే బాబాగారి గురుపూర్ణిమ వీడియో టేప్పు (video tapes) చూసింది. సాంప్రదాయాలను, పూజాదులను గ్రుడ్డిగా అనుసరించడం మాత్రమే కాక, మీ గురించి, ఆత్మ గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించండి అనిచెప్పడం విన్నది.

పూజా మందిరంలో లైట్ వేయకుండానే ధ్యానంకు కూర్చున్నది. వెంటనే నీలిరంగు కాంతి వలయం కనిపించింది. వలయం మధ్యలో తెల్లని కాంతి విస్ఫోటనం. మెల్లగా అది మనిషి రూపం ధరించింది. శ్రీ షిర్డీసాయిదే ఆ రూపం. అదే సమయంలో బాబా ఆమెతో అంటున్నాడు, "చూశావా, నీ కళ్ల ముందున్న కాంతి మందిరంలోని లైట్ల వల్ల అని అనుకున్నావు. ఇప్పుడు లైట్లు లేకున్నా కాంతి వచ్చింది. శివాంగినీ, జాగ్రత్తగా చూడు. నీవు నాకు దగ్గరవుతున్న కొద్దీ నీవు ఎంచుకున్న రూపాన్ని స్పష్టంగా మరియు స్పష్టంగా చూస్తావు, కానీ నాకు ఎలాంటి రూపం లేదని గుర్తుంచుకో". ఏ కారణం వల్లనో తెలియదు కానీ డాలికి చాలా సంతోషం అనిపించింది. దగ్గరగా ఎలా చూడాలో బాబా మార్గదర్శకత్వం ఇచ్చారు. "ధ్యానంలో కొద్ది సమయాన్ని శరీరంలోని ఏడు చక్రాలపై ఏకాగ్రత నిలిపి ఇంతకు ముందు చెప్పిన పద్ధతిని అనుసరించు." (సవ్యదిశలో ప్రతి చక్రం చుట్టూ గుండ్రని చక్రాన్ని తిప్పడం). "ఈ పద్ధతి తర్వాత ఈ మధ్యనే నీవు తెలుసుకున్న పద్ధతి కూడా ప్రయోగించు" అన్నారు. (ఎమ్. ఇచ్చిన వీడియో టేప్ నుండి నేర్చుకున్నది).

ఆ పద్ధతి ఏమిటంటే నీవు ఒకచెట్టు యొక్క కాండంగా ఊహించి, ప్రతి ఉచ్ఛ్వాసకు సూర్యుని నుండి శక్తినంతా (శాఖోపశాఖల ద్వారా) కాండం మధ్యకు తీసుకురావాలి. ఇప్పుడు మరో ఉచ్ఛ్వాసకు వేర్ల నుండి శక్తినంతా లాగి కాండం మధ్యకు తీసుకురావడం. అలా రెండు విధాలుగా శక్తిని సమీకరించి కాండం మధ్యలో తీసుకురావాలి. బాబా అంటున్నారు, "ఈ రెండు పద్ధతులు చక్రాల ముడులను సడలింపచేస్తాయి. కాని దీన్ని నీ అభివృద్ధికి కొలమానంగా చేయకు".

తరువాత ధ్యానంలో కదలని కాంతి తెర కనిపించడం. ఒకసారి పసుపు, కొన్ని సార్లు తెలుపు, కొన్ని సార్లు డీప్ బ్లూ, ఒకసారి పచ్చని తెల్లని కాంతులు కనిపించాయి. ఏరంగు కన్పించినా ప్రశాంతంగా ఉన్నది.

**ఉదయం 11-26 గంటలు.**

ఈరోజు ఉదయం డాలి పట్ల రేషమ్ అమర్యాదకరంగా ప్రవర్తించడం వల్ల డాలి చాలా సీరియస్ అయి కోపం కంట్రోల్ చేసుకోలేక పోయింది. ఇలాంటి సమయాల్లోనే సంయమనాన్ని, సహనాన్ని, ఓపికను ప్రదర్శించాలని అనుకుంది. తనమీద తనకే అసంతృప్తి కలిగి, నేను ధ్యానం చేసి, గ్రంథాలను చదివి ఏమి లాభం? బోధింపబడిన విషయాలను నేనే ఆచరించ లేకపోతున్నాను. ఇలా చేస్తే శివరాత్రి వరకు తను చేయాల్సిన సాధన చేయలేకపోతానేమోనని బాధపడింది. ఆ సమయంలో ఆమె నమ్మకం సడలిపోయింది. బహుశా దేవుడు రాబోయే చిన్న చిన్న విషయాలను (అవాంతరాలను) ఏవిధంగా ఎదుర్కోవాలో అని పరీక్షించా డనుకుంది.

అయినా 11-26కు ధ్యానానికి కూర్చుంది. ధ్యానంలో దృశ్యాలు కనిపిస్తున్నాయి. తనలో కలిగిన అసహనాన్ని బాబాతో చెప్పింది. బాబా అన్నారు, "It is OK: నీకు నీవు అంత కఠినంగా ఉండకు. షిర్డీ బాబా నిన్ను పదిహేడు డాలర్లు అడిగిన సంగతి గుర్తుందా? అవి డాలర్లు కాదు పదిహేడు విలువలు (virtues). ఆ పదిహేడు విలువలు అలవర్చుకోనిదే భూత, భవిష్యత్ వర్థమాన కాలాల తో కూడియున్న క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన లేవు." ఆ పదిహేడు విలువలేవని అడిగింది.

వాటి గురించి బాబా ఇలా చెప్పారు. "(1) సత్యం, (2) నిస్వార్థ ప్రేమ, (3) గ్రంథాలపై దేవునిపై నమ్మకం (4) అసూయ లేకపోవడం, (5) ద్వేషం లేకపోవడం, (6) అహింస/శాంతి, (7) ధైర్యం, (8) సహనం, (9) ఓపిక, (10) క్రోధం/కోపం తగ్గించుకోవడం, (11) సానుభూతి, (12) క్షమాగుణం, (13) అహంభావం లేకపోవడం, (14) ఇంద్రియ నిగ్రహం, (15) ధర్మాచరణ, (16) సంతృప్తి, (17) మానసిక ప్రశాంతత." తాను చాల విలువలను కరెక్టుగానే విన్నానని చెప్పింది. అయితే వరుస క్రమంగా లేకపోవచ్చు. మరియు 100 శాతం నమ్మకంతో అవే పదాలు అని చెప్పడం కష్టం.

## ఆదివారం, ఫిబ్రవరి 1, 1998

5:30 am ధ్యానం: "చక్ర" మరియు "చెట్టు" (tree) ధ్యాన పద్ధతులను అనుసరించింది. ఆమె ఆలోచనల్లో కొంత సమాచారం ఒక బంధువు వ్యక్తిగత జీవితం గురించి అందింది, అది ఆమె మనసులో తిరుగుతోంది. ఆమె అడిగింది "బాబా నేను R గురించి అలా అని ఎందుకు విన్నాను ... నేను సరిగ్గా విన్నానా?" బాబా "అవును" అన్నారు. అప్పుడు ఆమె "అది నిజమేనా?".

బాబా అన్నారు, " శివాంగినీ, ఆ సద్గుణాలను (virtues) నీలో దృఢంగా నాటుకో. శివరాత్రి నాడు చక్రాల చిక్కులు సడలి నప్పుడు, నీవు భూత, వర్తమాన మరియు భవిష్యత్తులను చీల్చడానికి ఉన్న అడ్డంకిని అధిగమిస్తావు . అప్పుడు ఆ విలువలు నీకు ఆవశ్యకము. నీవు కేవలం తెలుసుకోవాలి. నీవు చేయడానికి, చెప్పడానికి ఏమీలేదు. అవన్నీ నాకు వదలిపెట్టు. విశ్లేషించి, నిర్ణయం చేయాల్సిన పనిలేదు".

డాలి అడిగింది, "బాబా, నాకుఅంతర్ దృష్టితో వినేశక్తి, మాట్లాడే శక్తి కలుగుతుందా?" దానికి బాబా, "భవిష్యత్తు స్వయంగా వెల్లడిస్తుంది (Future will self reveal)" అన్నారు. దీని తరువాత డాలి చాలా మాట్లాడాలనుకుంది. కాని బాబా మాట్లాడలేదు.

"బాబా ఏదైనా ఒక తమాషా చూడాలని ఉంది" అని డాలి అడిగింది. బాబా నవ్వుతూ, "Ok. let us have some fun (సరే మనం కొంత వినోదం చేసుకొందాం)" అన్నారు. అప్పుడు ఆమె ముందొక దృశ్యం కనిపించింది. అక్కడే మిరుమిట్లు గొలిపే నీలి, తెలుపు కాంతిలో ఉజ్జ్వల దీపావళి కాంతులలో విన్యాసాలు జరిగినవి. చాలా కాంతివంతంగా అనిపించింది. అయితే తాను ఇంకా ఏదో అద్భుతం చూపించొచ్చునని తలచింది. ఏమైనా తాను ఆ అద్భుతాన్ని చూసి ఆనందించింది. ఆ ధ్యానం తరువాత వెళ్లి 10-30 గంటల వరకు నిద్రపోయింది. నిద్రలో మూడు వేర్వేరు కలలు వచ్చాయి.

## మొదటి కల

ఆ కలలో ఆమె, వాళ్ల తల్లి ఒక పెద్ద బాత్రూంలో (అమెరికాలోని బాత్రూమ్లు ఇండియాలో లాగ ఉండవు) ఉన్నారు. ఆమె తల్లి మరియు ఆమె షవర్ టబ్

(shower tub) నుండి నీరు ప్రవహించడాన్ని ఆపడానికి ప్రయత్నిస్తున్నారు, కానీ అది బయటకు ప్రవహిస్తూనే ఉంది మరియు వారి నడుము వరకు మొత్తం బాత్రూమ్ నీటితో నిండిపోయింది. ఆ సమయంలో ఆమె బాత్‌రూమ్‌లోని లైట్‌ను వేయడానికి ప్రయత్నించగా, వారు వెంటనే గది నుండి బయటకు వెళ్లకపోతే విద్యుద్ఘాతానికి గురికావచ్చని గ్రహించింది.

## రెండో కల

ఆమె ఎవరో ఒకరితో కలిసి ఆరుబయట (outdoor) ఒక ఇంటి పెరట్లో నడుస్తున్నట్లు చూసింది (ఆ వ్యక్తి ఎవరో ఆమె ఇప్పటికే మర్చిపోయారు). ఈ వ్యక్తి మరియు ఆమె మూడు నాలుగు మెట్లు క్రిందికి ఉన్న ఒక అందమైన మూల గొయ్యిని చూడటానికి ఆగిపోయారు, దాని పైన ఒక కిటికీ ఉంది, అది వేలాడుతున్న పచ్చదనం వంటి మనోహరమైన ఐవీతో (Ivy) కప్పబడి ఉంది. మెట్ల దిగువన అందమైన ఊదా పువ్వులు ఉన్నాయి. ఈ ప్రదేశంలో పాములు ఉన్నాయని, కాబట్టి ఆమె గొయ్యిలో దిగకూడదని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. ఆమె కిందికి దిగలేదు కానీ సరిగ్గా నుదుటిపై పసుపు మచ్చతో ఉన్న ఒక నల్ల పాము వారు నిలబడి ఉన్న స్థాయికి పాకింది. ఎలాగో తెలియదు కానీ పాము ఆమె ఎడమ చేయి మరియు చేతిపై తన తల కొద్దిగా ఆమె వేళ్లను దాటి మరియు దాని ముఖం ఆమెకు దూరంగా ఉండే విధంగా తనని తాను వేసుకుంది. పాము తన నాలుకను నోటి నుండి లోపలికి మరియు బయటకి వేగంగా కదుపుతోంది. ఆమె తన చేతిని బయటికి చాచి పాముని నేలపై చక్కగా దిగేలా చేసింది మరియు పాము ఎవరికీ బాధ కలిగించకుండా పాకుతూ వెళ్ళింది.

## మూడవ కల

అదొక నివాసంలేని ప్రాంతం. దారులు, పెద్ద పెద్ద రాళ్లు, సెలయేళ్లు కనిపిస్తున్నాయి. ఇది ఇంతకు ముందు కనిపించిన దృశ్యంలోనిదే (కలకాదు) ఆ దృశ్యంలో ఆమె ఉపరితలం నుండి చూస్తున్నది. అక్కడ పర్వతాలు, లోయలు పచ్చదనంతో కనిపిస్తున్నాయి. అయితే ఈసారి ప్రక్కన ఒక పిల్లవాడు, మరొక వ్యక్తి ఉన్నారు. ముఖం గుర్తుపట్టలేదు. కాని, ఆ పిల్లవాడు ఆమె సోదరుడు అశోక్ , మరొక వ్యక్తి వాళ్ల అమ్మలాగ అనిపించింది. వీళ్లు ముగ్గురూ గాలిలో పక్షులలా విహరిస్తూ, కొన్నిసార్లు వారు భూమికి చాలా దగ్గరగా ఎగురుతూ, వెళ్తున్నారు.

# మధ్యాహ్న ధ్యానం

ఈరోజ ధ్యానంలో బాబా ఆమెకు కొద్ది గంటల క్రింద కలిగిన కలలను వివరించారు. “మొదటి కల ఈ భౌతిక ప్రపంచంలో వచ్చే ఒడుదుడుకులను సూచిస్తుంది. ధైర్యంగా విచక్షణా జ్ఞానంతో, సమదృష్టితో నీవు పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంటుంది.”

రెండవ కలలో పాము నిన్ను కరవలేదు, అంటే నీకు పరమశివుని అనుగ్రహం కలదు. పైగా పాము నీ స్పర్శను ఆనందించింది. ఆమె మధ్యలో ఆపి, “బాబా, నీవు పరమశివునివా?" అడిగింది. అందుకు బాబా, "దేవునికి రూపం, చిహ్నం లేదు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు నిరాకార నిర్గుణ భగవంతుని యొక్క మూడు అంశాలు. "God has no attributes, the Brahma, Vishnu, Maheshwara are the three aspects of the formless and attribute-less God". నీవు చేరుకోవాల్సిన లక్ష్యం కారణంగా నీకు శివ అంశ ప్రసాదించబడింది. ఈ వాస్తవాన్ని గుర్తించి, మీరు, మీ పిల్లలు, వారి తరువాతి తరాలు శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించాలి. అది పరమ శివున్ని సంతోషింపచేస్తుంది. అందువల్ల మీకు ఈ ప్రపంచంలో శుభం జరుగుతుంది."

బాబా మూడవ కల గురించి వివరిస్తున్నారు, "అది నీ భవిష్యత్తుకు సంబంధించింది" ఆమె అయోమయంలో పడి అడిగింది "కానీ మా అమ్మ మరియు నా సోదరుడు నాతో ఉన్నారు మరియు అది గతానికి సంబంధించినదిగా అనిపించింది”. బాబా అన్నారు, "ఇప్పటివరకు నీకు గతం గురించే తెలుసు. అందుకే నీ మనస్సు నీకు తెలిసి యున్న వాళ్లతో అనుసందింపబడింది. భవిష్యత్తులోనికి చూసే శక్తి నీకు లేదు. కాబట్టి వారెవరో గుర్తించ లేక పోయావు. నీవు 'అమ్మ' అనుకున్న వ్యక్తి వాస్తవంగా స్త్రీ కాదు, పురుషుడు”

డాలి అడిగింది, "బాబా శివరాత్రి తరువాత నా జీవితం ఎలా ఉండబోతుంది. నేను రోజుకు నాలుగు సార్లు ధ్యానం చేస్తూ ఉంటానా?" బాబా నవ్వుతూ ఇలా అన్నారు, "ప్రస్తుతం ఇక్కడ నేనూ నువ్వూ చాలా మాట్లాడాలి. ధ్యానం మాద్యమం ద్వారా నా ఆలోచనా ప్రవాహం నీకు చేరుతుంది. తరువాత నీలో నన్ను చూస్తావు, కళ్లు మూసుకొని ఎప్పుడంటే అప్పుడు మాట్లాడగలవు.”

"శివాంగినీ, నీవు నీతి సూత్రాలను పాటించ లేకపోతే సిద్ధులు, ఆధ్యాత్మిక పెరుగుదల అన్నీ కూడా కోల్పోతావు." ఈ విషయం విని ఆమె ఏడ్చింది. "బాబా నన్ను నీ సాధనంగా వినియోగించి మంచి మార్గంలో నడిపించవా?"

"నేను ఎల్లప్పుడూ మంచిగా ఎలా ఉండాలో తెలియదు. అదో పెద్ద బాధ్యత. బాబా, నేను ఖచ్చితంగా ఆలా ఉండగలనని చెప్పలేను. దయచేసి నా కొరకు నీవు ఉండి అలా చేయించు. ఎందుకంటే మీ ఆదేశాల మేరకు నేను ప్రయత్నించి, ఎక్కడైన పడిపోవచ్చు. దయచేసి నా కర్మల భారాన్ని నీవే మోయి. ప్లీజ్.... ప్లీజ్..." బాబా అన్నారు, "నీవు నీ హృదయం లోతులోనుండి భారం వేస్తున్నావు (సరెండర్). నా ఆశీస్సులు ఇవిగో. అందుకో. నిన్ను నేనెప్పుడూ వదిలివేయను."

## మధ్యాహ్నం 4-00 గంటల ధ్యానం

చాలా క్లుప్తంగా చేసింది (10 నిమిషాలు). ప్రశాంతంగా జరిగింది. డైలాగ్స్ లేవు.

## సోమవారం, ఫిబ్రవరి 2, 1998 (ఉదయం 6-39)

ఆలస్యంగా నిద్రలేచింది. మెడిటేషన్ చేయలేదు.

మధ్యాన్నం ధ్యానం: చక్రాలపై, మరియు చెట్టు పద్ధతి (Tree Technique) ధ్యానాన్ని సాధన చేసింది. ధ్యానంలో ఎండ (వెలుతురు) కనిపించింది. అప్పుడు ఆమె బాబాను, ధ్యానంలో తన స్పష్టతకు సూర్యరశ్మికి ఉన్న లింక్ ఏమిటి అని అడిగింది. బాబా అన్నారు, 'There is no Link, (బంధము ఏమీ లేదు). That is the projection of your mind and feelings. (నీ మనస్సులోని ఆలోచనల ప్రతిబింబమే ఆ వెలుతురు. యద్భావం, తద్భవతి (ఆలోచన ఎట్టిదో అనుభవం అట్టిది).

## మధ్యాహ్నం 4-00 గంటల ధ్యానం

ధ్యానంలో చక్రాలపై ధ్యానాన్ని నిలిపి, చెట్టు పద్ధతి (Tree Technique) ను సాధన చేసింది. "Lotus posture" లో (పద్మాసనం) కూర్చొని అభ్యాసం చేయమని బాబా చెప్పారు. పద్మాసనంలో కాళ్లులాగుతున్నాయి. అయినా ఇబ్బందిని అధిగమించింది. కొన్ని ఎక్సర్ సైజలు చేస్తే, యోగాసనాలు వేస్తే

ఇబ్బంది ఉండదని చెప్పారు. ఎంత సాధన చేస్తే అంత సులువుగా ఉంటుందని చెప్పారు.

**రాత్రి 8-00 గంటల ధ్యానం**

వ్రాయడం మరిచిపోయింది. జ్ఞప్తికి తెచ్చుకోలేకపోయింది.

**మంగళవారం, ఫిబ్రవరి 3, 1998 (తెల్లవారుఝాము 4-45 గంటలు)**

ముందుగా పూజ చేసింది. సంభాషణ అప్పుడే మొదలయింది. "ఇప్పుడు సరిగ్గా నీవు నీ ఉనికిని గుర్తించావు, ఈ వస్తువులన్నింటిని కంటి చూపు ఉపయోగించకుండా చూడడానికి కారణం నీ ఆత్మ యొక్క తేజస్సు అని ఇప్పుడు నీవు అర్థం చేసుకున్నావు. ముసుగు తొలిగితే నీవు నన్ను సంపూర్ణంగా చూడగలవు. ప్రపంచాన్ని పూర్తి ప్రకాశంతో చూడటానికి ఆత్మ యొక్క ప్రతిబింబం నీకు సహాయం చేస్తుంది". తరువాత వెంటనే సమయం వృథా చేయకుండా ధ్యానం చేయమన్నారు.

సహస్రారం (శిరస్సులోని చక్రం) నుండి ధ్యానం ప్రారంభించమన్నారు. చక్రం ఉన్న ప్రదేశం చుట్టూ ఊహాత్మక చక్రాన్ని తిప్పడంలో వేగాన్ని తగ్గించమని ఆమెకు సూచించబడింది మరియు ఆమె సాధారణంగా తన పని చేస్తున్నప్పుడు తన ప్రయత్నంలో ఎంత లీనమై ఉండేదో అంత లీనంతో ఊహాత్మక చక్రాన్ని తిప్పమన్నారు. తరువాత గ్రసనీ చక్రం (విశుద్ధి, throat chakra) చుట్టూ అలాగే చేయమన్నారు. అదే సమయంలో తన సన్నిహిత స్నేహితురాలి గురించిన ఒక వ్యక్తిగత ఊహింప శక్యంకాని సమాచారం (crazy piece of information) రావడంతో ధ్యానం చెదిరింది.

వెంటనే బాబా, "చక్రాన్ని అనాహతం (heart chakra) హృదయ చక్రానికి తరలించు, ఈసారి చక్రంకు  పదునైన బ్లేడ్లు ఉన్నాయని మరియు నీవు దానిని శివుని చుట్టూ జాగ్రత్తగా తిప్పుతున్నావు అని ఊహించు" అన్నారు. అయినా ఆమె స్నేహితురాలి సమాచారం తెలియడం వలన మనస్సు కేంద్రీకరించ లేకపోయింది. బాబా ఆమె మనస్సు కేంద్రికరించేలా చేయడానికి, ఉహాచక్రాన్ని పరమశివుని చుట్టూ చాల సమయం త్రిప్పమన్నారు. ఏకాగ్రత సలిపి అలాగే చాలా సమయం వరకు చేసింది. అప్పటికి ఆమె మనసు పూర్తి ఏకాగ్రతతో మళ్లీ అదుపులోకి వచ్చింది. ఆలస్యం చేయకుండా 5వ, 6వ, 7వ చక్రాలపై అలాగే

చేయమన్నారు. "ఇది సమదృష్టిని కల్గించే పాఠం. ముందుగా నీవు ఈ బాహ్య ప్రపంచంతో కలవరం చెందకూడదు. నీవు అలికిడి తట్టుకోవడానికి, మనస్సును అదుపులో ఉంచడానికి ఈ పద్ధతి ఉపకరిస్తుంది. ఇప్పుడు నీ హృదయ చక్రం నుండి (అనాహతం నుండి) పవిత్ర మకరంద ధారాప్రవాహం శరీరంలో పైకి క్రిందికి కదులుతున్న భావన నీకు కలుగుతుంది'. ఆ భావన ఏమిటో ఆమెకు తెలియదు. కానీ ఛాతీ మధ్యలో రెండు ప్రవాహాలు, ఒకటి పైకి మరి ఒకటి క్రిందికి వెళ్లినట్లు అనిపించింది. ఆమె వేళ్ల కొన చీమలు పాకుతున్నట్లు మసకబారిన అనుభూతిని పొందింది.

**మధ్యాహ్నం ధ్యానం:** అసంకల్పితంగా ఏడ్చింది. ఆమె చెప్పిన ప్రకారం దేవునికి కృతజ్ఞతతో సమర్పించిన కన్నీళ్లు అవి. మొదటగా దేవుడు ఆమెకు చాలా అదృష్టం కలిగించాడు. ఇప్పుడు దయతో ఈ అద్భుతమైన శాశ్వతమైన బహుమతి (Eternal Gift) ఇస్తున్నాడు. ఆమె ఎంతో కృతజ్ఞతతో ఉంది.

"నీ చేతుల్లో కాస్త ఇబ్బంది ఏర్పడింది. అది వెన్నుపూసకు సంబంధించింది. 'కీరో ప్రాక్టర్' Chiropractor (వెన్నెముక వైద్య నిపుణుడు). Lady Chiropractor వద్దకు వెళ్లమన్నారు. ఆశ్చర్యంగా ఆ పట్టణంలో ఒకే ఒక Lady Chiroproctor ఉన్నది. బాబా గత రాత్రి వచ్చిన కలకు అర్థం చెప్పారు. (స్వప్న విభాగంలో కలదు) "వృద్ధుడొకడు నీ కారుక్రిందపడి ఆత్మహత్య చేసుకోవాలనుకొనే వ్యక్తి సంఘటనవల్ల నీకు ఉద్యోగంలో ఇబ్బంది కలిగించాలనే పన్నాగాన్ని తెలియచేయుచున్నది. కానీ ఆ మనిషి విజయం సాధించలేక పోయాడన్నది గుర్తుంచుకో. నీవు అభివృద్ధిని సాధిస్తావు. ఎవరూ నీకు హాని చేయలేరు".

"లావుపాటి ముస్లిం స్త్రీ పూర్వపు జన్మలో మీ అమ్మ (ఆమె ఈ జన్మలో డాలికి దూరపు కజిన్. ఈమెతో డాలి చాల స్నేహంగా ఉంటుంది.) పెళ్లి చేసుకోబోతున్న అమ్మాయివి నీవు. ప్రస్తుతం మీ అమ్మ ఒకప్పుడు కలలో కన్పించిన అందమైన యువ రాణి. ఇప్పుడిప్పుడే నీ మనస్సు సూక్ష్మ తలాలను చేధించుకొని పోతున్నావు. ఇందుకే నీకు ఇన్ని కలలు వస్తున్నాయి. ఇది మెల్లగా Super Conscious (Turiya, తురీయం) స్థాయికి దారి తీస్తుంది".

**మధ్యాహ్నం 4-00 గంటల ధ్యానం** (గుర్తుకు తెచ్చుకోలేక పోతుంది)

**గురువారం, ఫిబ్రవరి 5, 1998**: (4-50 ఎ.ఎమ్)

నేను మెక్సికో నుండి గత రాత్రే తిరిగి వచ్చాను. రాత్రి, ఒంటి గంట వరకు మాట్లాడుకుంటూ కూర్చున్నాము.

**మధ్యాహ్నం ధ్యానం** ప్రశాంతంగా కొనసాగింది. మధ్యలో నిద్రపోయి నట్లనిపించింది. తొందరగా ధ్యానాన్ని ముగించింది.

**మధ్యాహ్నం 4-00 గంటల ధ్యానం**

ధ్యాన విషయాలు చాల వ్యక్తిగతము.

**శుక్రవారం, ఫిబ్రవరి 6, 1998**

సాయంత్రం 5-00 గంటలకు ఇంటికి తిరిగివస్తుండగా, ఆమె మనుస్సును బాబా సూర్యునివైపు మళ్లించారు. "నీవు మేఘాలు అడ్డు తొలగాలనుకున్నావు. చూడు సూర్యుడు బయట కొచ్చాడు" పైకి చూసింది. సూర్యుని తేజస్సుకు ఇబ్బంది పడకుండా నేరుగా చూసి ఇటుతిరిగింది. "మళ్ళీ చూడు" అన్నారు బాబా. మళ్ళీ చూస్తే తెలుపు బూడిదవర్ణంలో కనిపించాడు సూర్యుడు. సూర్యునిలో కొన్ని కదలికలు కనిపిస్తున్నాయి. సూర్యుని సగం భాగంలో ఎడమ నుండి కుడికి మరియు కుడి నుండి ఎడమకు సగం వృత్తం కదలిక కనిపించింది. బాబా అంటున్నారు. "This is it.... this is it, Shivangini (ఇది అదే.. ఇది అదే.. శివాంగినీ).

ఆమె ఇంటికి చేరుకొని కారును పార్క్ చేసి కారులోనే 20 నిమిషాలు ధ్యానం చేసి, వచ్చి సూర్యునిలో జరిగిన అనుభవాల గురించి నాకు, రేషమ్కు చెప్పింది. మళ్లీ మేము ముగ్గురం SPA రూముకు వెళ్లి కిటికీగుండా సూర్యుని చూశాము. మాకేదీ కన్పించలేదు. అయినా సూర్యుని తేజస్సును చూడలేకపోయాము. డాలి మాత్రం మళ్ళీ సూర్యునిలో కదలికలు చూసింది. సాయంత్రం డాలి ఇంటిలో పనిచేసుకుంటుండగా బాబా అన్నారు "Call K.C. (కె.సి. కి ఫోన్ చేయి) కె.సి. బాధపడుతోంది". (కె.సి.) మాకు మంచి మిత్రురాలు. గంట తరువాత కె.సి.కి ఫోన్ చేయాలని డాలికి గుర్తు చేయగా ఫోన్ చేసింది. 15 నిమిషాలు సాధారణ విషయాలే మాట్లాడుకున్నారు. ఇంతవరకూ మాట్లాడినా ఏ విషయమూ లేదనిపించింది. చివరిగా, "ఇక అంతా ఓకేనా" అని అడిగింది. గత 2,3 వారాలుగా తాను పొందుతున్న వేదనను డాలికి చెప్పుకొని

బాధపడింది. కె.సి తల్లి దృష్టిలోపంతో, వాళ్ల బ్రదర్ రోగ నిర్ధారణకు అందని రోగంతో, కె.సి. ఫ్రెండ్ లంగ్ కాన్సర్ (lung cancer) తో బాధపడుతున్నారని తన బాధను చెప్పుకున్నది. ఇదంతా విని సానుభూతి చూపించమని బాబా చెప్పారు. ఫోన్లో సంభాషణ ముగిస్తూ, కె.సి. డాలికి థాంక్స్ చెప్పింది. తరువాత మేము Pizza తీసుకొని రావడానికి వెళ్లాము. మధ్యలో బాబా కొన్ని వ్యక్తిగత సందేశాలు ఇచ్చారు.

**శనివారం, ఫిబ్రవరి 7, 1998** (ఉదయం 5-11 గంటల ధ్యానం)

బాబా అడిగారు, "ఏమైనా ప్రశ్నలున్నాయా? (Do you have any Questions)"డాలి ఆలోచించలేకపోయింది. "నిన్న సూర్యునిలోని తేజస్సును చూడగలిగావు. సాధారణ స్థాయిలో దాన్నెవరూ చూడలేరు. నిన్న దాని ముసుగును తొలగించి నీవు ఆత్మతో చూడగలిగావు" అని బాబా అన్నారు.

ఈరోజు ఆమె మనస్సు పరిపరి విధాల పరుగెత్తుతోంది. ఏకాగ్రత చూపలేక పోతున్నది. బాబా చక్రాలపై ఎలా ధ్యానం చేయాలో మార్గదర్శకం చేస్తున్నారు. విశుద్ధి చక్రంపై (గొంతు) ఏకాగ్రత నిలిపి ధ్యానం చేస్తుండగా గొంతులో ఇంతకు ముందులా కాక ఏదో కొత్తగా అనిపించింది. "చక్రం ముడులు సడలడం వలన నీ కలా అనిపిస్తోంది" అని అన్నారు.

ఒక గంట వరకు ధ్యానం చేసింది. తరువాత పూజ చేసింది. పూజలో బాబాను చూడాలని బలంగా కోరుకొన్నది. ఈ ఆలోచనతో ఆమెకు కన్నీళ్లు వచ్చాయి. అప్పుడే రెండు మాటలు వినిపించాయి. "మట్టియే, మట్టియే" (Mattiye Mattiye) ఆ పదానికర్థం ఏమిటో మాకు తెలియదు.

## మధ్యాహ్న ధ్యానం

ఈ ధ్యానం 10 నిమిషాలకు మించి కొనసాగలేదు. "హృదయాలు కోపాలతో నిండి ఉన్నాయి. హృదయం నిండా అసూయలున్నాయి. వాటికి అర్థం పర్థం లేదు. ధైర్యం కలిగి ఉండు. ఇది నీకు పరీక్ష కాదు. కాని నీవు ఈ రోజు పరిస్థితులను ఎదుర్కొనడానికి మనము మాట్లాడిన అనేక విలువలను ఉపయోగించాలి. ఇక చెప్పడానికి ఏమి లేదు. పిల్లలు నీతో మాట్లాడాలనుకుంటున్నారు. వెళ్లి నీ ధర్మాన్ని నిర్వర్తించు. సాయంత్రం 5-23కు తిరిగిరా" అని బాబా అన్నారు.

**5:23 P.M ధ్యానం**: (పంచుకోవడం కోసం కాదు)

**ఆదివారం, ఫిబ్రవరి 8, 1998**

ఉదయం 5-36 గంటల పూజ లో ఆమెకు (Mattiye Mattiye) నిన్న విన్న మాటలే మళ్ళీ వినిపించాయి. వాటికర్థం మాకింకా తెలియడం లేదు. పూజ తరువాత ధ్యానం మొదలెట్టింది. బాబా అడిగారు, "ఏమి తెలుసుకోవాలనుకుంటున్నావు?" డాలి అన్నది "రాత్రి వచ్చిన కలకు అర్థం తెలుసుకోవాలనుకుంటున్నాను". దానికి బాబా ఇలా వివరించారు, "కలలు మూడురకాలుగా ఉంటాయి 1) Sub-Conscious (చిత్తం) Related, 2) Super Conscious (తురీయం) Related మరియు 3) Vasanas (వాసనలు, Tendencies, Samskaras). ఆ రెండు కలలూ వాసనలకు సంబంధించినవి. నిన్న ఉదయం నీవు అందరికీ భోజనంలో గ్రుడ్లు వడ్డించావు. కాని నీవు తినలేదు. కాని నీకింకా తినాలని కోరిక ఉంది. వదలి వేయలేకపోతున్నావు. చేపలు, గ్రుడ్లు నీవు తినడం లేనప్పటికీ నీకింకా కోరిక ఉంది పూర్తిగా కోరికను వదిలి వేయలేక పోతున్నావు". డాలి అడిగింది. "ఒక్క సోమవారం తప్ప (ఎందుకంటే శివునికి సోమవారం అంటే ఇష్టం) మిగతా రోజల్లో, గ్రుడ్లు, చేపలు తినమంటావా బాబా?" బాబా అన్నారు "ఒక సన్యాసికి ప్రతిరోజూ శివుని దినం. నీకు కోరిక ఉన్నంత కాలం నీవు తిన్నా తినకపోయినా ఒక్కటే, అది అహింసవంటిది. నీవు చంపకపోవచ్చు. కానీ నీలో చంపాలనే కోరిక ఉన్నంతకాలం నీవు నీ ఇంద్రియాలను జయించనట్లే, బాధపడకు. తప్పుచేశానని బాధపడకు". తరువాత మరొక కల గురించి బాబా వ్యాఖ్యానించారు, "ఆ కలకు ప్రత్యేకమైన పరమార్థం ఏమి లేదు. అది అంతరంగం సంఘర్షణల్లోంచి వచ్చింది."

డాలి అడిగింది, "బాబా, మద్యం (ఆల్కహాల్) త్రాగడం మరచిపొమ్మంటారా?" దానికి బాబా అన్నారు. "ఏమి చెయ్యాలో నిర్ణయించేది నీవు కాదు, నీ కోసం నేనే అది చేస్తాను. ప్రస్తుతానికి జ్ఞాని కోసం అది కొనసాగించు. దాన్ని జ్ఞాని వదలుకోలేక పోతున్నాడు. మెల్ల మెల్లగా అతడే వదిలివేస్తాడు".

బాబా అంటున్నారు, "పోయిన సంవత్సరం నీ ఫాలభాగంలో (నొసటి) చక్రం (ఆజ్ఞాచక్రం) సడలిపోయింది. దాని వల్లనే నీవు నా ఆలోచనా ధారను వినగలుగుతున్నావు."

"ఇప్పుడు నీ గొంతులోని చక్రం (విశుద్ధి) కూడ సడలిపోయింది. శివరాత్రి కల్లా మిగతా మూడు చక్రాలు కూడా సడలుతాయి. (బాబా ఏవో పేర్లు చెప్పారు. గుర్తుకు తెచ్చుకోలేకపోతుంది). మార్గాన్ని అదే సుగమం చేస్తుంది. అన్నిటికన్నా పైన చక్రం, అడుగున ఉన్న చక్రం సడలడం అనేది నీ సాధనపై ఆధారపడి ఉంటుంది" అని బాబా అన్నారు.

తరువాత నిన్నటి ధ్యానంలో వచ్చిన సందేశాల అర్థం అడిగి తెలుసుకొన్నది.

**సోమవారం, ఫిబ్రవరి 9, 1998**

ఈరోజు ఉదయం ధ్యానానికి కూర్చుంటే మనస్సు ఏకాగ్రత నిలుప లేక పోయింది. ఆరోజు చాలా పనులున్నాయి - పిల్లల మధ్యాహ్న భోజనంతో ప్రారంభమై, ఆర్థోడాంటిస్ట్ (Orthodontist దంతాల డాక్టర్) తో రేషమ్ ఉదయం అపాయింట్‌మెంట్, పనిలో చాలా జాగ్రత్తలు తీసుకోవలసిన విషయాలు మొదలైనవి - బిజిబిజీగా ఉన్నది. కేవలం ధ్యాన ఆసనంలో కూర్చున్నది తప్ప ఏకాగ్రత నిలపడం లేదని తెలుసుకున్నది. తానే డైలాగ్స్ మొదలుపెట్టి “బాబా మాట్లాడండి” అన్నది. బాబా ఆమెతో కొంచెం కలత చెందారు. బాబా అన్నారు, “నీవు ఓ వ్యక్తిని ప్రేమిస్తున్నప్పుడు, నీ బాధలన్నీ ప్రక్కన పెట్టి ఆ వ్యక్తితో ప్రేమగా నీవు మాట్లాడతావు కదా. ఎన్నో ఆలోచనలు మనస్సులో పెట్టుకొని నీవు నాతో ఎలా మాట్లాడగలవు? నీ మనస్సును ఆధీనంలోకి తీసుకురా.” అప్పుడేం చెయ్యాలో ఆమెకు అర్థం అయ్యింది. వెంటనే చక్రాలపై ఏకాగ్రత నిలిపింది. ఆ మాటల ప్రభావం వల్ల ఏకాగ్రత నిలప గలిగింది. ఇక బాబా మాట్లాడడం మొదలుపెట్టారు. "నీవు ఏడుస్తున్నదంతా ఎండిపోయిన నీ హృదయంలో ప్రేమ, అంకితం, భక్తి నింపడానికే. ధ్యానంలో నీవింతకు ముందు ఏడ్చిన విషయం గురించి మాట్లాడుచున్నాను. చాలాసేపు ధ్యానం చేయలేక పోతున్నావు. కారణాన్ని అర్థం చేసుకొనడం లేదు. కారణం తెలుసుకోకుండా చేస్తే నీలో నిరుత్సాహం ఏర్పడుతుంది. ఆధ్యాత్మిక రంగంలో దీన్ని సాధన అనరు. ప్రక్రియను కొనసాగించు. ఇది బాగా కష్టపడి పనిచేయవలసిన సమయం. నిరుత్సాహపడొద్దు.”

ఆమె ధ్యానానికై ప్రయత్నంచేసిన తీరు, సాధారణ స్థితిలో మరెవ్వరికైనా కష్టంగా ఉండేదేమో! ముఖ్యంగా ఆమె చాలా కాలం పాటు ఎలాంటి కఠినమైన క్రమశిక్షణకు కట్టుబడి ఉండే రకం కాదు; ఆమె నిత్యకృత్యాలతో సులభంగా విసుగు చెందుతుంది. అప్పుడు ఆమె బాబాను ప్రార్థించింది, "ఏదైనా ధైర్యంగా, ప్రశాంతంగా చేయడానికి కావలసిన సామర్థ్యాన్ని దయచేసి నాకివ్వు. నీ ఆదేశాలను నేను వినయంగా శిరసా వహిస్తాను"'. దానికి బాబా, "నీ కవి లభిస్తాయి" అన్నారు. తరువాత బాబా తాను అలవర్చుకో వలసిన విలువల గురించి మాట్లాడారు. "ఇక నేను వెళ్లనా బాబా?" అని డాలి అడిగింది. దానికి బాబా, "ఎప్పుడు వెళ్లాలో, నేనే చెపుతాను" అనేసరికి ఆమె ధ్యానాన్ని కొనసాగించింది. కొంతసేపయిన తరువాత బాబా వెళ్లమన్నారు."ఇది వెళ్ళడానికి సమయం. రోజువారీ కార్యకలాపాల గురించి ఆలోచించడం ప్రారంభించు."

## మధ్యాహ్న ధ్యానం

స్వర్గలోకం ఉంటుందని బాబా చెప్పారు. పూర్వపు జీవితంలో (గత జన్మ) ఒకవ్యక్తి పేరు చెబుతూ (Not to reveal) అతని పురోహితం వల్ల అతడు బ్రహ్మలోకంలో స్థానం సంపాదించాడు. "The people who practice Vedic rituals, like a Brahmin priest, earns a life in Brahma Loka, but after exhausting their merits they are sent to the Earth like ....(Name of the person). He has also been sent back to the Earth for experience of life and experience of divinity on the Earth. This is the reason why he has noble qualities. (బ్రాహ్మణ పూజారులవలె ఎవ్వరైతే వేదమంత్రాలను అభ్యాసం చేస్తారో వారు బ్రహ్మలోకంలో స్థానం సంపాదిస్తారు. అయితే వారి వారి అర్హతల మేరకు, వారు బ్రహ్మలోకంనుండి మళ్లీ భూలోకానికి పంపివేయబడతారు... (వ్యక్తి పేరు). అతను కూడా అతని పుణ్యం అంతా హరించుకుపోయాక ఈభూమి మీద జీవితం అనుభవించడానికి, దైవత్వపు అనుభవం పొందడానికి పంపబడ్డాడు. అందుకే అతనికి (వ్యక్తి పేరు...) ఎన్నో మంచి లక్షణాలు ఉన్నాయి.

## 8-26 ధ్యానం

ఈ రోజ ధ్యానం చాల క్లుప్తంగా జరిగింది. సాధారణంగా ఆమె ధ్యానం నాద బ్రహ్మ (21 సార్లు) యాదేవీ సర్వభూతేశు మాయా రూపేన సంస్థితా నమః (3 సార్లు)తో మొదలవుతుంది. ఆమె అలా ఏకాగ్రతతో చేస్తుండగా ఛాతి

మధ్యలో కదలికలు ప్రారంభమయినవి. (ఆమె ధ్యానం అనాహతంపై (హృదయ చక్రం) చేసింది) ఆ కదలికలను ఆమె వ్యక్తపరచలేకపోయింది. తరువాత ఆమె నాభిస్థానంలోని చక్రంపై ఏకాగ్రత నిలిపింది. తరువాత చివరగా వెన్నుపూస క్రిందిభాగంలో చక్రంపై ఏకాగ్రత నిలిపింది. మూడుసార్లు చక్రాన్ని తిప్పగానే, బాబా అన్నారు "Stop Shivangini, listen very carefully, శివాంగినీ ఆగు శ్రద్ధగా విను, ఇక్కడ రెండు విషయాలున్నాయి. ఒకటి ప్రకృతి, రెండవది కుండలినీ శక్తిని నిద్రలేపడం. ఇక్కడ నీవు ప్రకృతిని బ్రహ్మాన్ ను రెండింటినీ పూజించు. ఇంతకు ముందు చేసినట్లుగానే చేయి. రేపు యాదేవీ..... 108 సార్లు, ఓం నమఃశ్శివాయ 108 సార్లు చేయి. రేపు నీధ్యానంలో కేవలం ఇవే చెయ్యి."

తరువాత బాబా విషయము మార్చారు, "కీరోప్రాక్టర్ (chiropractor) వద్దకు వెళ్లి చేతులలో ఉన్న సమస్యనే కాకుండా Stomach Problem కూడా ఉందని చెప్పు (ఉదరకోశంలో సమస్య). ఆ సమస్య శివరాత్రిలోగా క్లియర్ కావాలి" అని అన్నారు.

ఆరోజ ఆమె మనస్సులో చాలారకాల ఆలోచనలు, ప్రశ్నలు బయలు దేరాయి. కొన్ని ప్రశ్నలు శోభన్ అడిగినవి. కొన్నేమో క్రిందటి ధ్యానంలో బాబా ఇచ్చిన సందేశాలు. ఆమె మనస్సులో ప్రశ్నలు ఉదయించటంతో ప్రశ్నలకు జవాబులు లభించక మునుపే ప్రశ్నలు రావడం మొదలు పెట్టాయి. ప్రపంచం సృష్టించబడక ముందే ఆత్మలున్నాయా? లేక తరువాత సృష్టించ బడినాయా? నీవు చెప్పే 14 లోకాల పేర్లు ఏమిటి? పుస్తకములలో మూడు లోకాల పేర్లే ఎందుకు చెప్పబడ్డాయి) అలా ప్రశ్నల పరంపర రావడంతో బాబా అన్నారు "Right now, go. Enjoy your evening with Gyani. అతనితో మాట్లాడు. కొన్ని జవాబులు నీకే తెలుస్తాయి"

**మంగళవారం, ఫిబ్రవరి 10, 1998** (ఉదయం 6-37)

బాబా సలహా మేరకు యాదేవీ... (108), ఓం నమఃశ్శివాయ (108 సార్లు), జపించింది. అలా జపం చేస్తుండగా (రుద్రాక్ష మాలను త్రిప్పుచూ) ఎలాంటి కాంతి కనిపించలేదు. మాలను తిప్పడం ఆపాక కాంతి కనిపించింది. ఎందుకిలా జపం చేస్తుండగా కాంతి కనిపించలేదు. ధ్యానంలో మాత్రం కాంతి కనిపించింది, అని అడిగింది. "శివరాత్రి రోజ నీవు జపాన్ని, ధ్యానాన్ని

రెండింటినీ చేయాలి. ఆరోజ, రాత్రి మొత్తం ధ్యానం చేయకు. అది నీకు ప్రమాదకరం. ఆరోజ పూజలు, భజనలు, అభిషేకం ఉంటాయి. అప్పుడు జపం చేయి. తీరిక సమయంలో ధ్యానం చేయి. నిద్ర గనుక వచ్చేటట్టుంటే జపం చేయి". గతరాత్రి వచ్చిన కలకు అర్థం ఏమిటని అడిగింది. ఆ కలలో డాలి వాళ్ల అమ్మ, మా అమ్మ నాన్నలు మా ఇంటికి వచ్చారు. (ఈ కల స్వప్న విభాగంలో నవంబర్ 13వ కల)

తరువాత, మధ్యాహ్నం భోజనం (లంచ్, lunch) సమయంలో ఆమె ఒక పుస్తకం చదువుతోంది. అందులో ఆమె ప్రశ్నలకు కొన్ని సమాధానాలు లభించాయి. "అది మాయాప్రభావం. అది వాస్తవాన్ని కప్పిన ముసుగులాగా తాడును పాము అనుకునేలా భ్రమింపచేస్తుంది. మాయ యొక్క మరొక రూపం అధ్యాస Projection.....తాడును పాము అనుకునేలా, నీ మనస్సు నిన్ను భ్రమింపచేస్తుంది. బహిర్గతం చేస్తుంది. అంటే ముసుగు, బహిర్గతం అనేవి మాయా ప్రభావాలు. వదిలివేయకు ధైర్యంకలిగి ఉండు. అర్థంచేసుకొనే బలాన్ని కల్గి ఉండు పూర్వస్థితికి మాయయొక్క భ్రాంతిలోనుండి బయటకువచ్చే మార్గంఎలా అంటే ఈ జ్ఞానమనే కాంతిని ప్రసరింపచేసి తాడును తాడులాగా చూడగలగటమే.

## బుధవారం, ఫిబ్రవరి 11, 1998

ఉదయం 7-00 గంటల ధ్యానం: 30 నిమిషాలు ధ్యానం చేసింది. గతరాత్రి ఆమెకు ఒకకల వచ్చింది. ఆ కల వచ్చిందన్న విషయం ధ్యానానికి ముందు జ్ఞప్తికి రాలేదు. ధ్యానంలో జ్ఞాపకం వచ్చింది. (ఆ కలలో ఇద్దరు అమెరికన్లు కొంతమంది భారతదేశ అతిథులున్నారు. వారికి టిఫిన్ చేసిపెట్టాల్సిన బాధ్యత డాలిపై ఉండింది. వారు డైనింగ్ టేబుల్ వద్ద కూర్చున్నారు. వారికి వడ్డించిన టిఫిన్ సరిగాలేదన్న విషయం తెలుసుకొన్నది. అదేసమయంలో ఆఫీసులో ఒక మీటింగ్ కలదు. కొంతమంది. మీటింగ్లో కునుకు తీస్తున్నారు. కాస్త ఆలస్యమైనందుకు వాళ్లు కామెంట్ చేశారు. దానికి డాలి కలత చెంది, వాళ్లు సమావేశం కు సహకరించడం లేదని etc., etc., మాట్లాడింది.)

బాబా ఆమెకు వివరించారు. ఆమె ఈ ప్రాపంచిక విషయాల పట్ల ఎక్కువ ఆసక్తి చూపుతుందని, ఆ కల ఆమెలోని వాసనలను తెలియచేస్తుందని అన్నారు. బాబా ఇలా అన్నారు. "శుభ్రత అవసరమే. కానీ స్వీయ, పరిసరాలు,

ఆహారం యొక్క రూపాన్ని పరిపూర్ణం చేయడంపై ఎక్కువ దృష్టి పెట్టడం, ఒక వృథా ప్రయాస మాత్రమే. శాశ్వతమైనది ఆత్మ ఒక్కటే. దానిపై దృష్టి సారించు.”

ధ్యానంలో ఆమె ఏకాగ్రత కై ప్రయత్నిస్తోంది. అయితే ఆమె మనస్సు ఆరోజు ఎలా ఉండబోతుందోనని, అక్కడినుండి ఎక్కడికి వెళ్లాలోనని ఆలోచిస్తోంది. బాబాపై నమ్మకాన్ని ఉంచి, కర్మను బాబాకు అర్పించమని చెప్పినప్పుడు మళ్ళీ ఇలా ఆలోచించడ మేమిటని బాబా గుర్తు చేశారు. బాబా అన్నారు, “అది దేవునికి అర్పించుకున్న వారికి తగదు. సాగి పో. సంతోషంగా ఉండు. ఊహించకు. చింతించకు. నీ కర్మ గురించి నేను జాగ్రత్త వహిస్తాను. నీవు అర్పించుకోవడం మాటల వరకే పరిమితం కాకూడదు. అది ఆలోచనల్లో, చర్యల్లో కూడా అనుసరించాలి.”

ఆ వారం చివర్లో మేము డెట్రాయిట్లో (Detroit) ఓ బంధువుల ఇంటికి వెళ్లేది ఉంది. కుటుంబంతో  వెళ్లడానికి ఒప్పుకొంది. కాని రోజుకు 3,4 సార్లు ధ్యానం చేస్తానో, లేదోనని విచారించింది. ధ్యానంలో తాను డెట్రాయిట్ వెళ్లాలా? వద్దా? అని అడిగింది. బాబా అన్నారు. "నీకోసమే నీవు జీవించకు. సంఘంతో జీవించు. సంఘంతో కలవకుండా, సంఘానికెలా సేవ చేయగలవు? ధ్యానం గురించి బాధపడకు. ఎల్లప్పుడూ ఒక విషయం గుర్తుంచుకో. ఏది జరగాలో అది జరిగి తీరుతుంది."

## మధ్యాహ్న ధ్యానం

మధ్యాహ్నం భోజనం గంటలో ధ్యానం చేసింది. మధ్యాహ్నం 4-00 గంటలకు కీరోప్రాక్టర్ (Chiropractor వెన్నుపాము బ్యాక్బోన్ వ్యాధుల నిపుణుడు) కొరకు వేచి ఉంది. డాక్టర్ వచ్చేవరకు 21 సార్లు 'యాదేవి', 'ఓం నమఃశ్శివాయ' అని జపం చేసుకొన్నది. కరెక్టుగా 21 సార్లు జపించాక లోపలికి పిలుపు వచ్చింది. కీరోప్రాక్టర్ ప్రసన్న వదనంతో ఉన్నది. అవసరంలేని వైద్యంచేసి డబ్బు గుంజే డాక్టర్ కాదామె. తన రోగులకు చికిత్స చేయడంలో దేవుడు తన చేతులతో పనిచేస్తాడని ఆమె ప్రగాఢ నమ్మకము. ఒక మెడికల్ ప్రొఫెషనల్ అలా మాట్లాడటం అసాధారణం అనిపించింది. బాబా తనను ఆ కీరోప్రాక్టర్ వద్దకు పంపినందుకు, ఎందుకు పంపబడిందో కారణం ఆలోచించింది. బహుశా ఆమెకు దేవుని మీద ఉన్న నమ్మకం వలన కావచ్చు.

**8-00 PM. ధ్యానం**

ధ్యానంలో వెలుతురు సరిగా లేదని, డైలాగ్స్ లేవని, తీవ్రత కూడా అంతగా లేదని బాబాని అడిగింది. "అంతా సరిగానే ఉంది. నీవు నీ మనస్సును కరిగించ గలుగుతున్నావు. నీ వాస్తవ ఉనికిని గుర్తించ గలుగుతున్నావు. నీకు బ్రహ్మజ్ఞానము లేదు. కాని నీకు ఆత్మజ్ఞానం కలదు. నీవు శరీరానివి కాదు. మనస్సువూ కాదు అని నీకు తెలుసు. ఇది నీవు అర్థం చేసుకున్నావు. నీకు ఇంకా లేనిది బ్రహ్మజ్ఞాన మొక్కటే."

'ఉపనిషత్ వాహిని ' పుస్తకంలోని ఒక అంశాని కర్థం బాబాను అడిగింది. బాబా ఇలా వివరిస్తున్నారు. "స్వర్గంలో నాలుగు విభాగాలున్నాయి. నాలుగు విభాగాల్లో మూడింటిని నీ కలల్లో చూశావు. ఒకటి అందమైన నీలినక్షత్ర కాంతులతో ప్రశాంతంగా, హాయిని గొలిపేది (ఈశాన్య నాల్గవ భాగం North East Quadrant). రెండోది : చెట్లు, భూమి లేని కేవలం నీటితోనిండి, కొండలతోనిండి, సూర్యునికిరణాలు అందులో ప్రసరిస్తుండగా, చాలామంది అక్కడుండగా చూసినది (వాయువ్య నాల్గవ భాగం North West Quadrant). మూడోది : బలంగా వీచినగాలి, మనుషులులేని చెట్లతో కూడుకొన్న ప్రాంతం, (నైరుతి నాల్గవ భాగం South West Quadrant). నాల్గవది: వెనకాల ఆకాశం ఉండి దేవతలు విహరిస్తున్న ప్రదేశం. (ఆగ్నేయం నాల్గవ భాగం South East Quadrant). భూమికీ, స్వర్గానికి మధ్యన మధ్యంతర తలాలు ఉన్నాయి" అని బాబా వివరించారు. ఆ మధ్యంతర తలాల గురించి బాబాని అడిగింది. ఇంతకు ముందు చెప్పిన లోకాలే మధ్యంతర తలాలు అని బాబా చెప్పారు. ఆమె బ్రహ్మ లోకం గురించి అడిగింది, 'అది స్వర్గానికి మరొక పేరా లేక అది, స్వర్గం ఒకటేనా?' బాబా అన్నారు, "బ్రహ్మలోకం, స్వర్గలోకం కాదు. అది బ్రహ్మలోకమే." "బ్రహ్మలోకానికి ఆవల ఇంకేమైనా లోకాలున్నాయా?" అని అడిగింది. "అవును బ్రహ్మ లోకం పైన వేరే లోకాలు ఉన్నాయి" అని బాబా సమాధానం ఇచ్చారు. వేర్వేరు గ్రంథాలలో చెప్పబడిన లోకాల గురించి చదవమని బాబా చెప్పారు.

శివరాత్రి సమీపిస్తుండడంతో డాలి ధ్యానాన్ని అంత తీవ్రంగా చేయడం లేదేమోనని బాధపడింది. బాబా యొక్క ఉపదేశాలు కూడా చాలా లేవు. ఎప్పుడైనా ధ్యానం చేయకపోతే, ఇంతకు ముందులా కాకుండా ఏదోరకంగా

అది సాధ్యమయ్యేలా చేయడం లేదు. బాబా అన్నారు. "నీ మనస్సు కరిగిపోతోంది. నీ కోరికలు, గొడవలు అన్నీ పరిష్కరించ బడుతున్నాయి మరియు అర్థం చేసుకోబడుతున్నాయి, ఇది చాలా మంచి పురోగతి. చింతించాల్సిన పనిలేదు.." అప్పుడు డాలి తను ఇప్పటి వరకు తన ప్రమేయం లేకుండా ఎన్నో సార్లు ఏడ్చి, పశ్చాత్తాప పడ్డానని అనుకుంది.

ధ్యానానికి ముందు స్నానం (షవర్) చేస్తూ డాలికి ఒక విషయం గుర్తుకు వచ్చింది. డాలి చిన్నగా ఉన్నప్పుడు వాళ్ల నాన్న చనిపోయాడు. డాలి తల్లి వేదనతో కూడిన మొహం జ్ఞాపకం వచ్చి కళ్లనీళ్లు పెట్టుకుంది. బాబా అప్పుడిలా అన్నారు, "ఆత్మ వేదన చెందదు. వేదన చెందేది మాయా ప్రభావంలో ఉన్న మనస్సు. ప్రతి ఒక్కరూ వారి వారి ప్రారబ్ధకర్మను అనుభవించి తీరవలసిందేనని అర్థం చేసుకో". అయినా డాలి ఇంకా ఆమె తల్లి కోసం బాధాతప్త హృదయంతోనే ఉంది. ఎవ్వరైనా ఆమె బాధలను, విచారంను దూరం చేస్తే బాగుండు అనుకుంది.

ఒక అతిముఖ్యమైన సంఘటన ధ్యానంలో జరిగింది. బాబా అన్నారు "నీకు సిద్ధులు లభిస్తాయి. మరియు నీవు నీ శక్తులని మొదటి సారిగా ఉపయోగిస్తావు ....... (And you will use your powers for the first time at....) బాబా అక్కడ ఠకీమని ఆగిపోయారు. మళ్లీ అందుకొని ఇలా అన్నారు. "అంతర్ ప్రబోధము ఆజ్ఞలేనిదే అద్భుతాలను ఆత్మజ్ఞానం కలిగినవారు చేయరాదు."

మరో ముఖ్యవిషయం బాబా చెప్పారు, "నీవు నా ఆజ్ఞలను విస్మరిస్తున్నావు. శివరాత్రి లోగా అంతా వ్రాయమని చెప్పాను. శివరాత్రిలోగా నీవు వ్రాయడం ముఖ్యం. శివరాత్రి తరువాత నీవు వ్రాయలేవు. ఎందుకంటే నీ ఆలోచనాపరిధి (Understanding) పెరిగి, విషయాలను అర్థం చేసుకునే స్థాయి పెరిగి నీవు సరళంగా వ్రాయలేవు."

ఈరోజు మధ్యాహ్నం భోజనం (లంచ్) సమయంలో డాలి ఫ్రెండ్ పి.వి. ఆఫీసుకు వచ్చింది. ఆమె నుండి తీసుకువచ్చిన 'ఉపనిషత్తులు' అనే పుస్తకం చదువుతున్నది. డాలి పి.వి..ని అడిగింది. "నీవు బాబా వ్రాసిన 'గీత'ను చదివినావా?" అని. పి.వి. చదువులేదని చెప్పింది. 'గీత'ను మరియు తాను ఫ్రెండ్ 'ఎమ్' నుండి కాపీ చేసుకున్న 'కుండలినీ' పుస్తకాన్ని పి.వి.కి ఇచ్చి

చదువమని డాలి చెప్పింది. పి.వి.కి ఆ పుస్తకాలు నచ్చి మెచ్చినట్లు అనిపించింది.మొదటి సారిగా తానుకూడా ఇతరులకు పుస్తకాలు ఇస్తున్నందుకు సంతృప్తి చెందింది. (ఇప్పటి వరకూ తాను అందరి దగ్గర నుండి తెచ్చుకోవడమే జరిగింది) పి.వి. ఆఫీసు నుండి వెళ్లిపోయాక డెస్క్ డ్రాయర్ తెరచి చూస్తే అందులో శ్రీ సత్యసాయి బాబా ఫోటో (ఇంతకు ముందెప్పుడో పెట్టిన ఫోటో) కనిపించింది. తాను కూడా పుస్తకాలను ఇతరులతో పంచుకోవడం సరియైన చర్య అన్నట్లుగా బాబా నా వైపు చూశారు.

## గురువారం, ఫిబ్రవరి 12, 1998

ఈరోజ ఉదయం 5-30 గంటలకు నిద్ర లేచింది. ధ్యానానికి కూర్చునే సరికి 6-00 గంటలు అయ్యింది. పదినిమిషాలలో బాబా ఆమెను ధ్యానం వదిలేయమన్నారు. “ఉపయోగంలేదు. నీ మానసిక స్థితి సరిగ్గా లేదు. వెళ్లి నీ ధర్మాన్ని నిర్వర్తించు." వెళ్లి టిఫిన్ చేసి, పిల్లలను స్కూలుకు తయారుచేసింది.

పిల్లలు 7-30కి స్కూలుకు నేను ఉద్యోగానికి వెళ్ళాము. ఆమెకు 9-00 గంటలకు ముఖ్యమైన మీటింగ్ ఉంది. అయినా 7-45కే ధ్యానం చేయాలని నిర్ధారించుకున్నది. వెళ్లి కూర్చుంది. నీలిరంగు కాంతి కన్పించగానే బాబాను తన మనస్సులో ఉదయించిన ప్రశ్నలను అడిగింది. “నేనిప్పటి వరకు నిజమైన నిస్స్వార్థ సేవ చేయలేదు. చాలా భక్తినీ ప్రదర్శించలేదు. నాకు సరైన పూజా విధులు తెలియవు, నేను క్లుప్తంగా పూజ చేస్తాను కానీ చాలా క్రమపద్ధతిలో కాదు, నేను నిజాయితీగా చేసేది ఇంట్లో మరియు ఉద్యోగంలో నా విధులు మాత్రమే. మీరు నన్ను అడిగినందున నేను ఈ ధ్యానం చేయడం ప్రారంభించాను మరియు మీరు కోరుకున్న ఆ గ్రంథాలను నేను చదువుతున్నాను. నా భవిష్యత్తు ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నాను. వీటన్నింటితో నేను నిజంగా ఎక్కడ ఉండాలి? శివరాత్రి తర్వాత నా దారి ఎలా ఉండాలి? మరి నేను మీకు ఎలా సేవ చేయాలి, బాబా? నా మిగిలిన జీవితాన్ని నేను ఎలా గడపాలి? నేను ఉద్యోగం మానేయాల్సిన అవసరం ఉందా?” అని తదితర ప్రశ్నలను బాబాను అడిగింది.

బాబా అన్నారు, "శివంగినీ, ఎలాగైతే యుద్ధభూమిలో శ్రీకృష్ణుడు అర్జునునికి బోధించిన గీతోపదేశం అందరి లాభం / క్షేమం కోసం చేశాడో, అలాగే నిన్ను ఒక ఉదాహరణగా తీసుకుని అందరికీ మేలు కలగాలని చేస్తున్నాను.

నీవు ఉద్యోగం వదలి పెట్టాల్సిన పనిలేదు. ఇతరులకు నీవు పాఠాలు నేర్పించే అవసరముంది'". చాలా ఇతర ప్రశ్నలకు సమాధానము రాలేదు.

డాలి అడిగింది, "బాబా, నా పూర్వ కర్మ ఫలితాలు (మంచి/చెడు) పూర్తి అయినవా? లేక నేనింకా భవిష్యత్తులో అనుభవించాలా?" బాబా అన్నారు "నీ ప్రారబ్దం యొక్క చెడు కర్మలు నశించినవి. నీవు కొత్త కర్మలను కూడబెట్టుకోవడం లేదు. నీ ప్రస్తుత చర్యలు నీకు హానిచేయవు. నీవు ప్రస్తుతం అనుభవిస్తున్నది నీ ప్రారబ్దం యొక్క దేవుని కృపా బహుమతి". ఆ సమయములో ధ్యానం ముగిసింది.

తరువాత ఆమె విశ్రాంతి గదికి వెళ్లి, టీ త్రాగుతూ ఒక పుస్తకం తీసుకొంది. "Satya Sai Speaks" Vol. XV ( ఈ పుస్తకం ఆమెకు చాలా ఇష్టమైనది). తీసుకొని చదువుతోంది. అందులో తాను ధ్యానంలో అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు లభించినాయి. అందులో కర్మ, భక్తి, జ్ఞానయోగం గురించిన నిర్వచనాలున్నాయి. ఆ వచనాలెలా ఉన్నాయంటే, హాస్పిటల్లో ఉన్న పేషెంట్లను చిరునవ్వుతో ట్రీట్ చేస్తున్నట్లు, ఒక చిన్నగ్రామంలో ఉన్నవారికి బోధించినట్లు, అవసరంలో ఉన్నవారికి డబ్బు సహాయం చేసినట్లుగా, దేవునినుండి అనుకోని ఆశ్చర్యకరమైన ప్రెజెంటేషన్ ఇచ్చినట్లుగా ఉన్నాయి. ఆ ఉదాహరణలు ఆ సమయానికి డాలికి మాత్రం ఇలా అనిపించింది. 'ఒక నిరుపేదకు తనకూతురు పెళ్లి చేయడానికి అనామకంగా డబ్బు ఇచ్చినట్లుగా ఉంది'.

## మధ్యాహ్నం 12-00 గంటల ధ్యానం

మధ్యాహ్నం భోజనం విరామ సమయం: ఆఫీసులో ధ్యానం ప్రారంభించిన 5 నిమిషాల్లోనే ఆమెకు పి.వి. పిలుపుతో అంతరాయం కలిగింది. ఆమె అరువు తీసుకున్న కుండలినీ పుస్తకాన్ని తిరిగి ఇవ్వడానికి డాలీ ఆఫీసుకి రావచ్చా అని అడిగింది. పి.వి. 10 నిముషాల కొరకు వచ్చి వెళ్ళిపోయింది. ఆమె వెళ్లిపోయిన తర్వాత డాలి తిరిగి వచ్చిన పుస్తకంలోని పేజీలను తిప్పికొట్టింది, వెంటనే దాదాపు పుస్తకం చివరకి దారితీసింది. ఇక్కడ ఒక నిర్దిష్ట స్థాయి అనుభవాలకు ఎదిగిన సాధకునికి సరైన ధ్యాన పద్ధతుల గురించి ఆమె చదివినది. ఆమె చదువుతున్నప్పుడు, ఎవరో ఆమె అనుభవాల దశలను సరిగ్గా వివరించి, ఈ క్రింది వాటిని అడుగుతున్నట్లు అనిపించింది.... 'మీరు వివేకం, నిర్లిప్తత మరియు సహనం ద్వారా సంస్కారానికి (వాసనలకు)

సంబంధించిన అన్ని అడ్డంకులను అధిగమించాలి. ఇంకా ఇలా వ్రాసి ఉంది: 1) జ్ఞానేంద్రియాలను నిశబ్ద పరచడం మరియు నియంత్రించడం, 2) జ్ఞానేంద్రియాల నుండి విడివడాలి, 3) జ్ఞానేంద్రియాల ప్రభావాన్ని భరించడం 4) భగవంతునిపై శ్రద్ధ మరియు విశ్వాసం కలిగి ఉండాలి 5) గురువు మరియు భగవంతుని మాటలతో సయోధ్య (reconciliation) ఉండాలి.

చివరి విషయం ఆమెకు సంబంధించినట్లుగా అనుకోలేదు. ఎందుకంటే ఆమె అంతర్గురువు, దేవుడు ఒక్కరే కాబట్టి. అందులో మరో విషయం కూడా వ్రాసి ఉంది. 'నీ కుండలినీ శక్తులు కదులుతున్నాయి. కానీ విస్తరించడం లేదు. దాని ఐక్యత నీ సాధనపై ఆధారపడి ఉంటుంది. (పై వాక్యాలు తను ఇంతకు ముందు ధ్యానంలో విన్న ఖచ్చిత పదాలు).

## మధ్యాహ్నం 4-00 గంటల ధ్యానం

ఆఫీసులో సాధారణంగా జరిగింది.

## రాత్రి 8-45 నిమిషాల ధ్యానం

(8-00 గంటలకు చేయాల్సిన ధ్యానం భోజనం ఆలస్యంగా చేయడం వల్ల ఇంట్లో పనులవల్ల ఆలస్యం అయింది)

ధ్యానం చేస్తుండగా బాబా ఆమెతో గత రెండు రోజుల్లో జరిగిన అనుభవాలు పెద్ద సార్థక్యత లేనివని అనుకోవడాన్ని గుర్తుకు చేశారు. మళ్ళీ బాబా మాట్లాడుతూ తనకు జరిగిన అనుభవాలను వేటికవే వేర్వేరుగా చూడకుండా వాటినన్నింటిని కలిపి అనుసంధించి చూసినట్లయితే ప్రకృతి తనను దీవిస్తున్నట్లు అని చెప్పారు. రమణ మహర్షి కూడా అలాగే దీవించబడ్డాడని బాబా చెప్పారు. ధ్యాన సమయంలో అసాధారణంగా నోట్లో లాలాజలం ఊరడం ప్రారంభం అయింది. ఆ ఫీలింగ్ 5 నుంచి 10 నిమిషాల వరకు ఉండింది. ధ్యానం "ఓం సాయిరాం” తో ముగించింది.

**శుక్రవారం, ఫిబ్రవరి 13, 1998** (ఉదయం 6-40 గంటల ధ్యానం)

ఈరోజు పూజలో చాలసేపు కూర్చున్నది. పూజ కంటే ముందు ఆమె ఒక పుస్తకంలో చదివిన 'దృష్టా మరియు దృశ్యం ఒకటే' (seer and seen being the same) అనే భావనపై మననం చేసింది. ఆరోజు తను అక్కడా ఇక్కడా

చదివిన ఎన్నో భావనలు, వియుక్త ఆలోచనలు (concepts) ఆమె మనసులో ఒకదానితో ఒకటి చేరడం (connect) మొదలెట్టింది, అర్థమవుతున్నట్లుగా భావన కలిగింది . ధ్యానంలో తాను వెలుగు, ఆకాశం, దృశ్యాలు చూడటానికిగల కారణం, ఆత్మయొక్క తేజస్సు అని తన పూర్వపు ధ్యానంలో చెప్పబడింది. ఈరోజు ఆమెకు అనిపించిందేమిటంటే "నీలో దేవుడున్నాడు" కాబట్టి ఇదంతా జరుగుతున్నదని ప్రగాఢ నమ్మకం కలిగింది.

'యాదేవీ... ఓం నమఃశ్శివాయః .... ఓం భూర్ః భువః సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహిః ధియోయోనః ప్రచోదయాత్' లాంటి మంత్రోచ్ఛరణలు చేసింది. తరువాత తాను నిన్న చదివిన కుండలినీ పుస్తకంలోని పద్ధతిని ప్రారంభించింది. ఆ పద్ధతిలో రెండు కనుబొమ్మల మధ్యన రుద్ర, రుద్రాణి పై ఏకాగ్రత నిలుపమని ఉంది. రుద్ర అంటే తెలుసు కాని, రుద్రాణి అంటే ఆమెకు తెలియదు. కాబట్టి ఆమె ఓం అని ఏకాగ్రత ప్రారంభించింది. ఒకవేళ తప్పుచేస్తే బాబా సరిదిద్దుతారని భావించింది. తరువాత ఆమె నాభివద్ద దృష్టి సారించింది. వెన్నుపూసలో (నాభి కెదురుగా) స్పందన మొదలైంది. ఏకాగ్రత చూపిన ప్రతిసారి తాను సముద్రాన్ని నీళ్లను చూసింది. తరువాత ఆమె 'ఆనాహతము' (హృదయ చక్రం), ఆపై 'విశుద్ధి' (కంఠచక్రం) చక్రాలపై కేంద్రీకరించింది. ఈ సమయంలో బాబా అన్నారు "ఇది చాలా స్పష్టంగా ఉంది, ఇక్కడ ఎటువంటి అడ్డంకి లేదు. ఇది బాగానే ఉంది." తరువాత ఆమె 'ఆజ్ఞాచక్రం' పై (నుదురు/ఫాలభాగం) 'సహస్రారం' పై (నడినెత్తి) కేంద్రీకరించి వరుసను పూర్తి చేసింది. ఆమెకు ఇంతకు ముందు (స్టిఫ్ నెక్ ప్రాబ్లమ్) మెడబిగుసుకు పొయ్యే సమస్య ఉండేది. ఆమె తల నిటారుగా ఉంచడానికి మెడ కాలర్‌ని పెట్టమని చెప్పబడింది. అందుకని మెడ కాలర్ ధరించి కూర్చుంది. చాలా సంవత్సరాల క్రితం ఆమె తాత్కాలిక గట్టి మెడ సమస్య కోసం ఒక దాన్ని కొనుగోలు చేసింది. మెడ కాలర్‌తో ఆమె శ్వాస నియంత్రణ ప్రాణాయామాలు చేసింది. దీని ఫలితంగా ఆమె వెన్నెముక వెనుక భాగంలో ఒక రకమైన మందమైన కదలిక, ఒక రకమైన సంచలనం మరియు చేతులు మరియు ఛాతీ గుండా గగుర్పాటు/ రోమాంచం (goose bumps) వచ్చినట్లు మరియు పోతున్నట్లు అనిపించింది. అప్పుడు బాబా చెప్పారు "ఇది కుండలినీ మేల్కొలుపు. కుండలిననీ శక్తిని పైకి లాగడానికి సరిగ్గా, నిటారుగా కూర్చోవడం అవసరం".

అప్పుడు బాబా మళ్ళీ అన్నారు, “ఈరోజు ఆఫీసులో పూర్తిగా వ్రాయడానికే కేటాయించు. అందులో కొన్ని ఉద్యోగానికి సంబంధించినవి, కాని వ్రాయడానికే చాలా సమయాన్ని వెచ్చించు”. డాలి అడిగింది. "పనిలో ఉండగా వ్రాసేదెలా? అయితే మీరు చెప్పిన ఉపనిషత్తులు చదువనా?" అందుకు బాబా, "దేనిని గురించి ఆలోచించవద్దని కేవలం వ్రాయమని” చెప్పారు. దీని తరువాత కొన్ని యోగాసనాలు వేయమని చెప్పగా, వెంటనే కొన్ని యోగాసనాలు వేసి ఉద్యోగానికి వెళ్లింది.

సాయంత్రం 7-00 గంటలకు ఇంటికి తిరిగి వచ్చింది. 7-15 PM కొందరు ఇంటికి వచ్చే కార్యక్రమం ఉంది. దాదాపు రాత్రి 7:45 గంటల వరకు వారు రాలేదు. వారి కోసం వేచి ఉండగా, ఆమె త్వరగా సాయంత్రం ధ్యానం చేసింది. బాబా మాట్లాడారు “ఈరోజు రాత్రి ఎంత ఆలస్యమైనా సరే, 17 విలువలను ఒకసారి మననం చేసుకొని, ఏవి ఇంకా నీలో కలుగలేదో జ్ఞానిని అడిగి తెలుసుకో. ఏయే విలువలతో నీకు సంఘర్షణ ఉందో నిర్ణయించుకొని శివరాత్రి లోగా అవన్నీ నీకు అలవడాలి. సంఘర్షణలను అంతంచేయి. గమ్యం చేరాలంటే ఆ విలువలు చాలా అవసరం.” ఆమె అన్నది, "అవన్నీ నాకింకా పూర్తిగా రాలేదని నాకు తెలుసు. శివరాత్రి రాబోతోంది. ఏమి జరగబోతుంది?”. బాబా అన్నారు “బాధపడకు. ఇప్పటికే నీకు భూతకాలం గురించి, భవిష్యత్ గురించి లీలగా తెలుసు. అవునా? నమ్మకం కలిగి సాగి పో”.

నిద్రకు ఉపక్రమించే ముందు మేమిద్దరం ఏ ఏ విలువలు ఇంకా అలవడలేదో చర్చించుకున్నాం. మాలో ఇంకా సహనం, సంతృప్తి, మాటల్లో అదుపు కోల్పోవడం, ఓపిక ఇంకా మెరుగులు దిద్దుకోవలసి ఉందని నిర్ధారించుకున్నాము.

తరువాత తానొక పుస్తకం చదువుతుండగా ఆమె ఒకవేళ శివరాత్రి లోగా చెప్పినట్లుగా నడచుకోకపోతే ఏమి జరుగుతుందో సూచనాప్రాయంగా ఆ పుస్తకంలో ఒక సంఘటన తెలియజేసింది. శ్రీకృష్ణుడు గీతలో అర్జునునితో అంటున్నాడు, "దారి తప్పిన యోగి అంతులేని దుఃఖానికి, బాధకు లోనుకాలేడు. ఎందుకంటే గతజన్మలో తాను చేసిన పుణ్యం అతని ప్రజ్ఞ (Intelligence) తోడై, శక్తివంతంగా అది మనస్సునుకంట్రోల్ (అదుపులో) ఉంచుకోవడానికి ఉపకరిస్తుంది "A Yogi who strays away from path cannot come to eternal grief because his good work is stored up,

and in the next birth he is united with intelligence acquired in his former body. This union will be an unknown powerful controlling factor" ("మార్గానికి దూరమైన యోగి తన సత్కార్యాలు నిక్షిప్తమై తదుపరి జన్మలో శాశ్వతమైన దుఃఖానికి రాలేడు. అతను తన పూర్వ శరీరంలో సంపాదించిన తెలివితేటలతో ఐక్యంగా ఉన్నాడు. ఈ ఐక్యత ఒక తెలియని శక్తివంతమైన నియంత్రణ కారకంగా ఉంటుంది.")

ఆ రోజు రాత్రి ఆమెకు ఒక పెద్దకల వచ్చింది. మరుసటి రోజు ఉదయం ఆమె పళ్ళు తోముకుంటుండగా, బాబా గత రాత్రి కలలోని రెండు విభిన్న దృశ్యాల అర్థాన్ని వివరించారు. ఎరుపు రంగు స్పోర్ట్స్ (sports) కారు కలలో కనిపించడం, తన హృదయంలో గల కోరికను అది తెలియజేసిందన్నారు. ఒక అపరిచిత వ్యక్తి కారు కీస్ (keys) లాక్కోవడం అనేది ఇతరులపై తనకు నమ్మకం లేకపోవడం అని చెప్పారు.

ఆమె చూసిన దృశ్యంలో ఒకే రోజు పునరావృతం కావడం, వారు సమయంలో చిక్కుకున్నట్లు అనిపించింది, అందులో కొంత నిజం ఉందని బాబా చెప్పారు. కలలో ఒక లేడీ లాయర్ (lady lawyer) తనను చూసి నవ్వడం జరిగిన విషయం నిన్నటిదే అన్నట్లు ఆమెకు అనిపించడం, ఇవి మళ్ళీ వ్యక్తులపై ఆమెకు నమ్మకం లేకపోవడాన్ని సూచిస్తుందన్నారు. ఆ లేడి లాయర్ కు అసలు జరిగిన విషయం గురించి తెలియదు. ఆ భాగం, ఇతరులకు తెలియని విషయాన్ని తెలుసుకోవడం ద్వారా ప్రత్యేకంగా అనుభూతి చెందాలనే ఆమె కోరిక యొక్క అభివ్యక్తం. ముసుగు ధరించిన వ్యక్తి గురించి, అతను ఆఫీసు నుండి బయలుదేరిన తర్వాత ముసుగును తీసివేసే దృశ్యం, వ్యక్తుల మోసపూరిత మరియు అహంకార ప్రవర్తన పట్ల ఆమె అంతర్గత అయిష్టం తెలియచేస్తుంది. కలలో ఆ వ్యక్తి యొక్క వాస్తవికత ఉపరితలంపై కనిపించిన దానికంటే భిన్నంగా ఉంది మరియు ఆమె తన పని ప్రదేశంలో ఉన్న వ్యక్తుల గురించి ఈ విధంగానే భావించింది. వారిలో చాలా మంది నిజాయితీ లేని వారని మరియు ఎల్లప్పుడూ ముసుగు ధరిస్తారని ఆమె భావించింది. బాబా ఇచ్చిన ఈ వివరణ ఆమెను తన గురించి లోతుగా ఆలోచించేలా చేసింది. వెనుకవైపు దృష్టితో చూస్తే ఈ వివరణ ఆమె తన స్వభావాన్ని తెలుసుకోవడంలో ఒక పాఠంలా బాగా ఉపయోగపడింది.

## మధ్యాహ్నం 12-00 గంటలు

డెట్రాయిట్ లో (Detroit) స్నేహితులను కలవటానికి వెళ్లవలసి వచ్చింది. కారులోనే ధ్యానం చేసింది. బాబా అన్నారు, "నీవు జ్ఞానిని చదివే మార్గంలో వెళ్లనివ్వకుండా ఆధ్యాత్మికంగా సహాయం చేయాలి, అతనితో మాట్లాడతూ ఉండు. అతనిని ఆధ్యాత్మికంగా శుద్ధి చేయడంలో సహాయపడాలి." తరువాత బాబా "లేచి చూడు" అన్నారు. ధ్యానం ఆపాలా అని అడిగింది. "కాదు లేచి చూడు". లేచి చూస్తే ఏమీ లేదు. ఎవ్వరూ లేరు. అంతటితో ధ్యానం ముగిసింది.

## మధ్యాహ్నం 4-00 గంటల ధ్యానం

ఈ సమయానికి మేము డెట్రాయిట్లో మిత్రురాలు 'ఎమ్' ఇంట్లో' ఉన్నాము. (ఈ ఎమ్ నే బాబా తాను డాలి ఇంటికి వెళ్తున్నానని చెప్పింది) ఇంట్లో పూజా మందిరంలో ఆమె చూడాలనుకున్న బాబా చిత్రాలన్నీ చూసి చాలా సంతోషించింది. డాలి ఇంతకు మునుపు బాబా తక్కువ వయస్సులో ఉన్నప్పటి ఫొటో ఒకటి చాలా నచ్చిన ఫోటో ఇక్కడ కూడా ఉండటం ఆమెకు ఆనందం అనిపించింది. ఆమె ఆ చిత్రాలన్నిటినీ ఎంతో ప్రేమగా చూసింది మరియు భగవంతుని పట్ల ప్రగాఢ భక్తిని అనుభవించింది. షిర్డీ సాయిబాబా ఎంతో కరుణతో తనవైపు చూస్తున్నాడనిపించింది. శివుడు తన శివలింగం పైన ఉన్న పాముతో నన్ను దీవిస్తున్నట్లనిపించింది. షిర్డీ సాయిబాబా పాము తో ఉన్న ఫోటోలోని పామే ఇంతకు ముందు ఆమెకు కలలో కనిపించిన పాము.

## రాత్రి 10-26 గంటల తరువాత

'ఎమ్' వాళ్ల ఇంటి నుండి తిరిగి వస్తూ కారులో ధ్యానం చేసింది. చాలా ప్రశాంతం మరియు మంచి భావం కలిగింది. ఇంటికి వచ్చేసరికి లేట్ అయ్యింది. ధ్యానంలో బాబా ఎందుకు ఇంత మంచి నిజాయితీ, భక్తి గల స్నేహితురాలి నుండి దూరంగా ఉండమన్నాడని అడిగింది. "కొంతమంది మామూలుగా ఆధ్యాత్మిక విషయాలు మాట్లాడని వారు, ఇష్టపడని వారు, పూజాదులు చేయని వారు అందరు కూడా ఈ విషయాల గురించే 'ఎమ్' వాళ్ల ఇంట్లో మాట్లాడుతున్నారు. ఆమె నాకు శివలింగం నుండి పవిత్ర తీర్థం ఇచ్చింది. ఇలాంటి మంచివారి నుండి ఎలా దూరంగా ఉండాలి?" అని అడిగింది. అప్పుడు బాబా ఇలా అన్నారు. "నేను నిన్ను అప్రమత్తం చేయకపోతే నీవు శివరాత్రికి లోపే కుండలినీ పుస్తకం (ఎమ్ భర్త ఇచ్చినది) చదవడం ప్రారంభించి

ఉందువు. అది నీకు మంచిది కాదు. "నీకు అతను...(ఎమ్ భర్త పేరు) కుండలినీ పుస్తకం ఇస్తుండగా 'ఇది భయం గొలిపెడి పుస్తకము అని చెప్పింది నేనే". నీకు మళ్ళీ చెబుతున్నాను. ఎమ్ కు దూరంగా ఉండు." "ఒకవేళ అదే కరెక్టు అయితే ఆమె భర్త నుండి కాకుండా ఎమ్. కెందుకు దూరంగా ఉండాలి?" బాబా సమాధాన మిచ్చారు "ఈ రోజు నీవు కొంత నేర్చుకున్నావా? నీవు నేర్చుకొంటావు. నీకు జరుగుతున్న అనుభవాలను ఆమె - తనలో ఉంచుకో లేకపోతుంది. నీవు నా యొక్క శక్తివంతమైన సాధనంగా ఉండాలంటే నా దివ్య సందేశాలు ప్రజలకు ఒక దివ్య పథకం ప్రకారం నిర్దిష్ట కాలంలో, నిర్దిష్ట పద్ధతిలో చేరాలి."

మేము ఇంటికి చేరుకున్నాము. ఆమె తన ఎలర్జీ మందులు వేసుకున్నది. నిద్రకు ఉపక్రమించాము.

## ఆదివారం, ఫిబ్రవరి 15, 1998

రాత్రి వేసుకున్న ఎలర్జీ మందుల వల్ల చాలా ఆలస్యంగా నిద్రలేచింది.

పూజ మాత్రం చేసింది. పూజ చేస్తుండగా బాబా అన్నారు "నీవు ఒకటి గమనించి ఉంటావు. నీ వేది కోరుకుంటున్నావో అదే నీకు లభిస్తుంది. నీవు అక్కడికి వెళ్లాలనుకున్నావు. వెళ్లావు. కుండలనీ పుస్తకంలో 'జీ' మనస్సులో నుండి మాట్లాడించింది నేను. మందులు వేసుకునేలా చేసింది నేను. లేకపోతే నీవు ఈరోజు ఆరోగ్యంగా ఉండే దానివి కాదు. ఇవన్నీ నీకోసం చేస్తున్నాను. ఎందుకంటే నీవు పూర్తిగా బాధ్యత నాకు వదిలిపెట్టావు. నీవు గమనిస్తే నీకే అర్థమవుతుంది. గమనించు నీ వనుకున్నది నీకు లభిస్తుంది"

## మధ్యాహ్న ధ్యానం

ఆమె బాబాను అడిగింది "మీరు ఉదయం చెప్పారు. నా పనులను మీరే చేయిస్తున్నారని. అంటే దానర్థం నేను ఇక ఏమాత్రం తప్పులు చేయనా? ఒకవేళ నేను నిద్ర లేవక పూజ, ధ్యానం, కర్తవ్యం చేయకపోతే కూడా సరేనా?" బాబా అన్నారు "అది వాస్తవం. అయితే ప్రయత్నంలో ఇది ఎల్లప్పుడూ భాగస్వామ్యం వంటిది. నీ అంతర్వాణి నిన్ను నిద్ర లేవమని చెప్తుంది. కానీ లేవకుండా పడుకోవడం చేసేది నేను కాదు. అది నీవు. అలా చేయడం నీవు ఎన్నుకున్న దారి. ఏదైనా చేయమని నీకు చెప్పబడి నప్పుడు, వెళ్లి ఆ పనిచేయి. నీవు

ప్రయత్నంను సాగించినప్పుడు, ఆ ప్రయత్నంను నేనే." ఆరోజ ఏమి చేయాలో చెప్పమని అడిగింది. బాబా అన్నారు "కుండలినీని నిద్రలేపడం అతిముఖ్యమైనది". "అలా అయితే 'జి' ఇచ్చిన పుస్తకాన్ని చదవనా" అని అడిగింది. బాబా అన్నారు. "ఏమాత్రం చదువ కూడదు. పుస్తకంలో ఏ పద్ధతిగాని, కుండలినీని నిద్రలేపే ప్రక్రియ గానీ ఏదీ లేదు. నేను నీకు మార్గదర్శకత్వం వహిస్తాను. ఆ పుస్తకంలో ఉన్నదంతా ఆకస్మిక కుండలినీ మేల్కొలుపు వలన వచ్చిన వ్యతిరేక అనుభవాలు." ఆమె బాబాను అడిగింది "ఒకవేళ ఫ్రెండ్ పి.వి చెప్పిన విధంగా కుండలినీ శక్తులను నిద్ర మేల్కొలిపితే సిద్ధులు లభిస్తాయని, ఆ సిద్ధులు గమ్యం చేరడానికి అంతరాయం కల్గిస్తాయని, అందువల్ల తను కుండలినీని కదిలించడం తప్పా". బాబా అన్నారు "అది తల్లి బిడ్డకు ఏడవ కుండా ఉండటానికిచ్చే ఆటబొమ్మ వంటిది. పిల్లవాడు దానితో ఆడుకుంటూ సంతోషంగా ఉన్నంత కాలం తల్లి ఎత్తుకో వాల్సిన పనిలేదు. తల్లి నిన్ను ఎత్తుకోవాలనుకుంటే నీవు తల్లి కోసం ఏడ్వాలి. బొమ్మతో తృప్తి చెందలేవు. నీ భవిష్యత్తు పాత్ర కోసం నీకు కొన్ని సిద్ధులు కావాలి. అయితే నీ శరీరం అందుకు సిద్ధంగా ఉండాలి."

ఆమె బాబాను అడిగింది. "ఆత్మ పరిణామం (soul extension) చెందడం అంటే ఏమిటి? (ఈవిషయం గూర్చి ఆమె నిన్న 'జి' తో చర్చించింది). బాబా జవాబిచ్చారు "ఆత్మకు అపవిత్రత లేదు. అది అన్ని జ్ఞాపకాలను తీసుకెళ్తుంది. ఆత్మపై ముద్రలు / వాసనలు ఉంటాయి. అద్దంలో ప్రతిబింబం చక్కగా కనిపించాలంటే అద్దంపై దుమ్మును దులిపి వేయాలి. నీవు శరీరాన్ని జ్ఞానేంద్రియాలను ఉపయోగించి ఆ ముసుగును తొలగించాలి. అద్దంపై దుమ్ము తీసేయ్యాలంటే, యోగ ఒక మార్గం. కుండలినీ ఒక సూత్రం (principle)."

గత రాత్రి ఆమె మనస్సులో నిరంతరం ఒక ఆలోచన తిరుగుతూ ఉంది, అది ఒక కల కాదు, నిరంతర ఆలోచన, 'శివుడితో సమయం గడుపు, శివుడితో సమయం గడుపు' అని. ఆమె బాబాను అది ఎలా అని అడిగింది. అప్పుడు బాబా వెనక్కి వెళ్లి నిలబడి ఉన్నారు. ఆయన ముందర శివ లింగమూ, పామూ ఉన్నాయి. ఇది దృశ్యం కాదు. కేవలం ఆలోచన. బాబా అన్నారు, "నీవు ధ్యానం చేసేటప్పుడు సమయం నా కోసమే వెచ్చిస్తున్నావు. నీవు చూస్తున్నప్పుడు (ప్రకృతిని భగవదారాధనతో) సమయం నాకోసం వెచ్చిస్తున్నావు. గ్రంథాలను చదువుతున్నప్పుడూ నాకోసం సమయాన్ని వెచ్చిస్తున్నావు. నీవు పాడినా,

విన్నా, భజనలు చేసినా నా కోసమే సమయాన్ని వెచ్చిస్తున్నావు. నీవు అద్భుతానుభవాలను వ్రాస్తున్నప్పుడూ సమయాన్ని నా కొరకే వెచ్చిస్తున్నావు. శివునితో గడుపు అంటే శివరాత్రి రోజు వరకు భగవంతుని గురించి నిరంతరం అవగాహన కలిగి ఉండు, జాగరూకురాలివై ఉండు అని అర్థం."

**సోమవారం, ఫిబ్రవరి 16, 1998** (ఉదయం 6-21 గంటలు)

ఓం నమః శ్శివాయః అనే ఉచ్చారణను టేప్ తో వింటూ ధ్యానం మొదలు పెట్టింది. (ఇంట్లో వాళ్లకు కల్లోలము కాకుండా హెడ్ ఫోన్స్ (head phones) పెట్టుకొన్నది). హెడ్ ఫోన్స్ నుండి టేప్ రికార్డర్ కున్న ప్లగ్ కనెక్షన్ ఏలాగో డిస్కనెక్ట్ అయింది. ప్లగ్ తిరిగి పెట్టబోతుండగా "శివాంగినీ..." అని వినిపించింది. ప్లగ్ పెట్టడం ఆపింది. బాబా అన్నారు "నీవు నన్ను నీతో ఒక్కటిగా చూస్తున్నావు". అదే సమయంలో ఆమె నీలి కాంతిలో చాలా మెరిసే స్పష్టమైన తెల్లని కాంతిని చూసింది.

అప్పుడే ఆమె హృదయంలో శివుడి ఊహాచిత్రం ఉంది మరియు ఆమె చిత్రం చుట్టూ చక్రం వంటి పదునైన బ్లేడ్‌ను తిప్పడం ద్వారా ఏకాగ్రత ప్రారంభించింది. ఇది బాబా ఆమెకు నేర్పిన ఏకాగ్రత పద్ధతి. ఆమె ఇలా చేస్తుండగా పదునైన బ్లేడు పూల దండలా మారింది. బాబా ఆమెకు "ప్రతి ఒక్కరిలో దైవత్వం యొక్క దివ్య తేజస్సు ఉంటుంది" అని చెప్పారు. ఇక ఆరోజు మిగతా మూడు ధ్యానాలలో బాబా నుండి సందేశం రాలేదు.

**మంగళవారం, ఫిబ్రవరి 17, 1998** (ఉదయం 5-15)

ధ్యానం ప్రారంభించే ముందు ఆమెకు నిజంగా దేవుని పట్ల బలమైన భక్తి భావం కలిగింది. పూజ చేసింది. తదుపరి ధ్యానంకు కూర్చోగానే బాబా మాట్లాడుతున్నారు. "నేను నీతో మాట్లాడుట లేదని కలత చెందినట్లున్నావు. ఇలాంటి అనుమానాలన్నీ నీ మనస్సు నుండి పోవాలి. నేను ఎల్లప్పుడూ నీతో మాట్లాడుతాను. నేను నీలో ఉన్నాను. నీతో ఉన్నాను. మరియు నేను ఎల్లప్పుడూ అక్కడే ఉంటాను. నేను నీతో మాట్లాడక పోవడం, వదలిపోవడం అంటూ ఉండదు. అన్న ప్రశ్న కూడా తలెత్త వలదు, కూడదు". అప్పుడామె అడిగింది, మరి ఎందుకు కొన్నిసార్లు నాతో మాట్లాడటం లేదని. "రెండు కారణాలున్నాయి. నీవు విన్నదీ, చూసిందీ సాధన (practise) చేయడానికి కొంత సమయం కావాలి. అలాగే నీలో ఉన్న తక్కువస్థాయి తలంపులు (lower

tendencies), అంతర్గత సంఘర్షణలు, సంఘర్షణలను అంతమొందించడానికి నీకు సమయం కావాలి. విషయాలేవీ నేర్చుకోకుండా సమయమంతా నీవు నాతో మాట్లాడలేవు. సాధన చేయడానికి నీవు సమయం ఇవ్వడం లేదు. ఇంకో కారణం నేను మాట్లాడకపోవటం, నీవు ఓపిక, నిర్లిప్తత (Detachment) మరియు సమదృష్టి పెంచుకోవాలి. అంతేగాక పూర్తిగా అర్పించుకునే తత్త్వం మరియు నమ్మకాన్ని ఏర్పర్చుకో. ఇంకో కారణం కూడా ఉంది. కొంత మందితో సహవాసం వల్ల వారి ప్రభావం మనస్సులో తిరగాడటం వల్ల. ఒక యోగిని ఎప్పుడూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ఎవ్వరితో మాట్లాడాలి. ఎంత మాట్లాడాలి అనే విషయాల ప్రభావం మనస్సుపై ఉంటుంది. ఆ ప్రకంపనాలన్నీ మనస్సులో ప్రవేశించి, ప్రభావం చూపుతాయి. నీవు ప్రాపంచిక అనుబంధాలు మరియు సందేహాలలోకి లాగబడినప్పుడు, మనస్సు చాలా చురుకుగా ఉంటుంది మరియు అది అడ్డుకునేలా పనిచేస్తుంది. సహవాసం వల్ల మనస్సులో మెదిలే ప్రభావాలను తక్కువ అంచనా వేయకు. నీ విషయంలో సంఘర్షణలను, తక్కువస్థాయి తలంపులను (Lower Tendencies) అంతమొందించడం చాలా ముఖ్యం. కుండలిని పూర్తిగా మేల్కొన్నప్పుడు మరియు శక్తి ప్రవాహం పెరగడం ప్రారంభించినప్పుడు, మలినాలు, సంఘర్షణలేమైనా ఉంటే బాధను కల్గిస్తుంది. బాధను నివారించాలంటే నీవు పవిత్రంగా, సంఘర్షణలు లేకుండా ఉండాలి. బాధ తరువాత కూడ కలగవచ్చు. నేను నీతో ఉన్నాను. నీవు గమ్యాన్ని చేరుకుంటావు. నీకు ఓపిక పట్టాలి". అప్పుడు ఆమె అన్నది, "నేనింకా ఏం చేయాలి?". బాబా అన్నారు "కీరో ప్రాక్టర్ (chiropractor) వద్దకు మళ్లీ వెళ్లు. ఆ కీరోప్రాక్టర్ కొన్ని మంచి పనులు చేసినందుకు కీరో ప్రాక్టర్ బహూకరింపబడేదున్నది. మరియు ఆమెకు బహుమతిని పొందడంలో నీవు సాధనంగా కారణమవుతావు".

ఆమె ఫ్రెండ్ 'ఆర్' తో సహవాసం మంచిదేనా అని అడిగింది. 'పెద్ద విషయం కాదు. వెళ్లి ఫోన్ చేయి'. పామ్.జె.కు కూడా ఫోన్ చేయాలా అని అడిగింది. 'ఉపయోగం లేదు. సమయాన్ని వృథా చేయకు" అని బాబా అన్నారు.. "ఈ అంతర్వాణి సంభాషణలతో సహా నీవు ఏ అనుబంధం పెంచుకోవద్దు. ధ్యానం మీదే ఏకాగ్రత నిలపడం అవసరం. చక్రాలపై ఏకాగ్రత నిలుపు." ఆమె వెళ్లి శ్వాసను, ఏకాగ్రతను సాధన చేసింది.

**బుధవారం, ఫిబ్రవరి 18, 1998** (ఉదయం 5-00 గంటలు)

ప్రశాంత మనస్సుతో ప్రారంభించింది. గతరాత్రి కలలేవీ రాలేదు. పూజ రోజువారీగానే జరిగింది. ప్రణవంతో, దేవి పూజతో ధ్యానం ప్రారంభించింది. ఓం నమఃశ్శివాయ టేప్పు స్టార్ట్ చేసేలోపు బాబా మాట్లాడారు. బాబా అన్నారు "నీవు నిజమైన విశ్వాసం మరియు నమ్మకంతో నీవు కర్త కాదని, నేను నీ కోసం ప్రతిదీ చేస్తున్నానని నీవు నిజంగా ఆలోచించడం, పని చేయడం మరియు ప్రవర్తించడం అవసరం. చేసే దానివి నీవు కాదు. నేనే చేయిస్తున్నాను. గతరాత్రి దృశ్యాన్ని చూడటం కోసం నీవు తీవ్ర ప్రయత్నం చేశావు. అది కొంత మేరకే పోగల్గుతోంది. ముందుకు పోవడం లేదు. నేను లేకుండా నీవు వేలును కూడా ఎత్తలేవు. దీన్ని అర్థం చేసుకొని పనిచెయ్యి. శివాంగినీ.. దేవునికి నిన్ను నీవు అర్పించుకోవడం (భారం వేయడం) (Surrender) బలహీనత అని భావించకు. అది మహా గొప్పబలము."

ఆమె బాబాతో తన మనస్సు ఆటలాడుతున్నదని చెప్పి బాధపడింది. "నిన్న మీరు నన్ను చదవమన్న పుస్తకంలో 'ధ్యానంలో నాలో ఇంకా సంస్కారాలు పోలేదని చెప్పబడివుంది'. నేను నిజంగా ఇంకా నా పూర్వపు సంస్కారాలలోనే ఉన్నానా?" అని అడిగింది. అప్పుడు బాబా "నీవు చదివింది సాధారణంగా నిజమే, కాని నీ విషయంలో కాదు. నీవు ఇక నీ మనస్సు ఆటలాడిస్తున్నదని చింతించకు. నేను ఆ జాగ్రత్తలు తీసుకుంటాన్నాను. నీవు నా మీదే భారం వేసి ఉంటే, అలాగే ప్రవర్తించు. 'భారం వేస్తున్నాను' అనుకొని తరువాత ఏమి చేయాలి? అని ఆలోచించకు". అప్పుడు డాలి అడిగింది. 'ఏ ఆలోచనలు నావి?, ఏ ఆలోచనలు మీవి?' బాబా అన్నారు "నీవు నాతోనే ఉన్నావు. నీదంటూ ఏ ఆలోచనలూ ఇక ఉండవు." తరువాత కీరోప్రాక్టర్ (chiropractor) వద్దకు వెళ్లమని బాబా చెప్పారు.

తాను ఎక్స్రే (X-ray) తీసుకోవడానికి వేరే డాక్టర్ దగ్గరకు వెళ్తున్నానని చెప్పింది. వెళ్లి ఆ పనిచేయమన్నట్లుగా, బాబా "వెళ్లు" అన్నారు. అప్పుడు బాబా పుస్తకం గురించి అడిగారు "పుస్తకం వ్రాయడం బాగా వస్తుంది కదా?" ""అవును" అని సమాధానం ఇచ్చింది. "దాన్ని పూర్తి చేయాలి" తరువాత బాబా ఆమెకు ఒక సందేశం ఇచ్చారు. బాబా వ్రాసిన ఒక పుస్తకంలోని చిన్నపద్యంలో ఆది శంకరాచార్యుల వారు తాను దేవున్ని అద్వైత (non-dual) భావం వచ్చే విధంగా పూజించనందుకు తప్పయిందని క్షమించమని కోరారు. డాలి ఆ పద్యం

చదివినప్పుడు ఆ పద్యాన్ని తన పుస్తకంలో వ్రాయమన్నారు (quote చేయమన్నారు). ఆ తరువాత బాబా ఇలా అన్నారు "నీవు పుట్టపర్తికి వస్తున్నావు" "ఎప్పుడు? ఎలా" అని బాబాను అడిగింది. "ఓపిక వహించు. ఆ పుస్తకం తీసుకొని నీవు పుట్టపర్తికి వస్తావు" అని అన్నారు. (అప్పుడే ఆమె మనస్సులో మెరుపులాగా ఓ దృశ్యం మెరిసింది. తను పుట్టపర్తిలో ఉన్నట్లు 'శివాంగినీ' ఎవ్వరు అని ఎవ్వరో పిలుస్తున్నట్లు, "నేనే' అని తాను చేయి ఎత్తినట్లు కళ్ల ముందు మెరిసింది). పుట్టపర్తికి ఎవరెవరు వస్తున్నారని, పిల్లలు, కుటుంబ సభ్యులు అందరూ వస్తున్నారా? అని అడగడం మొదలు చేసింది. 'కొంచెం ఓపిక వహించు' అని బాబా అన్నారు.

తరువాత వాళ్లు 'విలువలు (virtues)' గురించి చర్చించుకున్నారు. "బాబా, నాలో విలువలు అభివృద్ధి చెందాలంటే, దయచేసి నా కోసం వాటిని అభివృద్ధి చేయండి" అని అన్నది. బాబా అన్నారు. "నీవు ప్రయత్నించు, విజయం నాదవుతుంది.".

ధ్యానం కొనసాగుతోంది. మధ్యలో బాబాను తన ఉద్యోగం గురించి అడుగుతూ, ఎవరూ ఏ పాత్ర పోషిస్తున్నారు, రాబోవు కాలంలో పనులు ఎలా వ్యాప్తి చెందబోతున్నాయని అడిగింది. బాబా అన్నారు. "విషయం నాకు వదిలిపెట్టు. దాన్ని గురించి నేనే శ్రద్ధ వహిస్తాను. ఆందోళన చెందవలసిన పనిలేదు. ఏది జరగాల్సి ఉందో అదే జరుగుతుంది. నీవు బాధ పడవలసిన పనిలేదు".

ఇది తన జీవితంలో చాలా అత్యంత ప్రాముఖ్యమైనదని, తాను అవసరమయితే ఓ వారం రోజులు సెలవు తీసుకొని పనిచెయ్యాలని మనస్సు లోతుల్లో అనుకుంటుండగా బాబా ఇలా అన్నారు "మూడు ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. కీరోప్రాక్టర్ (chiropractor) వద్దకు వెళ్లడం, ఇల్లు మొత్తం శుభ్రం చేయడం, పుస్తకము వ్రాయడం". బాబా నిన్న డాలితో వెన్నుపూసలో వంపును సరిచేసుకోవడానికి కీరోప్రాక్టర్ వద్దకు వెళ్లమని చెప్పి ఉన్నాడు. అయితే డాలి ఇప్పుడా విషయం అడిగింది "మీరు ఇంత శక్తివంతులు, వెన్నపూస వంపును సరిచేయలేరా?" బాబా ఇలా అన్నారు "అవసరం అయితే తప్ప నేను జోక్యం చేసుకోను. నేను కేవలం సాక్షిని. నేను మనుషులద్వారా పనిచేస్తుంటాను. నేను ప్రకృతిద్వారా పని చేస్తుంటాను."

**శనివారం, ఫిబ్రవరి 21, 1998** (ఉదయం)

అన్ని రకాల దృశ్యాలు కనిపించాయి. అవి: తెల్లగా మెరుస్తున్న రింగులు తిరిగిన వెంట్రుకలున్న పురుషుడు, రెడ్ మరియు క్రీమ్ కలర్లో డిజైన్ (red cream color design) ఉన్న నల్లని దుస్తులు ధరించిన ఒక స్త్రీ వెనుకవైపు, గ్రే కలర్ కుర్తాలో నమాజ్ చేస్తున్న ఓ ముస్లిం స్త్రీ, ఆహారం కోసం నోరు తెరిచిన జంతువు (కానీ ఆహారం గాలిలో వ్రేలాడుతోంది. అది వ్యక్తి చేతిలో లేదు. జంతువు నోట్లో లేదు), ఒక అపరిచిత వ్యక్తి మొహం, వాళ్ల బ్రదర్ (అన్నయ్య), వాళ్ల ఇల్లు, కానీ ఇంట్లో ఎవ్వరూ లేరు, జ్ఞాని, వాళ్ల అమ్మ చిదురుప్ప లో ఉన్నట్లు, నిండా గ్రీన్ జ్యార్జెట్ (green georgette) ధరించిన ఓ స్త్రీ, ఇలాంటి దృశ్యాలు ఒక దానివెంట మరొకటి సినిమా రీల్లా తిరుగుతూ పోయాయి. ఏ చిత్రానికీ, ఏ చిత్రం సంబంధం లేదు. అప్పుడే బ్యాక్ గ్రౌండ్ లో "This is knowing.... This is knowing" (ఇదే తెలుసుకోవడం...ఇదే తెలుసుకోవడం).

నిన్న బాబా పుస్తకంలో ఒకవిషయం చదివింది, "ఉన్నతికి ఎదుగు" (Elevate Yourself) అని. ఈరోజు కూడా ధ్యానంలో బాబా అంటున్నారు "Elevate Yourself. Elevate Yourself. ఉన్నతికి ఎదుగు, ఉన్నతికి ఎదుగు. నీ వెప్పుడనుకుంటే అప్పుడు నీలిరంగు కాంతిని చూడగలవు, నీకా సమర్థత ఉందని తెలుసుకో ". ఆమె ప్రయత్నించింది. కొద్ది సమయం తరువాత ""బ్లూ లైట్" కనిపించింది. నీలిరంగు కాంతి స్పష్టంగా కనిపించగానే మాటలు కూడా స్పష్టంగా వినిపించసాగాయి. అలా నీలిరంగుకాంతిని తెప్పించడం ఆమెకు చాలా మంచిగా, ఆనందంగా అనిపించింది. 'ప్రతిసారి నేను ఇలా చేయగలను' అని అనుకోలేదు. కాని అప్పుడలా చేసినందుకు చాలా సంతోషంగా అనిపించింది.

ఆరోజు ఒక సమయంలో బాబా మాటలు వినిపించాయి "Upadesha is Anmol" 'ఉపదేశము విలువయినది'. ఇలా ఏ సందర్భంలోనూ చెప్పబడలేదు. మేమిద్దరం తరువాత అనుకున్నాము. ఇప్పటి వరకు పొందిన సందేశాలు (ఉపదేశాలు) విలువైనవి.

**ఆదివారం, ఫిబ్రవరి 22, 1998** (మధ్యాహ్నం 2-00 గంటలు)

నిన్న ఒక మిత్రుడు 'పి. ఆర్' బోస్టన్ (Boston) నుండి బదిలీ (transfer) అయి మమ్ములను కలువడానికి వచ్చినాడు. అందువల్ల మాకు ధ్యాన

సందేశాలను రికార్డు చేయడం కుదరలేదు. బ్రహ్మ ముహూర్తానికే (4-00) నిద్రలేచింది. ధ్యానం మంచిగా సాగింది. కాని బాబానుండి ఏ సందేశమూ లేదు. ధ్యానంమధ్యలో తనకు క్రితంరోజు వచ్చిన కలగురించి ఆలోచించింది. వెన్నులో ఏదో అసాధరణ కదలిక బయలుదేరింది. ఆ కల అర్థం ఏమిటని బాబాను అడిగింది. సందేశమూ రాలేదు. ధ్యానం చాలించి లేవబోతుంటే, "ఆగు, ఈరోజు నీవు పరవశత (సమాధి) (Trance) లోకి వెళ్తావు" అని బాబా అన్నారు. తిరిగి ధ్యానంలో కూర్చొని చక్రాలపై ఏకాగ్రత నిలిపి ఏమి జరుగుతుందో చూద్దామని వేచిచూస్తున్నది. Trance (పరవశత) అంటే ఏమిటో Trance లో కెళ్లితే ఏమి జరుగుతుందో తెలియదు. కొంతసేపు ధ్యానం చేసింది. ఏం జరుగలేదు. ఇక ఆపేద్దామనుకున్నది. బాబా నుండి “ఆగు” అని వినిపించింది. “శివరాత్రి రోజ నీవు ఏ సమయం గుడికి వెళ్తావు?” ఇంతకు ముందే ఆమె ఆలయ శివరాత్రి కార్యక్రమ టైమ్ టేబుల్‌ని చూసింది మరియు దాని ఆధారంగా, ఆమె సాయంత్రం 6:15 గంటలకు ప్రారంభమయ్యే మొదటి అభిషేకానికి అక్కడ ఉండాలని నిర్ణయించుకుంది మరియు ఒక గంట వెసులుబాటుతో 5:15 PM లోపు అక్కడికి చేరుకోవాలనుకుంది. “5-15 పి.ఎమ్.” అని చెప్పింది. బాబా అన్నారు "6-15, 7-15, 8-15, 9-15, 10-15, 11-15. అవి ఎన్ని గంటలు?" ఆమె '6' గంటలు అని చెప్పింది. "ఇక్కడ నీవు ఎన్ని గంటలనుండి ఉంటున్నావనుకుంటున్నావు?". బహుశా ఒక గంట అయిండవచ్చునని అనుకొని 'ఒక గంట' అని చెప్పింది. బాబా అన్నారు "ఇది ఎన్ని గంటలు అని ఒక్కసారి ఆలోచించు? అది చాలా కాలం. నీకు అభ్యాసం లేకపోతే నీవు ఆ రోజ అన్ని గంటలు కూర్చోలేవు. నిర్విరామంగా ధ్యానం చేయమనడం లేదు. భజనలతో అన్ని విరామాలు ఉన్నప్పటికీ, ఆరోజ చాలా దీర్ఘమైనది. ఆరోజ నీవు నిద్రపోకుండా సాధ్యమైనంత ధ్యానం చేయాలి. 3 నుండి 5 గంటల ధ్యానానికి తిరిగిరా. ఈసారి ఒకేమారు 2 గంటల ధ్యానం చేయాలి. చాలా సమయం చేయడానికి పూనుకో. శివరాత్రి రోజ మాత్రం నీవు ఉదయం ధ్యానం చేయకుండా మందిరానికి పవిత్ర పుష్పంలా వెళ్లు" అని చెప్పారు.

తరువాత ఆమె ఇంకా కాసేపు ధ్యానంలో ఉండిపోయింది. మధ్య మధ్యలో కళ్లు తెరిచి మందిరాన్ని దేవుళ్ల ఫోటోలను / విగ్రహాలను చూసింది. అంత ఎక్కువ సమయం ధ్యానం నిలుపలేక కష్టపడుతోంది. "ఇంకచాలు, నీవు వెళ్లవచ్చు" అని బాబా అనగానే చాలా హాయిగా, రిలీఫ్ గా ఫీల్ అయ్యింది. టైం

చూసింది. తను గంటా నలభై నిమిషాలు ధ్యానం చేసింది. టైం 6-30 a.m. అవుతోంది. ఎవ్వరూ నిద్రలేవలేదు. కాబట్టి రెస్టు తీసుకుందామని వెళ్లి నిద్రపోయింది.

ధ్యానంలో మూడు విషయాలు సంభవించాయి. 1) ధ్యానంలో డాలి ఒక స్త్రీని చూసింది. ఆమె దేవతలా అనిపించింది. కళ్లనిండా కాటుకతో పెద్ద పెద్ద నేత్రాలతో, ముఖంపై చిరుమందహాసంతో కనిపించింది. ఆ చిరునవ్వు కాసింత హాయిగొలిపినట్లనిపించినా, కళ్లు చూసేసరికి భయం వేసింది. 2) ధ్యానంలో ఆమెకు చాల స్వల్పంగా, లీలగా మాటలు వినిపించాయి. తరువాత తను వాటిని గుర్తుకు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తుండగా, ఆమెకు లీలగా 'International, International' అనే పదం గుర్తుకు వచ్చింది. 3) ఒక భారతీయుడి ఉచ్చారణతో ఒక వ్యక్తి 'Price of Market' అనడం గుర్తుకు వచ్చింది. ఇంకా కొన్ని జ్ఞప్తికి రావడం లేదు.

మా ఇంట్లో సాంగత్యం ఉండడంతో ఆమెకు మధ్యాహ్న ధ్యానం చేసే అవకాశం లేకపోయింది. మధ్యాహ్న భోజనం తర్వాత, నా స్నేహితుడు PR మరియు నేను పిల్లలను (రేశమ్ మరియు శోబన్ ) వారి వారాంతపు కార్యకలాపాల నుండి తీసుకురావడానికి వెళ్ళాము, డాలి తిరిగి ఉండి ధ్యానం చేయడానికి ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్నది.

ధ్యానం బాగానే సాగింది. నీలిరంగు కాంతి మధ్యలో అతిచిన్న స్పాట్ లైట్ (spot light) కాంతివంతంగా వెలుగుతోంది. అప్పుడు బాబా మాట్లాడారు. "శివాంగినీ, నీవు శివరాత్రికి సిద్ధంగా ఉన్నావు. దేవతలు, దేవుళ్లు నిన్ను దీవిస్తున్నారు." వెంటనే ఆమెకు ఉదయం ధ్యానంలో ఓ స్త్రీని చూసి భయపడిన విషయం గుర్తుకొచ్చింది. అది గమనించి బాబా, "చింతించకు, నిన్ను రక్షించే తెల్లటి కవచం ఉందని గుర్తుంచుకో. ఇప్పుడు నీవు ఏమి జరిగినా నిన్నేం చేయమన్నా, శరీరానివి కానీ, మనస్సువుకాని కావు. నీవు సురక్షితంగ బయటికి వస్తావు. నేను నీతో, నీలో మరియు నీ చుట్టూ ఉన్నాను. ఈ కాలమంతా నేను నీతోనే ఉంటాను. కాబట్టి ఎలాంటి భయమూ వద్దు. నీవు ఏమి నేర్చుకోబోతున్నావో , నీవు ఏమి పొందబోతున్నావో, అది ప్రతిఫలమే (reward). నీ బహుమతిని పొందు కానీ అది చాలా మందికి ప్రయోజనం చేకూరుస్తుంది. తప్పకుండా పంచుకో. నేను నీకు ఇప్పటికే చెప్పిన విధంగా పంచుకో." బాబా చాలా వేగంగా చెపుతున్నారు. గుర్తుంచుకోవడం ఇబ్బందిగా ఉన్నది. "నీవు

శ్రమపడనవసరం లేదు. జరగబోయేది జరుగుతుంది. అన్నీ జాగ్రత్తలు నేను తీసుకుంటాను. నీకు కావల్సినది ధైర్యం - నాపై భారం వేయడం. ఇక నీవు వెళ్లి శివరాత్రిలోగా సాధ్యమైనంత ఎక్కువగా, ఎక్కువసార్లు ధ్యానం చెయ్యి."

**జనవరి 24, 1998**

"రోజు పూజలో, ధ్యానంలో వెలుతురులో వస్తున్న తేడాలను గురించి జ్ఞానితో వివరంగా చెప్పు" అని బాబా జనవరి 24, 1998 చెప్పారు. అయితే కాంతిలో ఆ రోజు వచ్చిన మార్పు వలన ఫిబ్రవరి 22 కు నాకు చెప్పింది.

ఇది ఆమె ప్రధానంగా పూజ సమయంలో మరియు ధ్యానంలోచూసిన కాంతి వైవిధ్యాలను, వ్యత్యాసాలను వివరించడానికి ఈ మందిరం ఎలా ఉంటుందో మరియు అది ఎలాంటి దేవతల చిత్రాలు సేకరించిందో, మీకు ఒక మానసిక చిత్రాన్ని అందించడం అవసరం. మందిరం అనేది ఒక క్యూరియో క్యాబినెట్ (curio cabinet), పై భాగం స్పష్టమైన గాజు తలుపు గోడలు, దీని దిగువ సగం చెక్కతో తయారు చేయబడింది, తెల్లగా పెయింట్ చేయబడింది. గాజు భాగం నుంచి లోపల ఉన్న రకరకాల దేవతల చిత్రాలు మూర్తులు కనిపిస్తాయి.

రెండు అడుగుల ఎత్తు మరియు మూడు అడుగుల పొడవైన పీఠంపై, మధ్యలో 12 అంగుళాల దంతపు శ్రీకృష్ణుడు ప్రసిద్ధ వేణువుతో పూర్తి సైజ భంగిమలో వాయించే శిల్పం ఉంది. శిల్పం వెనుక గోడపై ఉన్న 3 అడుగుల ఎత్తు 2 అడుగుల వెడల్పు గల శ్రీ రాధా మరియు కృష్ణుల యొక్క భారీ బంగారు తంజావూరు చిత్రలేఖనం (Tanjore painting) ఉంది, ఇది కూడా పూర్తి పరిమాణ భంగిమ. ఈ సెంటర్ సెట్‌కి కుడి వైపున 3' X 2' పిక్చర్ ఫ్రేమ్ ఉంది, ఇందులో 9 వేర్వేరు దేవతల చిత్రాలు ఉన్నాయి. (ఒకదానిలో శ్రీ గణేష్ మరియు లక్ష్మి, శ్రీ వైష్ణవీదేవి, శ్రీ దుర్గా మా, శ్రీ సరస్వతీ దేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి, సత్యసాయి బాబా తన కుడి చేతిలో శివలింగం పట్టుకొని; సత్యసాయి బాబా, షిర్డీ బాబా మరియు ప్రేమ్ సాయిబాబా కలిసి వారి భుజాలయెత్తు ఒక చిత్రం; సత్యసాయిబాబా మరియు షిర్డీ బాబాల ముఖాన్ని మాత్రమే చూపించే మరొక చిత్రం, షిర్డీ బాబా యొక్క ఒక పూర్తి సైజ పోజ్ ). సాయిబాబా మినహా మిగిలినవన్నీ పాత సేకరణలు, క్యాలెండర్‌లు లేదా గ్రీటింగ్ కార్డ్‌ల నుండి కత్తిరించబడ్డాయి. మా అబ్బాయి శోబున్‌కు దృఢమైన శరీరంతో

హనుమంతుడు అంటే ఇష్టము కావున ఇప్పటికి ఈ మందిరంలో రెండు శిల్పాలు మరియు ఒక ఫ్రేమ్డ్ చిత్రాన్ని సేకరించాడు. ఈ నేపథ్యంలో సత్యసాయి బాబా శ్రీకృష్ణుడితో ఉన్న ఒక సుందరమైన చిత్రం ఉంది. పైన వివరించిన అన్ని దేవతలతో కూడిన మందిరం యొక్క చిత్రం క్రిందిది:



డాలి వెలుతురులో వస్తున్న తేడాలను గురించి ఈ విధంగా వర్ణించింది: "నేను షిర్డీ బాబా పాదాలను తాకి, కళ్ళు మూసుకున్నప్పుడు బాబా యొక్క మొత్తం రూపురేఖలు అతని దుస్తులతో సహా మెరిసే తెల్లని కాంతిలా కనిపిస్తాయి. ఇది ప్రకాశవంతంగా ఉన్నప్పుడు కొద్దిగా ఆకుపచ్చ రంగులో కనిపిస్తుంది. చిత్రం యొక్క కళ్ళు మరియు ముఖం శరీరంలోని మిగిలిన భాగాల కంటే కొంచెం ముదురు రంగులో కనిపిస్తాయి మరియు ఇది మెరుస్తూ ఉండదు, కానీ తెల్లటి కాంతితో ఉంటుంది. పులిపై స్వారీ చేస్తున్న దుర్గామాత పాదాలను నేను తాకినప్పుడు, షిర్డీ బాబా చిత్రపటం వలెనే ఆమె చిత్రం తెల్లటి కాంతిలాగా ప్రకాశిస్తుంది. సరస్వతీ మా, లక్ష్మీదేవి, వైష్ణవి దేవి మరియు గణేష్‌జీ వంటి

మిగిలిన చిత్రాలు, చిత్రం యొక్క ఫ్రేమ్ మందమైన రూపు రేఖలుగా కనిపిస్తాయి. నేను సత్యసాయి బాబాను చూసినప్పుడు, ఆయన చేతుల రూపురేఖలు, శివలింగం, అతని జుట్టు, అతని శరీరాన్ని నీలిరంగులో రూపురేఖలు (outline) చూస్తాను. గత, వర్తమానం, మరియు భవిష్యత్తు సాయిబాబాలు మరియు వెంకటేశ్వర స్వామి చిత్రం వివరాలు లేకుండా రూపురేఖలుగా మాత్రమే కనిపిస్తాయి. సాయిబాబా కుర్చీలో కూర్చొని ఉన్న చిత్రం, అతని వెనుక కృష్ణుడి చిత్రం ఉంది - ఇక్కడ చిత్రం ఫ్రేమ్ మెరుస్తూ మరియు వెలిగిపోతుంది; సాయిబాబా రూపురేఖలు మరియు వస్త్రం మరియు శ్రీకృష్ణుని శిల్పం లోతైన నీలం రంగులో ఉంటాయి. బాబా జుట్టు రూపురేఖలు తెల్లగా ఉంటాయి. ఇది ఇతర చిత్రాల కంటే చాలా భిన్నంగా ఉంటుంది. నేను శ్రీకృష్ణుడి దంతపు శిల్పం యొక్క పాదాలను తాకి, కళ్ళు మూసుకున్నప్పుడు, శిల్పం చీకటిగా కనిపిస్తుంది, కానీ దాని చుట్టూ ప్రకాశవంతమైన కాంతిరేఖ ఉంది. కృష్ణుడు మరియు రాధ చిత్రం ప్రకాశిస్తుంది మరియు కృష్ణుడి శిల్పం చుట్టూ ఉన్న అదే కాంతిని చూపుతుంది. చిన్న దంతపు పెట్టె, దానిపై శివుడు మరియు పార్వతి చెక్కబడి ఉంది, అది ధ్యానంలో నేను చూసే దానికి చాలా పోలి ఉంటుంది. దంతపు పెట్టెను తాకినప్పుడు నా మణికట్టు వరకు ఉన్న నా చేతులు, పెట్టె అదే నీలం రంగులో కనిపిస్తాయి. నా చేతి వేళ్ల గుండా వెళుతున్న కొన్ని తెల్లటి కాంతి రేఖలను కూడా చూపిస్తుంది మరియు తెల్లటి కాంతి కిరణం అక్కడ నుండి ప్రారంభమై ఛాతీ మధ్యలో ఎక్కడో నన్ను చేరుకుంటుంది. ఆసక్తికరంగా, నేను ప్రతిసారీ వీటిని ఒకే విధంగా చూస్తాను. హనుమాన్‌జీ చెక్కబడిన ముదురు రంగు రాయిని (ఇది మా అబ్బాయి శోబన్ కి మా అన్నయ్య బహుమతిగా అందించిన సాధారణ రాతి శిల్పం అని అనుకోవచ్చు) ముట్టుకుని కళ్ళు మూసుకుంటే, అది చీకటి గదిలో బల్బులా వెలిగిపోతుంది. కళ్ళు మూసుకుని ఉండగానే ఆ కాంతి యొక్క ప్రకాశం నన్ను చుట్టుపక్కల చిత్రాల వివరాలను చూపగల్గుతుంది."

## మధ్యాహ్నం 4-30 గంటలు

ఆమె మరియు నేను walking (నడక) కోసం వెళ్ళాము. నడకలో ఆమె ముందు రోజు ధ్యానం నుండి మరికొన్ని వివరాలను పంచుకుంది. మధ్యాహ్న సమయంలో ధ్యానంలో ఉన్నప్పుడు బాబా ఆమెతో ఇలా అన్నారు "ధ్యానంలో నా నుండి నీకు చేరుతున్న సందేశాలు నీవు నీ మనస్సులో ప్రశ్నలు వేసి,

అడ్డుకోవడం లేదు. కాబట్టి నా ఆలోచనల ప్రవాహం స్పష్టంగా ఉంది. నీ అనుభవాలు నీకొక ప్రతిఫలము కాని, ఇవి ఒక మహా కార్యానికి ఉపయోగపడేవి. ఈ ద్వైతకాలు తమ పరిమిత మనస్సుతో సత్యం యొక్క విస్తారమైన సంపూర్ణతను గ్రహించడానికి ప్రయత్నిస్తున్న వారి కోసం. ప్రతి ఒక్కరికీ ప్రత్యక్ష అనుభవాన్ని పొందే అర్హత లేకపోవచ్చు. కాని వారు దివ్యత్వాన్ని గుర్తించాలి. నీ అనుభవాలు వారికి అర్థమయ్యేలా చేస్తాయి."

తరువాత బాబా ఇలా అంటున్నారు. "నీలోని మలినాలు, సంఘర్షణలు, నీ సంస్కారాలు శివరాత్రి వరకు అన్నీ పరిష్కరించబడ్డాయి. నీకు పవిత్రత చేకూరింది. తప్పులు సరిచేయబడినవి. శివరాత్రి తరువాత నీవు ఉన్నతికి ఎదుగుతావు. నీకు అప్పుడు ఉన్నతమైన జ్ఞానము లభిస్తుంది. నీవు అప్పుడు 'Divine time concept' దైవిక సమయ భావనను అర్థం చేసుకుంటావు."

**రాత్రి 8-00 గంటల నుండి 9-30 వరకు**

బాబా ఆమెను ఎక్కువసేపు ధ్యానం చేయమని చెప్పారు కాని, ఆమె కేవలం గంటన్నరనే కూర్చోగలిగింది. ధ్యానంలో ఆమె పుర్రె రెండు భాగాలలో (both halves) విద్యుత్ ప్రవాహంలాంటి కదలికలు మొదలైనవి. బాబా చాలా విషయాలు చెప్పారు. కాని కొన్ని మాత్రమే గుర్తున్నాయి. బాబా "మమ్మీకి, పుష్పాకు వీడ్కోలు (గుడ్బై, good bye) చెప్పు" అన్నారు. భయపడి ఒకవేళ తాను చనిపోతుందా అనుకున్నది. ఆమె "ఆ ఇద్దరు మాత్రమే ఎందుకు? నేను జ్ఞాని, పిల్లలు మరియు ఇతర వ్యక్తులకు కూడా అలా చేయాలా?" "జ్ఞాని మరియు పిల్లలకు వీడ్కోలు (గుడ్ బై) చెప్పాల్సిన అవసరం లేదు" అన్నారు బాబా. (తరువాత మేమిద్దరం చర్చించుకొని, డాలి తల్లికి, ఫ్రెండ్ పుష్పాకు ఏదైనా అవాంతరం జరుగబోవచ్చునన్న సూచన ఇద్దామనుకున్నాము. భవిష్యత్తు లో ఏమైనా జరగవచ్చునని మేము మా పిల్లలను భవిష్యత్తుకు రెడీ చెయ్యాలని నిర్ణయించుకున్నాము.)

అప్పుడు బాబా అన్నారు "ధ్యానం మధ్యలో విషయాలు గుర్తుపెట్టుకోవాలనే ప్రయత్నం చేయకు. ఎందుకంటే అలా చేస్తే నీవు పరవశత Trance చేరుకోలేవు". శివరాత్రి రోజు మందిరంలో ధ్యానం ఎలా చేయాలని ఆలోచిస్తున్నది. భజనా? ధ్యానమా? బాబా అన్నారు "Do not Plan, (ప్లాన్

చేసుకోవద్దు). జరిగే విషయాలు జరగాల్సిన దారిలో జరుగుతాయి. నీవు దాన్ని గురించి ఆలోచించవద్దు".

తాము పుస్తకం వ్రాసే బాధ్యత సరిగా చేస్తున్నామా? లేదా? అని, అనుభవాలు, సందేశాలు సరిగా ఉన్నాయా? అని అడిగింది. ఏ క్రితం జరిగిన విషయాలు మేము మా రచనలో చేర్చడం మర్చిపోయామో వాటిని బాబా ఎత్తి చూపారు (ఇప్పుడు అవన్నీ పుస్తకంలో చేర్చబడ్డాయి).

**సోమవారం, ఫిబ్రవరి 23, 1998**

తెల్లవారుఝాము 4-30 గంటల నుండి 6-00 am : మనస్సును పూర్తిగా నిశ్శబ్దంగా ఉంచడానికి ఇబ్బంది పడింది. బాబా సందేశాలు ఎక్కువగా లేవు, ప్రస్తావించదగిన కొన్ని విషయాలు మాత్రమే. "శివాంగినీ, నిన్న కేవలం 15 నిమిషాల్లో చాలా విన్నావు. ఈరోజ నీవిక్కడ చాలాసేపు ఉన్నావు. ఏదైనా జరిగేదుంటే వెంటనే జరుగుతుంది. ఓపికకు ఇదొక పరీక్ష. మనస్సును చాలా సమయం ప్రశాంతంగా ఉంచటానికి ప్రయత్నించు." ఓపిక తెచ్చుకోవడం వలన, ఆవిశ్రాంతంగా పని చేయడం వలన వచ్చే అలసట ఉండదని అర్థం చేసుకున్నాను.

"ఆహారాన్ని ఎల్లప్పుడూ మధ్య స్థాయి ఉష్ణోగ్రతలో ఉడికించాలి. సన్యాసినిగా నీవు ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికించిన ఆహారం తినరాదు. ఆహారం యొక్క ప్రభావం సూక్ష్మ మరియు కారణ స్థాయిలో ఉంటుంది. నీవేం చేస్తున్నావు. ఆలోచిస్తున్నావు అనేది నీవు తినే ఆహార ప్రభావంపై ఆధారపడి ఉంటుంది. దీనిని తేలికగా తీసుకోవద్దు." (ఈ విషయం చాలా ఎక్కువగా నాకే వర్తిస్తుందని అనుకున్నాను).

ఇప్పటివరకు నా శరీరంలో ఏదో వాచి పోయినట్లు అనిపించింది. ఈ ఉదయం నేను అకస్మాత్తుగా అంతర్గతంగా కుంచించుకుపోయినట్లు అనిపించింది. బాబా దాని గురించి ఏమీ చెప్పలేదు. ధ్యానంలో ప్రతి చక్రం పై ధ్యానం ప్రారంభించాను. చక్రాల వద్ద చీమలు ప్రాకుతున్నట్లు అనిపించింది. ఈరోజ ధ్యానంలో నీలిరంగు కాంతి ఇంతకు ముందు అంత స్పష్టంగా లేదు. ఆకాశం మబ్బులతో కమ్మినట్లుగా పాము చర్మము వంటి మచ్చల వలె ఉన్నది. మనస్సు పరిపరి విధాల బయలుదేరుతుంది. పట్టి- పట్టి లాక్కొని రావాల్సి వచ్చింది. ఏకాగ్రత సరిగా కుదరలేదు.

బాబా అన్నారు “పోయిన శివరాత్రి రోజ నీ శరీరంలోని చక్రంలో ఒక ముడి వదులై ఆధ్యాత్మిక అభివృద్ధి మార్గాన్ని సుగమం చేసింది. నీలో ఏమి జరుగుతుందో ఇతరులు ఏమీ చెప్పలేకపోయారు. శివరాత్రి రోజ నీవు అద్భుతాలు జరుగుతాయని ఆశించ వద్దు. జరిగేది కనిపించదు. నీవు చింతించ నవసరం లేదు. (నేను, జ్ఞాని శివరాత్రి రోజ ఏమి జరగొచ్చని ఆలోచించి ఆతృత పెరిగి వ్యాకులత కలిగింది. అందుకే బాబా అలా అన్నారు)

**మంగళవారం, ఫిబ్రవరి 24, 1998**

డాలి మాటల్లో......

(ఉదయం 5-45) : ఈరోజ తెల్లవారు ఝూమున జ్ఞాని మెక్సికో (Mexico) వెళ్లాల్సి ఉంది. కాబట్టి 3-50కే నిద్రలేచి, ధ్యానంచేసి జ్ఞానిని విమానాశ్రయానికి (airport) తీసుకు వెళ్లాలనుకున్నాను. పూజతో ప్రారంభించలేదు. నేరుగా ధ్యానాన్నే ప్రారంభించాను. ధ్యానం చాలాబాగా జరిగింది. చాలా సందేశాలు వచ్చాయి. బాబా ప్రతిరోజ ఒక్కొక్క నీతి సూత్రాన్ని తీసుకొని నన్ను పరీక్షిస్తూ, విలువలను అభివృద్ధి పరచడంలో సలహాలు ఇస్తున్నారు.

ఈరోజ విషయం దేవునిపై ప్రేమ, భక్తి, దేవునిమీదే భారం వేయడం. "పూర్తిగా భారం నామీదే వేయడం, పూర్ణ శరణాగతి నేర్చుకోవాలి. పూర్తి ప్రేమ, భక్తితో నీవు రావాలి. నా ప్రేమ కొరకు, నా అంశ కొరకు నీవు పరితపించాలి. ఈ ప్రలోభపెట్టే ఆకట్టుకునే లక్ష్యాల కోసం మాత్రమే కాదు. నీవు కొన్ని ఫలితాల కోసం ఎదురుచూస్తున్నావు. నీవు ధ్యానం చేస్తూ చూస్తున్నది కొన్ని ఫలితాలు రావడానికి. కొన్ని సంఘటనలు జరగడానికి, నీకు కావలసింది అది కాదు." ఈరోజ, రేపు నేనేమి చేయాలి, సమయాన్ని ఎలా ఉపయోగించుకోవాలి, అని అడిగింది. 'ఒక సమావేశం ఉంది. ఖచ్చితంగా అటెండ్ (attend) కావాలి' అన్నది. అందుకు బాబా “ఈరోజ టైమ్ అంతా నాతోనే గడుపు. నీ బదులు 'ఎస్' (ఒక సహోద్యోగి (కొలీగ్)) సమావేశం అటెండ్ అవుతుంది. నీవు అక్కడికి వెళ్లాల్సిన పనిలేదు.” నేను పుస్తకం గురించి మాట్లాడుతూ, ఇంకా పెండింగ్లో (pending) ఉందని శివరాత్రి లోపల పూర్తి చేయాలని ఉందని చెప్పింది. ఆరోజ మొత్తం ధ్యానం చేయాలా? వ్రాయాలా? అని అడిగింది. “ధ్యానం గురించి ఆలోచించకు. స్వల్పంగా చేయి. రేపు వ్రాయి. ఈ రోజ నీవు సద్గుణాల గురించి చదవాలి మరియు వాటిలో ప్రతిదానితో నిన్ను నీవు కొలచుకోవాలి” అన్నారు.

ఏల్ డ్రక్కర్ (Al Drucker) వ్రాసిన పుస్తకం చదవాలని బాబా అంటున్నారని నాకు అర్థమైంది. (అందులో విలువలు వివరంగా ఇవ్వబడినవి).

బాబా అన్నారు “నీ వివేకాన్ని ఉపయోగించు అది దాని కొరకే ఇవ్వబడింది అని తెలుసుకో. పూర్తి భారాన్ని నీవు నా మీద వేస్తే, శోభన్, రేషమ్లకు ఏమవుతోందోనని నీవు భయపడ నక్కరలేదు. నీకు బాగా తెలుసు. 'వాళ్లు నా పిల్లలని' వాళ్ల గురించి నేను జాగ్రత్త వహిస్తాను. నీవు చేయాల్సింది నీవు చేయి. రేపు నీవు మందిరం నుండి ఇంటికి రావద్దు. అభిషేకం కొరకు నీవు మందిరం వద్దనే ఉండిపో. రేషమ్ ఒక గంట స్కూల్ మిస్ అయితే అది పెద్ద విషయం కాదు. ఇద్దరూ స్కూలుకు ఒక రోజంతా వెళ్లక పోయినా పెద్ద విషయం కాదు. మందిరానికి అన్ని వస్తువులతో పాటు అగరవత్తి తీసుకు పోవడం గుర్తుంచుకో.”

తరువాత ధ్యానంలో కొన్ని పద్ధతులు ఉపయోగించి ధ్యానం చేయబోతుంటే ఆపి, పూర్తిగా శరణాగతి కావడం గురించి మరీ మరీ చెప్పారు (దేవునిపైనే భారం వేయడం). మొదటిసారి ఆపినప్పుడు ధ్యానం తప్పు చేశానేమోనని, ఎలా చేయాలని అడిగాను. "ఏమీ చేయవద్దు" అన్నారు. విషయాలు జరగనివ్వు (Let things happen). ఏమీ చేయవద్దు, ఎటువంటి ప్రయత్నం చేయవద్దు, కేవలం లొంగిపొమ్మని చెపుతున్నాను. నేను చేయవలసినది చేస్తున్నాను” అన్నారు.

ధ్యానం చివర్లో ఒక ముఖ్యమైన సంఘటన జరిగింది. ధ్యానంలో నేను చూసింది కాంతి కాదు. కరుగుతున్న ద్రవం ధారలాగా ఆకారం మార్చుకొని పోతుంది. ఆ దృశ్యం రమణీయంగా అనిపించింది. ఆ పాయింట్ వద్ద బాబా అన్నారు “నా ఆలోచనల ధార ఎప్పటికీ ఆగదు. ప్రతి ఒక్కరికి ఆ అంతర్గత దివ్యస్వరం ఉంటుంది. అది వినడం నీవు నేర్చుకున్నావు. దాన్ని నీవు మరిచిపోలేవు” అప్పుడు బాబా మళ్లీ ఇలా అన్నాడు "వెళ్లు, వెళ్లి అణువణువునా నీలో నన్ను చూడు.” శిరస్సు నుండి శరీరం అంతటా కాంతి ప్రసారం చేసి చూడమన్నారు. తరువాత ఇలా అన్నారు. ఇప్పటి వరకు నీలో ప్రశ్నించని తత్త్వం ఉండింది. ఇక నుంచి నీవు నేర్చుకునే వాటిని ప్రశ్నించాలి. తద్వారా నీవు జ్ఞానాన్ని పెంపొందించుకుంటావు.”

🕉

# 5. మహా శివరాత్రి అనుభవాలు

## ఫిబ్రవరి 25, 1998

ధ్యానంలో సందేశాలు, అనుభవాలు వాటి పర్యవసానంగా చదివిన ఎన్నో పుస్తకాలు డాలికి ఈ క్రింది విషయాలు నేర్పినవి.

“దేవుడు నీలో ఉన్నత జీవితాన్ని కోరుకుంటున్నాడు. ఒకవైపు ప్రాపంచిక విధులు నిర్వర్తిస్తూ, అతని సాధనంగామారి, చుట్టూ ఉన్నవారికి శాంతి, సంతోషాలు ఏర్పడటానికి తాను కారణం కావాలని, తన దివ్య అనుభవాలను ఇతరులకు వ్యాప్తి చెందించి, పంచుకొని, వారికి శాంతి, మోక్షం కలగాలని, మత సంబంధిత ఆచార, వ్యవహారాలు అనుసరిస్తూ, మంచి గ్రంథాలలోని విషయాలను ఆచరిస్తూ ఉండాలని ఆశిస్తున్నాడు.

మొట్ట మొదటిగా అతని సాధనంగా మారాలంటే పవిత్రంగా ఉండాలని, చిన్న చిన్న పొరపాట్లు, తలంపులు దరి చేరనీయకుండా, ఎప్పుడూ మనస్సును పవిత్రంగా, ఉల్లాసంగా, సమదృష్టితో ఉంటూ తన సంతోషానికి, ఇతరుల సంతోషానికి కారణం కావాలని, వేదాలలో, వేదాంతాలలోని, ఉపనిషత్తులలోని విషయాలను నేర్చుకోవాలని ఆ పరమాత్ముడు ఆశిస్తున్నాడన్న విషయాలను ప్రగాఢంగా నమ్మి, ఆచరించాలని నిర్ణయించుకుంది. "సాధన చేయి. అతని ఆజ్ఞలు స్వీకరించు. దేన్ని గురించి బాధపడకు. నీ కర్మ భారాన్ని పూర్తిగా అతడు తీసుకున్నాడు. నీ ఆలోచనలు, నీ మాటలు, చర్యలు అన్నీ అతని ప్రేరేపణతోనే చేయబడతాయి."

## మహా శివరాత్రి అనుభవాలు

ఫిబ్రవరి 24 నుండి 26 వరకు ఆమె సెలవులు తీసుకున్నది. ఫిబ్రవరి 23 నాడు ధ్యానంలో “మరుసటి రోజు ధ్యానమేమీ చేయకుండా, రోజంతా ‘Sai Baba’s Gita సాయి బాబా వారి గీత’ ను చదువుతూ” ఉండమన్నారు. శివరాత్రి వరకల్లా తనకు 17 విలువలు (నీతి సూత్రాలు, విలువలు) అలవడ్డాయో, లేదో తెలుసుకోవడానికే 'గీత' చదవమన్నారు. ఫిబ్రవరి 25

ఉదయం ఇంతవరకు జరిగిన దివ్య సందేశాలను, అనుభవాలను పుస్తకం వ్రాయడానికి వెచ్చించమన్నారు. మరో విషయం ఏమిటంటే, మందిరానికి తాజా పుష్పం (ఫ్రెష్ ఫ్లవర్లా fresh flower) గా వెళ్లమని, దేవుడిచ్చిన సందేశం మేరకు ఆమె అలానే అనుసరించింది. ఇవ్వబడిన సందేశాల మేరకు తాను సాధ్యమైనంత వరకు ప్రయత్నించింది.

శివరాత్రి రోజ ఉదయం ఎప్పటిలాగే ధ్యానం చేసింది. ధ్యానంలో జరిగిన విషయాలు వ్రాద్దామని క్రింద హాల్లోకి వచ్చి రికార్డు చేయబోతుంటే, అంతరంగం వద్దని చెప్పింది. కాని తరువాత వ్రాయ గలిగింది.

ధ్యానంలో బాబా ఉపరితలం నుండి విశాలమైన సముద్ర దృశ్యం చూపించారు. అక్కడ ఆమె సముద్ర తీరంలో అటూ ఇటూ నడుస్తూ కనిపించింది.

అప్పుడు బాబా అన్నారు "You will be treading the path on the Shore.” (తీరం మీద నీవు నడుస్తూ ఉంటావు) నీవు ఇంకా సముద్రంతో ఐక్యం కాలేవు  మరియు నీవు భౌతిక ప్రపంచంలోకి కూడా కలిసిపోవు. పండులోని మాధుర్యాన్ని రుచి చూడని చెట్టుగా ఉండటానికి సిద్ధంగా ఉండు  (Be willing to be a tree who does not taste the sweetness of its fruit).

ధ్యానం తరువాత మధ్యాహ్నం వరకు ఆమె ఇంకా వ్రాయ బడని లేదా రికార్డ్ చేయని అనుభవాల రచనను పూర్తి చేయడానికి తన సమయాన్ని వెచ్చించింది.. తరువాత ఒక అరగంట విశ్రాంతి తీసుకున్నది. (రాత్రి జాగరణ చేసేది ఉన్నది).

బహుశా ఇదే తొలిసారి ఆమె రోజ మరియు రాత్రి అంతా ఆహారం తీసుకోకుండా ఉన్నది. మధ్య రాత్రి మందిరంలో పూజారి ఇచ్చిన ప్రసాదం మాత్రం తిన్నది. మధ్యాహ్నం డాలికి ఆ రోజ మధ్యాహ్న సమయంలో ఆమెలో ఆనందం వెల్లివిరిసింది. అప్పుడు బాబా అన్నారు. "ఎంత ఆనందంగా గుడికెళ్తున్నావో, అంత ఆనందంగా తిరిగి వస్తావు". మధ్యాహ్నం 3-30 గంటలకు నేను మెక్సికో (mexico) నుండి ఫోన్ చేసి మాట్లాడాను. పరిస్థితులెలా కొనసాగుతున్నాయని. ఉదయం జరిగిన ధ్యానంలో విషయాలు చెప్తూ, నా గతానికి సంబంధించిన ఒక విషయం కూడా చెప్పి ఆశ్చర్యపరిచింది. శోభన్ కు గత రాత్రి జ్వరం వచ్చి, స్కూలుకు వెళ్లలేకపోయాడని చెప్పింది. పిల్లవాడు

జ్వరంతో ఉంటే, నీ ధర్మాన్ని నిర్వర్తించకుండా గుడికెలా వెళ్లావు అని బాబా ఇలా పరీక్షిస్తున్నాడా? అని బాబాని అడిగితే, సాధారణ పరిస్థితుల్లో అయితే తాను అనుకున్నదే కరెక్టు అని, కాని ఈరోజ జరగబోయేది చాల ముఖ్యమైన విషయమని, పిల్లలు తనవారేనని, తాను చూసుకుంటానని, బాబా అన్నారని ఫోన్లో చెప్పింది. (These are my children and I will take care of them).

మందిరానికి (ఫ్లింట్ మిశిగన్ లోని కాశీ టెంపుల్ Kasi Temple in Flint, Michigan ) వెళ్తూ మార్గమధ్యంలో Meijer వద్ద ఆగి భగవంతుని నైవేద్యంలో చేర్చమని బాబా తనను కోరిన ఒక తెల్లటి కార్నేషన్ను Carnation తీసుకుందామని ఆగింది. Meijer ఒక్క పువ్వు అమ్మకపోవడంవల్ల, తాను ఏకంగా ఒక bouquet (పూలగుచ్చం) తీసుకెళ్లింది. పూలు (పింక్, రెడ్ కలర్ ఉండే సువాసన భరిత పుష్పాలు) బాబా ఆ పుష్పాలను పూజలో ఉంచమని చెప్పారు. (తాను తీసుకెళ్లేటప్పుడు తనకు తెలియదు, అందులో 14 కార్నేషన్స్ ఉన్నాయని). ఇక ఒక కొబ్బరికాయ, అరటిపళ్లు, అగరబత్తులు, ఆపిల్స్, ముత్యాలహారం దేవునికి సమర్పించటానికి బాబా ఆదేశాల మేరకు తీసుకొనివెళ్లడం జరిగింది.

మందిరానికి సాయంత్రం 5-45కు చేరుకొన్నది. మందిరంలో అర్చన చేయడానికి సాధారణంగా 15 డాలర్లు తీసుకొంటారు. కాని తాను మాత్రం 17 డాలర్ల చెక్కు ఇచ్చింది. (తాను పొందిన 17 విలువలకు గుర్తుగా). పూజ సామాగ్రి మొత్తాన్ని పూజారికి అందించింది. కానీ ముత్యాల హారం ఇవ్వలేదు. ఆ ముత్యాల హారాన్ని ఇంటి కెళ్లాక మందిరం 'మనీ బ్యాంక్' లో వేద్దామని ఇవ్వలేదు. 'మనీ బ్యాంక్' అంటే మా ఇంట్లో డబ్బులు, దాచుకొనే ఒక కుండ. అందులో దాచిన డబ్బును ఇండియాకు వెళ్లినప్పుడు పేదలకు పంచడానికి అని ఏర్పర్చినది.

పూజాసామాగ్రి బాస్కెట్ను (basket) పూజారికిచ్చింది. (ఆ పూజారి వాస్తవానికి వృత్తిపరమైన పూజారి కాదని, అతనొక సేవాభావంతో పనిచేసే ఒక పెద్దడాక్టర్ అని మాకు తరువాత తెలిసింది.). ఆయన భక్తికొద్దీ ఆరోజ గుడిలో పూజలు చేయడానికొచ్చారు. ఆయనకు మంత్రాలు, అర్చనలు మొదలగునవి వస్తాయి. అచ్చం పూజారిలా తయారయి ఉన్నాడు. పూజా వస్తువులు తీసుకొని టెంకాయను మాత్రం ఆమెకే ఇచ్చి దేవుడికి పెట్టేముందు టెంకాయను కొట్టమని చెప్పాడు. (మిగత భక్తులెవ్వరినీ టెంకాయను స్వయంగా కొట్టమని అడగలేదు)

దాదాపుగా అక్కడ అందరూ భారతీయులే. కాని ఒకామే ఫారినర్ (foreigner). ఆమె డాలితోచేరి టెంకాయను ఇలా కొట్టండి అని చూపించి, ప్రక్కనే నిలబడింది. టెంకాయను దేవుడి ముందు కొట్టింది. కొట్టిన టెంకాయను దేవునికి సమర్పించడానికి పూజారి చేతికిచ్చింది. (This coconut is bad, throw it away. It cannot be offered to God" (ఈ టెంకాయ చెడిపోయింది. దీన్ని పారెయ్. దీన్ని దేవునికి సమర్పించలేము) అని పూజారి అన్నాడు. సాధారణంగా టెంకాయ చెడిపోతే అపశకునం అని బాధపడతారు. కాని ఆమె అలా అనుకోలేదు. టెంకాయను పారేసింది.

అభిషేకం 6-15pm కు ప్రారంభం అయింది. అప్పుడు ఎలాంటి ఇతరత్రా కార్యక్రమాలు లేవు. తెల్లవారుఝాము 3-00 ఎ.ఎమ్. వరకు ఆలయ ఆచార కార్యకలాపాలు జరుగుతూనే ఉన్నాయి. తీవ్రంగా ధ్యానం చేసే అవకాశం కలుగలేదు, చేయలేకపోయింది. ఆమె బహుశా రెండుగంటల కంటే ఎక్కువగా ధ్యానం చేయలేకపోయింది. 3-00amకు ఇక అభిషేకం చూడటం ప్రక్కనబెట్టి ధ్యానానికి శ్రద్ధగా (serious) గా కూర్చుంది. ధ్యానంలో "బాబా, ఏమి జరిగింది? ఈరోజు ఏదో ముఖ్యమైన విషయం జరుగుతుందని ఇన్నాళ్ల నుండి వేచి చూస్తున్నాను. జరగడానికి ఏమి లేదా? నా మనస్సు నాతో ఆటలాడుకుందా? నీవు పంపావని అనుకుంటున్న సందేశాలు నీవికాక, నా మనస్సు నన్ను మోసం చేసిందా? దయచేసి బాబా ఏదో ఒకటి జరిగేలా చూడు. నా మనస్సులో ప్రవేశించింది నీవేనని నిరూపించు. నీవు మాట్లాడే వరకు నేను ఇక్కడి నుండి కదలను." అని భావావేశంతో అడిగింది. ఆ సమయంలో తనకంత వరకు ఎప్పుడూ లేని విధంగా తల అర్ధభాగంలో (కుడివైపు) చెవి నుండి తలభాగంపై వరకు ఏవో తీవ్ర తరంగాల కదలికలు, వెన్నుపూస క్రింది నుండి వీపు మధ్య వరకు ఆ తరంగాలు వ్యాపించినవి. హృదయ చక్రాలలో (అనాహతం) రెక్కలతో కదిలించిన ఫీలింగ్, నాల్గింతలుగా వెలిగిన నీలిరంగు కాంతివంతంగా మెరిసింది. ఇలా జరుగుతూ ఉంటే పూజారి పవిత్రజలాన్ని (Holy Water) నాపై చిలకరించి నా పరవశత ను Trance భగ్నం చేశాడు. దాని తరువాత ఉదయం 5-00 గంటల వరకు మళ్లీ ప్రయత్నించింది. కానీ ఏమీ జరుగలేదు.

ఉదయం 6-00 గంటలకు జరిగే అభిషేకానికి ఆమె అక్కడ ఉండలేదు. 5-10కు బయలుదేరి 6-10 కల్లా ఇంటికి తిరిగి వచ్చింది. పిల్లల్ని నిద్రలేపింది. శోభన్ కు ఇంకా జ్వరంగానే ఉంది. రేషమ్ ఇంటి వద్దే తమ్ముడితో ఉండాలని

కావాలని రెండు పిరియడ్స్ ఆబ్సెంట్ అయింది. తరువాత తల్లి రేషమ్ ను స్కూలుకు పంపింది.

రాత్రంతా మేల్కొన్నందువల్ల తరువాత డాలి నిద్రపోయింది. నిద్రపోయే ముందు డాలి పూజామందిరం ముందు కళ్లుమూసుకొని దేవున్ని ప్రార్థించింది. అప్పుడు బాబా మాట్లాడారు “నీవెందుకు అంత అసంతృప్తికి గురి అయ్యావు? కుండలినీ శక్తి నిద్రలేవలేదు కాబట్టి నీవు నిరాశకు లోనయ్యావు. యోగికి రావల్సిన శక్తులు రావాలని కోరుకొన్నావు. అద్భుతాలు జరగాలని కోరుకున్నావు. నిజంగా నీవు ఈ శక్తులతో ఏమి చేద్దామనుకున్నావు? సాధించిన శక్తులను ప్రదర్శిద్దామనుకున్నావా? నేను నీకింతకు ముందే ప్రామిస్ చేశాను. నీ చక్రాలలోని చిక్కులు సడలిపోయాయి, నీ పరిమితులు విస్తరించబడ్డాయి మరియు నాకు సహకరించడానికి నీ కోసం నిర్ణయించబడిన పాత్రకు కావలసిన సామార్థ్యాలు నీకు వచ్చాయి. నేను నీకు వాగ్దానం చేసింది జరగాలని సాక్ష్యం కోరుకున్నావు. నీలో నీవు చూడు.” ఆ సమయంలో ఆమె మళ్లీ నల్లటి నీలిరంగు కాంతి యొక్క కొన్ని ఆసక్తికరమైన నమూనాలను చూడటం ప్రారంభించింది, ఇది గతంలో చూసిన కాంతి యొక్క పెద్ద దృశ్యంలా అనిపించింది మరియు ఆమె లోపల కొంత ద్రవం వేగంగా పొంగిపొర్లుతున్న అనుభూతి కూడా కల్గింది. బాబా కొనసాగిస్తున్నారు. "శివరాత్రి నీ ఆధ్యాత్మిక అభివృద్ధికి ఒక నిర్దేశిత సమయం. దేవుడు కాలానికి, స్థలానికి కట్టుబడి ఉండడు "God is not bound by time or space". నా కోరిక మరియు సంకల్పం ఏదైతేనేం, ఎవరు ఏది అడ్డు వచ్చినా అది జరుగుతుంది. నీవు సాధనను కొనసాగించాలి. పూర్తిగా నీతి విలువలను అనుసరించి ఆత్మపరిశీలన చేసుకుంటూ వెళ్లు. సరిగా పరిశీలించుకో. నీలో 17 విలువలకు 14 విలువలనే సాధించావు. భగవంతునిపై భారం వేయడం మాటలతో పరిమితం చేస్తే సరిపోదు. చేతలలో చూపించాలి. దేవుని సంకల్పంతో నిన్ను నువ్వు అనుసంధించుకో. (Align yourself with God's will). నీకు అచంచల భక్తి విశ్వాసాలు ఉంటే జయాన్ని, అపజయాన్ని సమంగా స్వీకరిస్తావు. శివాంగినీ ! నమ్మకం, ఓపిక కలిగి ఉండు.”

బాబా చేసిన బోధనల వల్ల ఆమెకు మనస్థైర్యం కలిగింది. ఆరోజు బాగా అలసిపోయింది. కాబట్టి వెళ్లి పడుకున్నది. శివరాత్రికి ముందు రోజుకు నాలుగుసార్లు చేసే ధ్యానం ఇకపై రెండుసార్లే చేయమన్నారు. మెల్లమెల్లగా కేవలం ఉదయం సమయాలలో మాత్రమే ధ్యానం చేసేలా చేశారు బాబా. ఏ

సమయంలోనైనా సరే తనకు బోధించబడిన ఆధ్యాత్మిక క్రమశిక్షణను ఎల్లప్పుడూ పాటించుకుంటూ వచ్చింది. ఆమె అంతర్గత అనుభవాల లోతు, లక్షణాలు మారుతున్నాయి. "The nature and depth of her inner experience is changing”. ఆధ్యాత్మిక పురోగతికి ఒక మంచి కొలమానం ఒకరి ప్రాపంచిక జీవితంలో మరియు ధ్యానంలో శాంతి, ఆనందం మరియు సంతృప్తి స్థాయి అని ఆమె నమ్ముతుంది. బాబా తన ‘ధ్యానవాహిని' అనే పుస్తకం ద్వారా "జపం కాని, ధ్యానం కాని బాహ్య ప్రమాణాలతో నిర్ణయించేది కాదు" అన్నారు. “అవి అంతరంగిక ప్రభావాలతో నిర్ణయింపబడేవి, వారి యొక్క ఆత్మతో వారి సంబంధం ఏ మేరకు ఉంది అనేదే అసలైన సారాంశం”. (Japam and Dhyanam should never be judged on mere external standards; they are to be judged by their inner effects. Their essence is their relationship to Atma).

తన ధ్యానగురువు, అంతర్గురువు అయిన శ్రీ సత్యసాయిబాబా గారి మార్గంలో ఆమె నడుస్తోంది. ఆమె అంతరంగిక అనుభవాల లోతు ఇంకా సాగిపోతూనే ఉంది. కాని బాబా ఆదేశాల మేరకు వాటిని మేము శివరాత్రి వరకే వ్రాశాము.

తరువాత విభాగం మేము నేర్చుకొన్న విషయాల సారాంశాన్ని సంక్షిప్తంగా ఇక్కడ ఇస్తున్నాము. దయచేసి చదవండి.

# 6. మేము నేర్చుకొన్న విషయాలు
## (మన అభ్యాసాలు)

ఈ పుస్తకం వ్రాస్తున్నప్పుడు చాలా సందర్భాలలో కొన్ని పవిత్ర గ్రంథాలను చదివేది. వాటిలో వివరించబడిన సత్యాలు కూడా మాకు అనుభవాలుగా పరిగణించమని, వాటినుండి కూడా మేము జ్ఞానం పొందాలని బాబా చెప్పారు. చెప్పబడిన విషయాలు బాగా అర్థం చేసుకొని వాటిని అభ్యాసంలో పెట్టాలని, అనుసరించాలని, ప్రక్కన పెట్టి మరిచిపోవద్దని బాబా చెప్పారు. ఆ విషయాలపై ధ్యానం చేయి, ధృఢ విశ్వాసంతో వాటిని ఇతరులకు తెలియచేయి, దాని నుండి ఆనందాన్ని పొందు అని అన్నారు.

ఈ కలియుగం చివరిదశలో ఉందని మాకు తెలిసింది. అందుకని చాలా మంది దైవత్వం అనే అనుగ్రహంచే స్పృశించబడి, రాబోవు యుగానికి సన్నద్ధులవుతారని చెప్పబడింది. బహుశా దేవుడే ఆయనకు తెలిసిన దారుల్లో వారి వారికి కొన్ని అనుభవాలు వివిధ దారుల్లో కలిగించవచ్చు. మేము కోరుకునేది ఏమిటంటే అనుభవాల పరంపర కొసాగుతుంటే గుర్తిస్తూ పోవాలని. ఈ అనుభవాలను ఎన్నింటినైతే గుర్తిస్తామో అంతగా మనము నేర్చుకొంటాము.

మేము నేర్చుకొన్న విషయాల గురించి మేము బాగా ఆలోచించే ప్రయత్నంలో పడిపోయాము. పైకి అవి వ్యక్తిగత అనుభవాలుగా కనిపించినా, వాటిలో చాలా అందమైన, లోతైన, సుదీర్ఘ వేదాంత విషయాలు ఇమిడి ఉన్నాయి. మొదట ఎన్నో అద్భుతాలు చేయడం వల్ల దేవునిపై ఆసక్తి, నమ్మకం ఏర్పడ్డాయి. తరువాత ఉపచేతన స్థితిలో (subconscious state) మనస్సులో నుండి ఏర్పడే సంస్కారాలు. వాసనలు పూర్వజన్మ నుండి ఎలా వచ్చాయన్నది కలల రూపంలో తెలియచేయడం. ఇది ఉపచేతన మనస్సు నుండి సంస్కారాలను (గతం నుండి ధోరణులు మరియు ముద్రలు) తొలగించడానికి దారితీసింది రెండో దశ.

ఇక మూడో దశలో కొన్ని విలువలు ఎందుకు ఏర్పరచుకోవాలో వాటి అవసరం మొదలగు విషయాలు తెలియచేయబడినవి. అయితే ఆధ్యాత్మిక సాధన, ధ్యానం ప్రారంభించడానికి ఆ విలువలు అంత అత్యవసరం కాదేమో!

ధ్యానంలో అవే రాను రాను అలవడతాయని మా అభిప్రాయం. ఇక కలలు, దృశ్యాల విషయానికి వస్తే, అందులో దర్శనమిచ్చిన దేవతా రూపాలు వాస్తవమని తెలుసుకున్నాము. శ్రీకృష్ణ రాధామాత మరియు బుద్ధుని గురించి ఆమెకు ముందే తెలుసు. కాని శివుని తాండవ నృత్యం గురించి తనకేం తెలియదు. ధ్యానం వల్ల, కలల రూపంలో ఆమె తన భూత, భవిష్యత్, వర్తమాన కాలాల గురించి తెలుసుకో గలిగింది. ధ్యానంలో తాను చూసిన దృశ్యాల వల్ల విశ్వం అంతా మానవునిలో ఇమిడి ఉందని తెలుసు కున్నది. (సముద్రాలు, సూర్యుడు, చంద్రుడు, ఊహకందని ప్రదేశాలు, లోకాలు మొదలగునవి). తాను ఎలాగైతే ఈ విశ్వంలోని కొన్ని దృశ్యాలను ధ్యానంలో చూడగలిగిందో, అదేవిధంగా ప్రాచీన కాలంలో ఋషులు అలాగే వేదాలను విని వ్రాసి ఉంటారని తాను భావించింది. ఎందుకంటే వేదాలు, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు మరియు భగవద్గీత అన్నియూ కూడా ఒక దివ్యవాణి చెప్పగా వ్రాసినవే. వాటిని 'శ్రుతులు' అని అంటారు. అనగా 'విన్నవి' అని అర్థం.

ధ్యానంలో ఎన్నో విషయాలు విని తెలుసుకున్నాక, కొన్ని విషయాలు కలల రూపంలో చూసిన తర్వాత, అనేక సార్లు నిర్దిష్ట పుస్తకాలకు దారితీసి మరింత విషయ విశదీకరణ లభించడం జరిగింది. ఇదంతా పైన వివరించిన ప్రక్రియలో భాగమైన మరొక విధానం. ఆ ప్రక్రియ నుండి జ్ఞాన సముపార్జన చాలా విస్తృతమైనది మరియు ఇందులో అనేక రకాల పుస్తకాలు ఉన్నాయి. ఇదంతా ఒక మార్గ దర్శకత్వంతో కొనసాగిన బాబా నడిపించిన దారే.

తాను చాలా చాలా విషయాలు తెలుసుకోవడం, నేర్చుకోవడం శివరాత్రి తరువాత తీవ్రతరం చేసింది. (శివరాత్రి తరువాత ధ్యానాన్ని రోజు ఒకసారే చేయడం జరుగుతోంది). చాలా సమయాన్ని గ్రంథాలను చదవడంలో వెచ్చించడం ప్రారంభించింది. పుస్తకాలు చదవడం వల్ల మేము నేర్చుకొన్న సారాంశ విషయాలను, అర్థం చేసుకొన్న విషయాలను ఒక క్రమపద్ధతిలో వ్రాయగలిగాము. ధ్యానంలో ఫలానా పుస్తకం చదువమని వచ్చిన సందేశంవల్లగానీ, అనుకోకుండా మాకు దొరికిన, వచ్చిన పుస్తకాలలో విషయాలను సంగ్రహంగా చదివి అర్థం చేసుకొని, ఆ పుస్తకాలలోని విషయాలనే నేరుగా వాటిలో కొన్ని గద్యాలను, సారాంశాలను కూడా ఈ మేము నేర్చుకొన్న విషయాలలో (Our Learnings) పొందుపరిచాము. ఎందుకంటే ఆధ్యాత్మిక విషయాలను నేరుగా మేము చెప్పేదానికంటే కూడా వాళ్లు (ఇతర రచయితలు)

వాళ్ల పుస్తకాలలో చెప్పిన విషయాలే సరిగా సరిపోతాయని అనిపించింది. పైగా ధ్యానసందేశాల సమయంలో మేము ఆ పుస్తకాలనే సందేశాలుగా భావించాము కూడా. ఇక ముందు డాలి తాను నేర్చుకొన్న నేర్చుకోబోయే ఆధ్యాత్మిక విషయాలను తానే స్వయంగా, వాటి లోతుపాతులను వ్రాయడానికి వెనుకాడకపోవచ్చు. కాని ప్రస్తుత పరిస్థితులలో తనకంటే ఇతరులు వ్యక్తపరచిన భావాలు, వారి సందేశాలే ఆమెకు గొప్పగా తోచినవి. ఎందుకంటే వారు తనకంటే ఎంతో అనుభవం, జ్ఞానం పొందినవారు. కాబట్టి వారి వారి పుస్తకాలలోని కొన్ని గద్యాలను (Excerpts) మీరు బాబా సందేశాలుగానే స్వీకరించాలి. (Excerpts ను మేము బాబా సందేశాలుగానే భావిస్తున్నాము). ఎందుకంటే ధ్యాన సందేశాలలోని విషయాల విస్తరణనే మేము గ్రంథాలలో చదివినాము కాబట్టి.

## 1) దివ్యత్వంపై నమ్మకం (Faith in Divinity)

మేము గడించిన ఆధ్యాత్మిక జ్ఞానం (Inner Experiences) కంటే ముందు మాకు దేవునిపై, మతంపై ఉన్న విశ్వాసం అంతంత మాత్రమే. ఒక రకంగా వాటి గురించిన భావ వ్యక్తీకరణ మాకు లేకున్నది. ఇక మా జీవితంలో జరిగిన అద్భుతాలవల్ల భగవంతునిపై నమ్మకం పెరిగి, తరువాత జరిగిన ధ్యాన సందేశాలవల్ల సడలని విశ్వాసం (un-shakable faith) ఏర్పడింది. శ్రీ సత్యసాయిబాబా గారి ఒక పుస్తకం 'ప్రేమవాహిని' లో బాబా ఇలా తెలియజేస్తున్నారు.

“ఈ మానవ జన్మ పొందడం అనేది చాలా దుర్లభం. ఒడిదుడుకులు, కష్టాలు లేని జీవన ప్రయాణానికి, భగవంతుని నామస్మరణకు మించి, నమ్మతగింది మరొకటి లేదు. శ్రద్ధ, నమ్మకం లేకుండా దైవత్వాన్ని అనుభవించలేము (పొందలేము). కేవలం ప్రేమ ద్వారానే శ్రద్ధ వస్తుంది. శ్రద్ధ నుండే జ్ఞానం లభిస్తుంది. జ్ఞానం ద్వారానే పరా భక్తి ప్రవేశిస్తుంది. (పరాభక్తి = భగవంతుని భక్తిలో పూర్తి శోషణం, పూర్ణ విశ్వాసం, మరియు ప్రాపంచిక సౌఖ్యాలు, అనుబంధాలు, కోరికలను అధిగమించడం). పరా భక్తి ద్వారా పరమాత్మున్ని చేరుకోవడం సాధ్యమవుతుంది.

భక్తి వేదాంత స్వామి శ్రీ ప్రభుపాద గారి ఈశోపనిషత్ లోని నాల్గవ మంత్రంలో ఇలా ఉంది. ఊహల ద్వారా (Mental Speculation) దేవున్ని తెలుసుకోవడం మహా మహా తత్త్వవేత్తలకు కూడా సాధ్యం కాలేదు. ఆయన

తన భక్తుల ద్వారా తనయొక్క దయ (Mercy) అనెడి అమృతంద్వారా మాత్రమే తెలుసుకో బడుతున్నాడు." ఆమె విశ్వాసం కొన్ని కొన్ని సార్లు సడలిపోతుండేది. అప్పుడు ఒకరోజు ధ్యానంలో డాలి తాను అనుభవిస్తున్న వెన్నునొప్పి విషయంలో బాబా ఇలా అన్నారు. "శివాంగినీ, మెడిసిన్స్ కు పరిమితి ఉంది. కాని దైవసృష్టి అయిన ప్రాణశక్తికి పరిమితులు లేవు. నీ వెన్నుపూస సరిగా బలంగానే ఉంటుంది. నమ్మకం కలిగి ఉండు." నమ్మకాన్ని దృఢం చేసే, ప్రేరేపించే కొన్ని ఉటంకింపుల ను (Quotations) ఈ క్రింద ఇస్తున్నాము. వాటిని చదవండి.

భగవంతున్ని తెలుసుకోవడానికి 'నమ్మకం' అనేది ప్రాథమిక సూత్రం. (Faith is the a-b-c- of realization of God). - హజ్రత్ ఇనాయత్ Hazrath Inayat

నమ్మకం అనేది ... ఒక క్రియ. అది ఒక కోరిక, అదొక ప్రణాళిక, భవిష్యతులోకి దూసుకుపోయేలా చేసేది, ముందుకు ముందుకు, ఇంకా ముందుకు దూసుకుపోయేలా చేసేది, కాలం గుండా చొచ్చుకొని చివరగా పరమాత్ముని సన్నిధికి చేరవేసేది. ... Joanna Russ జోఅన్నా రస్

ఒకింత నమ్మకం నీ ఆత్మను స్వర్గానికి తీసుకెళ్తుంది. కాని చాలా నమ్మకం అనేది స్వర్గాన్నే ఆత్మ దగ్గరకు తెస్తుంది Dwight.L.Moody డ్వైట్.ఎల్.మూడీ

ఆధ్యాత్మిక విషయంలో 'నమ్మకం' అనేది మూలం. అనుమానం అనేది, ఆధ్యాత్మిక అనుసరణలను, అభ్యాసాల పునాదులను కదిలిస్తుంది. కాబట్టి దానిని త్యజించాలి. పూర్వీకుల, ప్రాచీనుల విజ్ఞానంపై విశ్వాసం కల్గి ఉండు; నీ చిన్న అతి చిన్న మస్తిష్కంతో వారి అంతర్ దృష్టి Intuitive మరియు వారి ఆవిష్కరణలకు వ్యతిరేక పడవద్దు. - శ్రీ సత్యసాయి బాబా.

## 2) హృదయం, మనస్సు యొక్క పవిత్రత (Purity of heart and Mind)

అంతర్గత అనుభవాల ప్రారంభంలో డాలి తానే ఎందుకు ఈ దివ్య అనుభవాలు పొందడానికి ఎంచుకోబడిందని అడిగింది. ధ్యాన విభాగంలో చెప్పినట్లుగా ఆమెనే ఎంచుకోవడానికి రెండు కారణాలున్నాయి. ఒకటి, ఆమె మనుస్సు యొక్క పవిత్రత. రెండోది, ఆమె చేసుకొన్న కూడబెట్టుకున్న కర్మల ఫలితాల మూలంగా. ఆ సమయంలో (Purity) పవిత్రత అంటే సరిగ్గా మాకు తెలియలేదు. తరువాత మేము బాబా 'సనాతన సారథి' , మరొకటి బుద్ధుని

అభిప్రాయాలకు సంబంధించినది చదువుతుంటే ఆ పదం యొక్క అర్థం బోధపడింది.

పవిత్రత గురించి బాబా ఇలా చెప్తున్నారు "మొదటి అవసరం మనిషికివ్వబడిన పంచేంద్రియాల స్వచ్ఛత - సరిగ్గా వినియోగించడం లోనే పవిత్రత అనేది ఉంది. పంచేంద్రియాలను సరియైన మార్గంలో వినియోగించనప్పుడు ఎన్ని పూజలు, ఎన్ని ధ్యానాలు ఎన్ని జపాలు చేసినా అవి వ్యర్థము. చెడు తలపులు, చెడు ఫీలింగ్స్ దృష్టిని కలుషితం చేస్తాయి. మంచి దృష్టి ఎంత అవసరమో మంచి వాక్కు కూడా అంతే అవసరం. పవిత్ర దృష్టి సహజంగా హృదయం పరిశుద్ధత వల్ల పవిత్రపు భాషణ నిస్తుంది. మానవుని ఉనికి కి అతని చర్యల్లో పరిశుద్ధత చాలా అవసరం. పవిత్ర దృష్టి వల్ల ఆలోచనల్లో పవిత్రత, భాషణలో పవిత్రత, పవిత్ర చర్యలు చేయడానికి దారి తీస్తాయి. 'Help ever Hurt never' should be the governing principle of daily life. ‘ఎప్పటికీ సహాయం చేస్తూనే ఉండు, ఎవ్వరినీ ఎప్పటికీ కష్టపెట్టవద్దు’ అనే సూత్రం నీ దినచర్యలను నియంత్రించే సూత్రంగా కావాలి. నీ పంచేంద్రియాలు ఎప్పుడైతే పరిశుద్ధం కాబడుతాయో అప్పుడు నీ అంతరాత్మలో దైవత్వం వ్యక్తమవుతుంది.

పవిత్రత అనే అంశంపై బుద్ధ భగవానుడు కూడా అలాంటి అభిప్రాయమే వెలిబుచ్చారు. 'సమ్యక్ దృష్టి 'ని (Right Vision = సరియైన దృష్టి) అలవరుచుకోవాలని చెప్పారు. దీనర్థం కళ్లను అన్ని రకాల విషయాల, వస్తువులను చూడటానికి వినియోగించకూడదని, ఒకరి దృష్టి ఎల్లప్పుడు పవిత్రంగా ఉంచుకోవాలి. మంచి దృష్టి మంచి ఆలోచనలకు, మంచి వాక్కుకు, మంచి చర్యలకు దారి తీస్తుంది.

ఆమె చేసుకొన్న ఏ కర్మల వల్ల ఆమెకు ఇంతటి అవకాశం లభించిందో మా కిప్పటి వరకు తెలియదు.

### 3. విలువలు (Virtues)

స్వప్న విభాగం లోని ఒక కలలో షిర్డి సాయిబాబా డాలిని 17 డాలర్లు తనకు బాకీ ఉందని అడిగారు. 17 డాలర్లు అంటే 17 విలువలను తాను శివరాత్రిలోగా అలవర్చుకోవాలని చెప్పారు. The same day, అదే రోజ డాలి Sai Baba Gita (Al drucker వ్రాసిన) లో 26వ అధ్యాయంలోని అంశం చదివింది.

“సూర్య కిరణం సప్తవర్ణాలను కల్గి ఉన్నట్లుగా పవిత్రజీవితం గడపటానికి కూడా ఏడు తలాలున్నాయి. ఆధ్యాత్మిక జీవితానికి కావలసిన సత్ప్రవర్తన నీతి నియమాలను అది పెంపొందిస్తుంది. దాని మొదటి తలం (Facet) 1) సత్యం (Truth), 2) మంచి గుణం (Good Character), 3) సత్ప్రవర్తన (Right Conduct), 4) ఇంద్రియ నిగ్రహం (Sense Control), 5) అదుపులో ఉంచుతూ జాగరూకతతో వ్యవహరించడం (Conscious living with emphasis on restraining one's desires), 6) త్యజించడం లేదా బంధాల నుండి దూరంగా ఉండటం (Detachment), 7) అహింస (Non- Violence). సరియైన జీవితం గడపడానికి ఈ సూత్రాలు వ్యక్తికి, సమాజానికీ శ్రేయస్సు కల్గించేలా ఏర్పర్చబడినవి. సమిష్టిగా వీటినే మనం ధర్మసూత్రాలుగా (నీతి సూత్రాలుగా) వ్యవహరిస్తున్నాము.” షిర్డీ బాబా డాలీని పదిహేడు విలువలు అడిగారు, అయితే ఈ పుస్తకం ఏడింటిని మాత్రమే వివరించింది.

భగవద్గీతలో 24 విలువల గురించి ప్రస్తావించడం జరిగిందని మేము ఒక మిత్రుని ద్వారా విన్నాము. నిశితంగా పరిశీలిస్తే విలువ సంఖ్య ఎంత అన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే నిర్వచించి విభాగాలుగా చేసి ఏకం చేసే సరికి ఆ విలువలు అలా రకరకాలుగా ఏర్పడినవే తప్ప సంఖ్య ప్రధానం కాదు.

‘సందేహనివారిణి' లో బాబా కొన్ని విలువల గురించి శ్రద్ధ వహించమన్నారు. “నాలుక చేసే ఈ నాలుగు పాపాల నుండి ఎల్లప్పుడూ దూరంగా ఉండు. 1) అబద్ధం విషయాలు మాట్లాడడం, 2) ఇతరుల గురించి చెడుగా మాట్లాడటం, 3) వెనుక తిట్టడం, 4) ఎక్కువగా మాట్లాడటం. అదుపు చేయడం మంచిది. ఈ నాలుగు ధోరణుల Tendencies ను నియంత్రించడానికి ప్రయత్నించడం ఉత్తమం.”

కొన్ని యోగాధ్యయన పుస్తకాలలో, మేము తెలుసుకొన్న దేమిటంటే, సాధకుడు మనస్సును అదుపులో ఉంచుకోవడానికి ‘యమ’ నియమాలు పాటించాలని. యమ అనగా అహింస, సత్యము, దొంగతనం చేయకుండా ఉండటం (Self Control-Continence) మరియు Gifts తీసుకోకుండా ఉండటం (Yogasutra of Patanjali II, 30).

'నియమము' లనగా బాహ్యాశుద్ధి, అంతర్శుద్ధి, సంతృప్తి, శారీరక సౌఖ్యాల అదుపు (Mortification), ఆధ్యాత్మిక గ్రంథపఠన, దేవున్ని ప్రార్థించుట అనునవి.

మేము డాలికి ఈ అంతర్గత అనుభవాల ద్వారా అసలు ఏమి జరిగిందో అది మరియు ఈ ప్రకటనలలో చాలా సారూప్యతను చూశాము. ఇక్కడ ఒక ముఖ్య విషయం చెప్పుకోవాలి. ఒకరోజు ఆగష్టు 1997 లో అనుకోకుండా తాను మాంసాహారం మానుకున్నది. బాబా పుస్తకంలోని ఈ స్టేట్మెంట్ ప్రభావమే అది. "నీ అలవాట్లకు మద్దతు ఇవ్వడానికి చంపడం అవసరమైతే, నీవు ఆ అలవాటును వదులుకోవాలి. "If supporting your habits requires killing then you must give up that habit". అయితే మా కుటుంబ స్నేహితులు, కుటుంబ సభ్యులు నమ్మలేదు. ఎందుకంటే ఈ వ్యక్తికి రకరకాల వంటలు వండడము, తినడము చాలా ఇష్టము. (Sea foods, Steaks, etc.,). అలాగే మాంసము తినడానికి, వండటానికి అడ్డు చెప్పేది కాదు. ఇది ఆత్మ నిగ్రహము కాదు. కాని ఆమె తన కోరికను నిజంగా కోల్పోయింది.

ఈక్రింద చెప్పబోయే అంశం ఏ పుస్తకంలోనిదో, రచయిత ఎవ్వరో గుర్తులేదు. దానిలో ఒక గద్యం excerpt ఇక్కడ ఇస్తున్నాము. "ఈ ప్రపంచంలోకి మనం ఒట్టి చేతులతో వస్తున్నాం. తదుపరి ఈ భౌతికప్రపంచంలో, జీవితంలో కోరికల వెంట పరుగెడుతూ అర్రులు చాస్తున్నాము. తిరిగి వెళ్లెటప్పుడు ఒట్టి చేతులతోనే వెళుతున్నాము. అయినప్పటికీ ఇహలోకంలో మరియు పరలోకంలో మనల్ని గట్టెక్కించే పరమాత్ముని వద్దకు చేర్చే విలువలు, ప్రేమ, 'భక్తి' అనేవాటిని కొద్ది మంది మాత్రమే ఆచరిస్తున్నారు."

"A.B.C. of Good Conduct" అని S. Arjun Raj గారు వ్రాసిన Poemను ఈ క్రింద ఇస్తున్నాము.

**A**dapt, adjust, accommodate.
సర్దుబాటు కావడం, అనుకూలత ఏర్పర్చుకోవడం.
**B**e good, do good, be kind, be compassionate.
మంచిగా ఉండు, మంచి చేయి, మంచినే చూడు, సానుభుతి కలిగి ఉండు
**C**ontrol anger by forgiveness and love.
క్షమాగుణం, ప్రేమ ద్వారా కోపాన్ని కంట్రోల్ చేయి.

**D**o to others as you would wish them do to you.
ఇతరులు మీకు ఎలా చేయాలని మీరు కోరుకుంటున్నారో అదే వారికి చేయండి.

**E**nvy not others
ఇతరులను చూసి ఎప్పుడూ అసూయ చెందకు.

**F**orget and forgive. క్షమించు, మర్చిపో, ద్వేషించకు.

**G**ive, give. This is the Secret of abundance.
ఇవ్వండి, ఇవ్వండి. ఇది సమృద్ధి యొక్క రహస్యం.

**H**ate sin, but not the sinner.
పాపాన్ని ద్వేషించండి, కానీ పాపిని కాదు.

**I**ndustrious nature destroys evil tendencies.
శ్రమించే స్వభావం చెడు ధోరణులను నాశనం చేస్తుంది.

**J**ealousy is canker, therefore kill jealousy.
అసూయ అనేది ఒక పుండు, కాబట్టి అసూయను చంపండి.

**K**eep company with good virtuous people.
ఎల్లప్పుడూ సజ్జన సాంగత్యాన్ని కలిగి ఉండు.

**L**ove all, love the Lord in all.
అందరిని ప్రేమించండి, అందరిలో ఉండే దేవున్ని ప్రేమించు.

**M**orality is the gateway to eternal bliss.
'నీతి' అనేది శాశ్వత ఆనందానికి పెద్ద ప్రవేశ ద్వారము.

**N**ever insult, backbite or vilify.
ఎవ్వరినీ అవమానించవద్దు. వెనుక తిట్టవద్దు లేదా దూషించవద్దు.

**O**bedience is a greater virtue than reverence.
గౌరవం కంటే విధేయత గొప్ప విలువ.

**P**urity leads to god-realization, therefore be pure.
పవిత్రత దేవున్ని తెలుసుకోవడానికి దారి తీస్తుంది. కాబట్టి పవిత్రంగా ఉండు.

**Q**uench your spiritual thirst by reading scriptures.
ఆధ్యాత్మిక దాహాన్ని పవిత్ర గ్రంథాలను చదివి తీర్చుకో.

**R**eturn good for evil.
నీకు జరిగిన చెడుకు మంచిని ప్రతిఫలంగా ఇవ్వు.

**S**hare what you have with others.
మీ వద్ద ఉన్న వాటిని ఇతరులతో పంచుకోండి.

**T**ruthfulness is a fundamental virtue.
సత్యమే ప్రాథమిక నీతి సూత్రము.

**U**nite, co-operate and collaborate.
కలసి ఉండు, సహకరించు, కలసి పనిచేయు.

**V**irtues are the ornaments that adorn life.
సద్గుణాలు జీవితాన్ని అలంకరించే ఆభరణాలు.

**W**ander not in sensual pleasures.
ఇంద్రియ సుఖాలలో సంచరించవద్దు.

'**X**amine your heart and remove all evil traits.
మీ హృదయాన్ని పరిశీలించండి మరియు అన్ని చెడు లక్షణాలను తొలగించండి.

**Y**ield not to temptations.
ప్రలోభాలకు లొంగకండి.

Zealously endeavour to be simple and humble.
ఉత్సాహంగా ప్రయత్నించి, నిష్కపటంగా, వినయంగా ఉండు.

## 4. తల్లిదండ్రులుగా మన బాధ్యత (Parenting)

బాబా ఆడియో సందేశాల నెన్నింటినో డాలి విన్నది. ఆ సందేశాలలో బాబా ఇలా చెప్తున్నారు. "ప్రతి ఒక్కరిలో దైవత్వపు మెరుపు (అంశము) ఉంటుంది. కుటుంబాన్ని దేవునిగా చూడండి."

జనవరి నెలలో ఒకరోజు డాలి ధ్యానం చేస్తుండగా బాబాను ఇలా అడిగింది. "బాబా, నా నుండి పిల్లలు దూరంగా ఉన్నప్పుడు వాళ్లేమి చేస్తున్నారో, నేను చెప్పిన భోదనలు పాటిస్తున్నారో, లేదోనని తెలుసుకోవాలనుంది. వారిని మంచి మార్గంలో నడిపించడానికి వారిని గమనించే శక్తిని నాకు ప్రసాదించండి". దీనికి బాబా స్పందించి, 'Tender Saplings' అనే పుస్తకంలోని ఒక అధ్యాయం చదవమని చెప్పారు. "పిల్లల్ని చెడు మార్గం నుండి తప్పించి, మంచి మార్గంలో నడిపించడానికి నీవు వారిపట్ల సానుభూతిగా ఉండు. వారిలో ఖచ్చితంగా దైవత్వపు అంశం ఉందని మరిచిపోవద్దు. దేవుడు మరియు మంచితనం అనే అంశం గురించి వారికి చెప్పు. ప్రేమతో వారికి డ్యూటీ గురించి, క్రమశిక్షణ గురించి చెప్పు. పిల్లలు మంచినీ, చెడునూ రెండింటినీ స్వీకరించగలరు. వారిని సన్మార్గంలోకి మళ్లించే

ప్రయత్నం చేయి. తప్పు, ఒప్పులను విచక్షణను వారికి బోధించు. మంచి సహచర్యం, స్నేహం గురించి వారికి తెలియచేయి. పెద్ద పెద్ద భావాలను, సంక్లిష్ట భావాలను వారికి అర్థం చేయించే ప్రయత్నం చేయొద్దు. వారికి చిన్న చిన్న ప్రయోగాత్మకమైన ఐడియాలను, నీ ప్రేమ, సత్ప్రవర్తనలతో, మిమ్మల్ని మీరే ఉదాహరణగా తీసుకొని వారికి మంచి గురించి బోధించండి.... వాళ్లు మీ సలహాను అర్థం చేసుకుంటారన్న విషయం నీవు నమ్మాలి".

## 5. ధ్యానం (Meditation)

Sadguru Saint Keshavadas గారి "GAYATRI the highest Meditation" అనే పుస్తకంలో ధ్యానం గురించి చాలా అందంగ వర్ణించబడి ఉంది.

ధ్యానం అన్నది గాఢ ఏకాగ్రత. అది దేవునిపై ఏకాగ్రతను నిలిపే ఆధ్యాత్మిక శిక్షణ. అంతులేని అగాధం యొక్క లోతు తెలుసుకునే, కొలిచే సాధనమే ధ్యానం."

మానసిక శక్తులను ఒకచోట కేంద్రీకరించి, ఒక మంత్రంపై కాని, ఒక ఆలోచనా శక్తిపై గాని కేంద్రీకరించి తన యొక్క రహస్యాన్ని అదే వెల్లడి చేసే వరకు కొనసాగే ప్రక్రియ ధ్యానం.

Meditation is the Science of realization. అది దేవునితో సంగమం చేసే ప్రక్రియ. హృదయాంతరంలో పరమ సత్యం తెలుసుకోవడానికి చేసే అన్వేషణయే ధ్యానము. దేవున్ని ధ్యానవస్తువుగా చేసుకొనే భక్తిపూర్వక నివేదనయే ధ్యానము, ధ్యానం అనేది విశ్వాత్మ, సార్వత్రిక ఆత్మను గ్రహించడానికి మరియు చేరుకోవడానికి వ్యక్తిగత ఆత్మ యొక్క పోరాటం. దివ్యకాంతి ప్రవాహం మనలో ప్రవేశించటానికి, మనము సన్నద్ధులం కావటానికి మనం చేసే చర్యే ధ్యానము, విచక్షణతో కూడిన ఆత్మ శోధనయే ధ్యానము. విశ్వ చేతనమను సముద్రంలోకి దూసుకుపోయే చర్యయే ధ్యానము; విముక్తికి ద్వారమే ధ్యానము; ఆధ్యాత్మిక సోపానంలో అతి ఉన్నత మెట్టే ధ్యానము; ధ్యానం జ్ఞానం వైపు మళ్లిస్తుంది. జ్ఞానం ప్రేమకు దారి తీస్తుంది. ప్రేమ దేవునితో ఐక్యమవుటకు దారి తీస్తుంది."

తన అంతర్గత అనుభవాలు అద్భుతాలతో ప్రారంభం అయినవి. కాని అసలైన ఆధ్యాత్మికత, ఆనందము అనేవి కేవలం ధ్యానంలో లభించినవి. ఒకరు తన స్వభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేనిదే ఆధ్యాత్మికతను పొందలేరు. మనస్సు పరిపరివిధాలా అంతటా ప్రయాణిస్తుంటుంది. ఏకాగ్రతను నిలిపే ప్రక్రియ ధ్యానము. ధ్యానంవల్ల మనస్సు బుద్ధి పవిత్రంచెంది, వికాసం పొందుతాయి. ఈ అంశంపై ఆమెను శ్రీ సత్యసాయి బాబా 'ధ్యాన వాహిని' ఉపన్యాసానికి తీసుకువెళ్లారు, అందులో బాబా చెప్తున్నారు. “ధ్యానం ప్రకృతి శాస్త్రానికి (Science of Nature) వేదాంత శాస్త్రానికి కట్టుబడి ఉంది. ఈ రెండూ ఒకే ఒక విషయంలో విభేదిస్తాయి. ప్రకృతి విద్యార్థులు జీవితంలోని వస్తువులలో మునిగిపోతారు. వేదాంత అభిలాషులు జీవితం యొక్క పరమ సత్యం అన్వేషణలో మునిగిపోతారు. అయితే మనిషి ఈ రెండింటికి కట్టుబడి ఉన్నాడు. ప్రకృతికి ఈ ప్రాపంచిక కోర్కెలతో సంబంధం ఉంది. వేదాంతం ఆత్మస్వరూపం. మనిషి తన జీవితాన్ని బాహ్యంగా, అంతర్గతంగా రూపాంతరం చెందించుకోవాలంటే... ప్రకాశవంతం చేసుకోవాలనుకుంటే..,ధ్యానమే సరియైన ఉత్తమ ఆధ్యాత్మిక శిక్షణ”.

ధ్యానంలో సందేశాలను, దేవుడి ఆలోచనలను స్పష్టంగా వినడంతో ఆమె మరియు మేము రకరకాల ఆలోచనల్లో పడిపోయాము. మాటలను విన్నప్పుడు దిగ్భ్రాంతికి (షాక్) గురయ్యాము. వెనువెంటనే అపనమ్మకం; మళ్లీ నమ్మకం; అప్పుడే భయం; అప్పుడే గందరగోళం, ఆందోళన, ఆతృత ఇలా ఎన్నెన్నో రకరకాల ఫీలింగ్స్ మధ్య ఆ దివ్యవాణి, దివ్యసందేశాలతో ప్రారంభమయింది ధ్యానం. మా ఆందోళనలు మరియు ప్రశ్నలకు పుస్తకాల ద్వారా జవాబులు దొరికాయి.

భగవద్గీతలో ఇలా చెప్పబడి ఉంది, "ఎవరైతే అంకిత భావంతో, ప్రేమతో సేవచేస్తారో వారు తమ అంతరంగమందున్న పరమేశ్వర స్వరూపంచే నడిపింపబడుతారు. సాక్షాత్తు పరమాత్ముడే అతనికి ఆధ్యాత్మిక గురువై, హృదయనివాసియై తన ప్రియమైన భక్తునికి మార్గదర్శకత్వం వహిస్తూ, మెల్లమెల్లగా తనను చేరుకొనే దారి సూచిస్తాడు.”

—- From Krishna. vol.2 - Swamy Prabhupada.

“వేదాలు ప్రకృతి మరియు విశ్వం యొక్క శాస్త్రంగా, ఒక సేంద్రియ మొత్తం, సజీవ సోపాన క్రమం వలె, గత విశ్వం నుండి ఉన్నతమైన జీవులచే భావించబడిన

రూపొందించబడిన ఒక శాస్త్రం (వేదం). వేదాలు ప్రాచీన కాలంనాటి ఋషులు, తపో సంపన్నులు మరియు ఆధ్యాత్మిక పురుషులచే రచింపబడిన సమస్త సృష్టి విశ్వ, విజ్ఞాన శాస్త్రం. వేదాలు గురు పరంపరచే, ఆచార్యత్వంచే రాబోవు తరాలకు ప్రసాదించబడిన అమృత భాండాగారాలు."

"విశ్వంయొక్క మరియు వ్యక్తుల క్రమాభివృద్ధి దశలోను తరువాత తరాలకు సహాయకారిగా మార్గదర్శకత్వం వహించి, వారి అభివృద్ధి పెరుగుదలకు దోహదపడే అవకాశం ఉండే సమయం లేకపోయేది. అలా అనీ తరువాత తరాలవారికి మార్గదర్శకత్వం వహించడానికి ఆ మహానుభావులు ఈభౌతిక ప్రపంచంలో ఎల్లప్పుడూ జీవించి ఉండాల్సిన అవసరం లేదు. వాస్తవంగా ముందుతరాల ఉపాధ్యాయులు మార్గదర్శక నాగరికతా వ్యవస్థాపకులూ అయిన ఆ అధి భౌతిక ఉనికి కలిగిన (Super Physical Entities) ఆధ్యాత్మిక తపోసంపన్నులు, మహాఋషులే వేద విజ్ఞానాన్ని ముందుతరాల వారికి అందించారు."

"వారి అపార అనుభవంతో వారి మనస్సులో ఉదయించిన ప్రేరణా ప్రకాశంచే తరువాత తరాలను ఉత్తేజపరిచారు. పాలీ భాషలోని పుస్తకాలలో బుద్ధుడి దినచర్యలో భాగంగా భారతదేశంలోని ఆధ్యాత్మిక పురుషులలాగ మనము ప్రాతఃకాలంలో బ్రహ్మముహూర్త సమయంలో (తెల్లవారుఝామున 3 నుండి 5 గంటల వరకు) నిద్రనుండి మేల్కొనాలని, అప్పుడు కనిపించని ప్రపంచానికి, కనిపించే ప్రపంచానికి మధ్యన ముసుగు తెర చాల పలుచనగా ఉంటుందని వివరించబడింది. (జె.ఎస్. హోలాండ్ పరిభాషలో.. ప్రొఫెసర్ హెడ్డింగ్టన్ చే చెప్పబడిన (Seen and the unseen World, I 44 - 55) ఆ సమయంలో ఆ దివ్యపురుషుడు తన మనోనేత్రంతో (Buddha Eye) ఈ ప్రపంచాన్ని పరికించి ఆధ్యాత్మిక జ్ఞానవిస్తరణకై సముపార్జనకై ఎదురు చూస్తున్న వారికి తన ఆలోచనలను వారికి పంపి వారిలో నిద్రాణమై ఉన్న ప్రేరణ వెలికి తీస్తాడు. ఈవిధంగా వేదాలను అనుసరించువారు "ఏదో కన్పించని ఆధ్యాత్మిక, ఆధిభౌతిక శక్తులచే ప్రేరేపింపబడ్డాయి." అని అంటారు. ఆధ్యాత్మిక రూపాలు ఎక్కడో సుదూరాన తమ ఉనికి చాటుకుంటూ ఉండవచ్చు. కొన్ని రూపాలు ఈ ప్రపంచంలో లేకయే తమ అధిభౌతికత్వాన్ని నిరూపించుకుంటాయి." జగదీష్ చంద్ర ఛటర్జీ రచించిన "వేదాస్ యొక్క జ్ఞానం (wisdom of the Vedas") పుస్తకంలో ఈ విధంగా వివరించబడింది.

ఆమె ధ్యానంలో మొదటి నుండి నీలి కాంతిని చూసింది, సత్య సాయి స్పీక్స్ పుస్తకం ధ్యానం అధ్యాయంలో pg 254 ఇలా వివరించబడింది. "కాంతి గొప్ప శుద్ధి పరికరం, ఎందుకంటే అది మొత్తం చీకటిని తొలగిస్తుంది! కాంతి అన్ని అవయవాలను మరియు ఇంద్రియాలను శుద్ధి చేస్తూ, శరీరం గుండా ప్రయాణించేలా చేసి, హృదయ కమలంలో అమర్చబడి, అందులో ఏకాగ్రత కోసం భగవంతుని స్వరూపం యొక్క మానసిక ఆలోచన చిత్రాన్ని ప్రతిష్టించవలసి ఉంటుంది, ఇది ధ్యానానికి దారి తీస్తుంది మరియు చివరికి సమాధికి (సూపర్ కాన్షియస్ ఆనందం యొక్క స్థితి)."

అంతర్గత అనుభవాల యొక్క అన్ని దశలలో, ఆమె ఎప్పుడు నిద్రలోకి వెళ్లినా, చాలా సార్లు ఏదో అంతర్గత అలారం ఆమెను పొద్దున్నే నిద్రలేపింది. కొన్ని సార్లు తన చెవిలో ఎవరో గుసగుసలాడుతూ "శివాంగిని నిద్ర లేవు" అని అనిపించేది. మరి కొన్నిసార్లు ఆమె మేల్కొన్నప్పుడు తన మనస్సులో (రేడియోలో లేదా ఏదైనా గదిలో కాదు) భజనల ట్యూన్ లేదా పదాలు ప్లే (play) అవుతున్నదని గ్రహించింది. ఆమె నిజంగా ఆ సంగీతానికి మేల్కొంటోంది. ఒక పుస్తకంలో ఆమె ధ్యానం చేయడానికి ఉత్తమ సమయం తెల్లవారుజామున 3 మరియు 5 గంటల మధ్య నిశ్శబ్ద గంటలు అని చదివింది. వేదాలలో ఈ సమయాన్ని బ్రహ్మ ముహూర్త సమయంగా పేర్కొంటారు.

## ధ్యాన పద్ధతులు Methods of meditation

ఆమె ఇంతకు ముందు చేసిన ధ్యాన పద్ధతి మరియు ప్రస్తుతం చేస్తున్న ధ్యాన పద్ధతిలో చాలా తేడాలున్నాయని గమనించింది. ధ్యానంలో అనుసరించాల్సినవి, అనుసరించకూడనివి కూడా కొన్ని నియమాలున్నాయని తాను తెలుసుకున్నది. కాని వాటిని ఒక అర్థవంతమైన మార్గంలో తెలియ చేయలేక పోతున్నాము.

ఈ పుస్తకం వ్రాస్తుండగా మాకు, "Meditation and Spiritual Life ధ్యానం మరియు ఆధ్యాత్మిక జీవితం" అనే పుస్తకం యొక్క సహాయం చాలా లభించింది. అందులోని విషయాలను సంక్షిప్తంగా ఇస్తున్నాము.

## i) All concentration is not meditation

ఏకాగ్రత అంతా ధ్యానం కాదు : మననుండి బహిర్గతమయ్యే వాసనలను Tendencies ను కంట్రోల్ చేసి మనస్సు ఒక ప్రవాహ ధారలా దేవున్నే చూస్తూ పోయేదే అసలైన ధ్యానం. ఒట్టి ఏకాగ్రతలో ఏలాంటి ఆధ్యాత్మిక విలువలు లేవు.

## ii) క్రమశిక్షణ అవసరం Need for discipline

ఒక క్రమపద్ధతి అవసరం : ఊగిసలాట ఏదీ లేకుండా ఒకే మార్గాన్ని దశలవారీగా step by step అనుసరించు. శ్రద్ధ, ఆసక్తి, పట్టు వదలని, సడలని దీక్షతో ఒకే ఒక మార్గంలో పయనించడం అవసరం.

## iii) మనస్సు యొక్క శుద్ధి అవసరం Need for purification of mind

మనఃశుద్ధి యొక్క ఆవశ్యకత : నీ మనస్సులో నెలకొన్న మలినాలను తీసివేయకుండా ధ్యానం ప్రారంభించినట్లయితే దేవుని మీద కంటే ఆ మలినాల మీదే నీ ధ్యాస ఎక్కువై నీవు ధ్యానం చేయలేకపోతావు. ఉన్నతమైన ఆలోచనలకు ఉన్నత కేంద్రాలు centers వికసించాలి. ఇక్కడే 'మంచి పని' మరియు 'ప్రార్థన' యొక్క ప్రాముఖ్యత అవసరమవుతుంది.

## iv) భంగిమ Posture

ఆసనం : స్థిరమైన భంగిమ, హాయిగా ఉండే ఏ ఆసనమయినా సరేనంటున్నారు పతంజలిగారు. ఏదైనా పద్మాసనం కొద్ది తేడాలతో ఎన్నో పుస్తకాలలో వివరించబడినది. (ఫిబ్రవరి 3 నాటి ధ్యానంలో డాలి వెన్ను నొప్పి గురించి మాట్లాడుతూ తలను, వెన్నును నిటారుగా ఉంచాలని బాబా సూచించారు.)

## v) ఛందోబద్ధమైన శ్వాస Rhythmic Breathing

క్రమబద్ధ శ్వాస : మనస్సుకు, శ్వాసకు పరస్పర సంబంధం ఉంది. సాధారణ క్రమబద్ధ శ్వాసను తీసుకుంటూ, నీ మనస్సుకు నీవు సలహాలు ఇస్తూ పోవాలి. "శాంతిని శ్వాసించు, మానసిక సంఘర్షణలను వదిలేయ్, ధైర్యాన్ని బలాన్ని శ్వాసించు, బలహీనతలను, భయాన్ని వదిలిపెట్టు, పవిత్రతను శ్వాసించు, అపవిత్రతను వదిలిపెట్టు, నిన్ను నీవు పవిత్రతతో నింపుకో."

**vi) ధ్యాన విషయాలు** :

ధ్యానానికి ఒక ఖచ్చితమైన ధనాత్మక, ఆధ్యాత్మిక విషయాలు కావాలి. (ఒకసారి డాలి చంద్రుని పై ధ్యానం నిలుప బోతే, “శివాంగినీ, అది ప్రకృతి, అది ప్రకృతి" అని బాబా తెలియజేస్తూ, ధ్యానం చేయాల్సింది బ్రహ్మన్ పై గానీ, ప్రకృతిపై కాదని గుర్తు చేశారు.)

**vii) స్పృహా కేంద్రం Center of Consciousness**

చైతన్య కేంద్రము : తల, హృదయం రెండూ చాలామందికి సురక్షిత స్థానాలు, హృదయానికి దిగువ కేంద్రాలపై ధ్యానం నిపుణుల సలహా లేనిదే చేయరు.

చైతన్య కేంద్రాల గురించి ఈ పుస్తకం చాలా స్వల్పంగా వివరించడం జరిగింది. కాని ధ్యానంలో బాబా నుండి ఆమె వాటి గురించి చాలా ఎక్కువ వివరాలను తెలుసుకుంది. మన శరీరంలో ఏడు చక్రాలుంటాయని నేర్చుకొన్నది. తాను ఒకానొక పుస్తకంలో పేరు జ్ఞప్తిలో లేదు కానీ అందులోని విషయాలను కాపీ చేసిన పేజీ ఉంది. అందులో చక్కగా వర్ణించబడిన వర్ణనను చదివింది. అందులోని భాష బాబా ఉపయోగించినట్టుగానే ఉంటుంది. అందులో ఇలా వ్రాసి ఉన్నది “ఫిబ్రవరి 3,1998 బాబా Equal Mindedness "సమదృష్టి కలిగిన మనసు లేదా భావం" పై గురించి బాబా డాలికి చెప్తూ, ఒక మెడిటేషన్ పద్ధతి ఆమెకు చెప్పాడు. ఆ పద్ధతి వల్ల మానసిక సంఘర్షణలను, డిస్టర్బెన్స్ ను అధిగమించవచ్చునని తెలియచేశారు. ఆ పద్ధతి ఉపయోగించేటప్పుడు పరమశివుని ధ్యాన ఆసీన చిత్రాన్ని ఊహించుకొని పదుపైన కొనలు కలిగిన ఒకచక్రాన్ని పరమశివునికి తగలకుండా చుట్టూ త్రిప్పమని చెప్పారు.”

బాబా ఇలా అంటున్నారు "ముందుగా నీవు బాహ్య ప్రపంచం వల్ల ఘర్షణ చెందవద్దు. ప్రారంభంలో అలికిడిని (disturbances) అదుపు చేయాలనుకున్నప్పుడు ఈ తీవ్ర ధ్యానం పద్ధతి నీకు సహకరిస్తుంది. అప్పుడు నీ హృదయం చక్రంనుండి ఊర్ధ్వముఖంగా, మరియు అధోముఖంగా శుద్ధిచేసే మకరంద ధార నీ శరీరంలోని అన్నిభాగాల గుండా ప్రహవిస్తుంది"

స్వామి నిఖిలానంద గారు "Self knowledge" అనే పుస్తకంలో ధ్యానంలో గల రకాల గురించి ఇలా తెలియజేస్తున్నారు. "ధ్యానంలో రెండు రకాల ధ్యానం పద్ధతులున్నాయి”.

**a) వస్తు రూప ధ్యానం (objective meditation)**

ఇది రెండు రకాలు. i) శబ్దరూప (Sound Symbol) ధ్యానం ii) ప్రతీక (Form Symbol) ధ్యానం. ఉదాహరణకు "ఓమ్ సచ్చిదానంద బ్రహ్మ" లేక "ఓం సచ్చిదేకం బ్రహ్మ" అని ఉచ్ఛరిస్తూ, రిపీట్ చేయడం ఉంటుంది. ప్రతీక ధ్యానంలో సాధకుడు ఒక వస్తువుపై దృష్టి ఉంచి ధ్యానం చేస్తాడు.

**b) ఆత్మాశ్రయ ధ్యానం (subjective meditation)**

“ఈ ధ్యానంలో ప్రాథమిక దశను 'సవికల్ప' అని వ్యవహరిస్తారు. ఇక్కడ సాధకుడు ధ్యానంలో ధ్యాన వస్తువుపై స్పృహను కలిగి ఉంటాడు. క్రమక్రమంగా రాను రాను సాధకుడు ధ్యానంలో లీనమైనప్పుడు సమస్త బాహ్య ప్రపంచం అదృశ్యమై సాధకునితో ఒకటై పోతుంది. ఈ స్థాయిని నిర్వికల్ప అని వ్యవహరిస్తారు.”

“ఆత్మాశ్రయ ధ్యానంలో ఒక ఆదర్శమును తనలోనే ఎంచుకొని ధ్యానిస్తాడు. హృదయం ధ్యానానికి సరియైన స్థానమని అంటారు. ధ్యానంలో కాస్త అభివృద్ధి చెందిన సాధకులు ఎవ్వరైనా "హృదయం" అనగా భౌతిక అవయవం కాదని, అది బుద్ధి లేక Intellect అని గుర్తిసార్తు. ఈ స్థాయిలో ధ్యానం భౌతిక స్థాయి నుండి మానసిక స్థాయికి చేరుతుంది.

**ధ్యానంలో అవరోధాలు**

ధ్యానంలో అవరోధాలు ఎన్నో విధాలుగా కలుగజేయబడినా కేవలం రెండే. 1) ఆవరణం (ముసుగు, కప్పబడడం) 2) విక్షేపం (చెదిరిపోవడం).

“ఏ వ్యక్తి అయినా సరియైన శిక్షణ, సంసిద్ధత లేకుండా ధ్యానంలో కూర్చొని సాధన చేయడానికి ప్రయత్నం చేస్తూ, తనలోని ఉన్నతస్థాయి కదలికలను గమనించే ప్రయత్నంచేస్తే అతడు నిద్రలోకయినా జారుకుంటాడు లేకపోతే మనస్సు చెదిరి అటూ, ఇటూ తిరుగుతుంది. అయితే సాధకుడు స్పృహలో తీవ్రంగా నిలిచి నిద్ర పోకుండా, చెదరకుండా ప్రయత్నం చేస్తే ఖచ్చితంగా

అతడు తనలోని 'ఆత్మ' యొక్క గొప్ప, సూక్ష్మమైన కదలికలకు స్పష్టంగా స్పందిస్తాడు. ఆత్మయొక్క Gentle Whisper 'సూక్ష్మ గుసగుసలు' వినగలుగుతాడు". జె.సి. ఛటర్జీ (Wisdom of Vedas).

శివరాత్రికి ఒకటి రెండు రోజుల ముందు ఆమె ధ్యానంలో బాబా చెప్పారు "నీలోని మలినాలు, అన్ని రకాల సంఘర్షణలు, సంస్కారాలు అన్నీకూడా శివరాత్రిలోగా నాచే శ్రద్ధ వహించబడుతాయి. శివరాత్రి తరువాత నీవు ఉన్నత స్థాయికి ఎదిగి, జ్ఞానాన్ని పొందుతావు. అలాగే నీవు divine time concept 'దైవిక సమయ భావన' అంటే ఏమిటో అర్థం చేసుకుంటావు."

చాదాపు రెండు నెలల తరువాత "మనస్సు మరియు దాని నియంత్రణ Mind and Its control" స్వామి బుద్ధానందగారి పుస్తకంలో ఈ విషయం చదివింది. "ధ్యానంలో కలిగే Distractions (చెదిరిపోవడం) మనస్సులోని ఉపచేతన స్థితిలో (Subconscious State లో) నుండి వచ్చే శక్తులవల్ల కలుగజేయబడుతాయి. Subconscious ఉపచేతన స్థాయిలో సంస్కారాలు, గత స్మృతులు, లక్షణాలు (Tendencies) ఉంటాయి. సంస్కారాలను ఆత్మపరిశీలన చేసుకోవడం వాటిని Subconscious ఉపచేతన స్థాయిలోనుండి ఏరి పారేయడం అనేది ధ్యానానికి సరియైన తయారి".

## 6) సద్గురువు

ఒక మంచి ఉపాధ్యాయుడు కాని, ఆచార్యుడు కానీ లేకుండా ఏ విషయాన్ని మనం సరిగ్గా నేర్చుకోలేము. ఇదే విషయం ఆధ్యాత్మిక విషయాలకు కూడా వర్తిస్తుంది. పవిత్ర గ్రంథాలలో 'గురువు' యొక్క ప్రాముఖ్యత గురించి నొక్కి చెప్పడం జరిగింది. ప్రారంభంలో ఆమె మిత్రురాలు ఎమ్ మరియు ఆమె భర్త ఒక సరియైన ఆధ్యాత్మిక మార్గాన్ని ఎన్నుకోవాలని సలహానిచ్చారు. ఒక గురువు మంత్రోపదేశం అవసరమని వాటిని ఆమె పాటించాలని వాళ్లు సూచించారు. ఆ సమయంలో గురువు యొక్క ఆవశ్యకతపై గాని, మంత్రాలపై గాని ఆమెకు ఆసక్తి (ఇంట్రెస్ట్) లేకున్నది. ఆమె ఏమీ ఆశించకుండానే చాలా అద్భుతాలు, వాటంతటవే జరుగుతున్నాయి. ఆమెకు ఏ ఆధ్యాత్మిక లక్ష్యం కాని, ఆసక్తి గానీ లేకపోవడంవల్ల, గతంలో అవన్నీ ఒక తంతుగా, మోసంగా భావించడం వల్ల , వాటికి దూరంగా ఉంటూ వచ్చేది.

కాని తనకు గురువు ఉన్నారని గ్రహించడానికి ఆమెకు ఎక్కువ సమయం పట్టలేదు, సత్యసాయి బాబా రూపంలో ఉన్న భగవంతుడు ఈ అంతర్ గురువు, అతను ఆమెను అక్షరాలా చేయి పట్టుకుని మార్గదర్శకత్వం వహించి ఆధ్యాత్మిక మార్గం విషయాలపై దశలవారీ సూచనలు ఇస్తున్నారు.

ధ్యానంలో, పుస్తకాలలో బాబా తనకు మార్గదర్శకత్వం వహిస్తుంటే చాలా ఆనందంతో చాల విలువైనదిగా స్వీకరించింది. ఇటీవలే బాబా గారి 'సందేహ నివారిణి' అనే పుస్తకములో 'గురువు'కు సంబంధించి కొన్ని విషయాలను చదివి అవి తనకు వర్తిస్తాయని తెలుసుకున్నది. అక్కడ ఇలా వ్రాసి ఉంది. "పవిత్ర గ్రంథాలను (Scriptures) చదువు, వాళ్లు సూచించిన మార్గంలో నడిచి అనుభవాన్ని గడించు, పరమాత్మునిపై ధ్యానం చేసి, ఆ పరమాత్మయే నీ గురువుగా భావించు, అప్పుడు అవే పుస్తకాలు నీకు గురువుగా సహకరిస్తాయి. గురువు దేనికోసం? దేవునిపై మనస్సు లగ్నం చేయడానికే గురువు. పరమాత్మున్నే గురువుగా భావించి, సడలని ప్రేమతో నీవు సాధన చేస్తే సాక్షాత్తు పరమాత్ముడే నీకు గురువై నీకు ఉపదేశాన్నిస్తాడు. ఇలా కాకపోతే నీ సాధన ఫలితం వల్ల నీకొక మంచి గురువు దొరకనూ వచ్చు."

## 7. ధర్మం

ధ్యానంలో బాబా డాలిని తన సాధనంగా మారి ధర్మాన్ని స్థాపించటంలో, చాలామందికి శాంతి, ఆనందం, విముక్తి లభించడానికి కారణం కావాలని అడిగారు. తాను ఎప్పుడు, ఎలా అలా ఉపయోగ పడగలదో ఆమెకు అర్థంకాలేదు. తాను ఒక అనుభవం లేని సాధనం కాబట్టి, తానెలా ఆ బాధ్యతను మోయగలనని అనుకొన్నది. "నాకే ధర్మసూత్రాలు తెలియవు. ఇక నేనేం బోధించగలను". అని అడిగింది. ఈ మహా యజ్ఞానికి ఆమెకు అనేక విధాలుగా సహాయం మరియు మార్గదర్శకత్వం వచ్చింది.

కొన్ని కొన్ని సందర్భాలలో బాబా ఆమెకు ఫలానా వాళ్లకు ఫోన్ చేయమనీ, ఫలానా వాళ్లతో మాట్లాడమనీ, ఫలానా వాళ్లకి లెటర్ వ్రాయమని, ఫలానా వాళ్లకి సలహా ఇవ్వమని ఫలానా వాళ్లనుండి దూరంగా ఉండమని చెప్పేవారు.

ధర్మంపై ఆమె సమిష్టిగా సద్గుణాలను ధర్మం (ధర్మ ప్రవర్తన)గా సూచిస్తుందని తెలుసుకున్నది. తరువాత బాబా యొక్క "ధర్మ వాహిని" పుస్తకానికి దారితీసింది, అందులో ధర్మం అంటే ఏమిటి? ఒక దేశానికి గానీ,

సమాజానికి గాని అదేలా పరిమితం కాదో, ఏ మతానికి కానీ, కులానికి కానీ పరిమితం కాదో వివరించబడి ఉంది. అది ప్రపంచమంతటా మానవులందరికీ శ్వాసగా చెప్పబడింది.

ధర్మం వివిధ రూపాలలో వ్యక్తపరచబడినది. గృహస్థుల ధర్మం, స్త్రీల ధర్మం, పురుషుల ధర్మం, విద్యార్థియొక్క ధర్మం, ఉపాధ్యాయుని ధర్మం, కులము యొక్క ధర్మం, త్యాగి (Renunciate) యొక్క ధర్మం మొదలైనవి. ఈ రూపాలన్నీ వాస్తవానికి ఉన్నాయి. వివిధ ప్రయోజనాల కోసం ఆత్మ ధర్మాన్ని విభజించారు. అవన్నీ తమ తమ పరిధిలో ముఖ్యమైనవి అయినప్పటికీ, అంతర్గత ప్రాథమిక ఆత్మ ధర్మం యొక్క పూర్తి జ్ఞానం స్పృహతో వాటిని అనుసరించాలని చెప్పబడి ఉంది.

ధర్మాన్ని పునరుద్ధరించడానికి మనిషి అరిషడ్వర్గమనే మృగాన్ని నరికి వేయాలి. అవి కామ, క్రోధ, మధ, మోహ, లోభ, మాత్సర్యాదులను కలుగజేస్తుంది, వాటి లాగడం ద్వారా అతన్ని విపత్తు వైపు నడిపిస్తుంది. కనుక వాటి నుండి మనిషి బయటపడటం వల్ల ధర్మం పునరుద్ధరించబడుతుంది.

అదే పుస్తకంలో ఇంకా ఇలా చెప్పబడి ఉంది. "ఎవరయిన అహంకారాన్ని అణిచి, అతని స్వార్థపూరిత కోరికలను జయించి, క్రూర మనస్తత్వాన్ని ఆలోచనలను నాశనంచేసి, ఉద్వేగాలను అదుపుచేసి, శరీర సహజ సంస్కారాలను వదలినచో, అతడు నిశ్చయంగా ధర్మ మార్గంలో ఉన్నట్లు. అతనికి ధర్మం యొక్క లక్ష్యము అలలు సముద్రమును కలిసినట్లు, ఆత్మను పరమాత్మలో కలుపుట అని తెలుసు."

అది వ్యక్తిని విశ్వజనీనమయిన ప్రేమ మరియు ఏకత్వమును అలవరుచు కునేలా చేయును. ఇది గొప్ప క్రమశిక్షణ మరియు అమిత లాభ దాయకమైనది.

"ధర్మమే నీతిమార్గము. పవిత్రత, శాంతి, సత్యం మరియు దృఢత్వం ద్వారా ధర్మం వర్ణించబడింది. పవిత్రత, శాంతి, సత్యం, ఆత్మనిగ్రహం ధర్మం యొక్క గుణాలు. న్యాయము (Justice), ఇంద్రియ నిగ్రహం (Sense Control), ఆత్మగౌరవం (Sense of Honour), ప్రేమ: గౌరవం (Dignity), మంచితనం (Goodness), ధ్యానం (Meditation), సానుభూతి (Sympathy), అహింస (Non-Violence) అనేవి ధర్మంయొక్క గుణాలు. యుగయుగాలుగా నడుస్తున్న

ధర్మం ఇదే. ఇదే సార్వత్రిక ప్రేమను, ఐక్యతను కలుగజేస్తుంది. ఇదే ఉన్నతి కలిగినది. శుభదాయకము, లాభదాయకము."

## 8. పుట్టుక, చావు, పునర్జన్మ Samsara

ధ్యానంలో ఒకరోజు ఆమెకు తాను పొందుతున్న ఈ అద్భుత అనుభవాలన్నియూ తాను చేసిన కర్మల ఫలితమేనని బాబా చెప్పారు. అలాగే కలలలో వచ్చిన దృశ్యాలు తన గతజన్మలలోని కొన్ని కొసమెరుపులు మాత్రమేనని చెప్పడం జరిగింది. ఈ ధ్యాన అనుభవాలకు ముందు పునర్జన్మ గురించి పెద్దగా ఆలోచించలేదు. ఇప్పుడు మేము వాటిని పూర్తిగా నమ్ముతున్నాము. ఆమెకు ఏ కర్మల ఫలితంవల్ల ఈ సువర్ణావకాశం లభించిందో తెలియదు. కర్మ గురించి మేము ఎంత ఎక్కువ తెలుసుకుంటే అంతగా మేము దేవుని న్యాయవ్యవస్థ (Divine Justice System) గురించి తెలుసుకుంటాము. స్వామి పరమానంద వ్రాసిన "పునర్జన్మ మరియు అమరత్వం Reincarnation & Immortality" అనే పుస్తకంలో పేజీ 29లో కర్మ గురించి ఇలా ఉంది. "కర్మ (సంస్కృత పదం) అంటే చర్య - ప్రతిచర్య (Action - Reaction), కారణం - ఫలితం (Cause and Effect). "Cause and Effect Relation"ను పశ్చిమ దేశాలు భౌతిక స్థాయిలో కారణం - ప్రభావం యొక్క చట్టాన్ని పూర్తిగా పరిగణనలోకి తీసుకుంటారు. భారతదేశం ఋషులు భారతీయ ఋషులు ఉన్నత స్థాయిలలో (తలాలలో ) కూడా ఇదే విధంగా పనిచేస్తుందని పేర్కొన్నారు."

"మన ప్రస్తుత జీవితం నిన్నటి జీవితానికి ముగింపు, ఈరోజు మన నిన్నటి ఫలితం, రేపు జీవితం ఈరోజు మీద ఆధారపడి ఉంటుంది. రేపటి భావి జీవితం నీ ప్రస్తుత ఆలోచనలను బట్టి, చర్యలను బట్టి, ఆశయాలను బట్టి నీకు ప్రాప్తిస్తుంది."

బుద్ధుడు తన శిష్యులతో చెప్పాడు "మనం ఉన్నదంతా మనం అనుకున్న, ఆలోచించిన దాని ఫలితమే". శకుంతల జగన్నాథన్ రచించిన "Hinduism an Introduction హిందూ మత పరిచయం", అనేక విభిన్న భావనలను అర్థం చేసుకోవడానికి మాకు చాలా ప్రాథమిక మరియు సహాయకరమైన పుస్తకం. కర్మ గురించి ఇది ఇలా చెప్పింది, "తరచుగా భారతీయులను 'fatalists ప్రాణాంతకవాదులు' అని పిలుస్తారు. దానికి కారణం విధిని అంగీకరించి దురదృష్టంతో పోరాడకుండా చేసే కర్మ చట్టం అని

అంటారు. ఇది అలా కాదు, ఎందుకంటే కర్మ అనేది fatalist ప్రాణాంతకవాదం సిద్ధాంతానికి అతి దూరంగా ఉంది."

ఇక్కడ మూడు రకాల కర్మలున్నాయి.

1) ప్రారబ్ధకర్మ

ఈకర్మ ఒక్కటే మన నియంత్రణ (control) లో లేనిది. పూర్వజన్మలో చేసిన పాపం, పుణ్యం అనుసరించి తల్లిదండ్రులు, గృహవాతావరణం, క్రొత్తగా పొందిన శారీరక స్థితి మొదలగునవి ఆధారపడి ఉంటాయి. మన చూపులు, తల్లిదండ్రులు, చనిపోయే సమయం మొదలగునవి మనము మార్చలేనివి.

2) సంచిత కర్మ

పూర్వ జన్మలలో మనం చేసిన క్రియలననుసరించి మనకు గుణగణాలు, తలపులు, అభిరుచులు, ఆసక్తులు ఏర్పడుతాయి. ఏదేమైనా సంచిత కర్మను మార్చుకొనవచ్చు. జ్ఞానంతో, విచక్షణతో అలవాట్లను అభివృద్ధి పర్చుకోవచ్చు. చెడు ఆలోచనలను, కోరికలను మార్చుకోవచ్చు. కాబట్టి సంచిత కర్మ మార్పుకు గురవుతుంది.

3) ఆగామి కర్మ

ఇది ప్రస్తుతం ఈ జన్మలో చేసే చర్యలపై ఆధారపడి ఉంటుంది. రాబోవు జీవితం ఈ జన్మలో మరియు రాబోవు జన్మలలో ఎలా ఉంటుందనే విషయం దీనిపై ఆధారపడి ఉంటుంది. ఇది పూర్తిగా మన చేతుల్లో, సంకల్పంలో ఉంటుంది. మన ఇష్టానుసారంపై ఆధారపడి ఉంటుంది.

## 9) బ్రహ్మ మార్గాలు Paths to the Brahman

ఈ పుస్తకం వ్రాస్తున్న క్రమంలో, సంఘటనలను పునః పరిశీలిస్తుంటే తాను బ్రహ్మ మార్గాన్ని (భగవత్తత్వాన్ని) చేరడానికి కొన్ని మార్గాల కలయికను అనుసరిస్తున్నట్లు తెలుసుకొన్నది. వేదాల, ఉపనిషత్తుల జ్ఞానంతో హిందూ మత విషయాల ప్రస్తావనతో తాను ఉన్నతమైన ఆత్మజ్ఞానాన్ని అష్టాంగ యోగం, భక్తి యోగం, జ్ఞాన యోగం ద్వారా పొందుతున్నట్లు గమనించింది.

## భక్తి యోగం

ఇందులో నామ జపం, మంత్రోచ్చారణ, భక్తి (ప్రేమ Devotion) మరియు ధ్యానం ఇమిడి ఉంటాయి. చాలామంది తమతమ ఇష్టదేవతా, అవతార మూర్తులను తమ ఇళ్లల్లో స్థాపించుకుంటారు. పూజ అనే క్రియను నిరంతరం చేస్తుంటారు. ఇష్టదేవతా మూర్తులు అనేది త్రిమూర్తులలోని; బ్రహ్మ (సృష్టి), విష్ణు (స్థితి), మహేశ్వర (లయ) రూపాలలో ఎవ్వరైనా, ఏ రూపమైనా (స్త్రీ రూపాలయినా కావచ్చు: పురుష రూపాలయినా కావచ్చు) బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు సహచర్య స్త్రీ ప్రతి రూపాలే సరస్వతి, లక్ష్మి, పార్వతి (దుర్గ, ఉమ, శక్తి పార్వతీ అమ్మ యొక్క ఇతర రూపాలు).

ఈ అంతర్గత అనుభవాలను పొందేకంటే పూర్వమే మా ఇంట్లోని మందిరంలో శ్రీకృష్ణుని, రాధామాతల రూపాలతోపాటు ఇతర ఐదారు దేవతల బొమ్మలుండేవి. ఈ అంతర్గత అనుభవాల తరుణంలో శ్రీ సత్యసాయి బాబా ఫోటోను కూడా మందిరంలో చేర్చాము. పూర్వం తాను కేవలం ఐదు నిమిషాల పూజ మాత్రమే నిర్వహించేది. శకుంతల జగన్నాథం గారి "Hinduism An Introduction" అనే పుస్తకంలో పూజ నిర్వహణా పద్ధతులను చాలా వరకు తెలుసుకున్నాము.

భక్తి యోగంలోని మొదటి దశను అపర భక్తి అంటారు. ఇక్కడ భక్తుడు భగవంతుని నుంచి కొంత ఆశిస్తాడు. ఆ ప్రార్థన ప్రాపంచిక విషయాలైన ఆస్థి, సంపదలు కావచ్చు; తన కిష్టమైన వారికి సహాయంకోసం కావచ్చు. మానసిక ప్రశాంతత కొరకు కావచ్చు. కష్టాల్లో, పేదరికంలో ఓదార్పు కోసం కావచ్చు. అపర భక్తి గురించి బాబా ఇలా చెప్తున్నారు. "ఒక విగ్రహాన్ని ఆరాధించడం అనేది కేవలం మొదటి స్టెప్ మాత్రమే. మీ జీవితం మొత్తం ఆ మెట్టు వద్దే గడపకండి." "ఎన్నో పూజాదులను నిర్వహిస్తూ, మిమ్మల్ని మీరు తెలుసుకోవడానికి, సత్యాన్ని తెలుసుకోవడానికి, ఆత్మజ్ఞానాన్ని పొందడానికి ప్రయత్నం చేయండి."

తాను అపర భక్తిలో నుండి పరాభక్తి మార్గం లోనికి ఎప్పుడు మారిందో తెలియదు, కానీ కోర్కెలను కోరడం ఎన్నడో మరిచిపోయింది. భక్తిలో తన ఇష్టదేవతపై భక్తుడు కేవలం ప్రేమను పెంచుకుంటాడు. రేపటినుండి ఎలాంటి కోర్కెలను కోరడు. ప్రతిచోట, ప్రతిఒక్కరిలో అణువణువూ దేవున్నే చూస్తూ పోతాడు. మెల్లమెల్లగా తన ఇష్టదేవతా రూపంలో దివ్యత్వాన్ని చేరతాడు.

భక్తిమార్గంలో భక్తుడు వర్ణ, కుల, మత అడ్డంకులేవీ, కట్టుబాట్లేవీ లేకుండా భగవంతునితో అనుసంధింపబడి ఉంటాడు.

**దైవ నామ జపం, జపము మరియు స్తోత్రం** (chanting of divine name, japa, and stature):

దైవ నామ, జప, స్తోత్ర ఉచ్ఛారణ : డాలికి అంతర్గత అనుభవాలు జరుగక పూర్వం, దేవుని నామాన్ని ఉచ్చరించడం దేవున్ని సంతృప్తి పరచడానికని ఒక తప్పుడు అభిప్రాయం మాకుండేది. కాబట్టి మా మనస్సులు ఎప్పుడూ కూడా ఆ దిశగా వెళ్లలేదు. హృదయపూర్వకంగా అలా ఉచ్చరించలేదు. కానీ అందులో లోతుగా పరిశీలిస్తే మూడు విషయాలు తెలిసినవి. మొదటిది - దేవున్ని ఆహ్వానించడం, రెండోది అంతరంగంలో ఏకాగ్రతను నిలపడం, మూడోది దేవునిపై భక్తితో, ప్రేమతో శ్రద్ధను నిలుపుట.

భక్తియోగంలో దైవనామాన్ని స్మరించడం అనేది అత్యంత ప్రాముఖ్యత కలిగినది. జప, స్తోత్ర, ధ్యాన పద్ధతులవల్ల దేవుని నామాన్ని స్మరించవచ్చు. జపమన్నది ఒక నామాన్ని నిశ్శబ్దంగా స్మరించటం ఉదాహరణకు 'ఓం నమఃశ్శివాయ, హరేకృష్ణ, హరేరామ" మొదలగునవి. లేకపోతే అది కాస్త విస్తరిస్తే అది ఒక మంత్రం కావచ్చు (ఉదాహరణ గాయత్రీ మంత్రం). ఇక స్తోత్రం అనేది గట్టిగా ఉచ్చరిస్తే దేవుని రూప, గుణగణాలను కీర్తించేది. స్తోత్ర పఠనం అనేది ఏకాంతంగానైనా చేయవచ్చు. లేక సమిష్టిగా, కలిసైనా చేయవచ్చు. హిందూ సమాజంలో సాధారణంగా సహస్ర నామాలకు తగిన ప్రాధాన్యత కలదు. అందులో ప్రధానమైనవి : విష్ణు సహస్రనామస్తోత్రం, లలితాసహస్రనామస్తోత్రం, భజనలు లేదా కీర్తనలు కూడా దేవుని రూప, నామ, గుణగణాలను కీర్తించేవిగా ఉంటాయి. వీటిని కొంత మంది వ్యక్తులు గుంపుగా కలిసి నిర్వహిస్తారు. పైమూడు రకాల పద్ధతులు దైవత్వాన్ని ఆహ్వానించుటకే. తాను పూర్తిగా వేర్వేరు సమయాల్లో, సందర్భాల్లో, అంతర్వాణి ప్రేరేపణతో ఆ మూడు పద్ధతుల్లో లీనమై హృదయాంతర్గతంలో ఫలితాన్ని పొందింది.

**గాయత్రి మంత్రము**

హిందూమతంలో ఆధ్యాత్మిక రంగంలో అతిపురాతన ప్రాచీన శాస్త్ర సమ్మతమైనటువంటి వేద గ్రంథాలలో నాదం లేదా శబ్దం నుండి ఉత్పత్తి అయిన గొప్ప ఆలోచనా శక్తిధార కలిగిన ఎన్నో మంత్రాలు అందు

పొందుపరచడం జరిగింది. అందులో వైదిక మంత్రాన్ని, తాంత్రిక మంత్రాలని, పురాణిక మంత్రాలని చెప్పబడి ఉన్నాయి. అలాంటి మంత్రాలలో అత్యద్భుతమైన, చాలా శక్తివంతమైన మంత్రమే గాయత్రి మంత్రము. ఈ మహోత్తర మంత్రాన్ని విశ్వామిత్ర మహర్షికి ధ్యానంలో మానవాతీత శక్తి (Transcendental Experience) ద్వారా తెలియచేయబడింది. ఈ మంత్రాన్నే డాలి తన తల్లి ద్వారా నేర్చుకొన్నది. తన ఐదు నిమిషాల పూజలో చేసేది. తన అంతర్గత అనుభవాల అనంతరం అది అందరికీ పూజలో భాగమైపోయింది. గాయత్రీ మంత్రం ఈ విధంగా ఉంటుంది.

ఓం భూర్: భువః సువః తత్ సవితుర్ వరేణ్యం I
భర్గో దేవస్య ధీ మహి ధియో యోనః ప్రచోదయాత్ ||

గాయత్రీ మంత్రాన్ని చాలామంది చాలా రకాలుగా అర్థ తాత్పర్యాన్ని వివరించియున్నారు. ఒకరోజు నేను, పిల్లలూ ఆ మంత్రం యొక్క అర్థం తెలుసుకోవడానికిని అడిగినప్పుడు తాను, తన స్నేహితులు పి.వి. నుండి తెచ్చిన పుస్తకంలోని చాలా వివరంగా ఇవ్వబడ్డ అర్థాన్ని మాకు చూపింది. నేనూ, పిల్లలు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాము. కానీ విషయాలు అర్థం కాలేదు. తరువాత మరుసటిరోజు తాను ధ్యానంలో కూర్చొని ఉండగా బాబా గాయత్రీ మంత్రం యొక్క అర్థమును సంక్షిప్తముగా ఇస్తూ ఆ మంత్రాన్ని పిల్లలకు, నాకు చెప్పమని చెప్పారు.

“ఓమ్.. (ఇక్కడ 'ఓమ్' అనగా సూర్య భగవానుణ్ని పిలిచినట్లు) నీవు ఎలాగైతే మూడు లోకాల్లో (భూర్, భువః సువః) చీకటిని పారద్రోలుతున్నావో అలాగే నాలోని చీకటిని పారద్రోలు: తద్వారా నేను పరమాత్మను (Supreme Self = The Truth) తెలుసుకోగలుగుతాను.” ఈ అర్థం మాకు సులువు అనిపించింది. ఇది మేము అనుసరించడానికి స్పష్టంగా మరియు సులభంగా చేసింది. ఇటీవలే మేము బాబా గారి సనాతన సారథిలో భూర్, భవః సువః అనే అంశాన్ని చదివాము.

"ఓం భూర్: భువః సువహః తత్సవితుర్ వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్"

"భూర్, భవః సువః అని వర్ణించబడినట్లుగా దేవుడు మానవునిలో మూడు రూపాలలో దృశ్యమగుచున్నాడు (manifests). భుః అనేది భౌతిక రూపం భువః అనగా ప్రాణము, (Life Principle) సువః అనగా ప్రజ్ఞారూపం. ప్రజ్ఞారూపం ప్రకంపనాల ద్వారా (through Vibration Prana shakti) వికరణం చెందుతూ, (Radiation) భౌతిక రూపాన్నిస్తుంది.

ఈ మూడు రూపాల్లో భవంతుడు కనిపిస్తున్నాడు. జడపదార్థాలయినటు వంటి ఐరన్ (ఇనుము), లెడ్ (సీసము), ఫాస్పరస్ (భాస్వరం) మరియు నీటితో కలిసి ఈ శరీరం ఏర్పడినది. ఈ శరీరం జడమైనది. కాని ప్రాణశక్తి యొక్క ప్రకంపనాల ద్వారా ఈ శరీరం పనిచేస్తుంది. ప్రజ్ఞాశక్తి అనేది చైతన్య రూపం, శరీరంలో ఇది ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తుంది. దేవుడే ఈ చైతన్య రూపంలో శరీరాన్ని ఉత్తేజపరుస్తాడు. మానవుడు ఈ విషయాన్ని కనుక అర్థం చేసుకోగలిగితే అతడిక ఎప్పటికీ చెడుపనులు చేయలేడు. ఈ శరీరం పనితీరే అంతులేని ఒక వింత (Mystery) - బాబా

పై విషయాలను అర్థం చేసుకొన్నాక తానెందుకు కళ్ళు మూసుకొని దేవతా మూర్తుల రూపాలను కాంతివంతంగా చూడగలిగిందో అర్థం అయింది. ఈ కాంతి మయ చిత్రాలను చూసినప్పుడు బాబా ఇలా అన్నారు "శివాంగినీ, నీవు చూస్తున్న చిత్రాలు కాంతిమయముగా వెలగడానికి కారణం నీ లోని ఆత్మ యొక్క కాంతి ప్రజ్వలమే. కళ్ళు మూసినా నీవు చూడగలగడం కారణం అదే."

## జ్ఞాన యోగం

ఆమె యొక్క అంతర్గత అనుభవాలకు పూర్వం మాకు గ్రంథ పరిజ్ఞానం తక్కువ. అంతర్గత అనుభవాల పరంపర కొనసాగుతున్నప్పుడు పుస్తకాలు వాటంతటవే..... ఊహించని మూలాల Sources ద్వారా ప్రవాహంలా రావడం మొదలుపెట్టాయి. అయితే తాను ఇక్కడ చదివిన పుస్తకాలు, సంప్రదించిన (refer చేసిన) పుస్తకాలు తానింతవరకు జీవితంలో మొత్తం చదివిన దానికంటే ఎక్కువగా చదవాల్సివచ్చింది. ఆమె ఎన్నో ఇంటి బాధ్యతల మధ్య ఆఫీస్ బాధ్యతల మధ్య అలా అన్ని పుస్తకాలను, అన్ని విషయాలను చదవడం అనేది నా విషయంలో అదొక పెద్ద అద్భుతం (Miracle).

ఆమె చాలా విషయాలను క్రమబద్ధీకరించింది, పైన పేర్కొన్న శకుంతలా జగన్నాథం గారి పుస్తకం ద్వారా, అంతకు మించి తన సద్గురువు ద్వారా ఆమె

జ్ఞానయోగం గురించి తాను అర్థం చేసుకొన్న విషయాలను ఈ క్రింద విధంగా వివరిస్తుంది.

జ్ఞానయోగమనేది కేవలం జ్ఞానానికి సంబంధించింది కాదు; అదొక అంతరంగిక జ్ఞానం (Intuitive Intellect) ద్వారా సాధించే ఆధ్యాత్మిక విస్తరణ. అదొక ఉన్నతస్థాయి రూపం. ప్రారంభంలో సాధకుడు గ్రంథాలలో ఉన్న విషయాలను చదివి, విశ్లేషించి, అర్థం చేసుకొని ధ్యాన నిరతుడై ఆ విషయ భావనలపై దృష్టి సారిస్తూ కొనసాగుతాడు. హిందూమతం అన్నది ఏ ఒక్క గ్రంథం మీదనో, ఒక్క పుస్తకం మీదనో, ఒక ప్రవక్త మీదనో ఆధారపడి లేదు. ఎన్నో వేల పుస్తకాలు పామరుని నుండి పండితుని వరకు మార్గదర్శకత్వం వహించడానికి కలవు.

మొట్టమొదట అతి ప్రాచీన గ్రంథాలయినటువంటి 'వేదాలు' గురువు ద్వారా శిష్యులకు మౌఖికంగా (Orally) చెప్పబడినవి. వాటినే శ్రుతులు అన్నారు. (అనగా 'విన్నవి' అని). వేదాలను ఋషులు దివ్యవాణిగా పరిగణిస్తున్నారు. భౌతికమైన విజ్ఞాన శాస్త్ర విషయాలు పంచేంద్రియముల ద్వారా పొందినవి, మరియు అర్థం చేసుకొన్నవి. కాని వేద విజ్ఞానమన్నది యోగశాస్త్రంలో ఆధ్యాత్మిక, మానసిక తలంలో నుండి Intuitive Powers సహజ శక్తుల ద్వారా ఉద్భవించినవి.

భగవాన్ వేదవ్యాస మహర్షి వేదాలను నాలుగు భాగాలుగా విభజించి ఇలా చెప్పారు. 1) ఋగ్వేదం (మంత్రశాస్త్రం), 2) యజుర్వేదం (ఋగ్వేదంలోని విషయాలే కాక యజ్ఞ యాగంలోని ఆచార వ్యవహారాల గురించి తెలుపబడి ఉంది), 3) సామవేదం (ఋగ్వేదంలోని చరణాలు ఎక్కువగా ఉన్నాయి. దాని పద్యం యొక్క అమరిక, సోమ యాగంలో వాటి స్థానం మరియు ఉపయోగానికి సంబంధించినది.) 4) అధర్వణ వేదం (దీనిలో spells/incantations= తాంత్రిక విద్యలు; రాచరికపు బాధ్యతలు: ఉన్నత ఆధ్యాత్మిక విలువలు ఉన్నాయి). చందము (Chandas) అనే ప్రత్యేక విభాగం ఇందులో ఉంది.

వేదాలలోని విషయాలు రెండు వర్గాలలోకి వేరుచేయబడినవి. 1) కర్మకాండ : కర్మకు సంబంధించినది (Rituals, Action, Sacrifices ఆచారాలు, క్రియలు, యజ్ఞ యాగాలు మొదలగు వాటి నుండి భౌతిక సంపదలను

పొందడానికి). 2) జ్ఞానకాండ : జ్ఞానానికి సంబంధించింది. అజ్ఞానం, అంధకారం నుంచి విముక్తి కలిగి పరమాత్మను తెలుసుకొనేలా చేసేది.

ప్రతి వేదం రెండు తరగతులుగా విభజింపబడుతున్నది.
1. మంత్ర : (సంహిత అని కూడా పిలుస్తారు) యజ్ఞ యాగాల లో గీతాలకు, ప్రార్థనలకు సంబంధించినది.
2. బ్రాహ్మణ: యజ్ఞ యాగాల యొక్క నియమాలు మరియు నిబంధనలు గురించి, మరియు మంత్రాల యొక్క అర్థాలను కలిగి ఉన్నది.

వేదాల యొక్క ముఖ్యమైన భాగాలు ఉపనిషత్తులు. (ఉపనిషత్తులలో చాలా లోతైన ఆధ్యాత్మిక సత్యాలు నిగూఢమై ఉన్నవి.) దాదాపు 108 ఉపనిషత్తులున్నాయి. వీటిలో చాలా ప్రముఖమైనవి. '12' అవి ఈశ, కేన, కథ, ప్రశ్న, ముందాక, మాండూక్య, ఐతరేయ, తైత్తరీయ, చందోగ్య, బృహదారణ్యక, కౌశితకి, శ్వేతాశ్వతర.

తరువాత రెండో వరుసలో వచ్చే గ్రంథాలని ఉపవేదాలు అంటారు. అవి కూడా నాలుగు 1) ఆయుర్వేదం (జీవితాన్ని పెంచే శాస్త్రం), 2) ధనుర్వేదం (బాణవిద్య మరియు ఆయుధాల ఉపయోగం గురించి తెలిపే శాస్త్రం), 3) గాంధర్వవేద (సంగీత నృత్యశాస్త్రం), 4) అర్థశాస్త్ర (ఇందులో రాజకీయాలు, దేశ పరిపాలన, వ్యాపారం, మొదలగునవి కలవు).

వేదాల యొక్క అంగాలు ముఖ్యమైనవి, వివరణాత్మకమైనవి. 'వేదాంగాలు' అరు కలవు.

1) శిక్షః - (శబ్ద మరియు ఉచ్చారణల (ఫొనెటిక్స్) శాస్త్రం)
2) వ్యాకరణం - (వ్యాకరణ శాస్త్రం)
3) నిరుక్త - (వైదిక మంత్రాలలోని పదాల వ్యుత్పత్తి మరియు చరిత్ర గురించిన శాస్త్రము)
4) చందస్సు శాస్త్రం - పద్య విన్యాస, వర్ణన కళ గురించి శాస్త్రము.
5) కల్పశాస్త్రం - సాంప్రదాయక, మత సంబంధిత ఉత్సవాలను గురించినది.
6) జ్యోతిష - ఖగోళ శాస్త్రం మరియు జ్యోతిషశాస్త్రం.

ఉపనిషత్తులలోని లోతైన, నిగూడమైన సంక్లిష్ట ఆధ్యాత్మిక విషయాలు సరళంగా చేయబడి, నీతి కథల రూపంలో, కథల రూపంలో, ఇతిహాసాలు లేదా

పురాణాలు అనే పుస్తకాల రూపంలో వ్రాయబడినవి. ఇక్కడ నాలుగు ఇతిహాసాలున్నాయి. ఇవి 1)రామాయణం 2) మహాభారతం, 3) యోగ వశిష్ట, 4) హరివంశ. వీటిలో రామాయణ, మహాభారతాలు చాలా ప్రసిద్ధి గాంచినవి. ఇవి అందరిచే చదువబడినవి. మరియు హిందూమతంలోని ఆదర్శములను చాలా సరళంగా బోధించినవి.

అవే కాక పురాణాలు అనే మరో పుస్తకాల సముదాయం ఉంది. 18 పురాణాలు, 18 ఉప పురాణాలు కూడా కలవు. ముఖ్యమైన మూడు ప్రసిద్ధ పురాణాలు భాగవతం, విష్ణు మరియు మార్కండేయ పురాణాలు. ఆధ్యాత్మిక రంగంలో ముందున్న వారికి గాని, మేధావుల కొరకు గాని కాదు ఈ పురాణాలు. వాటిలో వేదాలలోని కొన్ని సత్యాలు, ధర్మశాస్త్రంలోని కొన్ని విషయాలు నీతి సూత్రాల రూపంలో ప్రబోధాత్మక మైనవిగా ఉన్నాయి. కథల రూపంలో ప్రాథమిక ఆధ్యాత్మిక విషయాలు, ప్రార్థనలు మరియు ధ్యానం గురించి చెప్పబడ్డాయి. భక్తి రస ఫలితాలు, సత్య మార్గానికి, నీతికి కట్టుబడి ఉండటంవల్ల ఉపయోగం మొదలగు విషయాలు అందులో చెప్పబడి ఉన్నవి. ఈ పురాణాల లోనే శ్రీమహావిష్ణువు యొక్క దశావతారాలు చెప్పబడి ఉన్నాయి. 1) మత్స్యావతారం, 2) కూర్మావతారం, 3) వరాహ అవతారం, 4) నరసింహావతారం, 5) వామనావతారం, 6) పరశు రామావతారం, 7) రామావతారం (పరిపూర్ణత కలిగిన వ్యక్తి శ్రీరాముడు), 8) శ్రీకృష్ణావతారం, 9) బుద్ధావతారం 10) రాబోయే కల్కి అవతారం

'ఆగమములు' అని చెప్పబడే మరికొన్ని గ్రంథాలు ప్రత్యేక దేవతా మూర్తుల రూపాలను ఏ విధంగా పూజించాలో, క్రమశిక్షణ, పద్ధతులు, సూత్రాలను సూచించారు. ఈ ఆగమాలలో శైవ, వైష్ణవ, శక్తి అనే మూడు ప్రధాన శాఖలు వర్ణించబడ్డాయి. శైవ ఆగమ వ్యవస్థలో దేవుడు పరమశివుడు. వైష్ణవ ఆగమ వ్యవస్థలో దేవుడు విష్ణు రూపంలో కొలువబడుతున్నాడు. శక్తి ఆగమ వ్యవస్థ దేవీ రూపాన్ని కీర్తిస్తుంది. ఈ దేవీ రూపమే శివుని సతీమణి. ఈ దేవీ రూపమే సకల ప్రపంచ సృష్టిమాత, సృష్టి స్థితి లయలకు శక్తి స్వరూపిణి-జగన్మాత (అమ్మ).

తిరిగి ప్రతి ఆగమములో మూడు భాగాలున్నాయి. 1) దేవతారాధన వెనుక దాగిన తత్త్వము మరియు ఆధ్యాత్మిక జ్ఞానము, 2) తాత్త్విక సాంప్రదాయానికి కావలసిన యోగ మరియు మానసిక శిక్షణ (Yoga and

Mental Discipline required for each school of philosophy) 3) దేవాలయాల నిర్మాణానికి సంబంధించి నియమాలు.

ఇక చివరిగా ఉండేవి దర్శనాలు (తత్వ శాస్త్ర సాంప్రదాయాలు, Darshanas). వీటిలో ఆరు ప్రధాన సాంప్రదాయాలు ఉన్నాయి: 1) న్యాయ, 2)వైశేషిక, 3) సాంఖ్య, 4) యోగ, (పతంజలి) 5) మీమాంస, 6) వేదాంత.

వేదాలు, ఉపనిషత్తులే కాక, భగవద్గీత మరియు బ్రహ్మ సూత్రాలు దివ్య సందేశం నుండి వచ్చిన శ్రుతులుగానే భావింపబడుచున్నవి.

పై గ్రంథాలలో ఒక్కొక్క దానిలో ఒక ప్రత్యేకమైన విషయం గురించి చెప్పడం జరిగింది. ఈ గ్రంథాలు విషయాలు ఎంత అగాధమైన వంటే వాటిని ఆమె పూర్తిగా చదవడానికి అన్నీ వదలి, తన జీవితకాలాన్ని మొత్తం వెచ్చించినా వాటిని ఆమె చదువలేదు. కాని ఆమెకు ఒక ప్రగాఢమైన నమ్మకం ఉంది. భగవంతుని కృపవల్ల అన్నీ అంతర్గతంలో నుండి తెలుసుకోవచ్చునని.

ఆధ్యాత్మిక విస్తరణకు, అభివృద్ధికి, వికాసానికి, అజ్ఞాన అంధకారంలో నుండి విముక్తి కలిగించడానికి బహుశా జ్ఞానయోగం ఉత్తమమైనదనిపిస్తుంది, కాని భగవంతుని అనుగ్రహం పొందాలంటే భక్తి ఒక్కటే మార్గం. దానికి భగవంతునిపై భక్తి విశ్వాసం అవసరం. ఆత్మజ్ఞానం, బ్రహ్మజ్ఞానంను కేవలం మేధ పరమైన వ్యాయామాల (Intellectual Exercises) ద్వారా చేరుకోలేము. బ్రహ్మన్ ను చేరే అన్ని మార్గాల్లో, కోశాలను (ఆత్మను చుట్టుముట్టిన ఐదు కోశాలు (పొరలు)) అధిగమించే అవరోధం సర్వసాధారణం.

బాబా ఇలా అంటున్నారు. "ఒక ఆధ్యాత్మిక జిజ్ఞాసువు గ్రంథాల పరిజ్ఞానాన్ని బహిర్గతం చేస్తూ, వెల్లడి చేస్తూ కాలం గడిపితే సరిపోదు. నిశ్శబ్దంగా అంతర్గతంలోనికి వెళ్ళి పరిశీలించే సమయం చాలా ముఖ్యంగా కావాలి. పుస్తక జ్ఞానం మంచిదే. అయితే అది ఆధ్యాత్మిక సాక్షాత్కారానికి (Spiritual Realization) అవసరం లేదు. ఆధ్యాత్మిక అభివృద్ధి (Spiritual Advancement) అనేది ఒకరు బహిర్గతం చేసే శక్తుల వల్ల కాని, దైవిక విషయాల భావనల చర్యల వల్ల కాని కొలిచేది కాదు తొలిచేది కాదు". ఆధ్యాత్మక అభివృద్ధికి కొటమానం ఎంత లోతుగా ధ్యానంలో నీవు ఆనందాన్ని అనుభవించ గలుగుతున్నావు. నిత్యజీవితంలో శాంతి, ఆనందం, సమన్వయం

(Harmony), సహకారం ఎంతగా నీవు పొందుతున్నావు. ఇవ్వగలుగుతున్నావు అనే దానిపై మాత్రమే ఆధారపడి ఉంది.

విశ్వ చైతన్యం యొక్క దైవిక అనుభవం పొందడానికి, కేవలం మేధస్సు సంకల్పం లేదా విశాల దృక్పథం సరిపోదు. యోగాభ్యాసం మరియు అంకిత భక్తి వల్ల స్పృహ (consciousness) విస్తరించి సర్వవ్యాపకత్వం (omnipresence) యొక్క విముక్తి షాక్‌ను తట్టుకోవడానికి, గ్రహించడానికి ఒకరిని సిద్ధం చేయగలదు. విశ్వాంతరాళలలో ప్రవహిస్తున్న శక్తి ప్రవాహం మన శరీరాల్లో ప్రవేశించడానికి నాడులు సిద్ధం అవుతాయి.

భక్తి, జ్ఞాన యోగాలే కాకుండా **కర్మయోగం** కూడా ఉంది. (ఫలితం ఆశించకుండా బంధం లేకుండా క్రియలను నిర్వహించడం) కర్మయోగికి ఏ పనీ చిన్నది కాదు. విధిని నిర్వహించడమే అతని ఆరాధన.

## 10. సాధన (ఆధ్యాత్మిక క్రమశిక్షణ, spiritual discipline)

జ్ఞానవికాసం కలిగే వరకు సాధన అవసరం. సాధనవల్ల మనం మనలోని తప్పుల్ని సవరించుకోవచ్చు. ప్రవర్తనను, ఆలోచనలను మార్చుకోవచ్చు. మనలో శాంతిని పెంపొందించుకోవచ్చు. అలాగే సమాజానికి, దేశానికి, ప్రపంచానికి శాంతిని పంచవచ్చు. సాధనలో విజయం అనేది ఆత్మ నిగ్రహంపై, ఇంద్రియ నిగ్రహంపై ఆధారపడి ఉంటుంది. సాధనలో అంతర్గత నిశ్శబ్దం చాలా అవసరం. అసంబద్ధమైన వివరాలను, అపసవ్య ఆలోచనలను మనస్సు పై ప్రకటించి, వాటిని కలుషితం చేయవద్దు. అసూయతో, లోభంతో, కోపంతో మనస్సును నింపవద్దు. అలాగే నిరంతర సంభాషణతో దానిని ఉద్రిక్తపరచవద్దు.

ఇక్కడ ఎన్నో ఆధ్యాత్మిక క్రమ శిక్షణలున్నాయి. దేనినైనా అనుసరించవచ్చు. గ్రంథాలలో చెప్పబడిందేమిటంటే సాధకుడు తన యొక్క శ్రద్ధ, ఆసక్తిని బట్టి వ్యక్తి యొక్క ప్రవృత్తిని బట్టి, అతని ఆశయం (లక్ష్యం)ను బట్టి తన కిష్టమైన, సరియైన మార్గాన్ని ఎంచుకోవాలి.

ధ్యానంలో బాబా డాలితో మాట్లాడుతూ, "Ask children to give me 5 minutes a day" అని అన్నారు. (నా కోసం రోజూ ఓ ఐదు నిమిషాలు

కేటాయించమని పిల్లలకు చెప్పు). ఈ ధ్యానసందేశం తరువాత తాను ఒక పుస్తకం చదవమని బాబా నుండి సందేశం వచ్చింది.

అందులో బాబా ఇలా చెప్తున్నారు "పిల్లలను విద్యావంతులు గా చేయడానికి, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్ద వలసిన గొప్ప బాధ్యత నీపై ఉంది. యూనివర్సిటీ డిగ్రీలతోపాటు వారు ఆధ్యాత్మిక అనుసరణల ద్వారా ఆధ్యాత్మిక శిక్షణ పొంది సత్ప్రవర్తన, మంచి గుణగణాల యొక్క అందాన్ని వారు తెలుసుకొని, వారు తమ భావి జీవితంలో ఒక ఉన్నత స్థాయిలో నిలబడటానికి నీవు తోడ్పడాలి". తల్లి తన ధర్మాన్ని నిర్వరిస్తూ రోజు 5 నిమిషాలు కేటాయించమని అందుకే చెప్పారు.

ఈ అంతర్గత అనుభవాలకు పూర్వం తాను జీవతంలో నిస్తేజంగా ఏకరీతిగా కొనసాగే ఆనందాలను, సౌఖ్యాలను అనుభవించింది. ఆమె శాంతి మరియు ప్రశాంతతను ఏమీ చేయడానికి లేదనే సమస్యగా పరిగణించేది, అనగా విసుగు చెందడం మరియు అది ప్రయత్నం చేసి వెతికి పొందే విషయంగా భావించలేదు. అలాగే joy (ఉల్లాసం, సంతోషం) అంటే జీవితంలో ఆటిక సరదా అని అనుకునేది. ప్రపంచాన్ని దేనికైనా అన్వేషించడం (seeking) అంటే ఆమె ఉద్దేశ్యంలో అది సంతోషం పొందుటకే అని. ఆ నిర్వచనం ప్రకారం మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్న సమయం కంటే ఎక్కువ చేయవలసిన పనులతో ముందుకు సాగాము, మరియు ధ్యానం చేయడం, భజనలు చేయడం, గ్రంథాలను చదవడం వంటివి మా 'చేయవలసిన' జాబితాలో ఎప్పుడూ చేరలేదు.

తన అంతర్గత అనుభవాల తరువాత ప్రశాంతత, ఆనందం చేకూరే సరికి చాలా సంవత్సరాలుగా ఇంతటి ప్రశాంతత తన కిన్ని సంవత్సరాలుగా దొరకకుండా జీవితం ఎలా గడిచిందని ఆశ్చర్యపోయింది. ఇది ఎలా పని చేస్తుందో మాకు తెలియదు కానీ ఆమె ప్రశాంతత, ఆనందం మరియు సామరస్యం మా అందరిపై కూడా రుద్దుతున్నాయి (చేకూరుతున్నాయి).

ప్రశాంతత, సంతోషము మరియు సమన్వయం రావాలంటే ఇవ్వబడిన 17 విలువలలో Surrender (భారం వేయడం), Dissolving Ego (అహాన్ని త్యజించడం), Equanimity (మానసిక ప్రశాంతత) మరియు Selfless Love (నిస్స్వార్థ ప్రేమ) అనే నాలుగు విలువలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఫిబ్రవరి

11వ తేది నాటి ధ్యానంలో శరణాగతి (Surrender) అనేది మాటల వరకే పరిమితం కాకూడదని అది చేతలలో, ఆలోచనలలో కూడా ఉండాలన్న విషయం గుర్తుకు తెచ్చుకుంటుంది.

ఆమె చాలా సార్లు ఒక కోరికగా చెప్పేది, ప్రజలు ఏమి కోల్పోతున్నారో తెలుసుకుంటే అప్పుడు వారు దానిని తప్పక వెతుకుతారని. ఆమె కొత్తగా పొందుతున్న ఆనందాన్ని వర్ణించడానికి ఆమెకు భాష చాలటం లేదు. ఆ ఆనందాన్ని వర్ణించటానికి సరియైన న్యాయం చేయలేకపోతున్నాననంటుంది. బాబా నుండి ఈ క్రింది సందేశం విలువైన ఆనందాన్ని ఎలా పొందవచ్చో తెలుపుతుంది.

"ఆలస్యం చేయకుండా, సాధన ప్రారంభించండి. విలువలను అలవర్చుకోండి. చెడు అలవాట్లనుండి, ఆలోచనలనుండి, చెడ్డ మాటలకు, చెడు చేతలకు దూరంగా ఉండండి. ప్రేమను పెంచుకోండి. పలకరించండి. ఇదే ఆనందానికి మార్గం. ప్రకృతిని ప్రేమతో పలకరించండి. ఇదే ఆనందానికి మార్గం."

## 11. మనలోనే విశ్వము

తన అంతర్గతంలో నుండి వచ్చిన జ్ఞానధార వలన, విశ్వం అంతా మనలోనే ఉందనే విషయం బలపడింది. ఆధ్యాత్మిక పవిత్ర గ్రంథాల లో (Scriptures, Holy books) చెప్పబడిన విధంగా మనము పరమాత్ముని అంత పరిపూర్ణంగా ఎదగాలి.

స్వామి నిఖిలానంద వ్రాసిన "Self knowledge of Sri Sankaracharya శ్రీ శంకరాచార్యుల స్వీయ జ్ఞానం" లోని 105 పేజీలో "ఈ సాపేక్ష ప్రపంచంలో జ్ఞాన సముపార్జన సాధ్యమే ఎందుకంటే సముపార్జించే వాడి చైతన్య స్వరూపము బ్రహ్మయే. దృగ్గోచరమయ్యే ఈ ప్రపంచము అందలి పదార్థాల ఉనికి ఉన్నట్లుగా కనిపిస్తున్నది. ఎందుకంటే సత్యంగా ఉనికిగా బ్రహ్మం వాటిలో వ్యాపించి ఉన్నది. బ్రహ్మం కాకుండా వాటికి ఉనికి ఉండదు, కానీ సమాధి లేదా గాఢనిద్రలో ఉన్నట్లుగా పేర్లు మరియు రూపాలు అదృశ్యమైనప్పుడు కూడా బ్రహ్మం ఉనికిగా ఉంటుంది."

"భౌతికంగా జరిగే ప్రతి పనికీ దాని కనుసంధానంగా ఆధ్యాత్మికత బీజ రూపంలో ఉంటుంది." పేజీ 29 స్వామి పరమానంద వారి 'పునర్జన్మ & అమరత్వం' 'Reincarnation and Immortality' by Swami Paramananda లో. "శారీరక రూపం వెనుక దాగిన సూక్ష్మమైన ఆధ్యాత్మిక నిర్మాణ ఆత్మజ్ఞానాన్ని శోధించండి. జ్ఞాన సముపార్జనకు పంచేంద్రియాలు మాత్రమే కాదు. వాస్తవం కొన్నిసార్లు ఇతర మార్గాల ద్వారా బుద్ధికి చేరుతుంది. ఒక వాస్తవం అరుదైనది అంటే దానర్థం అది ఉనికి కలిగిలేదని కాదు."

## 12. జీవితాన్ని ఆనందమయం చేసుకోండి

ధర్మమార్గంలో ఉండమని, ఆధ్యాత్మిక దారులను అనుసరించమని బాబా బోధనలు చేస్తుంటారు. దానర్థం అన్నీ వదిలేసి సన్యసించమని కాదు. వాస్తవానికి మనం మన ధర్మాన్ని నిర్వర్తిస్తూ జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి. అనురాగాలకు, అనుబంధాలకు అతీతంగా ఉండమన్నప్పుడు కోర్కెలను అణచుకోమని, త్యజించమని, ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండమని, త్యాగనిరతి కలిగి ఉండమని చెప్పినప్పుడు మనం చాలా సంశయానికి గురవుతుంటాము. అదే సమయంలో మన జీవితాలను ఆనందమయం చేసుకో మంటారు. ఇదెలా సాధ్యం?

నీతివంతమైన జీవితం గడిపితే త్యాగాత్మకమైన ఆధ్యాత్మిక జీవనంలో ఆనందం సాధ్యమే అంటున్నారు బాబా. ఈ సందర్భములో బాబా తన 'సందేహ నివారిణి' లో ఈ క్రింద పేర్కొన్న కొన్ని సూత్రాలను అనుసరిస్తే జీవితం చాలా ఆనందమయంగా ఉంటుంది. ఇవి కాస్త సంఖ్యలో ఎక్కువయినప్పటికీ అవి రత్నాల వంటి మార్గ దర్శకాలు. అవి మన జీవితాల్లో ఆనందాన్ని, శాంతిని నింపే ఆణిముత్యాలు, మణి హారాలు. చదవండి. చదివి వాటిని అనుసరించండి.

1) ప్రేమయే జీవితం యొక్క అసలు శ్వాసగా భావించాలి.

2) అందరిలో సమానంగా వ్యాపించి ఉన్న ప్రేమయే పరమాత్ముని ప్రేమ.

3) పరమాత్ముడు ఒక్కడే, అందరిలో వ్యాపించి ఉన్నాడు ప్రేమ రూపంలో.

4) అన్ని రకాల ప్రేమల కంటే ముందుగా మనిషి తన ప్రేమను భగవంతునిపై స్థిరపరచాలి.

5) ఆ ప్రేమను భగవంతునిపైకి మళ్లిస్తే అది భక్తి అవుతుంది. భక్తిని ఆస్వాదించడమే ప్రాథమిక పరీక్ష.

6) ఆత్మానందం కోరువారు ఇంద్రియ సుఖాల వెంట పరుగెత్త రాదు.

7) సత్యం మనషికి శ్వాస అంత అవసరమని గుర్తించాలి.

8) శ్వాస లేని శరీరం ఏవిధంగా కుళ్లిపోయి దుర్గంధ భరితమవుతుందో ఇలాగే సత్యంలేని జీవితం వ్యర్థమై కుళ్లిపోయి సంఘర్షణలతో, సంతాపంతో ప్రయాణిస్తుంది.

9) సత్యానికి మించింది లేదని గుర్తుంచుకోండి. ఏదీ అంతకంటే విలువైంది లేదు; తీయనైనది లేదు; శాశ్వతమైనది లేదు.

10) సత్యమే సర్వం. అదే శ్రీరామ రక్ష. సత్యానికి మించిన రక్షకుడు మరొకరు లేరు.

11) ప్రేమ హృదయం కలిగిన వారికి సత్య వాక్కులు పలికే వారికి మాత్రమే ఆ సత్య స్వరూపుడైన పరమాత్ముడు తన దివ్య దర్శనాన్నిస్తాడు.

12) సర్వప్రాణులపట్ల తరగని దయను కలిగి ఉండు. అలాగే Self-Sacrifice ఆత్మత్యాగంను కలిగి ఉండాలి.

13) ఇంద్రియ నిగ్రహం కలిగి ఉండాలి. మలినం లేని సత్ప్రవర్తన, బంధానికి అతీతంగా ఉండటమూ అలవర్చుకోవాలి.

14) నాలుకచేసే నాలుగు పాపాల నుండి ఎల్లప్పుడూ దూరంగా ఉండు.

1) తప్పుడు విషయాలు మాట్లాడటం, 2) ఇతరుల గురించి చెడుగా మాట్లాడటం, 3) వెనుక తిట్టుకోవడం; 4) ఎక్కువగా మాట్లాడటం.

15) శరీరం చేసే ఐదు పాపాల నుండి దూరంగా ఉండు

1) చంపటం, 2) వ్యభిచారం, 3) దొంగతనం, 4) మత్తుపానీయాలు తీసుకోవడం, 5) మాంస భక్షణ. ఉన్నత జీవన ప్రాప్తికి వీటిని దూరంగా ఉంచటం చాలా అవసరం.

16) ప్రతిక్షణం ఏ మాత్రం ఏమరపాటు లేకుండా నిర్లక్ష్యం వహించకుండా మనస్సు చేసే ఎనిమిది పాపాల నుండి నిన్ను నీవు రక్షించుకో. 1) కామం, 2) క్రోధం, 3) లోభం, 4) మొహం (Attachment), 5) అసహనం, 6) ద్వేషం, 7)

అహంభావము, 8) గర్వము. వీటన్నింటినీ మనిషి ప్రథమ కర్తవ్యంగా చాలా దూరంలో ఉంచాలి.

17) మానవుని మనస్సు చాలా వేగంగా తప్పుడు చర్యల వైపుకు ప్రయాణిస్తుంది. దానినలా పోనీయకుండా ఉండటానికి దేవుని నామాన్నో, లేక ఒక మంచి పనినో చేయాలి. ఎవ్వరైతే దీనిని ఆచరిస్తారో, అనుసరిస్తారో వారు దేవుని కృపకు పాత్రులవుతారు.

18) మొట్టమొదటిగా ఇతరుల ఆస్థి, సంపద, ఐశ్వర్యాలను చూసి అసూయ చెందటం, వారికి హాని చేయటం మాని వేయి. ఇతరులు సంతోషంగా ఉన్నారని సంతోషించు. పేదరికంలో మ్రగ్గుతున్న వారి పట్ల సానుభూతిని చూపించు. వారు అభివృద్ధిలోకి రావాలని కాక్షించు. దేవునిపై ప్రేమను పెంచుకోవడానికి ఇదే మార్గం.

19) ఓపిక మనిషికి కావలసిన బలము.

20) ఆనందంగా జీవించాలనుకునే వాళ్లు ఎల్లప్పుడూ మంచిని చేస్తుండాలి.

21) కోపాన్ని ప్రేమతో జయించండి.. బంధాన్ని (మోహం) కారణంతో, తప్పులను సత్యంతో, చెడును మంచితో, లోభాన్ని దానంతో జయించండి.

22) క్రూరుల మాటలకు ప్రత్యుత్తరం ఇవ్వవద్దు. వారి నుండి చాలా దూరంగా ఉండు. అది నీ మంచికే. అలాంటి వారితో అన్ని బంధాలు తెంచుకో.

23) మంచి వారి సహచర్యాన్ని కోరుకో. నీ గౌరవాన్ని జీవితాన్ని ఫణంగా పెట్టి అయినా సరే వారి సాంగత్యాన్ని కోరు. మంచి వారెవరో, చెడు వారెవరో గుర్తించే విచక్షణను ఇవ్వమని దేవున్ని ప్రార్థించు. ఇక నీవు నీ బుద్ధిని ఉపయోగిస్తూ ప్రయత్నం చేయాలి.

24) రాజ్యాలను జయించిన వారు, పేరు ప్రఖ్యాతులు గాంచిన వారు హీరోలుగా కొనియాడబడతారు. ఫర్వాలేదు. కాని ఇంద్రియ నిగ్రహం కలిగిన వారు విశ్వ విజేతలు అని గుర్తుంచుకో.

25) నీవు ఏది చేసినా, మంచి చేసినా, చెడు చేసినా అది నిన్ను వదలకుండా వెంటాడుతూనే ఉంటుంది.

26) ఆశ దుఃఖాన్ని మాత్రమే మిగిలిస్తుంది. సంతృప్తి అన్నది ఉత్తమం. సంతృప్తికి మించిన సంతోషం లేదు.

27) తుంటరి చేష్టలు నీలో నుండి సమూలంగా తీసి అవతల పారేయ్. అవి అలాగే కొనసాగితే నీ జీవితాన్నే అనర్థదాయకం చేస్తాయి.

28) నష్టాన్ని బాధను ఆత్మ నిగ్రహంతో భరించు. సంతోషం పొందటానికి ప్రయత్నించు, అన్వేషించు.

29) కోపం నీలో ప్రవేశించి నప్పుడు, నిశ్శబ్దాన్ని అభ్యసించు. లేకపోతే దేవుని నామాన్ని స్మరించు. కోపాన్ని మరింత రెచ్చకొట్టే ఆలోచనలు చేయకు. అది నీకు తీరని నష్టం చేస్తుంది.

30) ఈ క్షణం నుండి ఇక చెడు అలవాట్లు మానుకో. ఆలస్యం చేయకు. వాయిదా వేయకు. అవి నీకు ఏ మాత్రం ఆనందాన్నివ్వవు.

31) సాధ్యమైనంత వరకు నీకు చేతనైనంత వరకు పేద వారిని తృప్తి పరిచే ప్రయత్నం చేయి. నీ కున్న ఆహారాన్ని వాళ్లతో పంచుకో. కనీసం ఆ సమయానికి వాళ్లను సంతోషపెట్టు. (ఇదంతా నీ మంచికే).

32) నీకు ఇతరులు ఏది చేయకూడదని అనుకుంటున్నావో అది నీవు ఇతరులకు చేయకు.

33) అజ్ఞానంతో చేసిన పాపాలకు హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడు; తిరిగి అవే పాపాలను చేయకు; మంచి మార్గంలో నడిపించమని భగవంతున్ని ప్రార్థించు.

34) దేవుని పట్ల నీకున్న ఉత్సాహం, ఉత్సుకతను దెబ్బతీసే విషయాన్ని దేన్నీ దరి చేరనీయకు. ఉత్సాహం లేకపోవడం అన్నది మనిషి యొక్క బలాన్ని నశింపచేస్తుంది.

35) పిరికితనానికి లొంగవద్దు. ఆనందాన్ని వదిలివేయకు.

36) నిన్నెవరైన పొగడితే పొంగి పోవద్దు; నిందలు వేస్తే నిరుత్సాహ పడొద్దు.

37) నీ స్నేహితులలో ఎవ్వరైనా ఇద్దరు కొట్లాడితే వారి మధ్యన చిచ్చు రగల్చడానికి ప్రయత్నించి, వారి నొకరి నొకరు అసహ్యించుకునేలా చేయకు; వారి పూర్వపు స్నేహం పునరుద్ధరణ అయ్యేలా చూడు.

38) ఇతరులలో లోపం వెతికే ముందు నీ లోని లోపం వెతుక్కునే ప్రయత్నం చేయి, సమూలంగా తీసి పారేయ్. నీ లోని ఒక తప్పును నీవు వెతుక్కుంటే చాలు; అది అందరి లోని వందల తప్పులు వెతికిన దానికన్నా ఎక్కువ.

39) నీవు ఏ పుణ్యం చేయకపోయినా సరే, మంచి చేయకపోయినా సరే, కాని పాపం కానీ, చెడు కానీ చేయకు

40) నీలో లేని తప్పులు ఎవ్వరైనా నీలో ఉన్నాయని అంటే దానికి బాధ పడొద్దు. నీ లోని తప్పులను ఇతరులు నీ తో అనక ముందే వాటిని సరి దిద్దుకునే ప్రయత్నం చేయి. నీ తప్పులు చెప్పే వారిపట్ల కోపంగా, ముభావంగా, చేదుగా ఉండకు. గర్జించకు. వారికి కృతజ్ఞతలు చెప్పు. తిరిగి నీవు వారిలో తప్పులను ఏరితే అది నీ పెద్ద తప్పు. నీ తప్పులు నీవు తెలుసుకుంటే లాభం కాని, ఇతరుల తప్పులు తెలుసుకుంటే లాభం లేదు.

41) నీ కెప్పుడైనా తీరిక సమయం దొరికితే దాన్ని అనవసరపు కబుర్లలో వృథా చేయకు. ధ్యానంలోనో, దేవునిపైనో, సేవలోనో ఆ సమయాన్ని వినియోగించు,

42) కేవలం భక్తుడే భగవంతున్ని అర్థం చేసుకొంటాడు. భక్తున్ని భగవంతుడే అర్థం చేసుకుంటాడు. వీరిరువురిని వేరెవ్వరూ అర్థం చేసుకోలేరు. కాబట్టి భక్తి లేని వారితో ఈ విషయాలను చర్చించవద్దు. ఆ చర్యల ఫలితంగా నీలో భక్తి భావాలు సన్నగిల్లుతాయి.

43) ఎవ్వరైనా ఏదైనా విషయంపై నీతో మాట్లాడితే, దాన్ని నీవు తప్పుగా అర్థం చేసుకొని, ఆ తప్పును మద్దతు చేసే తప్పుడు ఆలోచనలను అభిప్రాయాలను నీవు కలిగి ఉండకు. వారు చెప్పే విషయాలలో మంచి ఎంతో ఆలోచించు. నిజమైన అర్థాన్ని అభినందించాలి, కోరాలి. కాని తప్పుడు అర్థాలు కాని, చాలా అర్థాలు కాని లేక అర్థమే లేని వాటిని కాని ఆశించ రాదు. అవన్నీ కేవలం నీ ఆనందాన్ని తగ్గిస్తాయి.

44) నీకు ఏకాగ్రత సలపాలని ఉంటే, బజారులో వెళ్ళేటప్పుడు కాని, వాహనంపై వెళ్ళేటప్పుడు కాని, గుంపులో ఉన్నప్పుడు కాని, నేరుగా రోడ్డునే చూస్తూ వెళ్లు. ప్రమాదాలను నివారించవచ్చు. ఇతరత్రా దృష్టి వెళ్లకుండా ఏకాగ్రతతో వెలితే ఎన్నో సమస్యలను అధిగమించవచ్చు.

45) గురువు గురించి, దేవున్ని గురించి అన్ని అనుమానాలను వదిలేయి. నీ ప్రాపంచిక కోర్కెలు తీరక పోతే దాన్ని నీ దైవ భక్తిపై వేసి నిందించకు. ఈ ప్రాపంచిక కోర్కెలను ఈ రోజు కాకపోతే మరొక రోజు వదిలి వేయవలసిందే. భక్తి భావనలు, ఇప్పుడు కాకపోయినా ఎప్పటికైనా తప్పవు. దీన్ని పూర్తిగా అర్థం చేసుకొని మసలుకో,

46) నీ ధ్యానం, నీ జపంలో అభివృద్ధి కనిపించకపోతే, లేక నీవు అనుకున్న కోర్కెలు నెరవేరక పోతే దేవునిపై నిరాశకు గురి కావద్దు. అది నిన్నింకా నిరాశకు గురిచేస్తుంది. అది ఎంత చిన్న విజయం (success) అయినా కావచ్చు. పెద్ద విజయం అయినా కావచ్చు. ధ్యానంలో, జపంలో నీవు నిరాశకు గురి కాకూడదు. అలాంటి భావన గనుక వస్తే అది నీ సాధనలో పొరపాటుగా భావించి, దాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేయి.

ఈ విషయం గురించి ఈశోపనిషత్తులో ఇలా ఉంది. "చేసే ప్రతిచర్య అహంకారం లేకుండా చేయడం, ఆనందం అంతా కోరిక లేనిది బంధం లేనిదైనప్పుడు, ఆనందానికి, త్యాగానికి తేడా లేనేలేదు. అహం మరియు బంధం లేనప్పుడు Self-interest స్వప్రయోజనం నుండి నీచర్యలు దూరంగా ఉండును. అప్పుడు అవి త్యాగానికి సమానమవుతాయి."

# 7. ముగింపు

మొదట్లో మతం పట్ల, దైవం పట్ల నిష్క్రియ విశ్వాసం (passive belief) కలిగి ఉండేవారము. గత 15 నెలలుగా మా కుటుంబములో జరిగిన అనుభవాల దృష్ట్యా మాలో ఓ పెద్ద పెనుమార్పు దైవత్వం విషయంలో చోటు చేసుకుంది. అది మా కళ్లు తెరిపించింది. తనను తాను దేవునితో ఒకటిగా చూడాలని, ఆ విధంగానే ప్రవర్తించాలని బాబా ఆమెతో అన్నారు.

ఈ ఆధ్యాత్మిక అభివృద్ధి దశలో ఆమె దేవుడి భావనలో పూర్తిగా మునిగిపోయింది. భగవంతుని ఆదేశాల మేరకు తాను సాధనంగా ఉపయోగపడుతూ దేవుడిచ్చిన అవకాశాలను ఇతరులకై వినియోగించ తలచింది. ఆమెకు కలిగిన అనుభవాలే నేరుగా మా కుటుంబ సభ్యులందరికీ కలగకపోయినా ఆ అనుభవాలను మా అందరి అనుభవాలుగానే పరిగణిస్తున్నాము.

ఈ 'అంతర్గత అనుభవాలు' అనే పుస్తకాన్ని స్వామి బుద్ధానంద గారి "Joy of illuminated" అనే పుస్తకంలోని ఒక గద్యంతో (ప్యారాగ్రాఫ్) తో ముగిస్తున్నాము.

"మతం, మానవుని పురాతన మాత, హృదయాన్ని, మనస్సునూ దివ్య ప్రేమ తో (అతీంద్రియ ప్రేమ, Supreme Love, Divine Love) స్పృశించి, ఆత్మను నిద్ర మేల్కొలిపి మరియు అంటుంది, 'నాయినా, నీవు ఈ ప్రపంచపు జ్వాలచే కాలిపోకుండా ఉండాలంటే, నీవు ఏ మార్గం గుండానయినా వెళ్లి త్వరగా దేవుని ఆనందాన్ని పొందు. ఆ ఆనందమే దేవుడు; నీ ఉనికికి, నీ వారసత్వానికి, నీ గమ్యానికి మూలం అదే. నీ అధికారాన్ని అందుకొని దీవెనలు పొందు".

**శ్రీ కృష్ణార్పణమస్తు.**

**ఓం నమః శ్శివాయ.**

**గురుఃబ్రహ్మ గురుఃవిష్ణుః గురుదేవో మహేశ్వరః**

**గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః**

**త్వమేవ మాతా చ పితా త్వమేవ,**
**త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ ।**
**త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ,**
**త్వమేవ సర్వం మమ దేవదేవ ॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఓం సాయిరాం.**

🕉️

# 8. పదకోశం (Glossary)

ఈ పుస్తకం ఇంగ్లీష్ నుండి తెలుగుకు అనువాదం చేయబడింది. ఈ పదకోశం (glossary) హిందూమతం తెలియని వారికి, విదేశీయుల కొరకు వ్రాయబడినది. ఈ పుస్తకంలో ఉపయోగించని కొన్ని ఇతర పదాలు ఇక్కడ వివరించిన మొత్తం విషయాలపై పాఠకులకు స్పష్టమైన అవగాహనను పొందడంలో సహాయపడే అనేక ముఖ్యమైన అంశాలను వివరిస్తాయి.

**అభిషేకం** : పూజా సమయంలో దేవునికి నీటితోనూ పాలతోనూ స్నానం చేయంచటం.

**అధర్మం** : కర్తవ్యానికి (Duty) వ్యతిరేకంగా ప్రవర్తించడం.

**అద్వైతం** : అనగా 'ద్వితీయంలేదు', ఉన్నది ఒకటే అని అర్థం. దేవుడు, శరీరంచే ఆవరించబడిన ఆత్మ, విశ్వం అంతా ఒక్కటే అని చెప్పే 'వేదాంత విభాగం'. అద్వైతంలో ప్రముఖులు గౌడపాద మరియు ఆది శంకరాచార్యులు.

**అహింస** : ఆలోచనల్లో, మాటల్లో, చేతలలో ఇతరులను బాధపెట్టకపోవడం.

**ఆరతి** : పూజానంతరం దేవుడి ముందు కర్పూరం వెలిగించి, వృత్తాకారంగా త్రిప్పడం.

**ఆర్యసమాజం** : ప్రకృతి ఆరాధనా మార్గాన్ని నమ్మి అభ్యసించడం.

**ఆసనం** : ధ్యానం, పూజ, జపం, తపస్సులో కూర్చునే పద్ధతి.

**ఆత్మ (Atman)** : శరీరంలోని చైతన్య ప్రవాహం, ఆత్మ, సంస్కృతంలో ఒక పారభాషిక పదం ఉపనిషత్తులలోని మానవాతీత శక్తికి ఉపయోగించే పదం.

**అవధూత** : ప్రపంచాన్ని సంపూర్ణంగా విడిచిన సన్యాసి (Monk).

**అవతారం** : దేవుడి పునర్జన్మ (Reincarnation).

**అవిద్య** : అజ్ఞానం, మాయ, వాస్తవాన్ని గ్రహించలేని స్థితి

**భగవాన్** : అతీంద్రియమైన (ఇంద్రియములకు ఆవలి) ఆరు శక్తులను కలిగినవాడు. అవి: శక్తి, పేరు, గౌరవము, ధర్మము, కీర్తి, ఐశ్వర్యము, జ్ఞానము, పరిత్యాగము. విష్ణువు, శివుడు, రాముడు, శ్రీకృష్ణ, బుద్ధుడు మొదలగువారు.

ఈ లక్షణములు కలిగినవారు కొన్నిసార్లు పవిత్రత కలిగిన వారిని ఈ పేరుతో పిలుస్తారు.

**భగవద్గీత** : భగవంతుని 'గీత'. తన ధర్మం తాను నిర్వర్తిస్తూ దేవున్ని ఎలా తెలుసుకోవాలో, ఎలా చేరుకోవాలో తెలియజేసిన పవిత్ర గ్రంథాలలో అతి ముఖ్యమైనది. మహాభారతంలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునకు ఉపదేశించిన కావ్యము. ఇందులో 18 అధ్యాయాలు కలవు.

**భాగవతం** : పురాణాలలో ముఖ్యమైనది. వైష్ణవ సాంప్రదాయంలో శ్రీకృష్ణుని మరియు తన భక్తుల కథల గురించి వివరింపబడి ఉంది.

**భజనలు** : భక్తితో పాడుకునే పాటలు.

**భక్తి** : దేవునికి అంకితం కావడం. దేవునిపై ప్రేమ, అదొక మత సాంప్రదాయ బద్ధమైన దేవునితో గల బంధం. అదే 'నమ్మకం'. ఆరాధన, పవిత్రత, విశ్వాసం, ముక్తికి మార్గం.

**భక్తియోగ** : భక్తిమార్గం. దేవునిలో ఐక్యం కావడానికి గల నాలుగు మార్గాలలో ఇదొకటి. 1. జ్ఞానయోగం, 2. సమాధియోగం, 3. కర్మయోగం, 4. భక్తియోగం

**బ్రహ్మ** : సృష్టికర్త (పుస్తకంలో 'BRAHMAN' అనే పదాన్ని 'బ్రహ్మ' అని అనువదించడం జరిగింది. BRAHMAN అనగా ఉపనిషత్తుల యొక్క మానవాతీత శక్తి; Transcendent Godhead of Upanishad. బ్రాహ్మాన్ వేరు, బ్రహ్మవేరు. గమనించగలరని మనవి)

**బ్రహ్మచర్యం** : ఆలోచనలలో, మాటలలో చేతలలో కామం నుండి దూరంగా ఉండటం. నిత్యం ఆధ్యాత్మిక అభ్యాసాలలో మునిగి ఉండటం, నిత్యం బ్రహ్మ భావనలో చరించడం.

**బ్రహ్మాన్ (Brahman)**: అద్వైత వేదాంతం యొక్క అత్యున్నత సత్యం. దీన్నే నిత్యం, పరమసత్యం అని కూడా అంటారు. నిర్గుణ బ్రహ్మాన్ : గుణములు లేని, భేదభావములు లేని చైతన్య స్వరూపము. పరబ్రహ్మము అని కూడా అంటారు. సగుణ బ్రహ్మాన్ : సృష్టికర్త.

**బ్రహ్మరంధ్రం** : నడినెత్తిన గల రంధ్రము. ఈ రంధ్రం గుండా ప్రాణం వెళితే తిరిగి పునర్జన్మ ఉండదని ఒక నమ్మకము.

**బ్రాహ్మణుడు** : హిందూ సమాజంలో ఒక ఉన్నత కుల విభాగానికి చెందినవాడు.

**బుద్ధ** : ఉన్నతమైన వాడు. గౌతమబుద్ధుడు. క్రీస్తు పూర్వం 6వ శతాబ్దంలో సిద్ధార్థుడనే రాకుమారుడు జన్మించింది ప్రస్తుతం నేపాల్ అనిపిలువబడే దేశంలోనే. ఈ ప్రపంచంలో అన్నీ త్యజించి గొప్ప ఆధ్యాత్మిక గురువై బౌద్ధమతాన్ని స్థాపించాడు.

**చక్రము** : చైతన్య కేంద్రాలు. వెన్నెముక సుషుమ్నలో ఆరు చక్రాలున్నాయి. ఏడవ చక్రము మెదడు (Cerebrum) లో ఉంటుంది. కుండలినీ లేదా ఆధ్యాత్మిక శక్తి అనేది సుషుమ్న అడుగుభాగంలో ఉంటుంది. కుండలినీ శక్తిని నిద్రలేపినప్పుడు అది మొదటి, మూడు చక్రాలయిన మూలధార, స్వాదిష్టాన మణిపూరకం గుండా ప్రయాణిస్తుంది. ఈశక్తి నాల్గవ చక్రం అయిన అనాహతం (హృదయం చక్రం) చేరినప్పుడు సాధకుడు దివ్య చైతన్యకాంతిని దర్శిస్తాడు. ఐదవ కేంద్రమైన విశుద్ధి చక్రవద్ద (కంఠం చక్రం) కు చేరినప్పుడు సాధకుడు కేవలం దేవుని గురించి వినడానికి, మాట్లాడటానికి ఇష్టపడతాడు. కుండలినీ శక్తి ఆరవ చక్రమయిన ఆజ్ఞా చక్రాన్ని (కనుబొమ్మల నడుమ) చేరినప్పుడు సాధకుడు దేవునికి చాలా దగ్గరగా వెళ్తాడు; కాని కాస్తదూరం మిగిలి ఉంటుంది. ఆ శక్తి ఏడవ చక్రాన్ని అనగా మెదడులో నడినెత్తిన ఉన్న చక్రం సహస్రారం చేరినప్పుడు తనను దేవునితో ఒకటిగా చూస్తాడు.. అంటే దేవునిలో లీనమైపోతాడు. సహస్రారాన్ని “వేయి దళముల కమలం (Thousand Patel Lotus)” గా చెప్పబడుతుంది.

**ఎంపిక చేసుకొన్న దేవుడు** : (Chosen Deity) ఒకరికిష్టమైన దేవుడు/ దేవత దివ్యకాంతిని దర్శించటానికి గురువు మార్గదర్శకత్వంతో ధ్యానం చేస్తాడు.

**చైతన్యము (తురీయము )** : నాల్గవది; అది చేతనా స్థాయి. ఇది జాగ్రత్త, స్వప్న, సుషుప్తి అనే అవస్థలకు మూలం ఆధారం - నాలుగవ అవస్థ.

**దేవ/ దేవత** : Demi-God అవతార పురుషుడు. దివ్యావతారుడు. అతీంద్రియ శక్తులు కలవాడు. దేవుని పరమోత్కృష్ట స్థాయి మాత్రం కాదు.

**ధర్మం** : చట్టం, జీవితంలో ఒకరి విధి, న్యాయం, సత్ప్రవర్తన, మంచి నైతిక, సామాజిక క్రమం, జీవితం యొక్క సమైక్యత.

**ధ్యానం**: చేతనావస్థ (స్పృహ) లో ఒక విషయంపై మనస్సు లగ్నం చేయడం.

**దివ్యమాత** : (Divine Mother) దైవానికి స్త్రీ రూపం. విశ్వమాత దుర్గ, ఉమ, కాళి, పార్వతి అను రూపాలు దివ్యమాత రూపాలే.

**గుణం** : లక్షణము, ప్రకృతి మూడు గుణాలతో ఏర్పడినది. 1. సత్త్వ గుణము, 2. రజో గుణము, 3. తమో గుణము. మనస్సు పదార్థము అనే ఈ విశ్వం, మూడు గుణాలను కలిగి ఉంటుంది. జ్ఞానాన్ని సమతౌల్యంగా ఉంచేదే సత్త్వగుణం. ఇది పవిత్రతను, ప్రశాంతతను ప్రసాదిస్తుంది. రజోగుణం కోపాన్ని, అవిశ్రాంతతను కలుగజేస్తుంది. తమోగుణం జడత్వాన్ని డల్నెస్సు (dullness) కలుగజేస్తుంది. ఈ మూడు గుణాలు సమతౌల్యముగా ఉన్నప్పుడు సృష్టి ఉండదు. ఈ సమతౌల్యం చెదిరిపోతే సృష్టి ఏర్పడటం జరుగుతుంది. ప్రకృతి పదార్థాలతో తయారు కాబడిన వస్తుత్వంలో (Entities) ఈ మూడు గుణాలు వివిధ పాళ్లలో ఉంటాయి.

**గురువు** : ఆధ్యాత్మిక బోధకుడు. 'గు' అనగా చీకటి. 'రు' అనగా నాశనం చేయువాడు. శిష్యునిలో అంధకారాన్ని (చీకటిని) పారద్రోలేవాడు 'గురువు' అని అర్థం. శ్రీసత్యసాయి బాబాగారు గురువుకు అర్థాన్ని ఇలా చెప్తున్నారు. 'గు' అనగా రూపంలేని 'రు' అనగా చిహ్నం లేని (Attributeless) అనిఅర్థం. రూప, చిహ్నరహితుడు దేవుడే.

**హఠయోగం** : శరీరంలో బలం, శక్తి సమకూరడానికి ఒక క్రమబద్ధ శారీరక, శ్వాస ప్రక్రియలు లేదా అభ్యాసాలు.

**ఇద (Ida)** : వెన్నుపూస ఎడమ భాగంలో జ్ఞాన మరియు చోదక నాడుల సమూహము.

**జగత్**: విశ్వం, జగత్తు.

**జపం** : దేవుని నామం లేదా మంత్రాన్ని ఉచ్ఛరించుట.

**జీవాత్మ** : బ్రతికి ఉన్న వ్యక్తిలోని ఆత్మ (పరమాత్మ వేరు) .

**జ్ఞానం** : Knowledge వేదాంతం ప్రకారం బ్రహ్మను తెలుసుకొనుటే జ్ఞానము. ఉన్నత ఆత్మపై ధ్యానం చేసి బ్రహ్మను తెలుసుకొనుటయే జ్ఞానము. సాంఖ్య ప్రాకరం అన్నీ తెలుసుకొనిన పద్ధతి.

**జ్ఞానయోగం** : జ్ఞానమార్గం. భగవత్ తత్త్వాన్ని చేరడానికి ఇదొక మార్గం.

**జ్ఞాని** : 'వాస్తవం' అనెడి జ్ఞానంచే ప్రకాశించేవాడు. జ్ఞాన మార్గాన్ని అనుసరించువాడు.

**కర్మ** : చర్య, ఒక సంఘటన, శారీరకమైనా, మానసికమైన కారణం. ఫలితంకు సంబంధం చూపేది. మాటల ద్వారా, చేతల ద్వారా, ఆలోచనల ద్వారా చేసిన పనికి లేదా క్రితం తాను చేసుకొన్న చర్యల మూలంగా చేసే వాడికి ఫలితాన్నిచ్చేది. గ్రంథాలలో త్యాగపూరిత చర్యలు (sacrificial actions) గురించి చెప్పబడి ఉంది. చర్యలు నాలుగు రకాలుగా ఉంటాయి.

**1. ప్రారబ్ద కర్మ** : గత జన్మలో చేసిన చర్యల ఫలితం ఈ జన్మలో జీవిత ప్రారంభ దశలో కనిపిస్తుంది. ప్రారబ్ధ చర్య ద్వారా ఇవ్వబడిన ప్రేరణ ఉన్నంత కాలం ఆ జన్మచర్యల ఫలితం మంచి అయినా, చెడు అయినా కొనసాగుతుంది. ఆధ్యాత్మికంగా బాగా ఎదిగినవాడైనా సరే ప్రారబ్ద కర్మల ఫలాన్ని (మంచి/చెడు) ఈ జన్మలో అనుభవించి తీరాల్సిందే. ప్రారబ్ద ఫలితం దక్కి తీరుతుంది. కానీ అతడు ఆ ఫలితాలకు చలించడు.

**2. సంచిత కర్మ** : గత జన్మలో చేసిన చర్యల ఫలితం ఇంకా మిగిలి ఉన్నట్లయితే దాని ఫలాలు తరువాత జన్మలలో ఉంటాయి.

**3. ఆగామి కర్మ** : ఈ జన్మలో మనం చేస్తున్న చర్యల ఫలితంగా భవిష్యత్తు జీవితం ఉంటుంది. అయితే బ్రహ్మాజ్ఞానము పొందడంవల్ల మూడు చర్యలు అగ్నిలో కాలి బూడిదైనట్లుగా అవుతాయని వేదాంతం చెప్పుతోంది.

**4. నిష్కామ కర్మ** : ఫలితాన్ని ఆశించకుండ కోరికలేకుండ చర్యలు నిర్వహించడం. ఈ చర్యల ఫలితం అంటదు.

**కర్మయోగం** : నిస్వార్థ సేవా మార్గం. దేవున్ని చేరే నాలుగు దారులలో ఇదీ దారి. (జ్ఞానయోగం, సమాధియోగం, భక్తియోగం, కర్మయోగం).

**కోశములు** : (పొరలు). ఆత్మను ఆవరించి ఉండే ఐదు పొరలు. అవి ఉల్లిపొరలలాగా, అన్నింటిలో బయటిపొర అన్నమయ కోశము శరీరమే. తరువాత మూడు సంక్లిష్ట పొరలు వరుసగా; ప్రాణామయకోశము (పంచ ప్రాణాలకు సంబధంచినది) The Vital Airs; (మనోమయ కోశము) (మనస్సుకు సంబధించింది); విజ్ఞానమయకోసము (అత్యున్నత జ్ఞానం పొందునది);

చివరిది అయిన లోపలి కోశము కారణ శరీర రూపంలో ఉండునది ఆనందమయ కోశము (పరమానందమునకు సంబంధించింది).

**శ్రీ కృష్ణ** : హిందూమతంలో అత్యంత మనోహరంగా పూజింపబడే దేవుడు. కురుక్షేత్రం యుద్ధ రంగంలో తన ప్రియ నేస్తం/ భక్తుడుకు గీతోపదేశం చేసింది ఈయనే. శ్రీ కృష్ణునికి గల ఎన్నోపేర్లలో ఇవి కొన్ని గిరిధరుడు, గోపాలుడు, కన్నయ్య, కేశవుడు, దామోదరుడు, గోవిందుడు, మురళీధరుడు, మురళి, ముకుందుడు, జగన్నాథుడు, యోగీశ్వరుడు, హరి, శ్యామసుందరుడు, ఘనశ్యాముడు.

**కుండలినీ** : నిద్రాణ రూపంలో వెన్నెముక చివర (అడుగున) దాగిన 'ఆధ్యాత్మిక శక్తి'. యోగా అభ్యాసనాల వల్ల కుండలినీ శక్తి నిద్రలేచి సుషుమ్న ద్వారా పైకి ఎగబ్రాకుతుంది చక్రాల గుండా (చైతన్యా కేంద్రాల గుండా) ఆ శక్తి ప్రవహిస్తున్నప్పుడు ఒక్కొక్క చక్రం వద్ద ఒక అద్భుత అనుభవాలు సాధకుని అనుభవంలోకి వస్తాయి. ఈ శక్తిని నిద్రలేపి సమస్త విశ్వంను చూడవచ్చు. మన భారతీయ ఋషులు ఈ విధంగానే గ్రహగోళాల, నక్షత్రాల, విశ్వాంతరాళాల రహస్యాన్ని ఛేదించారు. సమస్త విజ్ఞానాన్ని ఈ శక్తిని నిద్ర మేల్కొలిపే కనుకొన్నారు. బ్రహ్మచర్యాన్ని అభ్యసించడం వల్ల మన మెదడులో 'ఓజస్' అనే శక్తి కూడగట్టుకొని, దేవుని కృప కూడ తోడైతే ఈ శక్తి కుండలినీ శక్తిని నిద్రలేపడంలో తోడ్పడుతుంది.

**లీల** : దేవుని చర్యలు, దైవలీలలు. దీన్నే కాలము (Time), స్థలము, శూన్యం (Space) మరియు కారణము (Causation) తో కూడుకొన్న సాపేక్షతలము (Relative plane) అని కూడా అంటారు. ఆ పరమాత్ముడు తన యొక్క దివ్య సంకల్పంతో ప్రత్యేక రూపంలో అవతారం దాలుస్తుంటాడు.

**లోకం** : ప్రపంచం, విశ్వం కావచ్చు దానిలో భాగం కావచ్చు; ఉనికి కలిగినది; భౌతిక రూపంలోనే ఉండనక్కరలేదు; కొన్ని సార్లు దీనిని మానవత్వానికి, (Humanity) ప్రజలకు (People) ఈ పదాన్ని వాడతారు. చదివితే ఈ లోకాల గురించిన జ్ఞానం వాటి వర్గీకరణ (Classification) అర్థమవుతుంది. గ్రంథాలను వివిధ రచయితలు వివిధ రకాలుగా లోకాల గురించి చెప్పియున్నారు, అది గందరగోళాలకు గురి చేస్తుంది. వాటి వల్ల ఈ క్రింద వర్ణన లోకాల గురించి మీకు వ్యత్యాసాలపై కొంత వెలుగునిస్తుంది.

మొత్తం ఏడు ఉన్నత లోకాలు ఉన్నాయి. భూర్, భువర్, స్వర్, మహర్ (ధృవ నక్షత్రం ఆవలి ప్రాంతం), జనర్, తపర్ మరియు సత్యలోకం (ప్రతి పదానికి లోకం అని చదువుకోగలరు).

**బ్రహ్మలోకం** : ఉన్నత తలం, బ్రహ్మ యొక్క స్వర్గం. సృష్టిలో అత్యున్నతలం, ఇక్కడే బ్రహ్మ దేవుడుంటాడు. (అత్యంత పవిత్రత కూడుకొన్న ఆత్మలు మరణం తరువాత ఇక్కడికి చేరుకుంటాయని, అక్కడ దేవునిలో లీనమై పోతాయని, ముక్తిని పొందుతాయని అనగా పరమాత్మునిలో లీనమై పోతాయని భావిస్తున్నారు. అయితే బ్రహ్మ లోకాన్ని చేరుకొన్నవారు, బ్రహ్మచర్యాన్ని జీవితాంతం పాటించి, నూరు అశ్వాల యాగం చేసినవారు (అశ్వమేధయాగం), ఇతరమైన ఉన్నత పనులు చేసిన వారు తిరిగి దైవానుగ్రహ ప్రాప్తికి భూలోకం చేరుకుంటారని భావిస్తున్నారు.)

**చంద్రలోకం** : చంద్రలోకం దక్షిణ మార్గం గుండా పొగతో, చీకటితో, చల్లని వాతావరణంతో కూడుకొని ఉంటుంది. గృహస్తులు, తమ నిత్య జీవితంలో విధులను నిర్వర్తిస్తూ, తదనంతర ఫలితాలను, ఆనందాలను పొందాలనుకునే వాళ్లు మరణానంతరం చంద్రలోకాన్ని చేరుకొంటారు. తిరిగి మళ్ళీ భూలోకానికి వస్తారు. చంద్రలోకాన్నే పితృలోకం అనికూడా అంటారు.

**మహాభారతం** : వేదవ్యాస మహాఋషిచే రచించబడినది. ప్రపంచంలోనే అత్యంత పెద్ద పురాణం (Epic) మహా కావ్యం. రాజ్యం పంపిణీ విషయంలోపాండురాజు కుమారులైన పంచపాండవులకు ధృతరాష్ట్రుని కుమారులైన నూరుగురు కుమారులకు మధ్యన జరిగిన ఘర్షణలే ఇందులో ఉన్నాయి. ధర్మ సంస్థాపనార్థంలో భాగంగా శ్రీకృష్ణుడు ధర్మం, న్యాయం కలిగిన పంచపాండవుల సరసన చేరి వారికి సారధ్యం వహిస్తాడు. భగవద్గీత లోని 18 ఆధ్యాయాలు ఇందులోని భాగమే.

**మంత్రం** : పవిత్రపదం, పద్యం, వేదశ్లోకాలు, దేవుని నామం, గురువు శిష్యునికి ప్రారంభంలో ఉపదేశించేది. చిన్న ప్రార్థన లేదా ఆధ్యాత్మిక ఫార్ములా (formula).

**మాయ** : భ్రమ (Illusion) అవాస్తవం; సాంఖ్య ప్రకారం అదొక ప్రకృతి; వేదాంతుల ప్రకారం అది కనిపించే సృష్టి, శైవుల ప్రకారం అది ఆత్మను ఆవరించిన వల. వైష్ణవుల ప్రకారం అది విష్ణువుకు గల తొమ్మిది శక్తులలో ఒకటి. తత్త్వశాస్త్రంలో, వేదాంతంలో దీన్నే 'అజ్ఞానం' ను సూచిస్తుంది అని

అంటారు. వాస్తవాన్ని కప్పివేయునది అని అర్థం. అలాగే విశ్వ భ్రాంతి, దాని వలన ఏకం అనేకంగా, శాశ్వతమైనది తాత్కాలికంగా కనిపిస్తుంది (Also the cosmic illusion on account of which the one appears as many, the absolute as the relative), బంధాన్ని (Attachment) సూచించడానికి కూడా ఈ పదాన్ని వాడతారు. మాయకు మారు పేర్లు: అవిద్య, అజ్ఞాన, కొన్ని సార్లు అసాధారణ అతీంద్రియ శక్తులన్ని కూడా మాయగా అభివర్ణిస్తారు.

**మోక్షం**: ముక్తి, నిర్వాణం, బ్రహ్మజ్ఞానం పొందడం ద్వారా, తాను నమ్మిన దేవుని లక్షణాలను పొందటం ద్వారా ఈ ప్రాపంచిక బంధాల నుండి విడివడటం. అహాన్ని, కోరికను, తృష్ణ (Passion)ను త్యజించి, నాశనం చేసి సర్వత్రా వ్యాపించియున్న సత్యాన్ని తెలుసుకొని జన్మచక్రం నుండి బయట పడటం. సింపుల్గా చెప్పాలంటే ముక్తి (మోక్షం). బౌద్ధమతంలో స్వార్థాన్ని, స్వార్థపర కోరికల్ని త్యజించడమే నిర్వాణముగా భావించారు. చాలా స్పష్టంగా చెప్పాలంటే Liberation (విముక్తి) అనగా చెడునుండి విముక్తి కావడం. (Liberation from Vices) అజ్ఞానమనే పొగ మంచు నుండి విడుదల కావడం. (Freedom from the fog of Ignorance).

**ఓమ్ (Om)** : కొన్నిసార్లు Aum (ఆ.ఉ.మ) అని వ్రాస్తారు. వేదాల యొక్క అత్యంత పవిత్రపదం. పరమ సత్యాన్ని చేరుకోవడానికి, ఇష్టదేవతను చేరుకోవడానికి చిహ్నారూపం.

పరీక్షిత్తు : అర్జునుని మనవడు. పంచపాండవులు రాజ్యాన్ని త్యజించినప్పుడు రాజ్యాన్ని ఇతనికి అప్పచెప్పారు. పరీక్షిత్తును మరణానికి సంసిద్ధం చేయటం కొరకు 'శుకదేవుడు' భాగవతాన్ని పరీక్షిత్తుకు ఏడు రోజులలో వినిపించాడు. దీని తరువాత ఏడు రోజులకే ఒక సాధువుని బాధించినందుకు పరీక్షిత్తు శపించబడి మరణించాడు.

**పార్వతి** : పరమశివుని ప్రాణేశ్వరి. విశ్వమాతకు గల ఎన్నోపేర్లలో ఈ పేరు ఒకటి.

**పతంజలి** : యోగ సూత్రాలను రచించినవారు. యోగవ్యవస్థను స్థాపించినవారు. మనస్సును అధీనములోకి తెచ్చుకోవడం, ఏకాగ్రతను నిలపడం, ధ్యానం మొదలగు విషయాలను వివరిస్తోంది.

**వ్యక్తిగత దేవుడు / దేవత** : (Personal God) రూప చిహ్నా సహితుడు. అవ్యక్తమైన సంపూర్ణతకు (Impersonal Absolute) విరుద్ధంగా. సృష్టికర్తగా

దేవుడు, సంరక్షకులుగా దేవుడు, లయకారకుడిగా దేవుడు (నశింపచేయువాడు). భక్తులచే కొలువబడువాడు. ఆలంకరింపబడువాడు.

**పింగళ** : వెన్నెముక కుడివైపున గల ఇంద్రియ మరియు మోటర్ ఫైబర్స్ Sensory and Motor fibres.

**ప్రకృతి** : సాహిత్యపరమైన అర్థం - స్వభావము, గుణము, సహజ లక్షణము. సాంఖ్య తత్వశాస్త్రం ప్రకారం, మూడు గుణాలు (ప్రకృతి యొక్క పదార్థాలైన సత్వ, రజస్సు, తమస్సు) సమతౌల్య స్థితిలో ఉన్నప్పుడు, పేర్లు మరియు రూపాల పరిణామానికి ముందు ఉన్న మూల పదార్థం పేరు ప్రకృతి. వేదాంత తత్వశాస్త్రం ప్రకారం అది ఒక మాయ, బ్రహ్మన్ నుండి భిన్నంగా ఉంటుంది; ప్రతీ దాని అసలు లేదా సహజ రూపం. ప్రకృతినే మాయ అనీ, అజ్ఞానం అనీ, Pradhana అనీ, అవ్యక్త అనీ, అవిద్య అనీ, తమస్సు అని అంటారు.

**ప్రాణం** : The vital Breath; ప్రాణానిచ్చే శ్వాస, భౌతిక శరీరంలో చైతన్యాన్ని నింపునది. మరియు ఈ ప్రాథమిక శక్తి లేదా బలము యొక్క అభివ్యక్తమే ఇతర భౌతిక శక్తులు. శరీరంలో ప్రాణము ఐదు మార్గాలలో పనిచేస్తుంది. దానికి ఐదు పేర్లు ఉన్నాయి.

1. ప్రాణ: శ్వాసను నియంత్రించే Vital Energy (ప్రాథమిక శక్తి)
2. అపాన: Vital Energy శరీరం స్వీకరించని పదార్థాలు పాయువు నుండి విడుదల చేస్తుంది.
3. వ్యాన: శరీరం అంతా వ్యాపించే Vital Energy
4. సమాన: శరీరంలోని అన్ని భాగాలకు పోషకాహారంను మోసుకుపోయే Vital Energy
5. ఉదాన: ఉదరంలోని పదార్థాలు నోటి ద్వారా బయటకు పంపించివేయబడే Vital Energy. మరణసమయంలో జీవాత్మ దీని గుండానే బయలుదేరుతుంది.

**ప్రాణాయామం** : శ్వాస అభ్యసనాల వల్ల Vital Energy ని కంట్రోల్ చేయడం (నియంత్రించడం) రాజయోగంలోని ఎనిమిది సూత్రాలలో నాల్గవది.

**ప్రసాదం** : దేవునికి గాని, పవిత్రునకు గాని ఇవ్వబడే పదార్థం. చివరగా భక్తులకు దీన్ని పంచుతారు.

**ప్రేమ**: love

**పురాణాలు** : (Lit) “పురాతన”. హిందువుల పవిత్ర గ్రంథాలు. ముఖ్యంగా శివుడు, విష్ణువు ఆరాధ్యదైవములుగా కలవి. మూడు భాగాలుగా చేయబడిన 18 ముఖ్యమైన పురాణాలు కలవు.

1. రజస్సు : (Exalting Brahma) బ్రహ్మ పురాణం, బ్రహ్మాండ పురాణం, (బ్రహ్మను కీర్తించేవి) బ్రహ్మవైవర్త పురాణం, మార్కండేయ పురాణం, భవిష్యపురాణం, వామన పురాణం

2. సాత్త్విక : Exalting Vishnu (విష్ణువును కీర్తించేవి): విష్ణుపురాణం, భగవత్ పురాణం, నారదీయ పురాణం, గరుడ పురాణం, పద్మ పురాణం, వరాహపురాణం.

3. తమస్సు : Exauting Shiva (శివున్ని కీర్తించేవి): శివపురాణం, లింగ పురాణం, స్కందపురాణం, అగ్ని లేదా వాయు పురాణం, మత్స్యపురాణం, కూర్మపురాణం.

ఈ పురాణాలు ప్రపంచ సృష్టి, దేవతలు మరియు దేవతల వంశావళి, మరియు రాజుల వంశం వంటి అంశాలు, మరియు సాధువులు, భక్తుల కథలను కూడా వివరించింది.

**పురుష**: శరీరంలో నివసించే జీవాత్మ Spirit. ప్రతిజీవిలో ఉంటుంది నివాసి.

**రాధ**: బృందావనంలో ప్రధాన గోపిక, చైతన్య మహాప్రభు చే కొనియాడబడిన అత్యంత ఉన్నత ప్రేమ అంటే రాధామాత శ్రీకృష్ణుని పై చూపిన ప్రేమయే అన్నారు.

**రాముడు**: దేవుని పునర్జన్మ. రామాయణ కథా నాయకుడు.

**సాధన**: జిజ్ఞాసువు అభ్యసించే అధ్యాత్మిక శిక్షణ.

**సమాధి** : Trance : ధ్యానంలో నాల్గవ చివరి దశ. మనస్సును తీవ్రంగా ఒకదానిపై లగ్నం చేయడం, అధిచేతనా స్థాయి. ఇందులో సాధకుడు Ultimate Reality పరమ సత్యములో కలసిపోతాడు. పంతజలి గారు ఇలా అంటున్నారు “వస్తువు యొక్క నిజమైన స్వభావం ప్రకాశిస్తుంది, గ్రహించేవారి మనస్సు ద్వారా వక్రీకరించబడదు." ‘True nature of the object shines forth, not disturbed by the mind of the perceiver.’ (ఉద్దేశ్యము, వస్తువు యొక్క సహజత్వం వికసిస్తుంది. చూసేవాడి మనస్సు వల్ల అది వికారము చెందదు) గ్రంథాలలో చెప్పబడినట్లుగా ఇక్కడ కొన్ని రకాల Samadhis ‘సమాధి’ లు ఉన్నాయి.

**ఆనంద సమాధి**, **భావసమాధి** - ("A state of ecstacy in which the sole modification in mind is the consciousness of one's relationship with God" దేవునితో తన సంబంధమును మనస్సులో రూపాంతరం చెందించుకొనే పారవశ్య స్థితి). **నిర్వకల్ప సమాధి** - అత్యున్నత సమాధి. బ్రహ్మణ్ తో తాను ఏకత్వం అయిన స్థితి. **సవికల్ప సమాధి** - అధిచేతనావస్థ (Super conscious state) బ్రహ్మన్ పై దృష్టిసారించి చేతనావస్థలో ఉండునది. కాని పూర్తిగా లయం కాదు. తెలుసుకునే వానికి, జ్ఞానానికి, జ్ఞాన వస్తువుకు మధ్యన విభేదాలు అలాగే ఉంటాయి.

**సంస్కారం** : గతానుభవముల వల్ల మనస్సులో లోతుగా నాటుకుపోయిన ముద్రలు. మానసిక, ప్రవర్తనాత్మక సంక్లిష్టత, మనస్సులో ఆలోచనలవల్ల క్రియల వల్ల ఏర్పడిన లక్షణాలు, గుణాలు (Tendencies): చేతనావస్థలో ఒక వస్తువు గా తలంచబడుతాయి.

**సచ్చిదానంద** : (సత్-చిత్-ఆనంద) సంపూర్ణ ఉనికి గలిగిన, సంపూర్ణ చైతన్య స్థాయి. పరమానందము, బ్రహ్మన్ను వర్ణించడానికికుపయోగించే పదము.

**సత్సాంగత్యము** : ఆధ్యాత్మిక భావనలను ప్రోత్సహించి పంచుకొనే సాంగత్యం.

**శక్తి** : సృష్టి స్థితి, లయలు కలిగిన విశ్వమాత, శక్తికే మరోపేరు మహామాయ, Great Shakti or Power. ఒకరే పలురకాలుగా చాలా రకాలుగా ఉండేలా బ్రహ్మను ముసుగుతో కప్పి భ్రమింపచేసేది. ఆదిశక్తి, పరమేశ్వరి, The Supreme Goddess. ఉమ, దుర్గ, కాళి, పార్వతి.

**ఆది శంకరాచార్య** : భారతదేశంలో ఆద్వైత వేదాంతశాస్త్ర ప్రచారకులు.

**శివ** : లయకారకుడు. విశ్వాన్ని తనలో లీనం చేసుకునేవాడు. త్రిమూర్తులలో ఒకరు. Supreme Reality పరమ సత్యముగా భావించబడి పూజింపబడుచున్నవాడు. శివునికి మారు పేర్లు భోళానాథుడు, శంకరుడు, సాంబశివుడు, విశ్వనాథుడు (వారణాసిలో), నటరాజుడు (దక్షణ భారతదేశంలో తాండవ నృత్య ఆకారంలో కొలవబడుతాడు)

**శృతి** : విని నేర్చుకునే జ్ఞానం. వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత అన్నియూ విని వ్రాసినవే. (Transcendental Power అతీంద్రియ శక్తి చెప్పగా వ్రాసినవి)

**శుకదేవుడు** : వ్యాసుని కుమారుడు. శ్రీమద్భాగవతాన్ని చెప్పినవాడు. ఈయన భారతదేశంలో చాలా ఉన్నత, పవిత్ర సన్యాసిగా వ్యవహరింపబడుచున్నాడు.

**సుషుమ్న** : మొదడు నుండి వెన్నుపూస అడుగు వరకు వ్యాపించి ఉన్న Spinal Column (వెన్ను పూస) దీనికి ఎడమగా Ida ఇడా మరియు కుడివైపున పింగళ ఉంటాయి. కుండలినీ శక్తి నిద్రలేచి ఈ సుషమ్న ద్వారా చక్రాల ద్వారా చైతన్య కేంద్రాల ద్వారా పైకి ఎగ బ్రాకుతుంది.

**సూత్రాలు** : ఒక విషయాన్ని అభ్యసించడానికి, చదువుకోవడానికి ఏర్పర్చిన విషయాలు. చాలా విషయాలను సంక్షిప్తంగా ఒక నిర్వచనంలో వచ్చేలా చేసేవి.

**స్వామి**: హిందూ సమాజంలో సన్యాసికి (Monk) పేరు

**తంత్రాలు** : పరమశివుడు, పార్వతి మాతకు మధ్య జరిగిన సంభాషణల వల్ల ఏర్పడినవని. గ్రంథాలలో చెప్పబడినవి. శక్తి దేవతారాధనగా కలిగి ఆధ్యాత్మిక అభ్యసన అనుసరణల వల్ల తంత్రములు అలవడుతాయి.

**తపస్సు**: (Austerity) ఆధ్యాత్మిక అనుసరణ,

**ఉపనిషత్తులు**: వేదాలు వేదాంత విషయాలు కలిగిన పవిత్ర గ్రంథాలు. పురాతన భారతదేశంలో ఋషులు, తపోసంపన్నులు పొందిన ఆధ్యాత్మిక జ్ఞానమే ఈ ఉపనిషత్తులలో ఉంది. మొత్తం 108 ఉపనిషత్తులలో 12 ముఖ్యమైనవిగా భావిస్తున్నారు..

**వైష్ణవ** : విష్ణు ఆరాధకులు : ఉదాహరణకు శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, చైతన్యుడు మొదలగువారు.

**వేదాంత**: "The End of the Vedas హిందూ తత్త్వ శిష్టాచారములోని ఆరు వ్యవస్థలలో ఒకటి. బ్రహ్మసూత్రాలు, భగవద్గీత, మరియు ఉపనిషత్తుల జ్ఞానాన్ని ప్రభోదిస్తుంది.

**వేదాంత సూత్రాలు** : వీటినే Brahma (బ్రహ్మ) సూత్రాలు అంటారు.. వేదాంత తత్త్వశాస్త్రంపై గల అధికారిక ప్రబంధము. ఉపనిషత్తులలో వర్ణించబడిన ఆధ్యాత్మిక అనుభవాలను వేదాంత సూత్రాలు తార్కికంగా తెలియచేస్తున్నాయి.

**వేదాలు**: హిందువుల పవిత్ర గ్రంథాలు. హిందూ మతం యొక్క అంతిమ అధికారం. అత్యుత్తమమైనవి. ఉత్కృష్టమైనవి. పరమ సత్యానికి చేరవేసేవి

Ultimate authority of Hindu religion and philosophy. నాలుగు వేదాలున్నాయి. ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అధర్వణవేదం.

**విద్య** : జ్ఞానము, పరమ సత్యాన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడే జ్ఞానము, మార్గము.

**విశిష్టాద్వైతం** : Qualified Non-dualism. రామానుజల వారు (1017-1137) వేదాంత ప్రముఖులు, తత్వవేత్త.

**విష్ణు**: విశ్వరక్షకుడు. నిర్వహించువాడు. త్రిమూర్తులలో ఒకరు. 'అత్యున్నత సత్యము' గా ఈయన భక్తులచే కొలువబడుచున్నాడు.

**యోగ**: పరమాత్మతో వ్యక్తిగత ఆత్మ యొక్క ఐక్యత, ఆ కలయిక కై అభ్యాస ప్రక్రియ, తత్త్వయోగ పద్ధతిని ప్రవేశ పెట్టిన వారిలో పతంజలి ప్రముఖుడు. ఏకాగ్రత, ధ్యాన పద్ధతుల వల్ల అంతిమ సత్యాన్ని పరమ సత్యాన్ని చేరుకొనే మార్గం.

**యుగ**: హిందూ విశ్వశాస్త్రంలో (Cosmology) విశ్వం నాలుగు యుగాలుగా విభజించబడినది. ప్రస్తుతం కలియుగం నడుస్తున్నది. మొదటి మూడు యుగాలు అంతరించినవి. అవి: సత్య(కృతయుగం), త్రేతా యుగం మరియు ద్వాపర యుగం. ఒక్కొక్క విభాగం నుండి యుగం మారే కొద్దీ మనిషి మానసికంగా, శారీరకంగా పావుభాగం క్షీణిస్తూ వస్తాడు.

## ఓం శ్రీ సాయిరాం

**ధ్యానంలో శ్రీ సత్య సాయి బాబా వారు శివాంగిని తో  అన్న మాటలు**

".....నేను చెప్పేది కేవలం నీ కొరకు కాదు. అది అందరికీ మార్గ దర్శకం కావాలి. మరియు నీవు ప్రతి పదం అందులో వ్రాయాలి.......... ఈ పుస్తకం బ్రహ్మాం యొక్క విస్తారమైన సంపూర్ణతను వారి పరిమిత మనస్సుతో తెలుసుకోవాలనుకునే వారి కోసం..."